ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

అధికార నివేదిక

# OFFICIAL REPORT

బుధవారం, మార్చి 9, 2016,

ఇరవై ఆరవ సమావేశం, సంపుటం– I, నంబరు–2,

మన్మథ నామ సం. మాఘ బ.15

**WEDNESDAY, THE 9TH DAY OF MARCH, 2016,**

**TWENTY SIXTH SESSION, VOLUME - I, NO.2**

**19th PHALGUN 1937 S.E.**

* * * * *

శాసన పరిషత్తు సచివాలయము,
పబ్లిక్ గార్డెన్స్,
హైదరాబాద్ – 500 004.

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **ఛైర్మన్** | ః | డా.ఎ. చక్రపాణి |
| **డెప్యూటీ ఛైర్మన్** | ః | శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి |
| **ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక** | ః | శ్రీమతి పమిడి శమంతకమణి<br>శ్రీ వాకాటి నారాయణ రెడ్డి<br>శ్రీ బొడ్డు నాగేశ్వర రావు<br>శ్రీ మెట్టు గోవింద రెడ్డి |
| **కార్యదర్శి (ఇన్‌ఛార్జ్)** | ః | శ్రీ కె. సత్యనారాయణరావు |
| **ఉప కార్యదర్శులు** | ః | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీ ఎమ్. విజయరాజు |
| **సహాయ కార్యదర్శులు** | ః | శ్రీ పి. వి. సుబ్బారెడ్డి<br>శ్రీ కె. రాజ్‌కుమార్<br>శ్రీమతి ఆర్. వనితారాణి<br>శ్రీ పి. నరసింహ<br>శ్రీ బి. కమలాకర్<br>డా. వై. కామేశ్వరి<br>శ్రీ ఇ. సంజీవరావు<br>శ్రీ కె. వెంకటేశ్వరరావు<br>శ్రీ డి. జగన్‌మోహన్‌రావు<br>శ్రీ బి. ప్రభాకర్‌రావు |
| **చీఫ్ రిపోర్టర్** | ః | శ్రీ ఆర్. శ్రీనివాసరావు |

* * * * *

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు
## బుధవారం, మార్చి 9, 2016.

# అధికార నివేదిక

---

## విషయ సూచిక

---


(1) ప్రశ్నోత్తరాలు

(2) సంతాప ప్రతిపాదన – ఆంధ్రప్రదేశ్ శాసనపరిషత్తు మాజీ సభ్యులు శ్రీ వెంట్రప్రగడ రామారావు మృతి పట్ల సభ సంతాప ప్రతిపాదన

(3) సభా సమక్షంలో ఉంచబడిన పత్రాలు

(అ) 2013–14 సంవత్సరానికి, ఆంధ్రప్రదేశ్ తోళ్ల పరిశ్రమల అభివృద్ధి సంస్థ లిమిటెడ్, 41వ వార్షిక నివేదిక మరియు లెక్కల (1956, కంపెనీల చట్టంలోని సెక్షన్ 619–ఎ (3)) ప్రతి సమర్పణ.

(ఆ) 2011–12,2012–13, 2013–14 సంవత్సరాలకు ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ఆడిట్ నివేదికల (1956, కంపెనీల చట్టంలోని 619–ఎ ) ప్రతి సమర్పణ.

(4) గవర్నరు ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ కొనసాగింపు

(5) గవర్నరు ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చకు ముఖ్యమంత్రి తరఫున కార్మిక శాఖామంత్రి శ్రీ కె. అచ్చన్నాయుడు ప్రత్యుత్తరం


----

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్

## బుధవారం, 9వ తేది, మార్చి, 2016

----

**( సభ ఉదయం 10.00 గంటలకు సమావేశమైనది )**

**( గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానం వహించారు )**

----

మిస్టర్ ఛైర్మన్ : ముందుగా, క్వశ్చన్ అవర్.

డా. ఎం. గేయానంద్ (పట్టభద్రుల నియోజక వర్గం – కడప, అనంతపురం, కర్నూలు): సార్, నేను ఒక ప్రివిలేజ్ నోటీస్ ఇచ్చాను. ఈ మధ్య విజయవాడలో ఆశావర్కర్లకు సంబంధించిన అంశంలో పోలీసులు చాలా మిస్ బిహేవ్ చేశారు. ఆ అంశంపైన నేను, ఎం.వి.ఎస్. శర్మ గారు తమరికి నోటీసు ఇచ్చాము.

మిస్టర్ ఛైర్మన్ : దానిని డిపార్టుమెంటుకి పంపించాను.

డా. ఎం. గేయానంద్: సార్, దానిని కమిటీకి కూడా పంపిస్తారేమోనని అడుగుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : అది వచ్చిన తరువాత, దానిని ఎగ్జామిన్ చేసి రెఫర్ చేస్తాను. చెంగల్ రాయుడు గారు please, put the question.

**1.ప్రశ్నోత్తరాలు :**

**సోమశిల, కండలేరు జలాశయాలు**

ప్రశ్న నెం. 8881 (11)
శ్రీ బి. చంగల్ రాయుడు, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన జలవనరుల నిర్వహణ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(అ) నెల్లూరు జిల్లాలోని సోమశిల రిజర్వాయరు, కండలేరు రిజర్వాయర్లలో మొత్తం నిల్వ సామర్థ్యం ఎంత?

(ఆ) నవంబరు, డిసెంబరులలో వర్షాలు / వరదల సమయంలో వచ్చి చేరే నీటి పరిమాణం ఎంత?

గౌరవనీయులైన జలవనరుల నిర్వహణ శాఖ మంత్రి (శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు)

(అ) సోమశిల రిజర్వాయరులో మొత్తం నీటి నిల్వ సామర్థ్యం – 78 టిఎంసిలు
కండలేరు రిజర్వాయరులో మొత్తం నీటి నిల్వ సామర్థ్యం – 68 టిఎంసిలు

---------

మొత్తం - 146 టిఎంసిలు

----------

(ఆ) ఈ క్రింది రిజర్వాయర్లలోకి 2015, నవంబరు, డిసెంబరులో వర్షాలు / వరదలు సమయంలో వచ్చిన నీటి పరిమాణం ఈ విధంగా ఉంది.

| | | | |
|---|---|---|---|
| 1) | సోమశిల రిజర్వాయరు | – | 75.29 టిఎంసిలు |
| 2) | కండలేరు రియర్వాయరు | – | 15.726 టిఎంసిలు |
| | | | ------------- |
| | మొత్తం | – | 91.016 టిఎంసిలు |
| | | | ------------- |

శ్రీ బి. చంగల్ రాయుడు(శాసన సభా నియోజకవర్గం) : అధ్యక్షా, 4, 5 తీర్మానాలు ఉన్నాయి. అందులో ఒకటి – సోమశిలకు నీటి లభ్యత ఎక్కడ నుంచి వచ్చింది? మొన్న వచ్చిన వరదల్లో సోమశిలకు ఏ ఏ ప్రాంతాల నుంచి ఎంతెంత నీరు వచ్చి చేరింది. కండలేరుకు ఉన్న ఔట్‌ఫ్లో 12,000 క్యూబిక్స్. ప్రస్తుతం ఆ నీటిని క్లోజ్ చేశారు. అయినా కండలేరులో నీళ్ళు ఉన్నాయి. వర్షాలు పడడం వలన, వరదల కారణంగా ప్రస్తుతం సోమశిల, కండలేరులలో నీళ్ళు ఉన్నాయి. కానీ, కృష్ణా జలాల వలన నీరు రాలేదు. తిరుమల కొండల పై నుంచి పడిన వర్షాలు, కోడూరు, పలమనేరు మొదలైన ప్రాంతాల నుంచి వచ్చే నీరు అంతా సోమశిలకు వచ్చి చేరుతుంది. తెలుగు గంగకు రావలసిన నీరు, తిరుపతి నుంచి రావలసిన నీరు అంతా కండలేరు నుంచే వస్తోంది. అయినా కూడా 7 మండలాలలో చాలా వరకు ముంపు గ్రామాలు ఉన్నాయి. ఆ ప్రాంతాల వారికి నష్టపరిహారం ఇచ్చి దాదాపు 35 సంవత్సరాలు అయింది. వారితో నెగోషియేట్ చేసుకుని, దాదాపు 78 కెపాసిటీలు ఉన్న సోమశిల ప్రాజెక్టును నింపే విధంగా ప్రయత్నం చేయవలసిందిగా తమ ద్వారా గౌరవ మంత్రిగారిని మీ ద్వారా కోరుతున్నాను.

అంతేగాకుండా, వరదల కారణంగా దాదాపు 10 శాతం కోడూరు టౌన్ మునిగిపోయి, డామేజ్ అయిపోయింది. వాటికి గత ప్రభుత్వం 2013వ సంవత్సరంలో దాదాపు రూ.22కోట్లు మంజూరు చేస్తే, ప్రస్తుత ప్రభుత్వం ఆ నిధులను ఆపేసింది. ముఖ్యమంత్రిగారు స్వయంగా ఆ ప్రాంతాలకు వస్తే, ప్రొటెక్షన్ అరేంజ్‌మెంట్ కోడూరు అని చెప్పి, జీవో ఆర్టీ నెం.517ను ఇచ్చినా కూడా ప్రభుత్వం నిధులను ఆపివేయడం జరిగింది. దీనివల్ల మా కోడూరు టౌన్‌లో ముఖ్యమంత్రిగారు వస్తే, నేను ఆయన్ని స్వయంగా కలిసి పై పరిస్థితులను వివరిస్తూ ఒక రిప్రజెంటేషన్ కూడా ఇచ్చాను. అంతేగాకుండా, గతంలో విడుదల చేసిన నిధులను ఆపేసి ఉన్నారు కాబట్టి, వాటిని రిస్టోర్ చేయమని చెప్పాను. కానీ, ఇంతవరకూ ఎటువంటి పనులు జరగలేదు.

అదేవిధంగా, సోమశిలకు వచ్చిన నీటిని కాపాడవలసిన బాధ్యత కూడా ఉంది. నెల్లూరు జిల్లాకు వచ్చిన నీళ్లంతా చెన్నయ్ ప్రాంతాలకు వెళ్ళిపోతాయి. తిరుపతి నుంచి వచ్చిన నీటితో కడప జిల్లాలోని 7 మండలాలు మునిగిపోయాయి. ఇన్‌డైరెక్టుగా చూసినట్లయితే, కోడూరు టౌన్ దాదాపు 10 శాతం వరకూ కోసుకుపోయింది. వీటన్నింటికి సంబంధించి ప్రభుత్వం ఆ ప్రాంతంలో త్వరగా ఏవైనా చర్యలు చేపడితే తప్ప, వేరే మార్గం

లేదు.  వీటికి సంబంధించి నేను ప్రభుత్వానికి లెటర్లు వ్రాసినా నో రిప్లై, స్వయంగా ముఖ్యమంత్రిగారిని కలిసి చెప్పినా నో రిప్లై. ఇక గాంధేయ పద్ధతిలో ఆమరణ నిరాహార దీక్షకు కూర్చోవడం తప్ప వేరే మార్గం కనపడలేదు సార్.  దాదాపు రూ.60కోట్లు మైనర్ ఇరిగేషన్ పనులను ఆపివేశారు.  ఈ హౌస్ సాక్షిగా ఒక్క నెల రోజులు గడువు ఇచ్చి, తరువాత ఆమరణ నిరాహార దీక్ష చేయడం తప్ప ఇక వేరే గత్యంతరం ఏమీ లేదు.  అంత మంది పేద ప్రజలు చనిపోయే దాని కన్నా ఒక్కళ్ళు చనిపోవడం వల్ల ఇబ్బంది ఏమీ లేదు.

శ్రీ వాకాటి నారాయణ రెడ్డి (స్థానిక సంస్థలు – నెల్లూరు) :  అధ్యక్షా, ఈరోజున కృష్ణా నది జలాలు రాకపోయినా, నెల్లూరు జిల్లాకు ఎగువన ఉన్న కడప, చిత్తూరు జిల్లాలలో పడిన వర్షాల వలన, వరదల వలన నెల్లూరు జిల్లాలో దాదాపు 10 లక్షల ఎకరాలలో పూర్తిగా పంటలను పండించుకున్నాము.

ఉ.10.10

నేను సభ ద్వారా మంత్రి గారిని కోరేది ఒక్కటే. మా ప్రాంతంలో ఉండేటటువంటి డెల్టా రైతుల యొక్క ఆశల్ని అడియాశలు చేయకుండా, తెలుగు గంగ కాలువ ద్వారా మాకున్నటువంటి ఆరు నియోజకవర్గాల్లో పంటలు పండించుకునేందుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి. ఎక్కడైనా మిగులు జలాలు ఉంటే తీసుకుపోవలసిందే తప్ప, ఉన్నటువంటి జలాలు మా ప్రాంతంలో నుండి వస్తున్నాయి కాబట్టి, మా ప్రాంతంలో నుండి వచ్చిన తరువాత మీకు ఇవ్వాలనేది మాత్రం మంచి పద్ధతి కాదని తమరి ద్వారా మంత్రి గారికి తెలియజేస్తున్నాను. మా నెల్లూరు జిల్లాకు పంట పండించుకునేందుకు ఉన్నటువంటి హక్కులన్నింటినీ కూడా పక్కనపెట్టి, ఆ నీళ్లని తీసుకుపోతామనంటే, నిరాహార దీక్ష చేస్తామనంటే... అక్కడి నుండి ఎంత మంది నిరాహార దీక్ష చేస్తారో, దానికి డబుల్‌గా నిరాహార దీక్ష చేసి మా జిల్లా రైతాంగాన్ని కాపాడుకునేందుకు మేము కూడా ముందుకు వస్తాము.

శ్రీ బి. చంగల్ రాయుడు : సార్, ఒక్క నిమిషం. నేను ఆ నీళ్లు తీసుకుపోతాను అని చెప్పలేదు.

మిస్టర్ ఛైర్మన్ : చంద్రమోహన్ రెడ్డి గారూ..

శ్రీ బి. చంగల్ రాయుడు : సార్, ఒక్క నిమిషం వినండి. నేను ..

MR.CHAIRMAN : I called Mr. Chandramohan Reddy garu… ఆయన్ని చెప్పనివ్వండి.

శ్రీ బి. చంగల్ రాయుడు : సార్, క్వశ్చన్ వేసింది నేను. నేను చెప్పడం అయిపోనివ్వండి.

MR.CHAIRMAN : Minister will give his reply. I called Mr. Chandramohan Reddy. It is not a discussion. Let the Minister give his reply. ఆయన రిప్లై ఇస్తారు కదా. మీకు అంత తొందరైతే ఎలా? ఈయనేం చెప్పింది ఆయన విన్నాడు.

శ్రీ బి. చంగల్ రాయుడు : ఎవరైనా మిస్ అండర్‌స్టాండ్ చేసుకుంటే ఫర్వాలేదు. మీరు మిస్ అండర్‌స్టాండ్ చేసుకుంటేనే ఇబ్బంది వస్తుంది. The Hon'ble Member (Sri. Vakati Narayana Reddy) misunderstood my representation. వారు మిస్‌అండర్‌స్టాండ్ చేసుకున్నట్లుగా మేము నీళ్ల ఇవ్వాలని అడగలేదు.

మిస్టర్ ఛైర్మన్ : ఆయన చెప్పాడు కదండీ.

శ్రీ బి. చంగల్‌రాయుడు : సార్, మీరిలా కోప్పడితే మేము హౌస్‌లో ఉండాల్సిన పని లేదు.

మిస్టర్ ఛైర్మన్ : మీవల్ల నాక్కూడా కష్టంగా ఉంది. ఆయన చెబుతున్నాడు కదండీ.

శ్రీ బి. చంగల్‌రాయుడు : రూ.60 కోట్లు కేటాయించక, 7 మండలాలు నాశనమైపోతుంటే మళ్లీ మీరు చెబుతారేమిటి సార్ నాకు? నేను నీళ్లు తీసుకుపోతానని చెప్పలేదు.

MR.CHAIRMAN: You please, wait for the Minister's reply.

శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి (నామినేటెడ్) : అధ్యక్షా, ఈ సంవత్సరం సోమశిలకు వచ్చిన జలాలు, కండలేరుకు డైవర్ట్ చేసిన మొత్తం జలాలు దాదాపు 110 టిఎంసిల నీళ్లు వచ్చిన విషయం అందరికీ తెలుసు. చరిత్రలో మొట్టమొదటిసారిగా 10 లక్షల ఎకరాల పంట పండించుకుంటున్నాము. ఒక్క ఎకరా కూడా ఎండిపోకుండా అవకాశం కల్పించినందుకు జల వనరుల శాఖా మంత్రి గారికి నేను అభినందనలు తెలియజేస్తున్నాను. అలాగే, పెద్దలు చెంగల్ రాయుడు గారు ఇప్పుడే చెప్పారు. సోమశిల విషయంలో కడప ప్రాంతం త్యాగం చేసింది, అదంతా సబ్‌మెర్జ్ అయ్యింది. అందులో డౌటేమీ లేదు. వాళ్లకున్న పెండింగ్ పనుల విషయంలో ప్రభుత్వం కూడా దృష్టి పెట్టాలి. కడప ప్రజలు నష్టపోతున్నారు కాబట్టి మంత్రి గారు కూడా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

At the same time, ప్రతి సంవత్సరం ఒకవేళ నెల్లూరు జిల్లాకు నీళ్లు తక్కువైనా కండలేరు నుండి తమిళనాడుకి త్రాగునీరిచ్చే విషయంలో ప్రయారిటీ ఇచ్చి ఇస్తున్నాము. మహారాష్ట్ర, కర్నాటక, ఆంధ్రప్రదేశ్‌లు 5 టిఎంసీల చొప్పున పంచుకునే ఒప్పందం ఉన్నప్పటికీ, ఆ ఒప్పందం మేరకు నీళ్లు రాకపోయినా, ఎంత తక్కువ నీరున్నా కూడా తమిళనాడుకు మేము నీళ్లిస్తున్నాము. అట్లా, ఇది కేవలం నెల్లూరు జిల్లాకు మాత్రమే పరిమితమయ్యింది కాదు. చిత్తూరు జిల్లాకు తెలుగు గంగ ద్వారా 50 వేల ఎకరాలకు నీళ్లిస్తున్నాము. తిరుమలకు, శ్రీకాళహస్తికి కూడా నీళ్లిస్తున్నాము. ఈ సోమశిల అనేది ఇంటర్‌స్టేట్ ప్రాజెక్టు. ఇప్పుడు మంత్రి గారిని నేను కోరేదేమంటే – నెల్లూరు జిల్లాలో సోమశిల, కండలేరు, తెలుగుగంగ క్రింద 313 ఎకరాలకు ఫారెస్టు క్లియరెన్స్ వచ్చింది. ఆ మిస్సింగ్ లింక్స్ పనులు త్వరగా పూర్తి చేయిస్తే లక్షా ముప్పై వేల ఎకరాల గ్యాప్ ఏదైతే ఉందో దానికంతా నీళ్లు వస్తాయి. గతేడాది 313 హెక్టార్లకు ఫారెస్టు క్లియరెన్స్ వచ్చింది కాబట్టి పనులు త్వరగా పూర్తి చేయాలని కోరుకుంటున్నాను.

అదే సమయంలో మొన్న వరదల సమయంలో సోమశిల క్రింద ఉండే సర్వేపల్లి రిజర్వాయరు తెగిపోయే ప్రమాదం వచ్చింది. గత ప్రభుత్వంలో నాలుగేళ్ల క్రితం రీస్ట్రక్చరింగ్ అని చెప్పి అనవసరంగా రూ.100 కోట్లకు టెండర్లు పిలిచారు. ఉన్నది ఊడపెరికేశారు. బ్రిటీషు వారి హయాంలో చేసిన రివిట్‌మెంట్‌ని ఊడపెరికి మూడు ముక్కలు చేసి 2 కి.మీ. మేర రివిట్‌మెంట్‌ని ఆపేస్తే కట్ట తెగిపోయి వేలాది మంది ప్రజలకు ప్రమాదం వచ్చుండేది. అందువల్ల నేను అనేదేమంటే – ఏప్రిల్ తరువాత, మే, జూన్, జూలై మాసాల్లోపు ఆ పనిని పూర్తి చేయకపోతే మళ్లీ వర్షాలు వస్తే సర్వేపల్లి రిజర్వాయరుకు ప్రమాదం ఏర్పడుతుంది, తద్వారా రెండు మండలాల్లోని కొన్ని వేల మందికి ప్రాణాపాయం ఉంటుంది. అందువల్ల మంత్రి గారికి నేను మనవి చేసేదేమంటే – సర్వేపల్లి రిజర్వాయరు పనుల విషయంలో ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలి. వార్ ఫూటింగ్ క్రింద, ఎమర్జెన్సీ వర్క్ క్రింద రిజర్వాయరు పనులను డిక్లేర్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : (ఉపాధ్యాయ నియోజక వర్గం – ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు) ఛైర్మన్ సార్, నేను కూడా నెల్లూరువాసినే.

మిస్టర్ ఛైర్మన్ : మీరు కూడా నెల్లూరు జిల్లా నుండేనా..

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : అవును సార్. మూడు జిల్లాల నియోజకవర్గమే అయినా ఉండేది నెల్లూరు జిల్లాలోనే సార్. నీళ్లు తాగేది సోమశిలవే. ఇప్పుడు సోమశిల నుండి గానీ, కండలేరు నుండి గానీ ఒంటిమిట్టకి కొన్ని నీళ్లు, చిత్తూరు జిల్లాలో మంచినీటి కొరకు కొన్ని నీళ్లు, ప్రకాశం జిల్లాకి కూడా కొన్ని నీళ్లు ఇవ్వడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ప్రాజెక్టులు కూడా ప్రారంభమయ్యాయి. అదనంగా సోమశిలకి, కండలేరుకి నీళ్లు వచ్చినప్పుడు ఇస్తారా, అదనపు నీటిని మాకు ఇవ్వడం ద్వారా వీళ్ల అవసరాలను తీరుస్తారా, లేకపోతే నెల్లూరు జిల్లాకు కేటాయించబడినటువంటి నీళ్లలో నుండే ఇస్తారా? దీని మీద కూడా మాకు క్లారిటీ కావాలి.

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు : అధ్యక్షా, ఈ సంవత్సరం సోమశిల రిజర్వాయరులో నవంబరు, 10 వ తారీకు ముందు వరకు 14.65 టిఎంసిల నీళ్లున్నాయి. జిల్లా రైతాంగం గానీ, ప్రజా ప్రతినిధులందరూ కూడా ఈ సంవత్సరం ఏవిధంగా త్రాగునీరు ఇవ్వాలి, కనీసం ఒక పంట కూడా పెట్టుకోలేని పరిస్థితి ఉంది, ఇంత గడ్డు పరిస్థితిలో ఎలా బయటపడాలని సమావేశాలు ఏర్పాటు చేసుకునే పరిస్థితిలో దైవ సంకల్పం తోడయ్యి, ఈశాన్య రుతుపవనాలు కలిసి రావడంతో నెల్లూరు జిల్లావాసులు జలకోటీశ్వరులయ్యారు. దగ్గరదగ్గరగా నవంబరు, డిసెంబరులో నెలల్లో వచ్చిన తుఫాను మూలంగా అంటే రుతుపవనాల ప్రభావం వల్ల వచ్చిన వర్షాల వల్ల 75.29 టిఎంసిల నీళ్లు సోమశిలకు వచ్చాయి. మొత్తం కలిపితే దాదాపు 89.76 టిఎంసిల నీళ్లు సోమశిల ప్రాజెక్టుకు చేరాయి. దాంట్లో దగ్గరదగ్గరగా 22.9 టిఎంసిలు కండలేరుకు పంపించాము. గతంలో ఉన్న నీళ్లు 15.7 టిఎంసిలు.. రికార్డు స్థాయిలో కండలేరు క్యాచ్‌మెంట్ ఏరియాలో, అదృష్టవశాత్తూ పైన ఉన్నటువంటి చిత్తూరు, కడప ప్రాంతాల్లో వర్షాలు కురిసి ఆ నీళ్లన్నీ కూడా అంటే 38.6 టిఎంసిలు కండలేరుకు చేరాయి. ఈ సోమశిల, కండలేరులో ఉన్న నీళ్లు రికార్డు స్థాయిలో పది లక్షల ఎకరాలు పండించేందుకు

ఉపయోగపడ్డాయి. ఈ సందర్భంగా అక్కడి రైతాంగాన్ని, ప్రజా ప్రతినిధులనందర్నీ నిజంగా అభినందించాలి. అందరూ కలిసి ఎక్కడికక్కడ వాగులు, వంకలు, చెరువులు, స్లూయిస్‌లకు చాలా పెద్ద ఎత్తున నీరొచ్చే కార్యక్రమాల్లో భాగస్వాములయ్యి వాటిని సంరక్షణ చేసుకున్నారు. ఎక్కడన్నా చెరువులు బ్రీచ్ అవుతుంటే వీళ్లే సరిచేసుకుని, నీళ్లు కాపాడుకుని ఇవన్నీ చేస్తున్నారు. దానివల్ల చిత్తూరు జిల్లాలో పది లక్షల ఎకరాలు సాగయ్యింది.

నెల్లూరు జిల్లాలో గత సంవత్సరం కూడా రుతుపవనాల వల్ల వచ్చే వర్షాలకు ఇబ్బందులు ఏర్పడ్డప్పుడు కృష్ణా నది నుండి నీళ్లు తీసుకువెళ్లాము. ఆ బేసిన్‌ని కూడా మంచినీటి అవసరాల కోసం ఉపయోగంలోకి తీసుకువచ్చి సోమశిలలో స్టోరేజీ పెట్టుకుని చాలా జాగ్రత్తగా గతేడాది ఎనిమిదన్నర లక్షల ఎకరాల పంట వేశాము. ఈ సంవత్సరం పది లక్షల ఎకరాలు వేశాము. వచ్చే సంవత్సరం 12 లక్షల ఎకరాలకు నీరందించేందుకు ముఖ్యమంత్రి గారు టార్గెట్‌గా పెట్టుకుని, మాకు కూడా లక్ష్యాన్ని నిర్దేశించారు. పెన్నా బ్యారేజీ, నెల్లూరు బ్యారేజీ గానీ, ఇంతకుముందే సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి గారు చెప్పిన సర్వేపల్లి రిజర్వాయరు విషయంలో కూడా ఎట్టి పరిస్థితుల్లోనూ మే, జూన్ నెలల్లో గానీ, భవిష్యత్తులో కూడా ఇబ్బందులు రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటాము.

ఇందాక చంగల్‌రాయుడు గారు చెప్పిన విషయంలో పూర్తి స్థాయిలో సమాచారం తెప్పించి ఎక్కడా, ఎటువంటి ఇబ్బంది లేకుండా చూస్తాము. ఫైనాన్స్ డిపార్టుమెంటులో ఫైలు ఎక్కడ పెండింగులో ఉన్నా కూడా అది క్లియరయ్యేలా మా డిపార్టుమెంటు ద్వారా బాధ్యత తీసుకుంటాము. ఇవాళ ముఖ్యమంత్రి గారి సంకల్పం ఏమంటే – కృష్ణా–పెన్నా నదులను అనుసంధానం చేయాలి. గోదావరి–కృష్ణా నదుల అనుసంధానాన్ని చేపట్టి పట్టిసీమ ద్వారా 8.8 టిఎంసిల నీటిని కృష్ణా జిల్లాకు తీసుకుని రాగలిగాము. తద్వారా ఈ సంవత్సరం కృష్ణా, గుంటూరు జిల్లాల్లో రూ.2400 కోట్ల విలువైన పంటను కాపాడాము. నిజంగా గోదావరి జిల్లా ప్రజలకు చేతులెత్తి దణ్ణం పెట్టాలి.

రెండోపంటకు ఇబ్బంది రాకుండా, తెలంగాణాలోని 8 గోదావరి ముంపు మండలాలను ఆంధ్రప్రదేశ్‌లో కలపడం జరిగింది. ఇవాళ కేంద్రంలో, రాష్ట్రంలో రెండు ప్రభుత్వాలు కలిసి ఆ 7 ముంపు మండలాలను మన భూభాగంలో కలపడం వల్ల సీలేరులో, బలిమెలలో నీళ్లు రాష్ట్రానికి తీసుకువస్తున్నాము. 2002లో గోదావరిలో నీటికి కష్టం వచ్చింది. 2006లో, 2009లో, 2011లో, 2016లోనూ నీటికి కష్టం వచ్చింది. ఎప్పుడైతే 2000 టిఎంసిలు అంటే 1500, 1600 టిఎంసిల లోపు వస్తే రెండవ పంట పండించేందుకు నీళ్లుండవు. కొంచెం ఇబ్బంది పడతాము. ఆ 5 సంవత్సరాల్లో 4 లక్షల ఎకరాలు వేశారు, 5 లక్షల ఎకరాలు వేశారు, 6 లక్షల ఎకరాలు వేశారు. కానీ, ఈ సంవత్సరం మాత్రం 8 లక్షల 69 వేల ఎకరాలకు నీళ్లిచ్చి ఇవాళ ఎకరాకు 40 బస్తాలకు తగ్గకుండా మొత్తం పంటంతా కాపాడాము. ఈ 8 లక్షల 69 వేల ఎకరాలు మాత్రమే కాకుండా మినుముల క్రింద 5, 6 బస్తాల పంట పండించుకున్నారు. తప్పకుండా గోదావరి డెల్టాలో రెండవ పంటను కూడా కాపాడుతున్నాము.

అట్లాగే, ఇవాళ ఈ నీళ్లో, ఆ నీళ్లో అని కాదు. ముఖ్యమంత్రి గారి ఆలోచనా విధానం ఏమంటే – గోదావరిలో 1600 టిఎంసిలు సముద్రంలోకి పోతున్నాయి. నాలుగైదు పంపులు

పనిచేసి 8.8 టిఎంసిల నీళ్లు వస్తేనే ఇంత పంట బ్రతికింది. ఇవాళా, రేపు ఆ కృష్ణా ప్రకాశం బ్యారేజీకి వచ్చిన నీటిని, అక్కడ డెల్టా అవసరాలు తీరిన తరువాత సముద్రానికి పోకుండా ఎలా పెన్నాకు అనుసంధానం చేయాలి, ఎలా సోమశిలకు తీసుకురావాలి, ఎలా కండలేరుకు మళ్లించాలి, ఎలా రాయలసీమలోని నాలుగు జిల్లాలను కాపాడాలి. నెల్లూరు జిల్లాని ఎలా స్ట్రెంగ్తెన్ చేసుకోవాలి? రాయలసీమలోని చితూర్తు, కడప, కర్నూలు, అనంతపురం జిల్లాలతోబాటు ప్రకాశం, నెల్లూరు జిల్లాలను మనం కాపాడుకోవాల్సిన అవసరముంది. పేదరికం వల్ల, రుతుపవనాలు కలిసి రాకపోవడం వల్ల, వర్షాలు తక్కువ పడటం వల్ల ఈ ఇబ్బందులున్నాయి. అందువల్ల నీరు–చెట్టు కార్యక్రమాన్ని కూడా చాలా పెద్ద ఎత్తున టేకప్ చేస్తున్నాము. 100 ఎకరాల్లోపు చెరువులన్నీ కూడా బాగు చేసేందుకు జన్మభూమి గ్రామ కమిటీ సభ్యులు, నీటి సంఘాల అధ్యక్షులు, 36 వేల మంది రైతు సోదరులు ముందుకు వచ్చారు. మీరు కూడా ఆ కార్యక్రమంలో భాగస్వాములు కండి. మార్చి, ఏప్రిల్, మే, జూన్‌లలో మళ్లీ వర్షాలు వచ్చేవరకు అందరూ జాగ్రత్తలు తీసుకుని ఆ చెరువులను బాగుచేసుకుంటే బాగుంటుంది. ఎర్లీ మాన్‌సూన్ అంటున్నారు కాబట్టి, ఇంకా పెద్దఎత్తున వర్షాల వల్ల వచ్చే నీటిని మనం భూగర్భ జలాలుగా మార్చుకుంటే బాగుంటుంది.

అధ్యక్షా, ఈ రెండు నెలల్లో దగ్గరదగ్గరగా రెండున్నర మీటర్లు గ్రౌండ్ వాటర్ ఉండటం వల్ల, 225 టిఎంసిల నీటిని ఈ రెండు, మూడు నెలలు ఇవాళ రాష్ట్రంలో వాడుతున్నారంటే ఫీజోమీటర్లు ఏర్పాటు చేసి, ఆన్‌లైన్‌లో ప్రతి ఎమ్మెల్యే గారికి సమాచారాన్ని అందిస్తున్నాము. సీఎం డ్యాష్‌బోర్డులో కూడా ఆ సమాచారాన్ని పెట్టాము.

ఉ.10.20

కాబట్టి, గౌరవ సభ్యులు చెప్పినవి వెంటనే సార్టవుట్ చేసి క్లియర్ చేస్తాము. ఋతుపవనాలు కలిసివచ్చాయి కాబట్టి, సోమశిల, కండలేరు ప్రాజెక్టుల వద్ద నిల్వ ఉన్న నీటిని దాదాపు 10 లక్షల ఎకరాలకు ఉపయోగపడేలా చేసుకున్నాము. రేపు ఏమన్నా ఇబ్బంది వస్తే, కృష్ణా నదీ జలాలను, గోదావరి నదీ జలాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉంది. గోదావరి నీళ్లను కృష్ణతో కలిపినప్పుడు, కృష్ణా నదీ జలాలు సముద్రానికి పోకుండా పెన్నా నదికి ఏ విధంగా అనుసంధానం చేయాలనేదానిపై detailed project report (DPR) తయారు చేయిస్తున్నాము.

గౌరవ సభ్యులు మీ మీ సలహాలు, సూచనలు అందరూ ఇవ్వండి. ముఖ్యమంత్రిగారు కూడా సభలో చెప్పారు. అందరి సలహాలు, సూచనలను తీసుకుని ఏ విధంగా అయితే గోదావరి, కృష్ణని కలిపామో, ఆ విధంగా కృష్ణా, పెన్నానదులను కలపడం ముఖ్యమంత్రిగారి సంకల్పం. తప్పకుండా అది కూడా చేసి తీరతాము. తెలుగు గంగ విషయంలో కూడా 20 సంవత్సరాలకు పైగా ల్యాండ్ అక్విజిషన్ సమస్య ఉన్నది. ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రిగారు ఢిల్లీలో కేంద్రమంత్రిగారిని ఒప్పించి ఆ 313 హెక్టార్లను కూడా క్లియర్ చేయించారు. చిత్తూరు, నెల్లూరులో బ్రహ్మాండంగా 1,35,000 ఎకరాలను తెలుగు గంగ కింద సాగులోకి తీసుకు వస్తాము. తప్పకుండా ఇవన్నీ చేస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం: కాదు సార్, స్పెసిఫిక్‌గా మేము అడిగిన దానికి చెప్పండి. గతంలో కూడా మాకు ఈ సమస్య వచ్చింది. గత ప్రభుత్వ హయాంలో సోమశిల నుండి కడపకు నీళ్లివ్వడానికి ఒక ప్రయత్నం జరిగింది. అది పెద్ద ఇష్యూ అయింది. మా జిల్లా పరిషత్తు జనరల్ బాడీ సమావేశంలో అయితేనేమీ, మిగతా సందర్భాలలో అయితేనేమీ మేమే అందులో భాగస్వాములం అయినాము. ఇప్పుడు కూడా సోమశిల నుండి, కండలేరు నుంచీ మీరు కడపకు గానీ, ప్రకాశానికి గానీ, చిత్తూరుకు గానీ నీళ్లు తీసుకువెళ్లగలిగితే తీసుకువెళ్లండి. ఆ తీసుకువెళ్లే సందర్భంలో మా నికర జలాలు తీసుకువెళతారా, అదనంగా మాకు నీళ్లిచ్చి తీసుకువెళతారా అని మేము అడుగుతున్నాము.

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు : అధ్యక్షా, 30 సంవత్సరాలనుండి ఇదే సమస్య. నికర జలాలు, మిగులు జలాలు. తప్పకుండా చాలా పాజిటివ్‌గా ఆ ప్రాంత ఆయకట్టు హక్కులను కాపాడుకుంటూ ముందుకు వెడతాము. అధ్యక్షా, గోదావరి రైతాంగానికి చేతులెత్తి దణ్ణం పెట్టాలి.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం: నో, నో, లేదు. మీరు తగ్గించుకుని ఇవ్వమంటే చెప్పండి. లేదంటే, వీళ్లిద్దరి మధ్య తంపులు వస్తాయి. నిరాహారదీక్షలు చేస్తామంటున్నారు. అలాంటి ఇష్యూ ఎందుకు రావాలి?

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు : అధ్యక్షా, నేను బ్రాడ్‌గా, ఓపెన్‌గా చెబుతాను. సోమశిల కింద ఉన్న ఆయకట్టు ప్రయోజనాలను మరియు రైతాంగ ప్రయోజనాలను పూర్తి స్థాయిలో ప్రభుత్వం కాపాడుతుంది. మొన్న మనం జాగ్రత్త పడి ఆ నీటిని కండలేరు వరకూ తీసుకువెళ్లడం వల్ల మనం ఈనాడు 20, 30 టిఎంసిలు ఆదా చేసుకోగలిగాము. కండలేరులో 30 టిఎంసిల నీళ్లు ఉన్నాయి. మహానుభావుడు శ్రీ ఎన్.టి. రామారావు గారు ఆనాడు క్వారీ త్రవ్విస్తుంటే, రాళ్ల క్వారీ త్రవ్విస్తున్నారని ఎగతాళి చేశారు. శ్రీరామకృష్ణయ్య అనే ఇంజనీరుని, ఎన్.టి. రామారావుగారిని రాళ్లక్వారీ త్రవ్వుతున్నారని ఎగతాళి చేశారు. దాంట్లో ఇవాళ 30 టిఎంసిలు ఉన్నాయి. ఇనాడు ఎక్కడా లేదు, సోమశిలలో, కండలేరులో నీళ్లు ఉండి మనకు అదృష్టం కలిసి వచ్చింది. తప్పకుండా సోమశిల, కండలేరు కింద ఆ ప్రాంత ప్రజల ప్రయోజనాలు, హక్కులు, నీటి కేటాయింపులను కాపాడుకుంటూ, వృథాగా బయటకు పోయే జలాలను జాగ్రత్త పరచుకుని ఆ జిల్లాలో గానీ, పక్క జిల్లాల్లో గానీ వాడుకుంటాము. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుంటాము. ఆయా ప్రాజెక్టుల కింద ఉన్నవారి హక్కులు కాపాడబడతాయి.

శ్రీమతి పమిడి శమంతకమణి (శాసనసభా నియోజక వర్గం) : అధ్యక్షా, ఒక్క నిముషం సమయం ఇవ్వండి. మంత్రిగారికి చిన్న విన్నపం. గండికోట నుండి పులివెందులకు నీళ్లొస్తే మా డిప్యూటీ ఛైర్మన్ గారు గడ్డం తీయించుకుంటారని మంత్రిగారికి మనవి చేసుకుంటున్నాను. మా అబ్బాయిని ఈ విధంగా చూడలేకపోతున్నాము.

## గంజాయి మొక్కల పెంపకం

ప్రశ్న నెం.8795 (12)

డా. ఎం.వి.వి.ఎస్. మూర్తి, ఎం.ఎల్.సి.

గౌరవనీయులైన వెనుకబడిన తరగతుల సంక్షేమం మరియు ఆబ్కారీ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలలో గాంజా (గంజాయి) మొక్కలను పెంచుతున్నారన్న విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, అందుకు సంబంధించి తీసుకున్న చర్య ఏమిటి?

గౌరవనీయులైన వెనుకబడిన తరగతుల సంక్షేమం మరియు ఆబ్కారీ శాఖ మంత్రి ( శ్రీ కొల్లు రవీంద్ర):

అ) అవునండీ.

ఆ) రెవెన్యూ, పోలీసు, అటవీ శాఖల సహకారంతో మద్యనిషేధం, ఆబ్కారీ శాఖ రాష్ట్రంలో గంజాయి సాగును నిర్మూలించడానికి ప్రయత్నాలు చేస్తున్నది. గంజాయిని వెతికి, సీజ్ చేయడానికి శాఖ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, నేర ప్రభావిత ప్రాంతాలలో ప్రత్యేకించి సుదూర, కొండ మరియు ప్రవేశ సౌలభ్యం లేని ప్రాంతాలలో గంజాయి పంటను పండిస్తున్న విశాఖపట్టణం, తూర్పు గోదావరి జిల్లాల్లోని ఏజెన్సీ ప్రాంతాలలో క్రమబద్ధ దాడులను నిర్వహించడమవుతున్నది. గత మూడు సంవత్సరాలలో (29-02-2016 వరకు) 157 కేసులు నమోదు చేసి, 161 మందిని అరెస్టు చేయడమయింది మరియు సుమారు 1.13 కోట్ల గంజాయి మొక్కలు / ఆకులను ధ్వంసం చేయడమైంది.

డా. ఎం.వి.వి.ఎస్. మూర్తి(స్థానిక సంస్థలు - విశాఖపట్నం) : ఛైర్మన్ సార్, మంత్రిగారు చెప్పినదాంట్లో అర్ధ సత్యాలున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దాడులతో సుమారు 494 మందిని అరెస్టు చేశారు. 2,467 కేజీల గంజాయిని సాధీనం చేసుకున్నారు. ఈ వ్యవహారం అంతా మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగిపోతున్నది. ఆయా మంత్రిత్వ శాఖల మధ్య కోఆర్డినేషన్ లేకపోవడం వల్ల ఈ విధంగా అవుతోంది. Co-ordination is very much required Sir. ఎందుకంటే, ఇది నాది కాదు, ఎక్సైజ్ వారిది, పోలీసులకు సంబంధం లేదు ఎక్సైజ్ వారిది, లేకపోతే ఇంకో డిపార్టుమెంటుకు సంబంధం లేదని అనుకోవడం వల్ల ఈ వ్యవహారం భూతంలా పెరిగిపోతున్నది. 2014-15 వ ఆర్థిక సంవత్సరంలో 11,394 కేజీలు piece of the iceberg పట్టుకున్నటువంటి గంజాయి. ఈ సంవత్సరం డిసెంబరు వరకూ సుమారు 6,500 కేజీలు. దీనిని బట్టి చూస్తే, తమిళనాడు నుండి వచ్చిన పలువురు కూలీలను స్మగ్లర్లు వినియోగించుకుని ఈ పంటను ఈ జిల్లాలలో విస్తారంగా పండిస్తున్నారు. గంజాయి సాగు ఎంత బాగా పెరిగిందో తెలుసుకోవడానికి ఇదొక నిదర్శనం. ఇది వరకు చిత్తూరు జిల్లాలో ఎర్ర చందనం కూలీలను తమిళియన్లు అనుకున్నాము. కానీ, ఇక్కడ కూడా తమిళనాడు నుండి వచ్చినవారు కూలీలుగా పనిచేస్తున్నట్లు నిదర్శనాలున్నాయి. వీరిని పట్టుకోవడం కూడా జరిగింది. ఇటువంటి వారిని అరెస్ట్ చేయకపోతే చాలా కష్టమవుతుంది. ఈనాడు extremism ఎక్కడనుండి వస్తుంది? In accessible area లో ప్రజలు ఉంటున్నారు కదా. When the people are living in it, the Minister is not to have said it is an inaccessible

area. ప్రజలు ఉన్నచోట అన్నీ ఉండాలి, అందరూ ఉండాలి. అలా ఉన్నప్పుడు అందరితో చేస్తున్న వ్యవహారంలో కట్టుదిట్టంగా, పకడ్బందీగా చేసి ఇతరులు ఆ ప్రాంతంలోకి రాకుండా చూసినప్పుడు అన్ని డిపార్టుమెంట్లు సమన్వయంతో పని చేస్తే తప్ప దీనిని అరికట్టడం జరగదు. ఇది ప్రమాదకారిగా సంభవించి, ఇంటర్నేషనల్ స్మగ్లర్స్ కూడా ఇక్కడకు రావడానికి అవకాశముంటుందని తెలియచేస్తూ, ఏ చర్యలు తీసుకుంటే బాగుంటుందో మంత్రిగారిని చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కొల్లు రవీంద్ర : అధ్యక్షా, మూర్తిగారు చెప్పిన విషయమై, గంజాయి ప్లాంటేషన్స్ దగ్గర మొత్తం 157 కేసులకు గాను 161మందిని అరెస్టు చేయడం జరిగింది. దాదాపు 1,12,69,839 మొక్కలను ధ్వంసం చేయడం జరిగింది. అవి కాకుండా మొత్తం 535 కేసులు పెట్టడం జరిగింది. 986 మందిని అరెస్టు చేయడమైంది. 51,238 కిలోల గంజాయిని సీజ్ చేయడం జరిగింది. అలాగే, 223 వాహనాలను సీజ్ చేయడం జరిగింది. అలాగే, పోలీసు, రెవెన్యూ, ఫారెస్టు శాఖల వారు కలిసి 543 కేసులను పెట్టారు. అందులో 1352 మందిని అరెస్టు చేశారు. 49,737 కిలోల గంజాయిని సీజ్ చేయడం జరిగింది. వీటిలో 176 కేసులు ట్రయల్స్‌లో ఉన్నాయి. అండర్ ఇన్వెస్టిగేషన్ 365 ఉన్నాయి. అవి కూడా డిస్పోజల్ దశలో ఉన్నాయి. అందులో 68 మందికి శిక్షలు కూడా అమలు చేయబడ్డాయి.

మిస్టర్ ఛైర్మన్ : సభ్యులు చెప్పేదేమంటే, దాడులు, అరెస్టులు జరిగినప్పటికీ కూడా మూడు పువ్వులు ఆరు కాయలుగా ఆ వ్యాపారం జరుగుతోంది అంటున్నారు. అందుకు కఠినమైన నివారణ చర్యలు ఏమైనా ఉంటే చెప్పండి.

శ్రీ కొల్లు రవీంద్ర : గంజాయి సాగు, రవాణా మొదలగు నేరాలు NDPS Act, 1985 క్రింద నమోదు చేయబడతాయి. పట్టుబడిన మొక్కలు విడి గంజాయి విషయంలో పరిణామాలను బట్టి శిక్షలు విధించడమవుతుంది. సదరు నేరాలకు సంవత్సరం నుండి 25 సంవత్సరాల వరకూ కఠిన కారాగార శిక్ష, రూ.10,000 నుండి రూ.1,00,000 వరకూ జరిమానా విధించబడుతుంది.

ఉ.10.30

దీనిమీద ఒక ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను కూడా తయారుచేసుకోవడం జరిగింది. తమిళనాడు, కేరళ మరియు కర్నాటక రాష్ట్రాలకు చెందిన కొంతమంది వ్యక్తులు కూడా దీనిలో ఇన్‌వాల్వ్ అయ్యి ఉన్నారు. వారిమీద కూడా ఒక ప్రణాళికతో పోలీసు, రెవెన్యూ, ఫారెస్ట్ మరియు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ఒక ప్రణాళికను తయారుచేసుకుని ముందుకు వెళుతున్నాము. ఎందుకంటే, ఈ ప్రాంతాలన్నీ కూడా చాలా సుదూరంగా ఉండడం వల్ల అక్కడకు వెళ్లాలన్నా చాలా ఇబ్బంది కలుగుతోంది. నేషనల్ రిమోట్ సెన్సింగ్ ఏజెన్సీ ద్వారా ఐడెంటిఫై చేసి destroy చేయడమే కాకుండా ఎవరైతే దీనిలో బాధ్యులున్నారో వారిపై కఠినంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

డా. ఎం.వి.ఎస్.ఎస్.మూర్తి (మైకు లేకుండా) : కల్టివేషన్ లేకుండా చూడాలి, కల్టివేషన్ లేకపోతే మిగిలింది కూడా ఆగుతుంది.

శ్రీ కొల్లు రవీంద్ర : దానికోసమే నేషనల్ రిమోట్ సెన్సింగ్ ఏజెన్సీ ద్వారా నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని శాటిలైట్ ద్వారా ఎక్కడెక్కడ అది జరుగుతుందో చూడడం జరుగుతుంది. దీనిపై దక్షిణ భారతదేశంలో ఐదు రాష్ట్రాలకు చెందిన ప్రతినిధులతో ఒక సమావేశం జరిగింది. ఆ సమావేశంలో కొన్ని నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. తప్పకుండా భవిష్యత్తులో దీనిపై పెద్దఎత్తున చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

## కిడ్నీల అపహరణ

ప్రశ్న నెం.8917 (13)
సర్వశ్రీ మహ్మద్ జానీ, పీరుకట్ల విశ్వప్రసాదరావు, ఎం.ఎల్.సి.లు

గౌరవనీయులైన ఉపముఖ్యమంత్రి (హోం వ్యవహారాలు) గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) నిరుద్యోగులు మరియు పేదల నుండి కిడ్నీలను దొంగిలిస్తున్నారన్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా?

ఆ) అయితే, ఆ వివరాలు ఏమిటి; మరియు బాధ్యులైన వారిపై తీసుకున్న చర్యలు ఏమిటి?

గౌరవనీయులైన ఉపముఖ్యమంత్రి - హోం మరియు విపత్తు నిర్వహణా శాఖ మంత్రి (శ్రీ ఎన్.చినరాజప్ప):

అ) ఆంధ్రప్రదేశ్‌లో గత 10 సంవత్సరాలలో ఇటువంటి ఒకే ఒక కేసు నమోదు అయింది.

ఆ) 26-05-2008 తేదీన నెల్లూరు పట్టణంలో ఒక కేసును నమోదు చేయడమైనది. 31-01-2013 తేదీన ఆ కేసును వాస్తవ విషయక పొరపాటుగా పేర్కొని, చర్యను విరమించడమయింది.

**ప్రభుత్వం తీసుకున్న చర్యలు:**

1. జిల్లాలో ప్రత్యేక బ్రాంచి పోలీసు అధికారులచే గ్రామాల్లో నిరంతర నిఘాను నిర్వహించడమవుతున్నది.
2. వదంతులను గమనించవలసిందిగానూ, మానవ అవయవాల వర్తకం నిర్వహిస్తున్న మధ్యవర్తులకు సంబంధించిన సమాచారాన్ని సేకరించవలసిందిగానూ పోలీస్‌స్టేషన్లను చైతన్యపరచడమయింది.
3. సదరు సంఘటనలను కనుగొన్నప్పుడు లేదా నమోదైనప్పుడు ముఠాలపై కఠిన చర్యను తీసుకోవడమవుతుందని సభ హామీనిచ్చింది.

శ్రీ మహ్మద్ జానీ(శాసనసభా నియోజకవర్గం) : అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న గ్రామాల్లో కార్పోరేట్ ఆసుపత్రులకు చెందిన బ్రోకర్లు పేదవారికి డబ్బులు చెల్లించి వారి వద్ద నుంచి

కిడ్నీలను తీసుకుని వ్యాపారం చేస్తున్నారు. ఆ బ్రోకర్లను అరెస్ట్ చేసి ఈ అక్రమ వ్యాపారాన్ని అరికట్టవలసిన అవసరముంది. దానికోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమిటి?

శ్రీ పీరుకట్ల విశ్వప్రసాదరావు(స్థానిక సంస్థలు-శ్రీకాకుళం) : అధ్యక్షా, అవయవ విక్రయాలకు సంబంధించి కొన్ని ఇబ్బందికర విషయాలను సభ ముందుకు తీసుకురావలసిన అవసరం ఎంతైనా ఉంది. ఈ అవయవ విక్రయాలు, అవయవ దానం వంటి విషయాల్లో రాష్ట్రంలో కొన్ని కార్పోరేట్ ఆసుపత్రుల తీరు అనాగరికంగా ఉంటోంది. రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాలు మరియు గిరిజన ప్రాంతాల్లో వైద్యశిబిరాల నిర్వహణ నెపంతో మరియు అనేక సందర్భాలలో పేదరికం కారణంతో అవయవ విక్రయాలకు సిద్ధపడిన వారి వివరాలు ముందుగానే సేకరిస్తున్నారు. తమ ఆసుపత్రులకు వైద్య అవసరాల నిమిత్తం వచ్చే ధనికులకు అవసరమున్నా, లేకపోయినా అవయవాల మార్పిడి చేయడం జరుగుతోంది. దీనికి ప్రధాన కారణం, ఆయా ఆసుపత్రుల్లో పనిచేసే వైద్యసిబ్బందికి వివిధ చికిత్సల విషయంలో ఆ యాజమాన్యం కొన్ని టార్గెట్లను విధించడం జరుగుతోంది. రాష్ట్రంలో కార్పోరేట్ ఆసుపత్రుల పనితీరుపై సరైన పర్యవేక్షణ లేకపోవడం కారణంగా అనేక కార్పోరేట్ ఆసుపత్రులకు చెందిన ప్రయివేటు యాజమాన్యాల దారుణాలకు లెక్కలేకుండా పోతోంది. అందువల్ల, రాష్ట్రంలో అవయవాల క్రయవిక్రయాల విషయంలో కార్పోరేట్ ఆసుపత్రుల అక్రమాలపై దృష్టిసారించవలసిందిగా తమరిద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అవయవాల విక్రయాల వంటి సంఘటనల నియంత్రణలో ఆరోగ్యశాఖ మరియు హోంశాఖ ఉన్నతాధికారుల మధ్య మరింత సమన్వయం ఏర్పాటుచేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని తమరిద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎన్.చినరాజప్ప : అధ్యక్షా, 1994వ సంవత్సరం వరకూ కూడా మానవ అవయవాల మార్పిడి చట్టం లేదు. ఆ చట్టాన్ని తీసుకువచ్చి 2011వ సంవత్సరంలో రూల్స్‌ను ఫ్రేమ్ చేయడం జరిగింది. అవయవాల మార్పిడి కోసం బంధువులు లేదా ఇతర దాతలు వారి అవయవాలను ఇవ్వవచ్చు. ప్రభుత్వం ఏర్పాటుచేసిన కమిటీ ద్వారా ఈ ప్రక్రియ జరుగుతోంది. జిల్లాస్థాయిలో కూడా ఆ కమిటీ పనిచేస్తోంది. అవయవాలు కొనడం, అమ్మడం నేరం. అలాగే, కమిటీ అనుమతి లేకుండా ఎటువంటి అవయవాల మార్పిడి ఆపరేషన్ జరిగినా ఆ ఆసుపత్రిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతోంది. కార్పోరేట్ ఆసుపత్రుల్లో ఆ విధంగా చేస్తున్నారని సభ్యులు చెబుతున్నారు. కార్పోరేట్ ఆసుపత్రులు అమమతి లేనిదే అవయవాల మార్పిడి చేయకూడదు. అనుమతి లేకుండా ఎక్కడైనా అవయవాల మార్పిడి చేసినట్లయితే సంబంధిత ఆసుపత్రులపై కఠిన చర్యలు తీసుకుంటాము. అటువంటి కేసులేవైనా సభ్యుల దృష్టికి వస్తే ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చినట్లయితే ప్రభుత్వం కఠిన చర్యలను చేపడుతుందని నేను తమరిద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ యండపల్లి శ్రీనివాసులురెడ్డి(పట్టభద్రుల నియోజక వర్గం - ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు) : అధ్యక్షా, నెల్లూరు జిల్లాలో కేసు నమోదు కావడం, ఆ తరువాత రిఫరెన్స్‌లో విత్‌డ్రా చేసుకోవడం కూడా జరిగింది. కానీ, వాస్తవానికి నిరుద్యోగులు రక్తం మరియు కిడ్నీలు అమ్ముకుని తమ జీవితాలను గడుపుతున్నారు. దీనికి ప్రత్యేకంగా కొన్ని కేసులు

నమోదు కావచ్చేమో కానీ చాలా ఆధారాలు మావద్ద ఉన్నాయి. నిరుద్యోగం తీవ్రతను అర్థం చేసుకుని ఇన్ని లక్షల పోస్టులు, అన్ని లక్షల పోస్టులు అని చెప్పి రెండు సంవత్సరాల నుంచి ప్రభుత్వం చెబుతోంది, చాలా ఆశలు వెల్లివెరుస్తున్నాయి. నిరుద్యోగ భృతిని ఈ సమావేశాల్లోగా ప్రభుత్వం ప్రకటించి ఎన్ని ఉద్యోగాలు వారికి ఇంతవరకూ ఇచ్చారు, ఇంకా ఎప్పటిలోగా ఇస్తారో తెలియజేయాలి. ఇచ్చిన నోటిఫికేషన్లకు తగిన రీతిలో న్యాయం చేయకపోతే రైతుల ఆత్మహత్యల మాదిరిగా నిరుద్యోగుల ఆత్మహత్యలు కూడా ప్రారంభమవుతాయనే విషయాన్ని తమరిద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీ మహ్మద్ జానీ : అధ్యక్షా, కార్పోరేట్ ఆసుపత్రులు ఏజెంట్లను నియమించి వారిని గ్రామాలకు పంపించి పేదవారికి డబ్బును చెల్లించి కిడ్నీలు తీసుకుంటున్నారు. గుంటూరు జిల్లాలోని పిడుగురాళ్ల ప్రాంతంలో 10 నుండి 12 వరకూ ఇటువంటి కేసులు కూడా నమోదయ్యాయి. అలాంటి కేసులను అరికట్టడానికి ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకుంటుందని నేను ప్రశ్నిస్తున్నాను. దానికి జవాబు చెప్పవలసిందిగా నేను తమరిద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎన్.చినరాజప్ప : అధ్యక్షా, నూతన రాష్ట్రంలో అటువంటి కేసు ఒక్కటి కూడా ఇంతవరకూ నమోదు కాలేదు. సభ్యుల దృష్టిలో ఏవైనా అటువంటి కేసులున్నట్లయితే ఖచ్చితంగా విచారణ జరిపించి తగిన చర్యలు తీసుకుంటాము. అనుమతి లేకుండా అవయవ మార్పిడి ఆపరేషన్లు చేసినట్లయితే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని కార్పొరేట్ ఆసుపత్రులకు కూడా డైరక్షన్ ఇవ్వడం జరిగింది.

గౌరవసభ్యులు అడిగిన విషయం, నిరుద్యోగ యువతకు త్వరలోనే ఉద్యోగావకాశాలు కల్పించడం కోసం నోటిఫికేషన్‌ను గౌరవ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబునాయుడు గారు అనౌన్స్ చేస్తారు. మన రాష్ట్రంలో కిడ్నీలు మరియు ఇతర అవయవాలను అమ్ముకోవడం ఎక్కడా మా దృష్టికి రాలేదు. ఎవరైనా పెద్దలు తమ దృష్టికి వచ్చిన వాటి గురించి చెప్పినట్లయితే వెంటనే తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తమరిద్వారా వారికి నేను తెలియజేస్తున్నాను.

# కొత్తపట్నం బీచ్

ప్రశ్న నెం. 9065(14)
శ్రీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఎం.ఎల్.సి.

గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) ప్రకాశం జిల్లాలోని కొత్తపట్నం బీచ్‌ని పర్యాటక ప్రదేశంగా రూపొందించే ప్రతిపాదన ఏదైనా ఉందా?
ఆ) అయితే, ఆ వివరాలు ఏమిటి?

గౌరవ ముఖ్యమంత్రి గారి తరఫున కార్మిక & ఉపాధి కల్పన, కర్మాగారాలు, యువజనులు & క్రీడలు, నైపుణ్యాల అభివృద్ధి మరియు వ్యవస్థాపకత శాఖా మంత్రి (శ్రీ కింజరపు అచ్చన్నాయుడు):

అ) అవునండీ.
ఆ) కొత్తపట్నం వద్ద బీచ్‌కి సంబంధించిన అభివృద్ధి అంటే దుస్తులు మార్చుకునే గదుల నిర్మాణం, కాలిబాటలు, పర్యాటక సౌకర్యాల కేంద్రాలు & బీచ్ షేక్స్ మొదలైన వాటికోసం ప్రభుత్వం రాష్ట్ర బడ్జెట్‌లో రూ. 2.50 కోట్ల మొత్తాన్ని మంజూరు చేసింది. పనులు చురుకుగా జరుగుతున్నాయి.

శ్రీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి(స్థానిక సంస్థలు – ప్రకాశం) : అధ్యక్షా, ప్రకాశం జిల్లాకు ఒంగోలు పట్టణం అనేది జిల్లా ప్రధాన కేంద్రం. Ongole is a Municipal Corporation also with a population of about 4 lakh people. ఈ కార్పోరేషన్ లిమిట్స్ నుంచి కొత్తపట్నం గ్రామం 6 కిలోమీటర్ల దూరంలో ఉంది. అంటే, almost 10 minutes drive from Ongole city. ఈ సిటీ అభివృద్ధి చెంది కొత్తపట్నం బీచ్ destination place గా ఒంగోలుకు కావాలంటే, దీనిని ఒక పర్యాటక కేంద్రంగా కూడా మార్చవలసిన అవసరముందని నేను మంత్రిగారికి తమరిద్వారా తెలియజేస్తున్నాను. మన గౌరవ ముఖ్యమంత్రిగారికి కూడా ఈ టూరిజం ప్రాజెక్టు అనేది ఒక డ్రీమ్ ప్రాజెక్టు. ఈ మధ్య World Travel and Tourism Council, 2015 సంవత్సరంలో కూడా Andhra Pradesh Policy is the best policy అనేది వారు డిక్లేర్ చేసి ముఖ్యమంత్రి గారిని కూడా వారు ప్రశంసించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో శ్రీకాకుళం నుంచి నెల్లూరు వరకూ 974 కిలోమీటర్ల తీరప్రాంతం ఉంది. రాష్ట్రంలోని 13 జిల్లాల్లో 9 జిల్లాలు తీరప్రాంతానికి కనెక్ట్ అయి ఉన్నాయి. ఇతర జిల్లాల్లో అయితే, జిల్లా ప్రధాన కేంద్రాల నుంచి తీరప్రాంతానికి కనీసం 30 నుంచి 40 కిలోమీటర్ల దూరం ఉండడం వల్ల ప్రజలకు చాలా అసౌకర్యంగా ఉంది. కానీ, ఒంగోలు పట్టణం నుంచి కొత్తపట్నం బీచ్ 10 లేదా 15 నిమిషాల్లోనే ప్రజలు వెళ్లే దూరంలో ఉంది. It is a poor man's paradise.

ఉ. 10.40

అంటే ముఖ్యంగా నేను గౌరవ మంత్రిగారికి కొన్ని సలహాలనిస్తున్నాను. కేంద్రప్రభుత్వానికి సంబంధించిన నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీలోని NCRMP (National Calamity Rehabilitation Mitigation Program) ద్వారా రహదార్లు, బ్రిడ్జిలు అన్నింటినీ ఒకే ప్యాకేజీలోకి తీసుకొచ్చి ఒక కన్సల్టెంట్‌ను కూడా నియమించి కొత్తపట్నం బీచ్

అభివృద్ధి చేయడానికి ఎక్కువ నిధులు కేటాయించాల్సిందిగా మీద్వారా అడుగుతున్నాను. అదేవిధంగా రేపు బడ్జెట్‌లో పర్యాటకశాఖకు ఎక్కువ కేటాయింపులు చేయడానికి I request you to direct the Hon'ble Minister పర్యాటక శాఖకు సంబంధించి ఒక పది శాతం నిధులు కొత్తపట్నం బీచ్‌కు కేటాయించాల్సిందిగా మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కింజరపు అచ్చెన్నాయుడు: కొత్తపట్నం బీచ్ ఒంగోలు పట్టణానికి అతి దగ్గరగా ఉంది. అందుకే ప్రభుత్వ బడ్జెట్‌నుంచే రెండున్నర కోట్ల రూపాయలు కేటాయించాలనుకున్నాము. బీచ్ ముందు భాగమంతా శుభ్రం చేయడానికి , విశ్రాంత గదులు, దుస్తులు మార్చుకునే గదులు, షవర్లు నిర్మించడానికి, బీచ్‌లో నడకదారులు, వాటర్ టవర్, భద్రత మరియు సంక్షేమ సదుపాయాలు, పార్టీల ప్రదేశాల అభివృద్ధి, జలక్రీడలు, యాత్రికుల సమాచార కేంద్రం, పార్కింగ్ ప్రదేశాలు, మరుగుదొడ్లు వంటి పనులన్నింటినీ కూడా చాలా త్వరితగతిన నిర్వహిస్తున్నాము. దీనిని ఇంకా మనం అభివృద్ధి చేయాల్సిన అవసరముందనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర ప్రభుత్వం పర్యాటకశాఖలోని రెండు విభాగాలకు ఎక్కువ ప్రాధాన్యతనివ్వడం జరిగింది. అందులో మొదటిది బీచ్‌లను అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. రాష్ట్రం మొత్తం మీద ఇప్పటికే 39 బీచ్‌లను గుర్తించాము. రెండవది వాటర్ స్పోర్ట్స్‌కు కూడా మన రాష్ట్రంలో ఎక్కువగా అవకాశాలున్నాయి. కాబట్టి ఈ రెండింటిమీద ఎక్కువగా దృష్టిపెట్టి ఇప్పటికే రూ.116 కోట్లు కేటాయించడంతోపాటు ఈ ప్రాంతాలన్నింటినీ గుర్తించి అభివృద్ధి చేయడానికి అన్ని ప్రయత్నాలు చేస్తున్నాము.

మిస్టర్ ఛైర్మన్: కొత్తపట్నం బీచ్‌కు ఎంత కేటాయించారని అడుగుతున్నారు.

శ్రీ కింజరపు అచ్చన్నాయుడు : ఇప్పటికి రెండున్నర కోట్ల రూపాయలు ఖర్చుపెడ్తున్నాము. టెండర్లుకూడా పిలిచాము. పనులు కూడా చాలా వేగంగా జరుగుతున్నాయి. ఇదే కాకుండా గౌరవ సభ్యులు చెప్పినట్లుగా ఒక ఆర్కిటెక్ట్‌ను కూడా అక్కడ ఏర్పాటు చేసుకుని తప్పనిసరిగా డీటైల్డ్‌గా ఒక ప్రాజెక్టును తయారుచేస్తాము. అయితే ప్రభుత్వం ఒక్కటే చెయ్యాలంటే కష్టం. ప్రైవేటువారు కూడా మాకు అనుమతి ఇస్తే మేము కూడా కొంత అభివృద్ధి చేస్తామని ముందుకొస్తున్నారు కనుక పిపిపి మోడల్‌లో కానీ, రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్‌లోకానీ అవసరమైతే నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ నుండి నిధులు సమకూర్చుకుని అయినా ముందుగా ఒక ఆయకట్టును కట్టి ఇంకా అభివృద్ధి చేయడానికి గల అవకాశాలను పరిశీలించి, తప్పనిసరిగా రేపు బడ్జెట్‌లో దీనిని ప్రాధాన్యతగా తీసుకుని ఈ బీచ్‌ను అన్ని విధాలా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. ఎప్పటికప్పుడు గౌరవ సభ్యులకు ఈ విషయలను తెలియజేసి ముందుకెళ్తాము.

శ్రీ మాగుంట శ్రీనివాసులురెడ్డి : ప్రస్తుతం స్మార్ట్ విలేజ్, స్మార్ట్ టౌన్, స్మార్ట్ సిటీ కాన్సెప్ట్ ఏ విధంగా ఉందో అదేవిధంగా కొత్తపట్నం బీచ్‌ను స్మార్ట్‌బీచ్‌గా కూడా డిక్లేర్ చేయమని మంత్రిగారిని కోరుతున్నాను. అక్కడ మత్స్యకారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా బైపాస్‌వేసి, కన్సల్టెంట్‌ను నియమించి, నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌లో ప్యాకేజీ కూడా తీసుకొస్తే it can become a big circuit for Tourism also. మంత్రిగారు చెప్పినట్లుగా పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్ షిప్‌కు చాలామంది ముందుకు వచ్చేదానికి అవకాశముంది కనుక

kindly Sir, you have to inform the Hon'ble Minister to declare it as a Smart Beach.

MR. CHAIRMAN: You may give all your demands in the form of a representation, so that the Minister may examine the same.

శ్రీ కింజరపు అచ్చన్నాయుడు : అధ్యక్షా, స్మార్ట్ సిటీ అంటే ప్రభుత్వంకాదు. ఎవరో ఒక సంస్థనో, లేక ప్రైవేటు వాళ్ళో వచ్చి దానిని స్మార్ట్ సిటీగా దత్తత తీసుకోవాల్సిన అవసరముంది. సభ్యులు దత్తత తీసుకుంటే సంతోషపడతాను. మీరు దత్తత తీసుకుని దానిని స్మార్ట్ బీచ్‌గా చేస్తే ప్రభుత్వానికి ఎటువంటి ఇబ్బంది లేదు. ప్రభుత్వం కూడా మీకు సహకరిస్తుంది. మీరు, మేము కలిసి ప్రైవేటువాళ్ళని తీసుకువద్దాం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే కొత్తపట్నం బీచ్‌ను ఒక మోడల్ బీచ్‌గా తయారుచేయడానికి అన్నివిధాలా ప్రయత్నం చేద్దామని మీద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను.

## నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు

ప్రశ్న నెం. 8938 (15)
శ్రీ కలిదిండి రవికిరణ్ వర్మ, ఎం.ఎల్.సి.

గౌరవనీయులైన కార్మిక, ఉపాధికల్పన, శిక్షణ, ఫ్యాక్టరీలు, యువజనాభ్యుదయం, క్రీడలు, ఎస్‌డిఇ & ఐ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాష్ట్రంలోని నైపుణ్యాభివృద్ధి కేంద్రాల సంఖ్య ఎంత?
ఆ) ఏవైనా కొత్త నైపుణ్యాభివృద్ధి కేంద్రాలను ప్రారంభించడమవుతుందా?
ఇ) అయితే, ఎప్పటిలోగా వాటిని ప్రారంభించడమవుతుంది?

గౌరవనీయులైన కార్మిక, ఉపాధి కల్పన, శిక్షణ, ఫ్యాక్టరీలు, యువజన & క్రీడలు, నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపకత మరియు నవీకరణ శాఖ మంత్రి (శ్రీ కింజరపు అచ్చన్నాయుడు):

అ) అవునండీ, రాష్ట్రంలో 285 నైపుణ్యాభివృద్ధి కేంద్రాలున్నాయి. వివరాలను సభా సమక్షంలో ఉంచడమయింది.
ఆ) అవునండీ, 53 కొత్త నైపుణ్యాభివృద్ధి కేంద్రాలను ప్రారంభించాల్సి ఉంది. వివరాలను సభా సమక్షంలో ఉంచడమయింది.
ఇ) దశలవారీగా 2016 చివరి నాటికి ప్రారంభించాలని కార్యక్రమాన్ని రూపొందించడమయింది. వివరాలను సభా సమక్షంలోఉంచడమయింది.

ప్రశ్న నెం.8938 కు అనుబంధం
ప్రశ్న నెం. 8938లోని 1, 2, 3 అంశాలకు వివరణ

**1. రాష్ట్రంలోని నైపుణ్యాభివృద్ధి కేంద్రాల సంఖ్యా వివరాలు : 285**

| వరుస సంఖ్య | నైపుణ్యాభివృద్ధి కేంద్రాల పేరు | కేంద్రాల సంఖ్య |
|---|---|---|
| 1. | ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు మరియు ప్రైవేట్ | 194 |

| | | |
|---|---|---|
| | ఎయిడెడ్ కళాశాలలలోని జవహర్ విజ్ఞానకేంద్రాలు | (120 ప్రభుత్వ మరియు 74 ప్రైవేట్ ఎయిడెడ్ కళాశాలలు) |
| 2. | ఆంధ్రప్రదేశ్‌లోని ఇంజనీరింగ్ కళాశాలలోని నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు | 30 |
| 3. | ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ శాఖ వారిచే నెలకొల్పబడినట్టి యువజన శిక్షణా కేంద్రాలలోని నైపుణ్యాభివృద్ధి కేంద్రం | 18 |
| 4. | ఆంధ్రప్రదేశ్‌లోని పాలిటెక్నిక్ కళాశాలల్లో నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు | 41 |
| 5. | గుంటూరులోని చలపతి ఇంజనీరింగ్ కళాశాలలోని నైపుణ్యాభివృద్ధి కేంద్రం | 01 |
| 6. | ఎచ్చెర్లలోని 21వ శతాబ్దపు గురుకుల్‌లోని నైపుణ్యాభివృద్ధికేంద్రం | 01 |
| | మొత్తం | 285 |

పై కేంద్రాలన్నింటిని హైదరాబాదులోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ నిర్వహిస్తున్నది.

**2. 53 కొత్త నైపుణ్యాభివృద్ధి కేంద్రాలను ఏర్పాటు చేసి, ప్రారంభించాలని ప్రతిపాదించడమయిందిః**

| వరుస సంఖ్య | నైపుణ్యాభివృద్ధి కేంద్రాల పేరు | కేంద్రాల సంఖ్య |
|---|---|---|
| 1. | వన్‌స్టాప్ సర్వీస్ కేంద్రం, ఏపిఐఐసి, అచ్యుతాపురం జోన్ వద్ద నైపుణ్యాభివృద్ధి కేంద్రం | 01 |
| 2. | కడప, చిత్తూరులలో 21వ శతాబ్దపు గురుకులం వద్ద నైపుణ్యాభివృద్ధి కేంద్రం | 02 |
| 3. | టాటా స్ట్రైవ్ సహకారంతో ఎచ్చెర్లలోని 21వ శతాబ్దపు గురుకులం వద్ద నైపుణ్యాభివృద్ధి కేంద్రం | 01 |
| 4. | ఆంధ్రప్రదేశ్‌లోని సిమెన్స్ సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్సీ | 06 |
| 5. | సిమెన్స్ టెక్నాలజీ – నైపుణ్యాభివృద్ధి ఇన్‌స్టిట్యూట్లు (టి–ఎస్‌డిఐ) | 30 |
| 6. | శాంసంగ్ – టిఐజెన్ నోడల్ అభివృద్ధి కేంద్రాలు | 13 |

**3. కొత్త నైపుణ్యాభివృద్ధి కేంద్రాలను ప్రారంభించడానికి తాత్కాలిక కాలపట్టిక**

| వరుస సంఖ్య | నైపుణ్యాభివృద్ధి కేంద్రాల పేరు | నెల & సంవత్సరం |
|---|---|---|

---

| | | |
|---|---|---|
| 1. | వన్‌స్టాప్ సర్వీస్ కేంద్రం, ఏపిఐఐసి, అచ్యుతాపురం జోన్ వద్ద నైపుణ్యాభివృద్ధి కేంద్రం | –మార్చి, 2016 |
| 2. | కడప, చిత్తూరులలో 21వ శతాబ్దపు గురుకులం వద్ద చివరినాటికి నైపుణ్యాభివృద్ధి కేంద్రం | – 2016 |
| 3. | టాటా స్ట్రైప్ సహకారంతో ఎచ్చెర్లలోని 21వ శతాబ్దపు గురుకులం వద్ద నైపుణ్యాభివృద్ధి కేంద్రం | – జూన్, 2016 |
| 4. | ఆంధ్రప్రదేశ్‌లోని సిమెన్స్ సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్సీ | – మే, 2016 |
| 5. | సిమెన్స్ టెక్నాలజీ – నైపుణ్యాభివృద్ధి ఇన్‌స్టిట్యూట్లు (టి–ఎస్‌డిఐ) | – మే, 2016 |
| 6. | శాంసంగ్ – టిఐజెన్ నోడల్ అభివృద్ధి కేంద్రాలు | – జూలై, 2016 |

---

శ్రీ కలిదిండి రవికిరణ్ వర్మ(పట్టభద్రుల నియోజక వర్గం – తూర్పు, పశ్చిమ గోదావరి) : అధ్యక్షా, పూర్వం డిగ్రీపూర్తిచేసినవారు ఉద్యోగాల కొరకు హైదరాబాద్‌కు వచ్చేవారు. రాష్ట్ర విభజన జరిగిన తరువాత హైదరాబాద్ రావడానికి చాలామంది ఇబ్బంది పడుతున్నారు. ఈ సందర్భంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి నైపుణ్యాభివృద్ధి కేంద్రాలను ప్రతీ జిల్లా వారీగా పెడితే వాళ్ళకి తప్పనిసరిగా ఒక అవకాశం దొరుకుతుంది. అంతేగాకుండా భువనేశ్వర్‌లో స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ ఉంది. మన అమరావతిలో కూడా అలాంటిది పెడ్తే చాలా బాగుంటుంది. తద్వారా నిరుద్యోగులకు అవకాశం ఎక్కువ వస్తుందని మంత్రిగారికి ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. రోడ్ అండ్ సేఫ్టీ గురించి కూడా కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఒక స్కిల్ డెవలప్‌మెంట్ సంస్థ ఉంది. మన అమరావతిలో కూడా అటువంటిది పెడ్తే ఈ రోడ్డు యాక్సిడెంట్స్ తగ్గించడానికి అవకాశముంటుంది. అంతేగాకుండా అటువంటిది త్వరగా ఏర్పాటుచేస్తే ఉద్యోగ అవకాశాలు పెరగడమే గాకుండా యాక్సిడెంట్ ప్రోన్ ఏరియాస్ కూడా తగ్గే అవకాశముంటుంది.

శ్రీ ద్వారపురెడ్డి జగదీశ్వర రావు(స్థానిక సంస్థలు – విజయనగరం) : అధ్యక్షా, ఈ స్కిల్ డెవలప్‌మెంట్‌లో మెప్మా అనే సంస్థ ఉంది. వాళ్ళు కూడా స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్స్ ఎన్.జి.ఓలకు ఇచ్చారు. అయితే ఈ ఎన్.జి.ఓలు స్కిల్ డెవలప్‌మెంట్ చేస్తున్నట్లు లేవు. సభలో పురపాలకశాఖామాత్యులు, కార్మికశాఖామాత్యులు ఇద్దరూ ఉన్నారు. దీనిని కొంచెం అకౌంట్ ఫర్‌గా చేయాలని మనవి చేస్తున్నాను. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సిఎస్ఆర్) కూడా ఉండాలి. మా విజయనగరంలో జి.యం.ఆర్ వాళ్ళు స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్స్ పెట్టి బాగా చేస్తున్నారు. అలాంటివి మిగిలినచోట్ల కూడా ఇంకా ఎక్కువగా పెడితే బాగుంటుందని తెలియజేస్తున్నాను.

శ్రీ మెట్టు గోవిందరెడ్డి(స్థానిక సంస్థలు – అనంతపురం) : అధ్యక్షా, ఈ స్కిల్ డెవలప్‌మెంట్ విధి విధానాలేంటి? ఇప్పటివరకూ ఎంతమందికి శిక్షణనివ్వడం జరిగింది? ఎంతమందికి ఉపాధి లభించింది? ఇతర దేశాలలో ఒక కాఫీ మేకింగ్‌కానీ, బార్ అండ్ రెస్టారెంట్ నడపడానికికానీ చదువుతో సంబంధంలేకుండా శిక్షణనిచ్చి సర్టిఫికేట్ ఇస్తారు. ఏ రంగంలో కావాలంటే ఆ రంగంలో శిక్షణనిచ్చి సర్టిఫికేట్ ఇస్తారు. మన రాష్ట్రంలో కూడా ఆ

మాదిరిగా చదువుతో సంబంధంలేకుండా శిక్షణ అవకాశం కల్పిస్తే ప్రతి ఒక్కరికీ ఉపాధి లభించే అవకాశముంది కనుక ఆ విధంగా చేయాలని కోరుతున్నాను.

ఉ.10.50

శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడు(స్థానిక సంస్థలు – చిత్తూరు) : అధ్యక్షా, ఈ స్కిల్ డెవలప్‌మెంట్ గురించి పుంగనూరులో మహిళలకు ఫ్యాషన్ టెక్నాలజీ మరియు టైలరింగ్‌కు సంబంధించి ఐటిఐ ఉంది. దానికి భారత ప్రభుత్వం వారు 5 సంవత్సరాలు ఫండింగ్ ఇచ్చారు. రూ. 50 లక్షలతో మెషినరీ కొన్నారు. వాళ్లు 5 సంవత్సరాల తరువాత ఫండింగ్ ఆపివేస్తే, మన వాళ్లు దాన్ని అర్థాంతరంగా మూసివేశారు. మహిళలు ఫ్యాషన్ టెక్నాలజీ మరియు టైలరింగ్‌కు సంబంధించి కోర్సు చేస్తున్నారని, అది కూడా ఫ్యాషన్ టెక్నాలజీ కిందే వస్తుందనే విషయాన్ని తెలియజేస్తూ నేను మంత్రిగారికి మరియు కమీషనర్‌గారికి ఒక లేఖ రాయడం జరిగింది. స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సులు పెట్టాము. మేకిన్ ఇండియా, స్టార్టప్ ఇండియా అంటున్నాము. నెలకి రెండు, మూడు లక్షల ఖర్చు మాత్రమే ఖర్చవుతుంది, కానీ దానిని పూర్తిగా మూసివేసి ఆ మెషినరీ మొత్తం నెల్లూరుకి మార్చివేస్తారని అంటున్నారు. ఈ విషయంపై మంత్రిగారు దృ ష్టిపెట్టి దానిని అక్కడే ఉంచాలని కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : మనకు ఉన్న ఫ్యాషన్ టెక్నాలజీ యూనివర్సిటీ అది. తమిళనాడులో ఫ్యాషన్ టెక్నాలజీ యూనివర్సిటీ లేదు.

శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడు : గార్మెంట్ మేకింగ్ అదంతా కూడా మంచి కోర్సు సార్. దానిని మూసివేశారు.

శ్రీ రాము సూర్యారావు(ఉపాధ్యాయ నియోజక వర్గం – తూర్పు, పశ్చిమ గోదావరి) : అధ్యక్షా, ప్రైవేట్ ఏజెన్సీకే అన్నీ ఇస్తున్నారని, ప్రభుత్వం లక్షలాది రూపాయలు ఖర్చుపెడుతున్నా, ఫలితాలు రావడం లేదు, అదంతా వృథా అయిపోతుందని కొంతమంది సభ్యులు అన్నారు. ఇటీవల కాలంలో నిరుద్యోగులందరూ ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్చేంజ్ ల దగ్గరకి వెళుతున్నారు. మీ ద్వారా నేను మంత్రిగారిని కోరేదేమంటే, ఈ ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్చేంజ్ ద్వారా నిరుద్యోగులకు శిక్షణను ఏర్పాటు చేస్తే చాలా మందికి ఉపయోగకరంగా ఉంటుంది. అలాగే గ్రంథాలయాలు స్థాపించినట్లయితే అవి కొంతమందికి ఉపాధికల్పన ఏజెన్సీలుగా కూడా పనిచేస్తున్నాయి. ప్రభుత్వం ఖర్చు పెట్టే లక్షలాది రూపాయలు నిరుద్యోగులకు అంది అవి ఉపయోగపడతాయని మనవి చేస్తున్నాను.

డా. ఎం. గేయానంద్ : అధ్యక్షా, మేము మా జిల్లాలకు వెళ్లినప్పుడు అక్కడ ఇంప్లిమెంటేషన్ అంత పాజిటివ్‌గా లేదని తెలిసింది. నేను అడిగిన విషయం ఏమిటంటే నిరుద్యోగులకు సంబంధించిన విషయమై వారికి ఎలాంటి స్కిల్స్ అవసరం అవుతాయనే దానిమీద ప్రభుత్వం ఏమైనా స్టడీ చేసిందా? లేదా? ఎక్స్‌పర్ట్స్‌తో మీరు స్టడీ చేయించారా, చేయించినట్లయితే దానిని మీరు అందరికీ ఇవ్వగలరా? అని అడుగుతున్నాను.

డా. బచల పుల్లయ్య(ఉపాధ్యాయ నియోజక వర్గం – కడప, అనంతపురం, కర్నూలు): అధ్యక్షా, విద్యార్థుల్లో ఉపాధి, విద్యా నైపుణ్యాన్ని పెంచడానికి మన రాష్ట్ర ప్రభుత్వం ఐటిఐ కళాశాలలు ప్రారంభించింది. మీ ద్వారా నేను మంత్రిగారిని కోరేదేమంటే, అక్కడ ఎంత మంది ఇన్‌స్ట్రక్టర్‌లు ఒప్పంద ఉద్యోగులుగా పనిచేస్తున్నారు, వారిని ఎప్పటిలోగా రెగ్యులరైజ్ చేస్తారని అడుగుతున్నాను. మొత్తం ఎంతమంది నియమించబడ్డారు, వారిని ఎప్పటిలోగా రెగ్యులరైజ్ చేస్తారు అనేది చెప్పవలసిందిగా మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు (ఉపాధ్యాయ నియోజక వర్గం – శ్రీకాకుళం, విజయనగరం) : అధ్యక్షా, ప్రభుత్వం స్కిల్ డెవలప్‌మెంట్ మిషన్ కూడా ప్రారంభించి దానిని అమలు చేయడంలో ప్రధానంగా ముందుకు వెళుతుంది. మంత్రిగారిని మీ ద్వారా నేను కోరేది ఏమిటంటే విద్యార్థికి చదువుతోపాటు వృత్తి పరమైన శిక్షణ ఏర్పాటు చేయాలి. చిన్నతనం నుండి అలాంటి శిక్షణను ఇచ్చినట్లయితే, పెద్దయిన తరువాత వారు నిరుద్యోగులుగా మారకుండా ఉండడానికి వీలుంటుంది. గతంలో ఆర్ట్స్, క్రాఫ్టు, డ్రాయింగ్ వంటివి ప్రతి పాఠశాలలోను చెప్పేవారు, మరల అలాంటి పోస్టులు ఏర్పాటు చేస్తే బాగుంటుంది. అలాంటి అవకాశం ఏమైనా ఉందా? అని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పి.జె.చంద్రశేఖర్ రావు(శాసన సభా నియోజకవర్గం) : అధ్యక్షా, శ్రీ రామానందతీర్థస్వామి పేరుతో ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు రాష్ట్రంలో ఉన్నటువంటి మహిళల యొక్క స్కిల్ డెవలప్‌మెంట్ కొరకు నల్గొండ జిల్లా కేంద్రంగా మొత్తం 23 జిల్లాలతో కలిపి 46 ట్రైనింగ్ సెంటర్స్‌ని ఏర్పాటు చేయడం జరిగింది. వాటిలో ఎక్కువ భాగం తెలంగాణలో ఉన్నాయి. 11 సెంటర్స్ మాత్రమే ఆంధ్ర ప్రాంతానికి వచ్చాయి. అవి 10వ షెడ్యూల్ క్రింద ఉన్నాయి. అక్కడ పనిచేస్తున్న వారికి వేతనాలు లేవు, నిర్వహణ కొరకు బడ్జెట్ కూడా లేదు. స్వయంగా నేను అప్పటి ప్రిన్సిపల్ సెక్రటరీగారైన శ్రీ ఎస్.పి. ఠక్కర్ గారిని కలిసి మాట్లాడితే ఆయన కూడా ఇది ఉండవలసిన అంశమే అని సిఫార్సు చేసి, క్రింది డిపార్టుమెంటుకి పంపినాగాని, అక్కడి వారు మాది కార్పోరేషన్ అయిపోతుంది, మా ఎర్నింగ్స్ మేమే తీసుకుని, మేమే జీతాలు చెల్లించాలి కాబట్టి, వీరికి డబ్బులు ఎవరిస్తారో చెబితే మేము తీసుకుంటాము గానీ, డబ్బులు ఇవ్వకుండా మీరు నడపండంటే ఎలా కుదురుతుందని చెప్పి ఆ కమీషనరు గారు అంటున్నారు. ఉన్న సిబ్బందే మొత్తం పదకొండు మంది, వారికి జీతాలు కూడా తక్కువే. వాటిని ఇవ్వండి. ఆ సెంటర్స్‌ను పునరుద్ధరించి, అభివృద్ధి చేయండి, స్కిల్ డెవలప్‌మెంట్ చెయ్యండి, ఇది మహిళలకు సంబంధించిన అంశము.

రెండోది – ఐటిఐలను ప్రైవేట్ సంస్థలు కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ క్రింద తీసుకుని, స్కిల్ డెవలప్‌మెంట్ స్కీముని అమలు చేయడం గతం నుండే అమలు అవుతున్నది. అది మన ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న ఐటిఐ సంస్థలను వారు అడాప్ట్ చేసుకుని, అభివృద్ధి చేశారు. ఆంధ్రప్రదేశ్‌కి సంబంధించి తీవ్రమైన ఇబ్బంది ఎదురయ్యింది. ఐటిఐ సంస్థలను , పాలిటెక్నిక్ కళాశాలలను అడాప్ట్ చేసుకోవడం గానీ లేదా ప్రభుత్వం గానీ సభ్యులు గేయానంద్ గారు అడిగినట్లుగా ఏఏ డిపార్టుమెంట్లకు ఎటువంటి వృ

త్తి నైపుణ్యం అవసరం, ఎక్కడ ఉపాధి అవకాశాలు ఉన్నాయి, అనే విషయాల గురించి ప్రభుత్వం ఏమైనా స్టడీ చేసిందా? ఆ పోస్టులకి వారికి అవసరమైన శిక్షణను ఇచ్చే విధంగా పథకం రూపొందించిందా? తెలుపవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ సోము వీర్రాజు(శాసన సభా నియోజక వర్గం) : అధ్యక్షా, ఈ స్కిల్ డెవలప్‌మెంటుకి సంబంధించి కేంద్ర ప్రభుత్వంలో ప్రత్యేకంగా ఒక మంత్రిత్వ శాఖ పనిచేస్తున్నది. వీటి కొరకు కేంద్రం ఎంత మొత్తం ఇప్పటివరకు కేటాయించింది? ఈ స్కిల్ డెవలప్‌మెంట్ డిఆర్‌డిఏలో, మున్సిపాలిటీల్లో, సర్వశిక్ష అభియాన్‌లో అనేక విధాలుగా ఎప్పటినుండో అమలు జరుగుతున్నది. ఈ నిధులు, ఆ నిధులు కలిపి ప్రత్యేకంగా మహిళల కొరకు ఉపయోగపడేలా చేయడానికి మంత్రివర్యులు ఆలోచించి, ఎంతో కొంత చర్చ చేయాలి. ఇది కేవలం ఒక ప్రశ్నకి సంబంధించిన అంశం మాత్రమే కాదు. అసలు స్కిల్ డెవలప్‌మెంట్ అనేది డబ్బుని సులువుగా అవినీతి మార్గంలో ఖర్చు చేయడానికి అవకాశం ఉన్న రంగం. చాలా డబ్బు సద్వినియోగం కావడం లేదు. సర్వశిక్షా అభియాన్‌లో 10% స్కిల్ డెవలప్‌మెంటుకి పెట్టారు. అంటే నాలుగువేల కోట్ల రూపాయలు వచ్చినట్లయితే, అందులో పదిశాతం అంటే ఎంతో ఆలోచించండి. మరల ఇదో స్కీము వచ్చింది. దీనిని సమగ్రంగా అధ్యయనం చేయడం కొరకు మంత్రివర్యులు సభ్యులతో చర్చించి, ఒక నిర్ణయం తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కింజరపు అచ్చన్నాయుడు : అధ్యక్షా, చాలామంది సభ్యులు ఈ విషయమై ప్రశ్నలు వేయడం జరిగింది. ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తున్న కొన్ని అంశాలలో, ఈ స్కిల్ డెవలప్‌మెంటుని అత్యంత ప్రాధాన్యమైన అంశంగా తీసుకోవడం జరిగింది. అదేవిధంగా గత సంవత్సరం 13 జిల్లాలలో 90 వేల మంది అభ్యర్థులకు ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. వారిలో సుమారుగా 19 వేల మందికి ప్లేస్‌మెంట్స్ కూడా దొరికాయి. కొత్తగా ఈ వృత్తి నైపుణ్యం కొరకు పోర్ట్‌ఫోలియో కూడా ఏర్పాటు చేయడం జరిగింది. మన గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోది గారు ఈ విషయం పై ఎక్కువగా ఫోకస్ పెట్టడం వల్ల గత సంవత్సరం కొంత ఆలస్యం జరిగినప్పటికీ, కొంతవరకు అమలు చేయగలిగాం. దీనితో పాటు మన ముఖ్యమంత్రిగారు ఈ స్కిల్ డెవలప్‌మెంటుని చాలా పెద్ద ఎత్తున ముందుకు తీసుకువెళ్లడానికి సంకల్పించారు. అసలు స్కిల్ అనేది ఎడ్యుకేషన్ పూర్తయిన తరువాత ఇవ్వడం కాకుండా, విద్యలో ఒక భాగంగా చేర్చాలని అన్ని ఇంజనీరింగ్ కాలేజీల్లోను ఈ స్కిల్ డెవలప్‌మెంటుని అనుసంధానం చేయడం జరిగింది. ఈ రోజు మనం ఎదుర్కొంటున్న సమస్యల్లో నిరుద్యోగం అనేది చాలా ప్రధానమైనది. నాయకుల దగ్గరకు వచ్చేవారిలో 90% మంది తమ బయోడేటాలు పట్టుకుని, ఉద్యోగాల కొరకు వస్తున్న విషయం మనకు తెలిసిందే.

ఉ. 11.00

మనం ఎవరికైనా ఒక కంపెనీకో, ఒక పరిశ్రమకో రికమెండ్ చేస్తే, మనం పంపించినటువంటి విద్యార్థులకు ఎటువంటి స్కిల్క్ లేకపోవడం వల్ల వారికి ఎటువంటి ఎంప్లాయ్‌మెంట్ దొరికే పరిస్థితి లేదు. అందుకే ఈ ప్రభుత్వం ప్రతి విషయం మీద కూడా కాన్సన్‌ట్రేషన్ చేస్తోంది. ఇప్పుడే ఒక గౌరవ సభ్యులు చెప్పినట్లుగా, జిల్లాలలో ఉపాధి కల్పనా కేంద్రాలు ఉన్నా, కేవలం ఉత్సవ విగ్రహాలుగా మాత్రమే ఉన్నాయని అన్నారు. గతంలో

చదువుకున్న విద్యార్థులు ఒక ఆశతో ఆ ఉపాధి కల్పనా కేంద్రాలకు వెళ్ళి ఒక ఆశతో రిజిస్ట్రేషన్లు చేయించుకునే వారు. ఈనాడు అక్కడకి ఎవరూ వెళ్ళనటువంటి పరిస్థితి ఉంది. అందుకే, ఈ విషయంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒక ఆలోచన చేసి, ఈ ఉపాధి కల్పనా కేంద్రాలు ఎక్కడైతే ఉన్నాయో, వాటిని కెరీర్ గైడెన్స్ సెంటర్లుగా మార్చడం జరిగింది. ప్రస్తుతం నిరుద్యోగ సమస్య చాలా ముఖ్యమైన సమస్యలలో ఒకటి. ఎందుకంటే, ఇక నుంచి జిల్లాలో కేవలం ప్రభుత్వ ఉద్యోగమే కాకుండా, ప్రైవేటు ఉద్యోగాలను కూడా ఈ కెరీర్ గైడెన్స్ కేంద్రాల ద్వారా చేయాలని చెప్పి ఒక నిర్ణయానికి వచ్చాము. ఒక జిల్లాలో ఒక పరిశ్రమ వస్తే, ఆ పరిశ్రమను స్థాపించిన వ్యక్తులు మా కెరీర్ గైడెన్స్ సెంటర్లకు వచ్చి, తాము ఈ రోజున పరిశ్రమకు శంకుస్థాపన చేశామని, రెండు, మూడు సంవత్సరాలలోపు పరిశ్రమ పూర్తవుతుందని, అందులో పనిచేయడానికి కొంతమంది ఉద్యోగస్తులు కావాలని, ఫలానా రకం నైపుణ్యం గల ఉద్యోగస్తులు కావాలని చెప్పి వాళ్ళు కెరీర్ గైడెన్స్ సెంటర్లకు తెలియజేస్తే, మేమే అటువంటి వారికి ఈ స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా వారికి ట్రైనింగ్ ఇచ్చి, ఆ పరిశ్రమ తయారయ్యే సమయానికి మనం విద్యార్థులను తయారు చేసుకుంటే, మనకు ఎంప్లాయ్‌మెంట్ ఎక్కువగా జరగడానికి అవకాశాలు ఉంటాయి కాబట్టి, దీనిని ఒక ప్రాధాన్యతా క్రమంలో తీసుకుంటున్నాము.

అధ్యక్షా, దీనితోపాటుగా మన ముఖ్యమంత్రిగారు మరొక కార్యక్రమాన్ని కూడా చేపట్టారు. సీమెన్సు గురించి అందరికీ తెలిసిందే. ఇది ఒక ప్రముఖ సంస్థ. ఈ సంస్థ వారు కూడా ముఖ్యమంత్రిగారిని కలిసి, మేము కూడా మీ రాష్ట్రంలో స్కిల్ డెవలప్‌మెంటు సెంటర్లను, కెరీర్ గైడెన్స్ సెంటర్లను పెడతామని అన్నారు. ఈ విషయానికి సంబంధించి మన ముఖ్యమంత్రిగారు, వారితో దాదాపు 4, 5 సార్లు సమావేశమైన తరువాత వారు కూడా, దాదాపు రూ.300కోట్లు ఖర్చు పెట్టి, 6 సెంటర్లను పెట్టడానికి ముందుకు వచ్చారు. రెండు జిల్లాలకు ఒక్కొక్క సెంటరు పెడితే, అందులో ఒక సంవత్సరానికి దాదాపుగా 2,20,000 మంది విద్యార్థులకు ట్రైనింగ్ ఇవ్వడానికి అవకాశాలు ఉంటాయి. విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలకు ఒక సెంటరు, విశాఖపట్టణం, తూర్పుగోదావరి జిల్లాలకు సంబంధించి కొంత విడదీయడం జరిగింది. ఒకచోట మాత్రమే మూడు జిల్లాలు వస్తున్నాయి. మిగిలిన ప్రాంతాలలో రెండు జిల్లాలకు ఒక సెంటరును పెడుతున్నాము. వీటికి దాదాపు రూ.3,300కోట్లు సీమెన్స్ వారు ఖర్చు పెడితే, మన రాష్ట్ర ప్రభుత్వం 10 శాతం చొప్పున ఖర్చు పెడుతున్నాము. అంటే, రాష్ట్ర ప్రభుత్వం రూ.330కోట్లు 10 శాతం వాటాగా సీమెన్స్ వారికి పెడుతున్నాము. ఈ కేంద్రాలు వస్తే, అన్ని ప్రాంతాలలోని విద్యార్థుల స్కిల్స్‌ను అభివృద్ధి చేయడానికి ఎక్కువ అవకాశాలు ఉంటాయి. ఇప్పటికే రూ.300కోట్లు చెల్లించడం జరిగింది. ఇంకా రూ.30కోట్లు చెల్లించవలసి ఉంది. వీటిని కూడా త్వరగా చెల్లించాలని ప్రయత్నం చేస్తున్నాము. ఏవైనా ఉత్తర ప్రత్యుత్తరాలు, అగ్రిమెంట్లలో ఆలశ్యాలు అయితే చెప్పలేను కానీ, మే 1వ తారీఖు నుంచి 6 కేంద్రాలను పెడుతున్నాము. వీటికి అనుసంధానంగా, ఈ స్కిల్ ట్రైనింగ్ సెంటర్లను కూడా మరో 30 కేంద్రాలు పెట్టడానికి కూడా ఏర్పాట్లు చేస్తున్నాము. ఈ కేంద్రాలు అన్నీ వచ్చినట్లయితే, మన రాష్ట్రానికి అదృష్టం వస్తుంది. వీటివలన రాష్ట్రంలోని విద్యార్థులకు కూడా చాలా వరకు ఉపయోగపడుతుందని ఈ సందర్భంగా తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అదేవిధంగా, ఈ స్కిల్ డెవలప్‌మెంట్‌కు సంబంధించి ఒరిస్సాలో ఒక విశ్వవిద్యాలయం ఉందని గౌరవ సభ్యులు చెప్పారు. మన రాష్ట్రంలో కూడా ఒక స్కిల్ డెవలప్‌మెంట్ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయం చేయడం జరిగింది. ఆ అంశానికి సంబంధించి కూడా ముందుకు వెళుతున్నామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అయితే, గౌరవ సభ్యులు శ్రీ సోము వీర్రాజుగారు చెప్పినట్లుగా, ఎవరి మటుకు వారు స్కిల్ డెవలప్‌మెంట్ చేస్తే ఫలితాలు ఏమీ రావు. మొత్తం అంతా ఒక యూనిట్‌గా తీసుకోవాలని, అందుకోసం ఒక స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌ను కూడా ఏర్పాటు చేశాము. అదేవిధంగా, విద్యాశాఖకు సంబంధించి కూడా కొంత స్కిల్‌డెవలప్‌మెంట్ కోర్సులు జరుగుతున్నాయి. ఐటిఐలు, మెప్మా, మొదలైన వాటిని అనుసంధానం చేసుకుని, ఎక్కడి విద్యార్థులకు అక్కడ ఉద్యోగాలు వచ్చే విధంగా మరియు ఒక కామన్ పూల్‌లో జరిగే విధంగా అన్ని ప్రయత్నాలు చేస్తున్నాము. అంతేగాకుండా, భవిష్యత్తులో ఇంకా మంచి కార్యక్రమాలు జరగడానికి అవకాశాలు ఉన్నాయి.

అధ్యక్షా, నేను మంత్రిగా అధికారం చేపట్టిన 6, 7 మాసాలకు ముఖ్యమంత్రిగారు నాకు బాధ్యతలు అప్పచెపితే, నేను ఒక వినూత్న కార్యక్రమం చేపట్టాను. గత ప్రభుత్వ హయాములో కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టి, ట్రైబల్ యూత్ సెంటర్లని ఒక్కొక్క యూత్ సెంటర్‌కి దాదాపు రూ.50కోట్లు ఖర్చు పెట్టి, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ తయారు చేశారు. వాటితో భవనాలు కట్టారు, అకామడేషన్, బల్లలు, లేబరేటరీలు ఉన్నాయి కానీ, అవి నేటికీ ఉపయోగపడకుండా తాళాలు వేసి పెట్టుకున్నారు. నేను వెంటనే గిరిజన సంక్షేమ శాఖ మంత్రితో మాట్లాడి, గిరిజన యూత్ సెంటర్లను నేనే హ్యాండోవర్ చేసుకుని, ఆ కేంద్రాలలో ట్రైనింగ్ సెంటర్లను ఏర్పాటు చేశాను. అన్ని గిరిజన ప్రాంతాలలో కూడా చాలామంది గిరిజన విద్యార్థులు ఈ స్కిల్స్‌కు సంబంధించి వారు ఆ కేంద్రాలలో శిక్షణ పొందుతున్నారు. ఎప్పటికప్పుడు నా దగ్గరకు వచ్చిన పలు కంపెనీల వారితోను, మా డిపార్టుమెంటు వారి దగ్గరకి పంపించి, క్యాంపస్ ఇంటర్వ్యూలను చేయిస్తున్నాము. ఇంజనీరింగ్ కళాశాలలు, ఐటిఐ, మొదలైన కేంద్రాల ద్వారా క్యాంపస్ ఇంటర్వ్యూలు చేయించి, వాటి ద్వారా విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఈ ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రయత్నం చేస్తోంది. నేను అయితే, ఆ విద్యార్థులకు ట్రైనింగ్ ఇచ్చి, వారిని రోడ్డు మీద విడిచిపెట్టకుండా, వారికి ఉద్యోగాలు వచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నాము. వారికి ప్రభుత్వ ఉద్యోగాలు కానీ, లేక ప్రైవేటు ఉద్యోగాలు కానీ, లేక ఎవరైనా స్వంతంగా ఒక పరిశ్రమ ఏర్పాటు చేసుకుంటే, అందుకు కావలసిన అవసరాలను సమకూర్చడం కానీ, లేక ఎవరైనా 10 మంది కలిసి స్వయం ఉపాధి చేసుకుంటామంటే ఆ విషయంలో కానీ, తగిన సహాయాలను అందిస్తున్నామే తప్ప, ఏ ఒక్కరినీ ట్రైనింగ్ ఇచ్చి, వారిని రోడ్డు మీదకు వదలడం లేదు. ట్రైనింగ్ తీసుకున్న విద్యార్థులు వాళ్ళ కాళ్ళ మీద వాళ్ళు నిలబడి, ఈ సమాజానికి ఉపయోగపడే విధంగాను, మన రాష్ట్ర అభివృద్ధిలో వారు కూడా భాగస్వాములు అయ్యే విధంగా తగిన చర్యలు తీసుకుంటున్నాము. ఎవరైనా సరే, మీ మీ ప్రాంతాలలో ఎక్కడైనా అకామడేషన్ ఉన్నా, అవకాశాలు ఉన్నా ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చినట్లయితే, ఎక్కడైనా ఒక ఇష్యూ మీద ట్రైనింగ్ ఇవ్వమన్నా కూడా ఈ ప్రభుత్వానికి ఎటువంటి ఇబ్బంది ఉండదని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఈ అంశం కేవలం 5, 10 నిముషాలలో పూర్తి అయ్యే సబ్జెక్టు కాదు. మనం ఇంకా 20 రోజుల పాటు ఇక్కడే ఉంటాము. అవసరమైతే ఒక షార్ట్ నోటీసు ద్వారా వచ్చినట్లయితే, జిల్లాల వారీగా కేంద్రాల వారీగా ఎంతమంది విద్యార్థులకు అవకాశాలు కల్పించాము, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతెంత సొమ్ములను అందించాయి, తదితర వివరాలనన్నింటిని చెప్పడానికి మేము సిద్ధంగా ఉన్నాము. మీరు మాకు ఎప్పుడు అవకాశం ఇచ్చినా అప్పుడు అన్ని విషయాలను చెపుతాము. ప్రస్తుతానికి అయితే, ఈ నైపుణ్యాభివృద్ధి పైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకమైన దృష్టి పెట్టాయి. దీనిని మనం ప్రాధాన్యత కలిగిన అంశంగా తీసుకోకపోతే, భవిష్యత్తులో నిరుద్యోగ సమస్య ఎక్కువై, చాలా ఇబ్బందులు వస్తాయి కాబట్టి, దీనిని పూర్తిగా పరిష్కరించేందుకు అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నామని తమ ద్వారా గౌరవ సభ్యులకు, ఈ రాష్ట్రంలోని విద్యార్థులందరికీ తెలియజేస్తున్నాను.

అదేవిధంగా, గౌరవ సభ్యులు శ్రీ పి.జె. చంద్రశేఖరరావుగారు చెప్పినట్లుగా రామానంద తీర్థ మరియు మాక్‌కు సంబంధించి ఈ రెండు షెడ్యూలులో ఉండడం వలన ఎవరూ జీతాలు ఇవ్వక పోవడం వలన వారు కూడా రోజూ నా దగ్గరకు వస్తున్నారు. నేను, ఆర్ అండ్ బి మినిష్టరు కలిసి ఈ రామానంద తీర్థ మొదలైన వారితో కలిసి ఒక మీటింగ్ పెట్టుకుని, అవసరమైతే నేనే కొంత డబ్బు ముందు ఇచ్చే ఏర్పాటు చేస్తాను. ఎందుకంటే, కష్టపడి పనిచేస్తుంటే, వారికి జీతాలు ఇవ్వాలి. వీటికోసం కంబైన్డ్ మీటింగ్ ఒకటి పెట్టుకుని సాధ్యమైనంత త్వరగా ఈ సమస్యను కూడా పరిష్కరిస్తామని తమ ద్వారా తెలియజేస్తున్నాను. అలాగే, ఐటిఐలలో సుమారుగా 345 మంది కాంట్రాక్టు ట్రైనీలుగా ఉన్నారు. వీరిని రెగ్యులరైజ్ చేయడానికి ప్రభుత్వం ఒక కమిటీని కూడా వేసింది. అది తుది రూపంలోకి వచ్చింది.

ఉ. 11.10

మొన్ననే మేము గవర్నర్ గారి స్పీచ్‌లో కూడా చెప్పాము. ఆ కమిటీ మీటింగ్స్ అంతా కంప్లీట్ చేసి ఎవరెవర్ని, ఎప్పుడెప్పుడు రెగ్యులరైజ్ చేయాలనే విషయంలో ఒక స్పష్టమైన విధానంతో ముందుకు వెళుతున్నాము. అందులో వీరిని కూడా తీసుకుంటామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

డా.ఎం.గేయానంద్ : అధ్యక్షా, ముందుగా స్కిల్ డెవలప్‌మెంట్ నీడ్స్ ఏమిటనే దాని మీద స్టడీ ఏమన్నా చేశారా? ఒకవేళ స్టడీ చేసి ఉంటే ఆ కాపీలను దయచేసి సభ్యులందరికీ అందజేయండి.

శ్రీ కె.అచ్చెన్నాయుడు : తప్పనిసరిగా సభ్యులందరికీ ఇస్తాము. ఈ రోజు మన రాష్ట్రంలో ఏఏ అంశాల మీద ఎక్కువ అవకాశాలున్నాయి, దేని మీద మనం ఎక్కువగా స్కిల్ డెవలప్‌మెంట్ చేస్తే మన రాష్ట్రానికి ఉపయోగపడుతుంది, ఎంప్లాయ్‌మెంట్ దొరుకుతుందనే వివరాలు మా దగ్గర ఉన్నాయి. తప్పనిసరిగా మీకు కూడా వాటిని సర్క్యులేట్ చేస్తాము.

MR.CHAIRMAN: Now, it is 11.10 am. Remaining questions are postponed.

శ్రీ కోలగట్ల వీరభద్రస్వామి (శాసనసభా నియోజకవర్గం) : సార్..

శ్రీ కె.అచ్చెన్నాయుడు : ఒక్క నిమిషం. అధ్యక్షా, పెద్దలు శ్రీ గాలి ముద్దు కృష్ణమ నాయుడు గారు పుంగనూరు విషయం చెప్పారు. ఎట్టి పరిస్థితుల్లో అక్కడ మెషినరీని మార్చం. అవసరమనుకుంటే నేనే నా డిపార్టుమెంటు తరఫున డబ్బులిచ్చి అది కంప్లీట్ చేస్తానని పెద్దలు శ్రీ గాలి ముద్దు కృష్ణమ నాయుడు గారికి తెలియజేస్తున్నాను.

శ్రీ కోలగట్ల వీరభద్రస్వామి : అధ్యక్షా..నా ప్రశ్నకు జవాబివ్వడానికి పెద్దలు మంత్రి గారు సిద్ధంగా ఉన్నారు. లేకపోతే వారు బాధపడతారు కదా!

మిస్టర్ ఛైర్మన్ః మీరు కూడా వినండి సార్. మీరు నా మాట కూడా వినాలి కదా? సమయం ఉ.11.10 అయ్యింది. స్పీకర్స్ చాలా మంది ఉన్నారు. పెద్ద అజెండా కూడా ఉంది. Still there are number of Speakers to speak. I am only postponing the remaining questions, but not declared as deemed to have been answered. All the remaining Questions i.e. Q.Nos. 8804 (16), 9024 (17), 8784 (18), 8857 (19) and 9091 (20) are postponed.

Now, the House is adjourned Tea Break for 15 Minutes.

(Then, the House adjourned at 11-11 a.m.)

* * *

12.00noon

(తేనీటి విరామానంతరం సభ మధ్యాహ్నం గం.12.08 ని. లకు పునఃప్రారంభమయింది.)
(గౌరవ ఛైర్మన్ అధ్యక్షస్థానం వహించారు)

శ్రీ కోలగట్ల వీరభద్రస్వామి : అధ్యక్షా, సమయం లేదని క్వశ్చన్స్‌ని పోస్ట్‌పోన్ చేస్తున్నారు. టీ బ్రేక్ 20 ని.లు అని చెప్పి 55 నిముషాలు ఇస్తున్నారు.

మిస్టర్ ఛైర్మన్: పోస్ట్‌పోన్ చేశాము. We will take up those questions.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : మరో 15 నిముషాలు సభ జరిగి ఉంటే ఆ ప్రశ్నలు కూడా వచ్చి ఉండేవి కదా? ఎవరు ప్రశ్న వేశారో వారినే మాట్లాడించి ఉంటే సమయం సరిపోయేది కదా? ఇలా అయితే భవిష్యత్తులో ప్రశ్నలు పోతాయనే ఆనవాయితీ ఏర్పడిపోతుంది.

మిస్టర్ ఛైర్మన్ : అందుకనే ప్రశ్నలను పోస్ట్‌పోన్ చేశాము. We will take-up remaining five questions.

శ్రీ బి. చంగల్ రాయుడు : పోస్ట్‌పోన్ చేస్తే చివరి రోజున ప్రశ్నలు ఖతమ్ అయిపోయినట్లే కదా సార్. ఏ రోజుకారోజు టైం టేబుల్ మెయింటైన్ చేస్తుంటే బాగుండేది కదా?

మిస్టర్ ఛైర్మన్ : చేద్దాము.

శ్రీ విటపు బాల సుబ్రహ్మణ్యం : లేదంటే, రోజుకి 5 ప్రశ్నలు మాత్రమే పెట్టండి. వాటిమీదే మాట్లాడదాము. ఈ విధంగా అయితే, అవకాశం ఉండి కూడా ప్రశ్నలు పోస్ట్‌పోన్ అవుతున్నాయి.

మిస్టర్ ఛైర్మన్ : మనమే కొంచెం తగ్గించుకుంటే బాగుంటుంది.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : కాదు సార్, రోజుకి 10 ప్రశ్నలు అన్నారు. 15 రోజులకి 150 ప్రశ్నలు రావాలి కదా? మరి ఇప్పుడు 145 మాత్రమే వస్తున్నాయి.

మిస్టర్ ఛైర్మన్ : సుబ్రహ్మణ్యం గారూ, కూర్చోండి. ఫస్ట్ క్వశ్చన్‌కి 25 నిముషాలు పట్టింది. It depends upon adjustment. ఒక్కళ్లు మాట్లాడితే, అందరూ వరసగా మాట్లాడతారు.

శ్రీ టి.డి. జనార్ధన్(నామినేటెడ్) : ఒక్క ప్రశ్నకే 25 నిముషాలు ఇచ్చే బదులు ముందునుంచే రెగ్యులేట్ చేయండి. ఆ విధంగా అన్ని ప్రశ్నలూ పూర్తయ్యేలా చూడండి.

మిస్టర్ ఛైర్మన్ : ముందు నుండీ అంటే ఉ. 10.00 గం. నుంచా? ఆ పని నేను 2007 వ సంవత్సరం నుండి చేస్తున్నాను.

శ్రీ పయ్యావుల కేశవ్(స్థానిక సంస్థలు– అనంతపురం) : సార్, మీరు బాగా చేస్తున్నారు. సభలో అప్పుడప్పుడూ ఇలాంటివి జరుగుతూ ఉంటాయి. అప్పుడప్పుడూ సభ మన కంట్రోల్‌లో ఉండదు.

మిస్టర్ ఛైర్మన్ : బాల సుబ్రహ్మణ్యం గారు, రాయలసీమలో ' షరా మామూలే' అని అంటారు. ఇలాగే జరుగుతూ ఉంటుంది అనే అర్థంలో వాడతారు.

శ్రీ పయ్యావుల కేశవ్ : అప్పుడప్పుడూ డీవియేషన్స్ తప్పవు సార్.

మిస్టర్ ఛైర్మన్ : ఏదో ఒక ప్రశ్న వస్తుంది. ఇందాక స్కిల్ డెవలప్‌మెంట్ మీద ప్రశ్న వచ్చింది. దానిపై చాలాసేపు మాట్లాడారు. Minister was able to convince also. అట్లా అడ్జస్ట్ చేసుకోవాలి మనం. బాల సుబ్రహ్మణ్యం గారూ, మీరంతా పండితులు, టీచర్లు. అర్థం చేసుకోవాలి.

శ్రీ బి. చంగల్ రాయుడు : టీ బ్రేక్ వల్ల 45 నిముషాలు పోయింది. అంతే సార్. అంతకుమించి ఏమీ లేదు. టీ లేకపోతే ఏమన్నా కొంప మునిగిపోతుందా?

మిస్టర్ ఛైర్మన్ : చంగల్ రాయుడూ, తప్పకుండా చేద్దాము. కూర్చోండి.

శ్రీ పయ్యావుల కేశవ్ : టీ కోసం కాదు కదా? ఛైర్మన్ గారు కూడా గవర్నర్ స్పీచ్ మీద రిప్లై గురించి ఏ పార్టీకి ఎంత సమయం ఇవ్వాలనేది చూసుకోవాలి కదా? ఆయా పార్టీల వారిని కన్సల్ట్ చేయాలి. దానికి కొంత సమయం పడుతుంది.

శ్రీ బి. చంగల్ రాయుడు : 9 సంవత్సరాల అనుభవం ఉంది ఆయనకు. ఆయనకు తెలియదా ఇవన్నీ.

12.10 PM

MR. CHAIRMAN:

**ANNOUNCEMENT**

I am to announce to the House that Working Lunch has been arranged at 1.00 P.M. today for the Hon'ble Members in the Dining Hall of Jubilee Hall. All the Members are requested to participate in the working Lunch. Press is also invited to the Lunch.

**2.సంతాప ప్రతిపాదన**

“ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనపరిషత్తు మాజీ సభ్యులు శ్రీ వెంట్రాప్రగడ రామారావు గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.”

శ్రీ వెంట్రాప్రగడ రామారావు గారు కృష్ణాజిల్లా జుజ్జువరం గ్రామంలో తేది. 12.12.1935 న జన్మించారు. ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్ర భారతీయ జనతాపార్టీ అధ్యక్షుడిగా, భారతీయ జనతాపార్టీ జాతీయ ఉపాధ్యక్షుడిగా, భారతీయ జనతాపార్టీ క్రమశిక్షణా సంఘం ఛైర్మన్‌గా వ్యవహరించారు. 2002 నుండి 2007 సంవత్సరం వరకు సిక్కిం రాష్ట్ర గవర్నర్‌గా కూడా ఆయన సేవలందించారు. హైదరాబాద్ పట్టభద్రుల నియోజకవర్గం నుండి 1966, 1972, 1978 మరియు 1984 సంవత్సరాలలో నాలుగుసార్లు ఆంధ్రప్రదేశ్ శాసనమండలికి ఎన్నికయ్యారు.

శ్రీ వెంట్రాప్రగడ రామారావు గారు 17.01.2016 వ తేదీన 80 సంవత్సరాల వయస్సులో హైదరాబాదులో మరణించారు.

వీరి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ రెండు నిమిషాల పాటు మౌనం పాటిద్దాము.

(సభ రెండు నిమిషాల పాటు మౌనం పాటించింది.)

Item No.III - All the papers listed in the Agenda are deemed to have been laid on the Table of the House.

**3.PAPERS LAID ON THE TABLE:**

1. A copy of the 41st Annual Report & Accounts of the Leather Industries Development Corporation of Andhra Pradesh Limited, for the Year 2013-2014, as required under Section 619-A(3) of the Companies Act, 1956.

2. Copies of the Audit Reports of the Andhra Pradesh Pollution Control Board, for the years 2011-2012, 2012-2013 and 2013-2014, as required under Section 619-A of the Companies Act, 1956.

Now, we will continue discussion on Motion of Thanks on Governor’s Address.

శ్రీ సి. రామచంద్రయ్య(శాసనసభా నియోజకవర్గం) : అధ్యక్షా, మన సభలో బిజినెస్ ఎక్కువగా లేదని రెండు, మూడు రోజులపాటు ఈ సభకు బ్రేక్ ఇవ్వడం కోసం బిజినెస్ అడ్వయిజరీ కమిటీ సమావేశంలో నిర్ణయం తీసుకోవడం జరిగింది. గవర్నరు గారి ప్రసంగంపై ధన్యవాద తీర్మానంలో, it is a privilege for the Members, they can talk anything under the sky. రాష్ట్రంలో ఉండే సమస్యలు ఏవైనా ప్రభుత్వం దృష్టికి తేవడానికి, ప్రభుత్వం సమాధానం ఇవ్వడానికి అవకాశముంటుంది. కాబట్టి మీరు ఇక్కడ constraint of time అనేది పెట్టడం కరెక్టు కాదు. Members should be allowed maximum time to express their opinions. ప్రజాస్వామ్యంలో రాష్ట్రపతి లేదా గవర్నర్ గారి ప్రసంగం, దానిపై ధన్యవాద తీర్మానం, దానిపై ప్రభుత్వం సమాధానం, బడ్జెట్‌పై సమాధానం ఈ రెండూ చాలా కీలకమైనవి. దానికి ముఖ్యమంత్రి గారు రాకుండా ఎవరో ఒక మంత్రి సమాధానం చెబితే ఈ

సభను undermine చేసినట్లుంది. అంతేగాక, దాని ప్రాధాన్యతను మీరు undermine చేసినట్లుంది. It is the opinion of all the Members that CM should attend and give the reply. ఈ రెండూ ఉంటేనే, otherwise we will have our own option of participating in the debate.

ముఖ్యమంత్రిగారు ఆ సభలో బిజీగా ఉంటారు కాబట్టి ఆయన వెసులుబాటును బట్టి ఈ సభలో సమాధానం రేపు ఇచ్చినా ఫర్వాలేదు. ఈరోజే సమాధానం ఇవ్వాలని లేదు.

మిస్టర్ ఛైర్మన్ : రేపు బడ్జెట్ ప్రజంటేషన్ ఉంది కదా? శ్రీనివాసులు గారూ, మీరు మాట్లాడండి.

శ్రీ సి. రామచంద్రయ్య : సార్, మేము మీ chambers లో మా apprehensions గురించి చెప్పాము, ఫ్లోర్‌పైన కూడా చెబుతున్నాము. అధ్యక్షస్థానం నుంచి మీరు మాకు చెప్పండి సార్.

SRI B. GOPALA KRISHNA REDDY: Sir, he can give suggestions but he cannot insist.

శ్రీ ఎం.వి.యస్.శర్మ (పట్టభద్రుల నియోజకవర్గం– శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ పట్నం)(మైకు లేకుండా) : సార్, మా apprehensions విన్న తర్వాత ముఖ్యమంత్రి గారు ఈ సభకు వచ్చి చెప్పదలచుకున్నారో, లేదో ఆయన intentions గురించి మాకు తెలియాలి. తర్వాత మేము ఏమి చేయదలచుకున్నామో అది చేస్తాము.

SRI C.RAMACHANDRAIAH: Hon'ble Minister is under wrong perception. I never insisted the Chair. You please tell us your decision. We will take our own option. అది కూడా మేము అడగలేకుంటే ఎట్లా? మీ ఆలోచన ఏమిటి, మీ నిర్ణయం ఏమిటో చెబితే, దానిపై మా విధానం మాకు ఉంటుంది.

శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి : మీరు అడగడానికి మీకు హక్కుంది కాబట్టి మీరు అడుగుతున్నారు. మేము వారికి తెలియపరుస్తాము. వీలుంటే వారు ఖచ్చితంగా వస్తారు.

శ్రీ ఎం.వి.యస్.శర్మ (మైకు లేకుండా) : సార్, ఇది పెద్దలసభ. ఈ సభకు సంవత్సరంలో ఒక గంట అయినా వారికి రావడానికి ఖాళీ ఉంటుందో, లేదో మాకు తెలియాలి. ఈ సభంటే ఏమాత్రం గౌరవం లేని పరిస్థితిని మనం చూస్తున్నాము.

శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి : ఆయన రారని మీరు ఎందుకు అనుకుంటున్నారు?

SRI C.RAMACHANDRAIAH: Because, we have been informed to that effect. ఊరికనే apprehensions తెచ్చుకునేవాళ్లం కాదు. చాలా ముఖ్యమైన అంశాలు ఉంటాయి కాబట్టి ముఖ్యమంత్రిగారు అక్కడ చాలా బిజీగా ఉంటారు. ఈరోజు లేదా రేపు, రేపు కుదరకపోతే, ఎల్లుండి ఆయన వెసులుబాటును బట్టి సమాధానం చెప్పమనండి.

శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి : ఈ సభ మీద గౌరవంతో ఆయన ఖచ్చితంగా వస్తారు.

శ్రీ సి. రామచంద్రయ్య : 11 గంటలవరకూ మేము వేచి ఉంటాము. ముఖ్యమంత్రి గారు వచ్చి సమాధానం చెబుతారు. Sir, we need information from the Chair.

MR. CHAIRMAN: I passed it on to the Minister. (మంత్రిని ఉద్దేశిస్తూ) ముఖ్యమంత్రి గారికి convey చేయండి.

SRI C.RAMACHANDRAIAH: I am not directing the Chair. As an opposition leader I have got every right to get information from the Chair. దానిపై సభలో participation గురించి మా నిర్ణయం ఆధారపడి ఉంది. సభ్యులు వారియొక్క అభిప్రాయాలను వెల్లడించడానికి ఎక్కువ సమయం ఇవ్వడం, ముఖ్యమంత్రిగారు వచ్చి సమాధానం ఇవ్వడంపై మాకు సమాచారం ఇవ్వండి సార్. ముఖ్యమంత్రి గారికి నేడు వీలు కాకపోతే రేపు లేదా ఎల్లుండి వచ్చి సమాధానం ఇవ్వమనండి. మేము కాదని అంటున్నామా?

మిస్టర్ ఛైర్మన్ : (మంత్రిని ఉద్దేశిస్తూ) మీరు వారికి convey చేయండి.

డా.పి.నారాయణ : సార్, నేను convey చేస్తాను.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం (మైకు లేకుండా) : సార్, ఈ సభలో మాట్లాడితే ప్రెస్‌లో ఏమీ రాదు. ఈ సభ ఉందని కూడా లేదు. మేము మాట్లాడిన దానికి విలువ ఉంటుంది అని అనుకుంటే కదా మేము మాట్లాడగలం. మరి ఈ సభ ఎందుకు సార్? మేము ఇక్కడకు వక్తృత్వ పోటీలకు రాలేదు. మేము ఇక్కడకు రాజకీయాల గురించి మాట్లాడడానికి వచ్చాము.

SRI P. KESHAV: Sir, We appreciate your concern. తెలుగుదేశం పార్టీ సభ్యుడి ప్రతిపాదనకు ధన్యవాదాలు తెలిపే తీర్మానంలో మేమున్నాము.

శ్రీ సి. రామచంద్రయ్య : శ్రీనివాసులు గారిని గంటసేపు మాట్లాడమని చెప్పండి, మాకు అభ్యంతరం లేదు.

శ్రీ పయ్యావుల కేశవ్(మైకు లేకుండా) : వారు సుదీర్ఘంగా చెప్పింది మేము విన్నాము. ఒక్క నిమిషం మమ్మల్ని కూడా మాట్లాడనీయండి. మీ సమయం వచ్చేవరకూ మీరు వేచియుండండి. మాకు ఇచ్చిన సమయంలోనే మీకు నిర్ణయం చెప్పాలంటే ఎలా?

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం (మైకు లేకుండా) : ఎక్కువ సమయం ఇవ్వాలని మేము కూడా అంటున్నాము. మీకూ వస్తుంది, మాకు కూడా వస్తుంది. ఇరువురం మాట్లాడదాము.

శ్రీ పయ్యావుల కేశవ్ (మైకు లేకుండా) : మీరు ఇప్పుడు చెప్పారు. Let it be communicated, consulted and get information.

శ్రీ సి. రామచంద్రయ్య : సార్, chamber నుండి ఇది వస్తోంది. అజెండాలో కూడా CM will give the reply' అని ఉంది.

మిస్టర్ ఛైర్మన్ : వారికి కమ్యూనికేట్ చేస్తారు, మాట్లాడదాము.

శ్రీ సి. రామచంద్రయ్య : సార్, ఆ కమ్యూనికేషన్ పైన మా నిర్ణయం ఆధారపడి ఉంది.

ఉ.12.20

మిస్టర్ ఛైర్మన్ : ఆ సమాచారం వచ్చేవరకూ సభ్యులు మాట్లాడతారు కదా.

శ్రీ సి.రామచంద్రయ్య : సార్, ఈ విధంగా మీరే ప్రొటెక్ట్ చెయ్యకుంటే ఎలా? సభ sanctityని మెయింటైన్ చెయ్యకపోతే ఎలా?

మిస్టర్ ఛైర్మన్ : మంత్రిగారు సభలోనే ఉన్నారు. వారు మాట్లాడతారు. ఇంకా సమయముంది కదా.

SRI C. RAMACHANDRAIAH: Sir, how the Government will keep the Chair in dark totally? You have no information whether the CM is going to answer or the Minister is going to answer. What time they will come? What is this Sir?

MR CHAIRMAN: Your concern is communicated. He will go and consult. Do you want to block the discussion?

SRI C. RAMACHANDRAIAH: Why should I block the discussion? ఆయన ఎంత సమయం తీసుకుంటే అంతా మీరు ఇవ్వండి. మాకు అభ్యంతరంలేదు. ముఖ్యమంత్రిగారు వస్తున్నారా లేదా అనేది మాకు తెలియాలి.

శ్రీ పి.జె.చంద్రశేఖర్‌రావు: సార్, సభకు, ఛైర్మన్‌గారికి ఉన్న గౌరవాన్ని దృష్టిలో పెట్టుకుని ఇక్కడ జరిగినటువంటి డిబేట్‌కు ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పకపోతే వారిబదులు ఇతర మంత్రులెవరైనా చెప్తే ఈ సభా గౌరవానికి, సాంప్రదాయానికి కూడా విరుద్ధమనే విషయాన్ని మీ దృష్టికి తీసుకు వస్తున్నాను. ఇప్పటికైనా సరే అటువంటి పద్ధతిని మార్చుకోవడానికి అవకాశమున్నది. మంత్రిగారు ప్రయత్నం చేస్తాము, పిలిపిస్తామని చెప్తున్నారు. ఈరోజు కాకపోతే రేపైనా సరే చెప్పమనండి.

(అంతరాయం)

వారికి అవకాశమున్నప్పుడే సమాధానం ఇవ్వమనండి.

శ్రీమతి పమిడి శమంతకమణి : ముందు సభ్యుడిని మాట్లాడనివ్వండి.

శ్రీ సి.రామచంద్రయ్య : ఆయన మాట్లాడడానికి మేము ఇబ్బంది పెట్టడంలేదు. మాట్లాడనివ్వండి. ఇక్కడ డిసైడ్ కావాలి. మీరు ఇష్టమొచ్చినట్లు సభను నడుపుతామంటే ఎట్లా? అది వీలుకాదు.

శ్రీ పి.జె.చంద్రశేఖర్‌రావు : ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పాలని అడుగుతున్నాము.

శ్రీ కంతేటి సత్యనారాయణరాజు(నామినేటెడ్) : అధ్యక్షా, గతంలో చెన్నారెడ్డి, ఎన్.టి.రామారావుగారి సమయంలో మనం చూశాము. వాళ్ళు సభకి వచ్చి ప్రశ్నలకు సమాధానాలు కూడా చెప్పడం జరిగేది. ఇప్పుడు ఈ నాయకులకు కౌన్సిలంటే చాలా చిన్నచూపు ఉంది. ఈ సభ ఉండాలా, లేదా అనేది కూడా తేల్చుకోండి.

MR. CHAIRMAN: The Chief Minister has said more than once that పెద్దల సభ అంటే నాకు చాలా గౌరవముంది. ఇక్కడ కూర్చుంటాను అన్నీ వింటాను. ఇక్కడ మంచి చర్చ జరుగుతుంది. ఇక్కడ ఇబ్బందేమీ లేదని వారు ఈ హౌస్‌లో ఫ్లోర్‌మీద కూర్చుని నాలుగైదుసార్లు చెప్పారు. ముఖ్యమంత్రిగారికి గౌరవం లేదని రాజుగారు చెప్తున్నారు కానీ అది కరెక్టుకాదు.

శ్రీ పి.జె.చంద్రశేఖర్‌రావు : ఆ సభలో ఇబ్బంది ఉంది కాబట్టి ముఖ్యమంత్రిగారు అక్కడుంటారు. ఈ సభలో ఇబ్బంది లేదు కాబట్టే ఆయన ఇక్కడకు రారా?

(అంతరాయం)

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి(శాసనసభా నియోజకవర్గం): గత సమావేశాల్లో రెండుగంటలు ఇక్కడే కూర్చుని మాట్లాడారు కదా.

శ్రీ పి.జె.చంద్రశేఖర్‌రావు : గత సమావేశాల గురించి కాదు. ఈ సారి సమావేశాల గురించి చెప్తున్నాము. గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు చెప్పే విషయంలో ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పకపోతే మొత్తం ప్రాసెస్‌కు విలువ ఉంటుందా. వారికి ఎప్పుడు అవకాశముంటే అప్పుడే చెప్పమనండి. మేము ఇప్పుడే రమ్మని చెప్పడంలేదు. బిజినెస్‌లో కూడా ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్తారని ఉన్నది. పెద్దలందరూ మాట్లాడతారు. వారికి ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పకపోతే సీరియస్‌నెస్ ఏమి ఉంటుంది?

శ్రీ సి.రామచంద్రయ్య : అధ్యక్షా, ఈ సభను నడపడానికి మీకు కొన్ని అధికారాలు, బాధ్యతలు ఉన్నాయి. కానీ టోటల్‌గా మిమ్మల్ని డార్క్‌లో పెట్టి సభను ఏ విధంగా నడుపుతారు?

మిస్టర్ ఛైర్మన్ : నన్నేమీ డార్క్‌లో పెట్టలేదు.

SRI C. RAMACHANDRAIAH: Then, are you aware at what time the CM will come? Or who is going to answer?

మిస్టర్ ఛైర్మన్ : నాకు తెలిసినంతవరకు అంజయ్యగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆయనకు బదులుగా వేరే మంత్రిగారు మాట్లాడారు.

శ్రీ కంతేటి సత్యనారాయణ రాజు : కానీ రోజూ అంజయ్యగారు సభలో కూర్చునే వారు. సభా మర్యాదని కాపాడారు ఆయన.

మిస్టర్ ఛైర్మన్ : ప్రభుత్వం వారి వెసులుబాటుకోసం ఒక మంత్రిబదులు ఇంకొకరు వస్తారు. ఆయన వచ్చినప్పుడు అడగచ్చు.

శ్రీ సి.రామచంద్రయ్య : సార్, హౌస్ అనుమతితో ఏమైనా నిర్ణయం తీసుకోవచ్చు. అది తప్పుకాదు. కానీ మీరు ప్రభుత్వంకన్నా ఎక్కువగా ప్రభుత్వాన్ని డిఫెండ్ చేస్తుంటే మేము మాత్రం ఏం చేయగలము! ఇంకెందుకు. You seem to be more loyal to the king than king himself. ఈ విధంగా ప్రభుత్వాన్ని రక్షిస్తుంటే ప్రతిపక్ష వాయిస్‌ను ఎక్కడ వినిపించాలి? ఇది మంచిది కాదు. సార్, ఎంతకాలమని మాకుండే ప్రివిలెజస్ అన్నీ వదులుకుంటాము.

శ్రీ పి.నారాయణ : రామచంద్రయ్యగారూ, అప్పుడే అరగంట అయిపోయింది.

శ్రీ పి.జె.చంద్రశేఖర్‌రావు : సార్, సభా గౌరవాన్ని కాపాడాల్సిన విషయంలో మీకు మేము పూర్తిగా సహకరించాల్సిన అవసరమున్నది. మాకు మీరు కూడా సహకరించాల్సిన అవసరముంది.

మిస్టర్ ఛైర్మన్ : సభా గౌరవమంటే చర్చ జరగాలి. మీరు చెప్పారు. మంత్రిగారు సమాచారం పంపించారు. ఆయనకు వీలుంటే వస్తారు. లేకపోతే సమాచారం పంపిస్తారు.

శ్రీ పి.జె.చంద్రశేఖర్‌రావు : సార్, ముఖ్యమంత్రిగారు సమాధానం ఇస్తారని తమరు బిజినెస్‌లో చెప్పారు.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ : నిన్నకూడా అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తీర్మానం ప్రతిపాదిస్తున్నారని ముఖ్యమంత్రిగారిపేరుమీద వచ్చింది. కానీ మహిళాశాఖమంత్రిగారు వచ్చారు. As per delegation, batch of Ministers are coming and answering.

(అంతరాయం)

శ్రీ బి.చంగల్‌రాయుడు : అజెండా ఎవరు రాశారు సార్?

శ్రీ పి.నారాయణ : ముఖ్యమంత్రిగారికి ఈ సభంటే గౌరవముంది. అచ్చెన్నాయుడు గారిని చేయమన్నారు. ఇప్పుడు మీరు అడిగారు. తప్పకుండా సార్‌కి సమాచారం పంపిస్తాము. మళ్ళీ మీకు తెలియపరుస్తాము.

SRI C. RAMACHANDRAIAH: Sir, this is not the way to run the House. I am extremely sorry, with anguish I am telling. With utmost respect to the Chair I am telling. This is not the way. ఇదేం పద్ధతి సార్. అధ్యక్షులవారికి ఎలాంటి సమాచారంలేదు. ఎవరొస్తున్నారో, ఏ సమయంలో వస్తారో తెలియదు.

మిస్టర్ ఛైర్మన్ : మీరెలా అనుకుంటారు నాకు సమాచారం లేదని? నాకు సమాచారముంది.

(అంతరాయం)

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : సార్, ఈ రోజు ఎంతమంది మంత్రులున్నారు? అసలు ఈ సభకు గౌరవంలేదని మాకే అనిపిస్తే ఇంక మేమేమి మాట్లాడగలము!

మిస్టర్ ఛైర్మన్ : సభకు గౌరవముందండి. మనమెందుకు లేదనుకోవాలి?

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : మేము వాయిదా తీర్మానాలిచ్చి, ధర్నాలుచేసి వెల్ దగ్గరకు వస్తేనే గుర్తింపు రావలసిందేనా? మాకు కూడా ఏదో సమాచారం రావాలని ఉంటుంది కదా.

(అంతరాయం)

శ్రీ సి.రామచంద్రయ్య : మంత్రులు మాట్లాడాల్సింది. వేరే సభ్యులందరూ మాట్లాడతారు. అసలు మీరేమీ నియంత్రించరు.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : మేముకూడా అక్కడ ఎన్నికై వచ్చినవాళ్ళమే కదా. ఇక్కడేదో చెప్తాము చేస్తారు. ఏదో వింటారనే ఉద్దేశంతో వచ్చినటువంటి వాళ్ళమే కదా. మాకసలు ఆ గుర్తింపు, నమ్మకమే లేకపోతే మేమేమి మాట్లాడాలి సార్ ఇక్కడ. ఇక్కడకు దేనికిరావాలి? కాబట్టి ఇది ఏదో స్వంత వ్యవహారం కాదు. ఈ సభ ఎలా ఉండాలనేది తేలాలి. సభ ఉపయోగకరంగా ఉంటుందనుకుంటే ఇక్కడ ఉండాలి. లేకపోతే బయటికి పోవాలి. ఎందుకని సార్ ఇక్కడకు రావడం?

(అంతరాయం)

శ్రీ గౌనివారి శ్రీనివాసులు(నామినేటెడ్): నేను మాట్లాడాలి సార్.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం: అయ్యా, మీరే మాట్లాడండి. మేమందరం మానేస్తాం. అవసరంలేనిచోట మాట్లాడాల్సిన అవసరమేమీ లేదు. మీరు ఎంతసేపైనా మాట్లాడండి. మేము వింటాము. బహుశా మీరు మాట్లాడేటప్పుడు చివరిదాకా వినేవాళ్ళము మేమే.

శ్రీ గౌనివారి శ్రీనివాసులు : మిమ్మల్ని పొమ్మని ఎవరూ చెప్పలేదు సార్.

(అంతరాయం)

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : మీరు మాట్లాడేటప్పుడు వినేది మేమే. నిన్న కూడా మీరు మాట్లాడేటప్పుడు చిట్టచివర ఉన్నది కూడా మేమే. మేము ఆ రకంగా ఉంటాము. కానీ మాకైతే చాలా బాధగా ఉంది.

మ.12.30

## 4.గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానము (కొనసాగింపు)

శ్రీ గౌనివారి శ్రీనివాసులు : ఆంధ్ర రాష్ట్రంలో నివసిస్తున్న సామాన్య మానవుల కనీస అవసరాలు, సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని, అదేవిధంగా అన్ని రంగాలలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపే దిశగా రాష్ట్ర ప్రథమ పౌరుడు, గౌరవనీయులైన గవర్నర్‌గారు గత శనివారం సభ నుద్దేశించి చేసిన ప్రసంగానికి ముందుగా నా గౌరవ పూర్వక ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. తెలుగు జాతి చరిత్రలో ఒక కీలక మలుపు ముంగిట్లో ప్రస్తుతం ఉన్నాం. రాష్ట్ర విభజన తరువాత పాత పేరుతో ఏర్పడిన కొత్త రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ శాసనసభ సమావేశాల్లో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే అవకాశం నాకు రావటం సంతోషంగా ఉంది. విభజన దరిమిలా చెల్లాచెదురైన శిథిల పునాదుల నుంచి స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణానికి ప్రభుత్వం వేసిన బాటల వివరాలు గవర్నర్ గారి ప్రసంగం ద్వారా తెలియజేయడం జరిగింది.

లోటు బడ్జెట్... రాజధాని నిర్మాణం ఎక్కడో, ఆదాయం ఎంతో తెలియదు, అప్పుల కుప్పలు. అనేక సమస్యల నుండి బయటపడేందుకు "కారు చీకటిలో కాంతిరేఖగా" తెలుగుదేశం ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ప్రజలలో భరోసా నింపింది. ఆర్థిక అసమానతలు తగ్గించి, అవినీతి రహిత, ఆరోగ్య కర, ఆనందదాయక సమాజం ఏర్పడేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంది. తాత్కాలిక కష్టాలను అధిగమించి, సుదీర్ఘ లక్ష్యాలను చేరుకుని, స్వర్ణాంధ్రప్రదేశ్ కల సాఫల్యం చేసేందుకు అడుగులు వేయటం జరుగుతుంది.

రైతులకు రూ. లక్షన్నర వరకు రుణమాఫీతో పాటు కాపులకు రిజర్వేషన్లు, రాష్ట్రంలో రెండంకెల వృద్ధిరేటు సాధించడం, కరవును సమర్థంగా ఎదుర్కోవడం, పారిశ్రామికంగా రాష్ట్ర సమ్మిళిత అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషిచేస్తోందంటూ గవర్నర్ ప్రసంగించడంతో ప్రజలలో భరోసా నింపింది.

బడుగు, బలహీనులు ఆనందించే మరొక ముఖ్యమైన అంశం ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు వార్షిక చెల్లింపుల నుండి నెలవారీ చెల్లింపులకు మార్చడం. ఎస్సీ, ఎస్టీ, బీసీ, బడుగు బిడ్డలకు నెల జీతంలాగ, తిరుగులేని ఊరటగా, నెలవారీ స్కాలర్‌షిప్‌లతో, బడి చదువుల్లో బాసటగా నిలబడిన చంద్రబాబు ప్రభుత్వానికి మనమంతా అండగా నిలబడాలి. చంద్రన్న ప్రభుత్వం పది కాలాలు చల్లగా ఉంటుందంటే, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ బడుగు బిడ్డలు పదికాలాల పాటు చల్లగా బతుకుతారని అర్థం. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ బిడ్డల ఉద్యోగ అవకాశాల కోసం గట్టి చర్యలు గవర్నర్ గారి ప్రసంగంలో స్పష్టమైనాయి. వారిలో నైపుణ్య శిక్షణ

ఇచ్చి నైపుణ్యాలను పెంచడం వారి ఉద్యోగ సాధనకు ప్రభుత్వం చేదోడుగా నిలవడమే. దళిత బిడ్డల్ని చంద్రబాబుగారి ప్రభుత్వం అంబేద్కర్ ఓవర్‌సీస్ విద్యా నిధి పథకం ద్వారా పది విదేశాలలోఉన్నత విద్యాభ్యాసంకు పంపిస్తోంది. సంక్షేమ హాస్టళ్లన్నీ రెసిడెన్షియల్ పాఠశాలలుగా మార్చుతున్న రాష్ట్రప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను.

అదే విధంగా నిన్నటిరోజు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా సోదరీమణులందరికీ, ప్రత్యేకంగా సభలో ఆశీనులైనటువంటి మహిళా సోదరీమణులందరికీ మహిళా దినోత్సవ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియచేసుకుంటున్నాను.

మనందరమూ అనేక సార్లు చర్చించిన విషయమే అయినా, రాష్ట్ర విభజన తాలుకు కష్టనష్టాలు మనం అనుభవిస్తున్నంతకాలం పదే పదే గుర్తొచ్చే విషయాలను ఒక్కసారి మననం చేసుకోవాలి. స్వతంత్ర భారతదేశ చరిత్రలో ఎప్పుడూ జరగని విధంగా, అశాస్త్రీయంగా, అడ్డగోలుగా అన్నపూర్ణగా భాసిల్లుతున్న ఆంధ్రరాష్ట్రాన్ని విభజించి, 58% జనాభా ఉన్న మన రాష్ట్రానికి కేవలం 46% రాబడులను మాత్రమే కేటాయించి, మరో ప్రక్క రాజధాని కూడా లేకుండా చేసి, దాదాపు 16000 కోట్ల రెవిన్యూ లోటుతో అప్పటి పాలకులు ఈ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారు. ఇటువంటి రాష్ట్రాన్ని బాగు చేయాలంటే, జరిగిన నష్టాన్ని నివారించుకోవాలంటే, ఈ రాష్ట్రాన్ని తిరిగి గాడిలొ పెట్టే శక్తి, ఓర్పు, చతురత, సమర్థత చంద్రబాబు నాయుడుకు మాత్రమే ఉందన్న ఒకే ఒక్క నమ్మకంతో ఆంధ్ర రాష్ట్ర ప్రజలు తెలుగుదేశం పార్టీకి అధికారాన్నిచ్చారు. సంక్షోభంలో కూడా ఒక అవకాశం ఉంటుందన్న సూక్తిని దృఢంగా నమ్మేటటువంటి మన ముఖ్యమంత్రి, రాష్ట్ర ప్రజలు తనపై ఉంచిన అపారమైన నమ్మకాన్ని దైవానుగ్రహంగా భావిస్తున్నాను. " అనుకున్నది సాధించాలంటే తీవ్ర తపనే కాదు.. ఎంతో ధైర్యం ఉండాలి " అన్న వివేకానుందుడి ఆలోచనలను నిజం చేస్తూ, అధికారంలోకి వచ్చిన 21 నెలల్లో అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు పరుస్తూ, వినూత్న విధానాలతో, సర్వం కోల్పోయి, కట్టుబట్టలతో నడి రోడ్డుపై నిలబడ్డ పరిస్థితి నుండి, ఒక వైపు ఆర్థిక లోటు వల్ల అడుగడుగునా అవరోధాలు ఎదురవుతున్నా, మొక్కవోని ధైర్యంతో అమలు చేస్తున్న అనేకానేక కార్యక్రమాల గురించి మన గౌరవ గవర్నర్‌గారు ఈ సభ ద్వారా రాష్ట్ర ప్రజలకు తెలియజేయడం ఎంతో ఆనందాన్నిస్తోంది. వారి ప్రసంగం ద్వారా, అందులో ప్రస్తావించిన అనేక కార్యక్రమాల ద్వారా, ఆంధ్ర రాష్ట్ర ప్రజలలో తిరిగి ఒక నమ్మకాన్ని, విశ్వాసాన్ని నిర్మింపజేసే ప్రయత్నం చేయడం మళ్లీ ఈ రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి సాధిస్తుందన్న అభిప్రాయాన్ని ప్రజలలో కల్పించడంలో కృతకృత్యులయ్యారని నేను విశ్వసిస్తున్నాను.

ఈ సందర్భంగా నాకొక్క విషయం గుర్తొస్తోంది. 2012 అక్టోబర్ 2వ తారీఖు, మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా " వస్తున్నా మీకోసం " అంటూ గౌరవ చంద్రబాబు నాయుడు గారు ప్రజలతో మమేకమై వారు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా అవగత పరచుకోవడానికి, "Arise-Awake and stop not till the goal is reached" అన్న వివేకానందుడి మాటల్ని నిజం చేస్తూ, హిందూపూర్‌లో పాదయాత్ర ప్రారంభించి నిర్విరామంగా 208 రోజుల పాటు 16 జిల్లాల మీదుగా 2817 కిలో మీటర్లు మండుటెండల్ని కూడా లెక్క చేయకుండా తిరగడం జరిగింది. ఈ హైదరాబాద్ నుండి ఢిల్లీకి వెళ్లాలంటే 1530

కి.మీ. మాత్రమే. అయితే కన్యాకుమారి నుండి జమ్మూ కాశ్మీర్ వరకు వెళ్లాలంటే 2800 కి.మీ. ప్రయాణం. మరి అంత దూరాన్ని మన రాష్ట్రంలోని 13 జిల్లాలోనూ నడిచి ఆనాడు ప్రజల కష్టాలు నేరుగా గమనించిన వాడిగా, రైతులు పడుతున్న బాధల్ని చూడలేక అధికారంలోకి వస్తూనే రైతు రుణమాఫీపైనే తొలి సంతకమని ప్రకటించి, ఆ తదనంతరం లోటు బడ్జెట్ రాష్ట్రం ఏర్పడినప్పటికిన్నీ, 25,100 కోట్ల మాఫీకి బాధ్యత వహిస్తూ, అందులో ఇప్పటి వరకు 7433 కోట్లు, ఇచ్చిన మాటకు కట్టుబడి రైతు రుణమాఫీకి చెల్లించిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కింది.

ఒక్కోసారి ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలు, ఊహించిన దానికంటే ఎక్కువ ఫలితాలు వస్తాయనడానికి మంచి ఉదాహరణ చిత్తూరు జిల్లాలో అమలు జరిగిన నీరు-చెట్టు కార్యక్రమం. గత నవంబర్ మాసంలో కురిసిన వర్షాలకు బ్రహ్మాండంగా నీటి నిల్వలతో జిల్లాలో రైతాంగం వ్యవసాయ పనుల్లో నిమగ్నమై ఉన్నారు. ఇప్పటివరకు 28.8% అత్యధిక వర్షపాతంతో చిత్తూరు జిల్లా రాష్ట్రంలోనే అత్యధికంగా వర్షాలు పడ్డ జిల్లాగా ఉందని చెప్పడానికి ఆ ప్రాంత వాసిగా సంతోష పడుతూ.. అదేవిధంగా పంట సంజీవనిల నిర్మాణంతోపాటు వర్షాకాలానికి ముందు 8 మీటర్లు, వర్షాకాలం తర్వాత 3 మీటర్లు భూగర్భ జలమట్టం ఉండాలనే దీర్ఘకాల లక్ష్యంతో పని చేస్తున్న ప్రభుత్వం తప్పకుండా ప్రజల మెప్పు పొందుతుంది. “జాబు కావాలంటే బాబు రావాలని” యువతంతా ఆ నాడు ముక్త కంఠంతో పలికి ఈ ప్రభుత్వానికి మద్ధతిచ్చారు. దుర్మార్గపు విభజన కష్టాల నుండి రాష్ట్రాన్ని గట్టెక్కించే ప్రయత్నం చేస్తూనే, ఇటీవల " విశాఖపట్నం 2016 సన్‌రైజ్ ఆంధ్రప్రదేశ్ ఇన్వెస్ట్‌మెంట్ మీట్ " కార్యక్రమాన్ని చూస్తే యువత ఉపాధి కల్పనకు ప్రభుత్వం ఎంత ప్రాధాన్యతనిస్తుందో అవగతమవుతుంది. ప్రపంచంలోని 41 దేశాల నుండి 300 మంది విదేశీ ప్రతినిధులతో సహా దాదాపు 1400 కంటే ఎక్కువ మంది ఈ కార్యక్రమంలో పాల్గొనడం, మరి ఇంతలా ఈ కార్యక్రమానికి రెస్పాన్స్ ఎలా వచ్చిందంటూ దేశంలో అనేక రాష్ట్రాలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తుంటే, అంతే కాదు 4.67 లక్షల కోట్ల విలువ గల 328 ఎం.ఒ.యు.లు కూడా చేసుకొని, ఈ రాష్ట్రంలో సమీప భవిష్యత్తులో పరిశ్రమలకు, యువత ఉద్యోగ ఉపాధి అవకాశాలకు కొదవ లేదని, బాబు వస్తే జాబు కూడా వస్తుందనే భరోసా గవర్నర్ గారి ప్రసంగం ద్వారా యువతలో కల్గిందని తెలియజేస్తున్నాను.

అదేవిధంగా మహిళా దినోత్సవం సందర్భంగా మదర్ థెరిస్సా గారిని ఒక్కసారి గుర్తు చేసుకొంటే, ఆమె ఒక మాట చెప్పారు. " Not all of us can do great things, but we can do small things with great love ". ఈ సూక్తిని ఎందుకు స్మరించుకుంటున్నానంటే.. మన రాష్ట్రంలో నెల ప్రారంభమై ఒకటో తేదీ వస్తే మన వృద్ధులు, వికలాంగులు, వితంతువులు పొందుతున్న సంతోషం, ఆనందం గుర్తొచ్చి. రూ.200 రూపాయలున్న పెన్షన్‌ను అయిదు రెట్లు చేసి రూ.1000/- లకు, వికలాంగులకు రూ.1500/- లకు పెంచి, అదేవిధంగా, చేనేత, కల్లు గీత, కళాకారులు ఇలాంటి పేద వర్గాలకు, గవర్నర్ గారు చెప్పినట్లుగా దాదాపు 43 లక్షల మందికి రూ.426 కోట్లు ప్రతి నెల ఇళ్ల వద్దనే ఠంచనుగా పించను చెల్లించడం చూస్తుంటే, ఈ ప్రభుత్వానికి పేదల పైన ఉన్నది మదర్ థెరిస్సా చెప్పినట్లు " great love " కాదా అన్నది ఒక్కసారి తెలియజేస్తున్నాను. The hands that helps are holier that the lips that pray - ప్రార్థించే పెదవుల కన్నా సహకరించే కరములు మిన్న అని పెద్దలు చెప్పారు.

ఈ ప్రభుత్వం ఈ కార్యక్రమంలో ఠంఛన్‌గా చేయడం జరుగుతుంది. గత ప్రభుత్వంలో విడో పెన్షన్స్‌ని మగవారు తీసుకోవడం, అదేవిధంగా వికలాంగుల పెన్షన్‌ని వికలాంగులు కాని వారు తీసుకున్న పరిస్థితి, వృద్ధుల పెన్షన్‌ని వృద్ధులు కాని వారు తీసుకున్నటువంటి పరిస్థితులు మార్పుచేసి ఈ–పాస్ విధానం ద్వారా ఎవరికైతే పెన్షన్ ఇవ్వాలో వారికి పెన్షన్ ఇచ్చేవిధంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నటువంటి కార్యక్రమాలను ఒకసారి మనమందరం కూడా గుర్తు తెచ్చుకోవాలనే విషయాన్ని సవినయంగా తెలియజేసుకుంటున్నాను.

స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండీ అనేక మంది రాజకీయ నాయకులు నదుల అనుసంధానం గురించి మాట్లాడారే తప్ప ఈ దేశంలో ఒక్క కార్యక్రమం కూడా జరుగలేదు. ఈ సందర్భంగా నాకు వేమన పద్యమైన "పట్టుపట్టరాదు,పట్టి విడవరాదు, పట్టిన, బిగియపట్ట వలయు...పట్టి విడుచుట కన్న పడి చచ్చుట మేలు... విశ్వధాభి రామ వినుర వేమ అని" గుర్తొస్తోంది.

మ. 12.40

ముఖ్యమంత్రిగారు పట్టిసీమ ప్రాజెక్టుకు సంబంధించి ఏ విధంగా పట్టు బట్టారో, రాత్రింబవళ్ళు అధికారులను, కాంట్రాక్టర్లను పరుగులెత్తించి, నభూతోనభవిష్యతి అన్న చందంగా దాదాపు ఐదున్నర నెలల సమయంలో గోదావరి నదీ జలాలను కృష్ణమ్మలో కలిపి పవిత్ర సంగమాన్ని చేసి చూపించిన ఘనత కేవలం శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుగారికే దక్కింది. ఇది చరిత్రలో లిఖించదగిన గొప్ప స్ఫూర్తిదాయకమైన కార్యక్రమం. ఇదే స్ఫూర్తితో గోదావరి నదీ జలాలు సముద్రంలో వృథాగా కలుస్తున్న జలాలను కృష్ణా డెల్టాకు మళ్ళించటం, తద్వారా, శ్రీశైలం జలాలను రాయలసీమకు మళ్ళించడంలో భాగంగా చేపడుతున్నటువంటి హంద్రీ–నీవా మరియు గాలేరు–నగరి ప్రాజెక్టులను కూడా ఈ ఏడాది జూన్ కల్లా పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకోవడం చూస్తుంటే, రైతు ప్రయోజనాల కోసం ఈ ప్రభుత్వం ఎంత చిత్తశుద్ధితో ఉందనేది అర్థమవుతుంది అధ్యక్ష. అపర భగీరధుడిలాగా శ్రీ నారా చంద్రబాబు నాయుడుగారు మన ముఖ్యమంత్రివర్యులు ఎక్కడ శ్రీశైలం, ఎక్కడ కంభం, ఎక్కడ కుప్పం. శ్రీశైలం నుండి కర్నూలు, కడప, అనంతపురం, చిత్తూరు జిల్లాలో ఉన్నటువంటి ఈ ప్రాంతాలు మరియు మెట్ట ప్రాంతాలైన తంబళ్ళపల్లి, మదనపల్లి, పుంగనూరు, పలమనేరు, కుప్పం వరకూ కూడా హెచ్ఎన్ఎస్ఎస్ ద్వారా నీళ్ళు తీసుకురావాలని ఆలోచన చేశారు. అదేవిధంగా, జిఎన్ఎస్ఎస్ ద్వారా పీలేరు, పూతలపట్టు, జి.డి.నెల్లూరు, చిత్తూరు, నగరి, చంద్రగిరి ప్రాంతాలకు నీళ్ళు తీసుకురావాలనే ఒక చిత్తశుద్ధితో ఈ ప్రభుత్వం పనిచేస్తున్నటువంటి విషయాన్ని సరైనదిగా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఇక కరెంటు గురించి చూసినట్లయితే, దాని గురించి ఆలోచించడం దాదాపుగా మన రాష్ట్ర ప్రజలు మరచిపోయినట్లున్నారు. అదీ ప్రజలకు ముఖ్యమంత్రిగారిపైన, ఈ ప్రభుత్వం పైన ఉన్న నమ్మకం. గతంలో ఎప్పుడు కరంటు వస్తుందో, ఎప్పుడు పోతుందోననే పరిస్థితి నుండి 24/7 అనే కార్యక్రమాన్ని తీసుకుని పట్టణాలు, పల్లెలు అనే తేడా లేకుండా రోజంతా పూర్తిగా కరంటు లేకుండా ఉన్న రోజుల నుండి ఈ రాష్ట్రాన్ని ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే మిగులు విద్యుత్తు రాష్ట్రంగా తీర్చిదిద్దిన

ఘనత మన రాష్ట్ర ప్రభుత్వానిదే. అంతేగాక ఈ రానున్న జూన్ మాసాంతంలోపు రాష్ట్రంలోని అన్ని గృహాలకు విద్యుదీకరణ చేయాలనే లక్ష్యం పూర్తవ్వాలని ఆశిస్తున్నాను.

అంతేగాకుండా, అధ్యక్షా, తాజా ఆర్థిక సర్వేలో ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎస్. క్రింద రాష్ట్రంలో చేపట్టిన పథకాలు దేశమంతటికీ నమూనాగా మారాయని, అన్ని అభివృద్ధి పనులకు, వ్యవసాయానికి ఉపాధి హామీని అనుసంధానించడం ద్వారా మెరుగైన గ్రామీణ జీవన విధానం ఆవిష్కృతమవుతోంది. ఉపాధి హామీ 10వ వార్షికోత్సవంలో రాష్ట్రం ఏకంగా 5 అవార్డులను గెలుచుకొందంటే మన రాష్ట్రం ఈ పథకాన్ని ఎంత సమర్థంగా అమలుపరుస్తుందో తెలుస్తోంది. ఈ పథకం అనుసంధానిస్తూ గ్రామాలలో వేస్తున్న 'గ్రామీణ చంద్రన్న రహదారులుగా' సిమెంట్ రోడ్లు గ్రామాలకు కొత్త కళను తెస్తున్నాయనే విషయాన్ని సవినయంగా ఈ సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

అధ్యక్ష, ఇక నిర్మాణ రంగంలో ఇసుక పాత్ర కీలకమైనది. ఇటీవలి కాలంలో ఇసుక విధానంలో పలు లోపాలను గుర్తించిన ప్రభుత్వం, ప్రజలందరికీ, నిర్మాణదారులకు సులభంగా, ఎటువంటి ప్రభుత్వపరమైన ఆటంకాలు లేకుండా కట్టడాలు చేసుకోవాలనే గొప్ప ఆశయంతో ఉచితంగా ప్రజలందరికి ఇసుక సేకరించుకోవడానికి అనుమతివ్వడం వల్ల రాష్ట్రంలో నిర్మాణ రంగం మరింత పుంజుకొని, ఈ రంగంలో మరిన్ని పెట్టుబడులు, ఉపాధికి మార్గాలు సుగమమవుతాయని భావిస్తున్నాను.

అధ్యక్ష, బి.సి.ల ప్రయోజనాలు దెబ్బ తినకుండా కాపులకు రిజర్వేషన్ కల్పించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర గవర్నరుగారు చెప్పడం కూడా బి.సి.లలో నెలకొన్న ఒక రకమైన అభద్రతా భావాన్ని పోగొట్టిందన్నది సత్యం. అదే సమయంలో ఎనిమిది నెలల లోపు జస్టిస్ మంజునాథ్ కమీషన్ నివేదిక ఆశిస్తున్నట్లుగా చెప్పడం కూడా కాపు కులస్తులలో విశ్వాసం పెంపొందించింది. అయితే, కులం పేరుతో కుళ్ళు రాజకీయాలు చేస్తున్న వ్యక్తులు ప్రవర్తన మార్చుకొని ప్రభుత్వానికి సహకరిస్తే, సమస్యలన్నీ నిర్ణీత కాల వ్యవధిలో పరిష్కరించుకోవడానికి అవకాశం ఉంటుంది. అదేవిధంగా చాలా రోజులుగా ఎదురుచూస్తున్నటువంటి అంశం ఏమిటంటే, రజక కులాన్ని షెడ్యూల్డు కులాల జాబితాలో చేర్చాలనే అభ్యర్థన మరియు వాల్మీకి కులాన్ని షెడ్యూల్డు తరగతుల జాబితాలో చేర్చాలనే అభ్యర్థనలను కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేస్తామని చెప్పడమనేది, గత అనేక సంవత్సరాలుగా కోరుతున్నటువంటి ఆయా వర్గాలలో నిజమైన ఆనందం వెల్లివిరుస్తోంది. అదేవిధంగా, కాపు కార్పొరేషన్‌కు బడ్జెట్‌లో వెయ్యికోట్ల రూపాయలు కేటాయించడం, బ్రాహ్మణ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయడం వంటివి కూడా ఆయా కులాల వారికి మేలు చేకూరుస్తున్నాయి.

'మానవుడు ఎంత గొప్ప వాడైతే అంత కఠినమైన పరీక్షలను దాటవలసి ఉంటుందని' ఆనాడు స్వామి వివేకానందుడు చెబితే, అది శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు గారి విషయంలో నిజమవుతుంది. 08-06-2015వ తేదీన ఒక యేడాది పాలన పూర్తి చేసుకొన్న సందర్భంగా ప్రతి ఒక్కరినీ నవ్యాంధ్ర నిర్మాణంలో భాగస్వామిగా చేయాలని, గుంటూరు నాగార్జున యూనివర్శిటీ ముందు ఏర్పాటు చేసిన సభకు ఆనాడు గౌరవ గవర్నరు గారు కూడా హాజరైనారు. మరి ఆ సభలో తీసుకొన్న సంకల్ప బలం దైవానుగ్రహంగా మారిందని నేను విశ్వసిస్తున్నాను. ఒక రాష్ట్ర రాజధానిని నిర్మించుకొనే అపురూపమైనటువంటి అవకాశం ఈ

ప్రభుత్వానికి దక్కింది. ప్రపంచంలో మేటి రాజధానుల్లో ఒకటిగా అమరావతిని నిర్మించాలనే ముఖ్యమంత్రి సంకల్పం ఒక ఎత్తైతే, మరి ఆ రాజధానిని మా భూముల్లో కట్టండంటూ ప్రభుత్వం పైన ఎటువంటి ఆర్థిక భారం పడకుండా, భూములిచ్చిన అమరావతి ప్రాంత రైతుల దార్శనికత చరిత్రలో నిలుస్తుంది. అంతేగాకుండా 'మై బ్రిక్ – మై అమరావతి'కి వచ్చిన అనూహ్య స్పందనైతేనేమి, ముఖ్యమంత్రిగారు జిల్లా పర్యటనల్లో ఎక్కడికి వెళ్ళినా, చిన్న పిల్లల నుండి పండు ముదుసలి వరకూ అమరావతి కోసం మేమున్నామంటూ మద్దతివ్వడం చూస్తుంటే, ఖచ్చితంగా ప్రపంచ మేటిగా అమరావతి నగరం రూపుదిద్దుకోవడం తథ్యం అన్న విషయం అర్థమవుతుంది.

అధ్యక్షా, ముఖ్యంగా నిన్నటి రోజు చూసినట్లయితే, అంతర్జాతీయ మహిళా దినోత్సవం. ఆ సందర్భంగా, మహిళలు రాష్ట్రంలో హోమ్ మేకర్‌ల నుండీ నేషనల్ మేకర్లుగా ఎదగాలనే ఆకాంక్షను వ్యక్తపరుస్తూ, ఈరోజు, మహాత్మాగాంధీ, అంబేద్కర్, అబ్దుల్ కలాం, సచిన్ టెండూల్కర్, అటల్ బిహారీ వాజ్‌పేయి, పి.వి. నరసింహారావు, మదర్ థెరిస్సా, ఎన్.టి.రామారావు, నారా చంద్రబాబు నాయుడు లాంటి ఎందరో మహోన్నతులను, గొప్ప సంతానాన్ని కన్న మాతృమూర్తులు హోమ్ మేకర్‌ల నుండీ నేషనల్ మేకర్లుగా రూపొందించిన వాళ్ళే. ఇలాంటి ఆణిముత్యాల్లాంటి సంతానాన్ని కని, ఈ భారతజాతి సేవకు అంకితమిచ్చినటువంటి వాళ్ళ తల్లులకు శిరస్సు వంచి వినమ్రంగా నమస్సుమాంజలులు తెలియజేస్తున్నాను. అదేవిధంగా, శ్రీ నందమూరి తారక రామారావు గారు ఆస్తిలో సమాన హక్కు కల్పించి ఆడపడుచులని గౌరవిస్తే, రాష్ట్రంలో ప్రస్తుతమున్న స్వయం సహాయక మహిళా గ్రూపులకు ఆద్యుడిగా మన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడుగారు మహిళలను ఆర్థికంగా పరిపుష్టి చేయడానికి ఒక్కో సభ్యురాలికి పది వేల రూపాయల చొప్పున ఇవ్వడానికి అంగీకరించారు. అదేవిధంగా, పేద మహిళలు జీవన క్రమంలో అత్యంత ఇబ్బందికరమైన పరిస్థితులను సృష్టిస్తున్న బెల్టు షాపులను సమూలంగా నిర్మూలించడం లాంటి అనేక కార్యక్రమాలను తెలియజేసిన గౌరవ గవర్నర్ గారి ప్రసంగం మహిళలకు ఆనందదాయకమని తెలియపరుస్తున్నాను.

వీటన్నింటిని ఒకవైపు అమలుచేసుకొంటూ, కేంద్రప్రభుత్వం నుండి, నూతన రాజధానికి గ్రాంట్లు, నూతన రైల్వే జోను, పోలవరం జాతీయ ప్రాజెక్టుకు నిధులు, ప్రత్యేక హోదాలాంటి కార్యక్రమాలను సాధించుకోవడానికి ప్రభుత్వం అనునిత్యం పనిచేస్తుందని తెల్పిన గౌరవ గవర్నరుగారికి, వారి ప్రసంగానికి కూడా నేను హృదయపూర్వకంగా అభినందనలు తెలియజేస్తున్నాను.

రాజకీయ నాయకుడు రానున్న ఎన్నికల గురించి యోచిస్తాడు. రాజనీతిజ్ఞుడు రానున్న తరాల గురించి యోచిస్తాడు. మన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడుగారు 2022వ సంవత్సరం నాటికి ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి చెందుతున్న మూడు రాష్ట్రాలలో ఒకటిగా నిలపాలని, 2029 నాటికి ఈ రాష్ట్రాన్ని మొదటి స్థానంలో నిలపాలని, 2050వ సంవత్సరం నాటికల్లా ప్రపంచ దేశాలలో నెం.1 స్థానంగా నిలపాలనే ఉద్దేశంతో ఒక పాజిటివ్ థింకింగ్‌తో బ్రహ్మాండంగా పనిచేస్తున్నటువంటి మన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడిగారికి హృదయపూర్వకంగా నమస్కరిస్తున్నాను. ఈ యొక్క

కార్యక్రమంలో నాకు మాట్లాడే అవకాశం కల్పించిన పెద్దలకు నమస్కరిస్తూ, గవర్నరుగారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే అవకాశాన్ని కల్పించిన అందరికీ నమస్కరిస్తూ సెలవు తీసుకుంటున్నాను, జైహింద్.

మిస్టర్ ఛైర్మన్ : శ్రీనివాసులు గారూ, మీరు పాయింట్లు చక్కగా వ్రాసుకుని, తెలుగులో బాగా మాట్లాడారు.

SRI C. RAMACHANDRAIAH: Sir, he is a very good speaker. ఆయన చెప్పిన దానిలో చాలావరకు నిజాలు కూడా ఉన్నాయి. Sir, I rise to participate on the Motion of Thanks on the Governor's Address to both the Houses. This is the third Budget, which is going to be presented in a couple of years. Chairman Sir, I request you to kindly not to have any obstructions while I am talking. If the Members are having any clarifications they can give it after completing my speech. The Hon'ble Chief Minister Sri N. Chandrababu Naidu number of times said that his nine years ruling period of Mr. Chandrababu Naidu was golden period. అధ్యక్షా, 9 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆయన ఆంధ్ర రాష్ట్రాన్ని చాలా గొప్పగా అభివృద్ధి చేశారు. తరువాత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 10 సంవత్సరాలు ఈ రాష్ట్రాన్ని పూర్తిగా నాశనం చేశారని చాలా సందర్భాలలో చెప్పారు. నేను బడ్జెట్ స్పీచ్‌పైన మాట్లాడేటప్పుడు మీరు ఈ స్టేట్‌మెంట్ చేయడం కరెక్టు కాదు, figures different గా ఉన్నాయి, data different గా ఉన్నదని, మీరు ఇచ్చిన డేటాకు, ఎకనామిక్ సర్వేలో ఇచ్చిన డేటాకు, బడ్జెట్‌లో ప్రజెంట్ చేసిన డేటాను చూస్తే, entirely different picture ఉందనే సందర్భంలో నేను చెపుతాను. Sir, 300 times per capita income has been increased, but not in the case of nine years ruling period of Mr. Chandrababu Naidu. దాదాపుగా 28,000 నుంచి 90,000 వరకు ఈ 10 సంవత్సరాలలో పర్‌క్యాపిటా పెరిగింది.

మ.12.50

శ్రీ సి.రామచంద్రయ్య : కావాలంటే I will authenticate and submit the documents. In the year 2004, the State had earned cumulative revenue surplus of Rs.10,000 crore as against the unprecedented revenue deficit of Rs.22,000 crore. చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా దిగిపోయేటప్పుడు 2004లో రూ.22,000 కోట్లు రెవిన్యూ డెఫిసిట్ ఉంటే, రూ.10,000 కోట్లకు సర్ప్లస్ వచ్చింది. రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా 2013లో తన స్టాటిస్టిక్స్ బుక్‌లో AP's performance in poverty reduction is the best అని చెప్పారు. In the year 2004, 29.6 per cent people are living below the poverty line. But, that was reduced to 9.2 in 2014. అంటే దాదాపు 30 శాతం నుండి 9 శాతానికి తగ్గింది అని డేటా చెబుతోంది. తరువాత, Gross State Domestic Product ప్రకారం అప్పు ఎంత ఉందనేది చూస్తే, 33 శాతం ఉంది. 2014లో అది 22 శాతానికి తగ్గింది. ఇవి నేనేమీ కంకార్డ్ చేసి, క్రియేట్ చేసి చెప్పిన ఫిగర్స్ కావు. The assets and liability ratio… ఆస్తికి, అప్పుకు మధ్యనున్న రేషియో చూస్తే ఆ విధంగా ఉంది.

శ్రీ బొజ్జల గోపాలకృష్ణారెడ్డి : మంత్రుల ఆస్తుల వివరాలు..

శ్రీ సి.రామచంద్రయ్య : ఆ వివరాలు నేను తరువాత చెబుతాను. ఇది అయ్యాక చెబుతాను. ఆ వివరాలు ఇప్పుడే చెబితే సభ వేడెక్కుతుంది. So, Assets and Liability ratio is as low as 50:100. నూరు రూపాయల అప్పుంటే, ఆస్తి యాభై రూపాయలు ఉంది. అది 100 నుండి 101 కి పెంచారు. This was the performance in the 10 years period. తరువాత యావరేజ్ యాన్యువల్ జిఎస్‌డిపి (గ్రాస్ స్టేట్ డొమెస్టిక్ ప్రోడక్ట్) విషయానికి వస్తే, మామాలుగా సీఎం గారు దీన్ని అప్పుడప్పుడూ మెన్షన్ చేస్తుంటారు. That was accelerated to 8.23 per cent. 2004లో 5.7 పర్సంట్ ఉండింది. 2014 లో 8.23 పర్సంట్‌కు వచ్చింది. ఇంతటి స్ట్రాంగ్ ఫండమెంటల్స్ ఉన్నాయి. హ్యూమన్ ఇండికేటర్స్ తీసుకున్నా, ఏం తీసుకున్నా కూడా ప్రతి ఒక్క దాంట్లో this 10 years performance, which was recorded by the RBI, Central Statistical Organizations and the Planning Commissions etc. ఎకనామిక్ సర్వేలో పెట్టిన ఫిగర్స్ అన్నీ చూస్తే ఆ ఆర్గ్యుమెంట్ కరెక్టు కాదు. కానీ, ఆయన ప్రతిసారీ చెబుతూనే ఉంటారు.

అఫ్‌కోర్స్, రాష్ట్ర విభజనని ఎవ్వరూ కోరుకోలేదు. మేము కూడా అపోజ్ చేశాము, నో కాన్ఫిడెన్స్ మోషన్‌లు పెట్టాము. ఈ కౌన్సిల్లో కూడా పెట్టాము. అసెంబ్లీలో కూడా దానిపైన రెజల్యూషన్స్ పెట్టాము. అన్‌ఫార్చ్యునేట్‌గా రాష్ట్ర విభజన జరిగింది. కానీ, ఎన్ని రోజులు సార్? ఈ బీద అరుపులు ఎన్ని రోజులు అరుస్తాము? నార్త్ ఇండియాలో మూడు రాష్ట్రాలు డివైడ్ అయ్యాయి. అవిప్పుడు బ్రహ్మాండంగా డెవలప్ అవుతున్నాయి. హైదరాబాదు మనకు దూరమైపోయింది. కరెక్టే...అది నేను కూడా కాదనను. హైదరాబాదులో సెంట్రలైజ్డ్ డెవలప్‌మెంట్ ఉండటం మూలంగా, తరువాత ఇంటర్నేషనల్ ఎకనామిక్ సెంటర్‌గా తయారైంది. దానిపైన వచ్చే రెవిన్యూస్‌లో కొంతకాలం పాటు మనకు షేర్ రాదు. అది నేను కూడా కాదనను. రాష్ట్రం డివైడ్ అయిపోయింది. It is a fact. We have to accept that. కానీ, ప్రతి దానికీ ఇదే కారణం చెబుతూ, రాష్ట్రాభివృద్ధికి కేవలం ఇదే ప్రతిబంధకంగా ఉందని చెబుతున్నారు. ఇలాగైతే నేను కొన్ని ఎక్స్‌ట్రీమ్‌గా చెప్పాల్సి ఉంటుంది సార్. ఈ రాష్ట్రం ఏం నష్టపోయింది సార్? రాష్ట్రంలో రిసోర్స్ గ్యాప్ అనేది ఒకటి వస్తుంది, అపాయింటెడ్ డేగా ఏ దినాన్ని డిక్లేర్ చేస్తారో ఆ దినం నుండి 14 వ ఫైనాన్స్ కమీషన్ రిపోర్టును గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు యాక్సెప్ట్ చేసేంతవరకు ఆ రిసోర్స్ గ్యాప్‌ని కేంద్ర ప్రభుత్వం రీఇంబర్స్ చేస్తుందనేది క్లియర్‌గా చట్టంలో పెట్టారు.

శ్రీ పి.నారాయణ : రీఇంబర్స్ చేయడం లేదు కదా?

శ్రీ సి.రామచంద్రయ్య : అది మీ చేతకాని తనం.

శ్రీ పి.నారాయణ : అవన్నీ ఎందుకు చెప్పాలి? ప్రస్తావనెందుకు?

శ్రీ సి.రామచంద్రయ్య : లేదు నేను అన్నీ చెబుతాను. దానికి కారణాలు కూడా నేను చెబుతాను. ఎందుకు మనం ఇన్ని ప్రయత్నాలు చేస్తున్నా కేంద్రం నుండి రావాల్సిన నిధులు రావడం లేదంటే దానికి కొన్ని కారణాలు చెబుతాను. ఏమయ్యింది సార్ ఇక్కడ? 1000 కి.మి. పొడవైన తీర ప్రాంతాన్ని వాళ్లు (తెలంగాణా) లాక్కోలేదే! 6 నుండి 7 మిలియన్ టన్నుల సామర్థ్యంగల మేజర్ స్టీల్ ప్లాంట్‌ని వాళ్లేమీ తీసుకుపోలేదే! మూడు మేజర్ పేపర్ ఇండస్ట్రీస్‌ని

తీసుకోలేదే! 44 శాతం ఫార్మా ఇండస్ట్రీ మన 13 జిల్లాల్లోనే ఉందే! అంటే ఈ విధంగా చెప్పుకుంటూ పోతే..

శ్రీ బొజ్జల గోపాలకృష్ణారెడ్డి : మినిస్టర్లు కూడా జైలుకు వెళ్లారు.

శ్రీ సి.రామచంద్రయ్య : అధ్యక్షా, గోపాలకృష్ణారెడ్డి గారంటే నాకు కొద్దిగా బలహీనత. కాలేజీ రోజుల నుండి మేమిద్దరం ఫ్రెండ్స్ సార్. అందువల్ల ఆయన మాట్లాడితే నేనేమీ చెప్పలేను. కాబట్టి, వీటన్నింటికీ కొన్ని వెసులుబాట్లు కల్పిస్తూ, imbalance in partition అనేది వాస్తవం. అందరూ ఒప్పుకునేదే. అప్పుడు మీరేమీ బాధ్యతలు తీసుకోలేదు. ఏవిధంగా దీన్ని రెక్టిఫై చేస్తామనే ప్రాసెస్‌లో మీరు ఇన్‌వాల్వ్ కాలేదు. ఓ.కె.

శ్రీ పి.నారాయణ : విభజన ఏకపక్షంగా జరిగింది.

శ్రీ సి.రామచంద్రయ్యః విభజన ఏకపక్షమనేది నేను కూడా ఒప్పుకుంటాను. కానీ, సజెషన్స్ ఇచ్చే దాంట్లో ఏకపక్షమనేది లేదు. చాలామంది సలహాలు ఇచ్చారు. బిజెపి తరఫున చాలా మంది సజెషన్స్ ఇచ్చారు. వెంకయ్య నాయుడు గారే స్పెషల్ స్టేటస్‌ని కన్సీవ్ చేసింది. ఆ విషయం మీకు తెలుసో లేదో!

శ్రీ సోము వీర్రాజు : అన్ని పార్టీలూ లెటర్స్ ఇచ్చాయి.

శ్రీ సి.రామచంద్రయ్యః డివిజన్ అనేది వేరు. నేను చరిత్రలోకి పోదల్చుకోలేదు. ఇవన్నీ నేను ఎందుకు చెబుతున్నానంటే, ఏపీ బైఫర్కేషన్ యాక్టులో ఈ ఇంబ్యాలెన్స్ రెక్టిఫికేషన్ కొరకు lot of provisions పెట్టారు. దాంట్లో మొదటిది స్పెషల్ కేటగిరీ స్టేటస్. స్పెషల్ కేటగిరీ ఇచ్చే విషయాన్ని ప్రధానమంత్రి గారు on the Floor of the House అనౌన్స్ చేశారు. క్యాబినెట్ కూడా నిర్ణయం తీసుకుంది. స్పెషల్ కేటగిరీ ఇవ్వమని కేంద్ర ప్రభుత్వాన్ని మనం ప్రత్యేకంగా అడగాల్సిన అవసరం లేదు. ఆల్‌రెడీ ఇచ్చారు. దాన్ని ఇంప్లిమెంట్ చేయమని మాత్రమే అడగాలి. వాళ్లు ఇచ్చింది తెచ్చుకోవాలి. గవర్నరు గారి మొదటి ప్రసంగంలో స్పెషల్ కేటగిరీ స్టేటస్ 15 సంవత్సరాల పాటు ఉండేలా తెస్తామన్నారు. అది మీరు (ప్రభుత్వం) చెప్పిందే.

రెండవది పోలవరం ప్రాజెక్టు. It has been declared as a National Project. కృష్ణా, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, విశాఖపట్నం, విజయనగం, శ్రీకాకుళం జిల్లాల్లో 23.2 లక్షల ఎకరాల ఆయకట్టు అభివృద్ధికి, స్థిరీకరణతో సహా 960 మెగావాట్ల పవర్ జనరేషన్‌కు ఇది ఉపయోగపడుతోంది. ఇంత వేల్యుబుల్ ప్రాజెక్టుని నేషనల్ ప్రాజెక్టుగా డిక్లేర్ చేయించాము. అదే కాదు. నేషనల్ ప్రాజెక్టు అంటే సెంట్రల్ గవర్నమెంట్ నుండి ఫండింగ్ చేస్తారు. కానీ, దీంట్లో ఏం చేశారు తెలుసా! The Polavaram Irrigation Project is hereby declared as a National Project. It is hereby declared that it is expedient in the public interest that the Union should take under its control and the regulation and development of Polavaram project for the purpose of Irrigation. వాళ్ల చేతుల్లోకి తీసుకుని, వాళ్ల కంట్రోల్‌లోకి తీసుకుని ఎగ్జిక్యూట్ చేస్తామన్నారు. The consent for Polavaram Irrigation Project shall be deemed to have been given by the

successor State of Telangana. మీకు ఆ సమస్య కూడా లేకుండా చేశారు. తెలంగాణా అన్నింటికీ ఒప్పుకున్నట్లు చట్టంలో పెట్టేశారు. The Central Government shall execute the Project…. ఇక్కడ shall execute the Project అన్నది very important word Sir. The Central Government shall execute the Project and obtain all the requisite clearances like environment, forest, rehabilitation and resettlement. మరి పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని మన భుజాన ఎందుకు వేసుకున్నాం సార్? We are beset with so many problems. మనకు చాలా సమస్యలు ఉన్నాయి. అవన్నీ వదిలిపెట్టేసి పోలవరం ప్రాజెక్టు ఎగ్జిక్యూట్ చేసే బాధ్యత మనకెందుకు? It is my suggestion. మనకు ఆ బాధ్యతలు ఎందుకని నేను అంటున్నాను. కేంద్రం వాళ్లే ఫండింగ్ చేసుకుంటారు, వాళ్లే కడతారు.

అధ్యక్షా, ఒరిస్సాలోని హీరాకుడ్ ప్రాజెక్టు ప్రపంచంలోనే longest earthern dam. 1956లో రూ.101 కోట్లతో దాన్ని కట్టారు. They have deployed the services of eminent engineers in this country. ఆ విధంగా ఇంజనీర్లని డెప్యూట్ చేసి కట్టారు. అలాగే ఇప్పుడు పోలవరం ప్రాజెక్టుని కూడా కడతారు. ఆ కార్యక్రమాన్ని ఎందుకు మన భుజాన వేసుకున్నాము? ఏ కారణంతో, ఎవరిని ప్రొటెక్ట్ చేయాలని? లేకుంటే ఏ లాభం ఆశించి దాన్ని మనం భుజాన వేసుకుంటున్నాము. ఇది మీరు చాలా సీరియస్‌గా ఆలోచించాల్సిన విషయం. ప్రజల్లోకి చాలా తీవ్రంగా పోయింది. నేను ఇంకొకటి కూడా చెబుతున్నాను. పోలవరం ప్రాజెక్టు ఒక్కరోజు ఆలస్యమైనా మెట్ట ప్రాంతాలకు చాలా నష్టం. ఎట్లా అనేది నేను చెబుతాను. పోలవరం ప్రాజెక్టుకు అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్స్ ఇచ్చిన నాటి నుండి it need not be completed.

మ.1.00

ఎలాగో నేను చెబుతాను కొంచెం టైం ఇవ్వండి. పోలవరం అడ్మినిస్ట్రేషన్ శాంక్షన్ ఇచ్చిన రోజు నుండి it need not be completed. the moment administrative sanction is given by the Central Water Commission, the upper riparian States of Maharastra and Karnataka are entitled to impound 35 TMC of water. ఇంతవరకూ వాళ్లు ఎందుకు కట్టుకోలేదంటే, వాళ్లకు లీగల్ ప్రాబ్లెమ్స్ ఉన్నాయి. మొన్న క్లియర్ అయిపోయాయి. ఈ సంవత్సరం నుండి వాళ్లు 35 టిఎంసి నీళ్లు పైన పట్టుకుంటారు. అలా అయితే శ్రీశైలంలో 35 టిఎంసిల నీళ్లు తగ్గిపోతాయి. రెండవది, industrial expansion హైదరాబాదులో జరిగినట్లు మన ప్రాంతంలో ఇంకా పుంజుకోలేదు. తెలంగాణా ప్రభుత్వానికి పవర్ రిక్వైర్‌మెంట్, లిఫ్ట్ ఇరిగేషన్స్‌కు చాలా పోతున్నది. వాళ్లకు పవర్ రిక్వైర్‌మెంట్ ఎక్కువ. For the next 7 to 8 years, there will be shortage of power in Telangana. కాబట్టి, వాళ్లు ఏ విధంగా అయినా పవర్‌ను జనరేట్ చేసుకోవడానికి ప్రయత్నం చేస్తారు. శ్రీశైలం లెఫ్ట్ సైడ్ వాళ్లది ఉంది, రైట్ సైడ్ మనకు ఉంది. లెఫ్ట్ సైడ్ వాళ్లకు అలకేట్ చేసిన వాటర్‌లో పవర్ జనరేషన్ చేసుకుంటారు. మూడవది – నేను ఈ మధ్య కర్ణాటకలోని మాండ్య ప్రాంతాలకు వెళ్లాను. Indiscriminate గా రైతులు కర్ణాటకలో without getting the consent of the Karnataka Government, they are lifting the water. భద్ర నది పైన, తుంగ నదిపైన లిఫ్ట్‌లు పెట్టి నీటిని వాడుకుంటున్నారు. అది ఎక్కువగా కృష్ణా నీటికి కాంట్రిబ్యూట్ అవుతుంది. పవర్ కనెక్షన్లు ఇస్తున్నారు. నూరు, నూట యాభై ఎకరాలు ఉండేవాళ్లు ఒక గ్రూప్‌గా తయారయి వాళ్లు ఒక లిఫ్ట్ పెట్టుకోవచ్చు. నా worry ఏమిటంటే,

ఇటు తెలంగాణా రాష్ట్రం విద్యుదుత్పత్తికి నీటిని డ్రా చేస్తున్నది, అక్కడ వాళ్లు 35 టిఎంసిల నీళ్లు పట్టుకుంటారు. ఇటువైపు లిఫ్ట్‌లు పెట్టి నీళ్లు కొట్టేస్తున్నారు. అల్టిమేట్‌గా శ్రీశైలంలో నీళ్లు పూర్తిగా తగ్గిపోయే ప్రమాదం ఉంది. రాయలసీమకు పోతిరెడ్డి పాడు హెడ్ రెగ్యులరేటరీ ద్వారా అన్ని నీళ్లు డ్రా చేయాలి. అది హంద్రీనీవా, గాలేరు నగరి, తెలుగు గంగ ఇవన్నీ ఉన్నాయి. అది 854 అడుగుల ఎత్తులో నీళ్లుంటేనే డ్రా చేయగలుగుతాము. ఆ లెవల్‌కు నీళ్లు లేకపోతే చేయలేము. ఏ విధంగా మెయింటైన్ చేయగలుగుతాము? నేను ప్రభుత్వ దృష్టికి ఎందుకు తీసుకువస్తున్నానంటే, ఇది చాలా సీరియస్ అంశం. దీనిని చాలా సీరియస్‌గా తీసుకోవాలి. 854 అడుగులు మెయింటైన్ చేయకుంటే నీళ్లు తీసుకోవడం కష్టమవుతుంది. నేనేమీ ప్రభుత్వాన్ని బ్లేమ్ చేయడం లేదు. ఇది ప్రభుత్వం క్రియేట్ చేసింది కాదు. డెవలప్‌మెంట్స్ ఆ విధంగా వచ్చాయి మనకు. కాబట్టి దీనిని దృష్టిలో పెట్టుకుని పోలవరాన్ని ఎంత త్వరగా కంప్లీట్ చేస్తే అంత మనకు మంచిది.

మధ్యలో పట్టిసీమను తీసుకువచ్చారు. అది ఏ విధంగా ఉపయోగపడుతుంది? You are trying to defend an indefensible thing. ఎంత డిఫెండ్ చేసుకున్నా కన్విన్సింగ్‌గా ఉండదు. అనవసరంగా దానికి ఖర్చు పెట్టారు. ఆ డబ్బును పోలవరానికి ఖర్చు పెట్టి ఉంటే బాగుండేది. 2018 సంవత్సరం నాటికి పూర్తి చేస్తామన్నారు. గవర్నర్ అడ్రస్‌లో మళ్లీ reiterate చేస్తున్నారు. I question the audacity of the Government. ఇప్పుడు మనం 2016 వ సంవత్సరంలో ఉన్నాము. ఇంకా 2017, 2018 రెండు వర్కింగ్ ఇయర్స్ ఉన్నాయి. ఈ రెండు సంవత్సరాలల్లో ఏ విధంగా వీలవుతుంది?

శ్రీ బి. గోపాల కృష్ణా రెడ్డి : (మైక్ లేదు ) కృష్ణా ఎండిపోయింది. సముద్రంలో వృథాగా పోయే నీటిని పట్టిసీమకు డైవర్ట్ చేశారు. .....

శ్రీ సి. రామచంద్రయ్య : డిబేట్ అయితే నేను చాలా చెబుతాను. మీరు మీ గుండెపైన చెయ్యి వేసుకుంటే డిఫరెంట్‌గా ఆన్సర్ చెబుతారు. To defend the Government you are answering in this way. వాస్తవాలు మీకందరికీ తెలుసు. అవన్నీ ఇప్పుడు వద్దు .

శ్రీ పయ్యావుల కేశవ్ : (మైక్ లేదు ) రామచంద్రయ్య గారు కొన్ని వాస్తవాలు చెప్పారు. కర్ణాటక వాళ్లు నీళ్లని లిఫ్ట్ చేస్తున్నారు అని అన్నారు. అందుకు అంగీకరిస్తున్నాము. కానీ, పట్టిసీమ వల్ల లాభం లేదు అని ఒక blanket statement ఇవ్వడం కరక్ట్ కాదు. వారు గుండె మీద చెయ్యి వేసుకుని చెప్పమనండి......

శ్రీ సి. రామచంద్రయ్య : నేను గుండెమీద చెయ్యి వేసుకుని చెబుతున్నాను. With firm conviction, with all my knowledge at my disposal I am telling, 2018 నాటికి పోలవరం పూర్తి చేస్తే, ఈ రెండు సంవత్సరాల్లో పట్టిసీమ వల్ల వచ్చే లాభం ఎంత? చెప్పండి. What is the benefit you are going to get?

శ్రీ పయ్యావుల కేశవ్ : (మైక్ లేదు ) రామచంద్రయ్య గారు మళ్లీ conditional statement ఇస్తున్నారు. పట్టిసీమ వల్ల లాభమా, కాదా అనేది ఒకటి, పోలవరం

కట్టేటట్లయితే పట్టిసీమ వల్ల లాభమేమిటి? అనేది ఒకటి. They are two independent statements. పట్టిసీమ వల్ల రాయలసీమకు లాభం లేదు అని చెప్పమనండి.

SRI C. RAMACHANDRAIAH: I am insisting Polavaram should be completed as early as possible, but Pattiseema has become an obstacle there.

శ్రీ పయ్యావుల కేశవ్ : (మైక్ లేదు ) డిబేట్‌లోకి ఎవ్వరం పోదల్చుకోలేదు. పోలవరం డిలే అవడానికి కారణం ఎవరు సార్? 2008లోనూ, 2009లోనూ రాజశేఖర రెడ్డి గారు టెండర్లు క్యాన్సిల్ చేయడం, తరువాత కిరణ్ కుమార్ రెడ్డి గారు టెండర్లు క్యాన్సిల్ చేయడం, రూ.4,000 కోట్లు ఉన్నది రూ.9,000 కోట్లు కావడానికి ఎవరు కారణం? It has a long history, don't go into that.

SRI C. RAMACHANDRAIAH: Sir, let there be a discussion on irrigation projects I will answer all these questions. నేను ఆన్సర్ చేస్తాను.

శ్రీ పయ్యావుల కేశవ్ : (మైక్ లేదు ) పోలవరం చాలామందికి వరమైంది. పట్టిసీమ రాయలసీమకు వరమైంది.

SRI C. RAMACHANDRAIAH: అని మీరు అనుకుంటున్నారు. But your son will question you. అతను బాగా capable personలాగా ఉన్నాడు. He will question you. పట్టిసీమ కొరకు ఒక్క శాతం జనాభా కూడా convince కాలేదు. నేనేమీ ఎగతాళిగా మాట్లాడడం లేదు.

శ్రీ పయ్యావుల కేశవ్ (మైక్ లేదు) : రిజల్ట్స్ వచ్చాక కన్విన్స్ అవుతారులెండి సార్. మేమేమీ వంద సంవత్సరాలకు మాట్లాడడం లేదు. ఈ సీజన్‌కు మాట్లాడండి. This rainy season is enough for us.

శ్రీ సి. రామచంద్రయ్య : ఆ ఒక్కదానికి మొత్తం రాయలసీమ బెల్ట్ అంతా నాశనం కావాలా?

శ్రీ పయ్యావుల కేశవ్ : (మైక్ లేదు) పట్టిసీమ వల్ల రాయలసీమ ఎట్లా నాశనం అవుతుందో రామచంద్రయ్య గారిని ఒక్కసారి ఎక్స్‌ప్లెయిన్ చెయ్యమనండి సార్?

శ్రీ సి. రామచంద్రయ్య : పోలవరం నుండి వచ్చే నీళ్లు రాక, ఇక్కడ 35 టిఎంసి నీళ్లు పైన పట్టుకుంటుంటే ......

శ్రీ పయ్యావుల కేశవ్ : (మైక్ లేదు) 35 టిఎంసి నీళ్లు ఎప్పుడు పట్టుకున్నారండీ? 2008లో రాజశేఖర రెడ్డి గారు శాంక్షన్ ఇచ్చినప్పుడే కమిట్‌మెంట్ అయిపోయింది. అందుకు ఈ ప్రభుత్వానికి ఏ రకమైన సంబంధం లేదు. 2008లో ఏ రోజైతే పోలవరంకు అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ అయిపోయిందో 35 టిఎంసిలు ఆరోజే అయిపోయింది. దానికి ఈ ప్రభుత్వం ఏ రకంగా బాధ్యత వహిస్తుంది?

SRI C. RAMACHANDRAIAH: This was not given by Sri Rajasekhar Reddy. This was given by Bachavath Award. మీరేదో తెలియకుండా చెప్పేస్తే ఎలా?

శ్రీ పయ్యావుల కేశవ్ : (మైక్ లేదు) తెలియకుండా ఎలా చెబుతానండీ? మీ కంటే పదిసార్లు ఎక్కువ చదివి ఉండచ్చు నేను. Why are you putting blame on this Government?

శ్రీ సి. రామచంద్రయ్య : రాజశేఖర రెడ్డి ఎలా ఇస్తారు?

శ్రీ పయ్యావుల కేశవ్ : (మైక్ లేదు) 2008లో అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇచ్చిన రోజున వాళ్లకు ఆ హక్కు వచ్చింది.

శ్రీ సి. రామచంద్రయ్య : ఈ విధంగా డిబేట్ అయితే, నేనూ దిగుతాను.

శ్రీ పయ్యావుల కేశవ్ : (మైక్ లేదు) దిగండి సార్. మీరు బేస్‌లెస్‌గా మాట్లాడి ఈ ప్రభుత్వాన్ని బ్లేమ్ చేయవద్దని నేను అంటున్నాను.

శ్రీ సి. రామచంద్రయ్య : నేనేమన్నా గానాభజానా చేయడానికి వచ్చానా ఇక్కడకు? తప్పులు కూడా చెప్పకుండా తబలా కొట్టడానికి రాలేదు నేను.

శ్రీ పయ్యావుల కేశవ్ : (మైక్ లేదు): తబలా కాదు. మీరు చెప్పిన వాస్తవాలను అప్రిషియేట్ చేస్తున్నానని నేను మొదటే చెప్పాను. I said, I agreed with Sri C. Ramachandraiah

SRI C. RAMACHANDRAIAH: You have to. You are at Hobson's choice.

SRI PAYYAVULA KESHAV: You also have to agree what your Government has done in the past.

SRI C. RAMACHANDRAIAH: Yes, I am admitting. You take the figures of expenditure in Irrigation. ఇరిగేషన్‌లో ఎక్స్‌పెండిచర్ తీసుకోండి.....

SRI P. KESHAV: I challenge, గత పది సంవత్సరాలనుండి ఇరిగేషన్‌లో పెట్టిన బడ్జెట్‌ను మించి ఖర్చుపెట్టిన ఏకైక గవర్నమెంట్ చంద్రబాబునాయుడు గారి ప్రభుత్వం. Entire budgetని ఖర్చు పెట్టిన ప్రభుత్వం చంద్రబాబునాయుడు గారి ప్రభుత్వం. రూ.20,000కోట్లు చూపించి రూ.6,000కోట్లు, రూ.30,000కోట్లు చూపించి రూ.4,000కోట్లు కాదు. You take the figures.

శ్రీ సి. రామచంద్రయ్య : మీరు రాయలసీమలో ప్రాజెక్టులకే ఎక్స్‌పెండిచర్ చూస్తున్నారు తప్ప వేరే మాట్లాడడం లేదు.

శ్రీ విటపు బాల సుబ్రహ్మణ్యం : (మైక్ లేదు ) మైక్ రామచంద్రయ్యగారికి ఇచ్చారు. కానీ, కేశవ్ గారు మాట్లాడుతున్నారు.

SRI C. RAMACHANDRAIAH: That is the Chairman's weakness. నేను మిమ్మల్ని రిక్వెస్ట్ చేశాను. నేను మాట్లాడేటప్పుడు అడ్డం మాట్లాడితే ఎలా?

MR. CHAIRMAN: Ramachandraiahgaru, you are weak because I have not given mike, see the green light.

శ్రీ పయ్యావుల కేశవ్: (మైక్ లేదు) నాకు మైక్ ఇవ్వలేదు సార్. నా గొంతు పెద్దది సార్.

SRI C. RAMACHANDRAIAH: Sir, I am challenging him. Let him participate as far as Irrigation projects are concerned in any channel, I am prepared.

SRI P. KESHAV: I take the challenge for a debate on Pattiseema Project. Why are you drifting one to other thing and some other thing? You started with Pattiseema, I objected for it. పట్టిసీమ వల్ల రాయలసీమకు లాభం అనేటటువంటిది నా స్టేట్‌మెంట్.

శ్రీ సి. రామచంద్రయ్య : రాయలసీమకు ఎటువంటి పరిస్థితులలోనూ లాభం లేదు. Loyalty to the Government is blurring your vision.

SRI P. KESHAV: Sir, let it go on record in this House.

శ్రీ సి. రామచంద్రయ్య : పోలవరం తరువాత రెండవ విషయం ఏమంటే, రిసోర్సు గ్యాప్ వస్తుందనేది అప్పుడే వాళ్లు ఆలోచించారు. ఇంతకుముందు మంత్రిగారు చెప్పినట్లు మొదటి సంవత్సరం 16,000 రిసోర్సు గ్యాప్ వచ్చింది. దానిని కేంద్ర ప్రభుత్వం రీఇంబర్సు చేసింది. 14వ ఆర్థిక సంఘం సిఫారసులు వచ్చిన తరువాత వాటి ప్రకారం అలాట్‌మెంట్ జరుగుతుందని చెప్పారు. రాజధాని నిర్మాణానికి ఫారెస్ట్ ఏరియా డీనోటిఫై చేయడానికి పర్మిషన్ ఇస్తున్నామన్నారు. రైల్వే జోన్ కూడా అందులో ఉంది. ఇన్ని పెట్టిన తరువాత మనం ఏం సాధించాము?

మ. 1.10

రెండు సంవత్సరాల కాలం గడిచింది కానీ పెద్ద జీరో. ఎందుకు ఈవిధంగా జరుగుతోంది? నాకు ఒక అనుమానం ఉంది. This government has forgotten that AP is in a federal country. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఫెడరల్ దేశంలో ఉందనేది ఈ ప్రభుత్వం మర్చిపోయినట్లుంది. రాజధానిని మీరే డిసైడ్ చేశారు. ఎక్స్‌పర్ట్ కమిటీని నియమిస్తాము, వారు నివేదికను సమర్పించిన తర్వాత దానిని స్టడీ చేసిన తర్వాత డిసైడ్ చేస్తామని చట్టంలో క్లియర్‌గా చెప్పారు. ఆ ఎక్స్‌పర్ట్ కమిటీ రిపోర్టు రాకముందే మీరేదో మీ లాయల్ కమిటీని ఒక దానిని పెట్టి దానిలో ఒక అభిప్రాయం ఇచ్చి మీరే అనౌన్స్ చేశారు. ఆ అధికారం మీకు ఎవరు ఇచ్చారు? I am questioning the Government's commitment to federalism. కేంద్రప్రభుత్వం ఇచ్చిన వాటిని వయొలేట్ చేసి ఎలా చేస్తారు? ఏ విధంగా చేస్తారు?

డా. పి. నారాయణ : రామచంద్రయ్య గారూ, వారు ఇచ్చిన దానిలో విషయసూచికలో అమరావతి గురించి మొదటి స్థానం ఇచ్చారు. మీరు అది కూడా చూడాలి.

శ్రీ సి.రామచంద్రయ్య : సార్, శివరామకృష్ణన్ కమిటీ నివేదికలో పర్టిక్యులర్ ప్లేస్ అని చెప్పలేదు. But, he has given all inferences opposing setting up of capital in Vijayawada.

డా. పి. నారాయణ : అది ఇచ్చారు, మీరు లోపల విషయసూచికను చూడండి. ఇండెక్స్‌లో పారామీటర్స్ ఇచ్చి మొదటిస్థానం విజయవాడకే ఇచ్చారు.

SRI C.RAMACHANDRAIAH: I am not against Vijayawada. How can you usurp the powers of the Government of India?

SRI P. KESHAV: Let him enlighten the House whether we have to agree whatever the Centre says?.

డా. పి. నారాయణ : సార్, శివరామకృష్ణన్ కమిటీ ఇచ్చింది సలహానే, నిర్ణయం రాష్ట్రప్రభుత్వానిది.

శ్రీ పయ్యావుల కేశవ్ (మైకు లేకుండా) : కేంద్రం చెప్పిందే వినాలని ఎక్కడుందో మీరు enlighten చేయండి.

శ్రీ సి.రామచంద్రయ్య: మనం ఎక్కడున్నాము?

శ్రీ పయ్యావుల కేశవ్ (మైకు లేకుండా) : ఫెడరలిజమ్ అని మీరే చెబుతున్నారు, ఇవి స్వతంత్ర ప్రభుత్వాలు. It is union in nature, federal in structure. మీరు లేని అధికారాన్ని కేంద్రానికి కట్టబెడుతున్నారు. రాజధానిని కేంద్రం నిర్ణయిస్తుందనేది ఏ రాజ్యాంగంలో ఉందో మాకు enlighten చేయండి.

శ్రీ సి.రామచంద్రయ్య : రాష్ట్రం నిర్ణయిస్తుందని ఎక్కడైనా ఉన్నదా? కానీ, స్పెసిఫిక్‌గా చట్టంలో పెట్టారు.

శ్రీ పయ్యావుల కేశవ్ (మైకు లేకుండా) : సార్, మాకు చెప్పండని నేను మిమ్మల్ని అడుగుతున్నాను. మమ్మల్ని enlighten చేయాలని నేను మిమ్మల్ని అడుగుతున్నాను.

శ్రీ సి.రామచంద్రయ్య : సార్, ఈవిధంగా డిబేట్ ఎలా చేస్తే నేను మాట్లాడలేను. I need 4 hours. ఫెడరల్ స్ట్రక్చర్‌లో ఫెడరల్ ప్రభుత్వంలో ఉన్నామనేటటువంటిది మర్చిపోయినట్లుంది ప్రభుత్వం అనేదానికి substantiate చేయడానికి నేను చెబుతున్నాను. వారిని తర్వాత చెప్పమనండి. నేను వద్దని అనడం లేదు. ప్రతి దేశంలో కేంద్రప్రభుత్వంలో ఎంబసీ ఉంది. ఏదైనా సమస్యలుంటే మనం కేంద్రప్రభుత్వానికి రిఫర్ చేస్తాము. వారు రిజాల్వ్ చేస్తారు. Who has authorized the Government of Andhra Pradesh to appoint Special Representative in US? Is it not against the spirit of the federalism? ఎక్కడా లేనిది తీసుకుని మొండిగా వాదిస్తే ఎలా? మన ఎంబసీలున్నాయి, మన అంబాసిడర్స్, మన కౌన్సిల్స్ ఉన్నాయి. ఏదైనా సమస్యలుంటే వారు అటెండ్ అవుతారు. మీరు అక్కడ ఒక ప్రత్యేక ప్రతినిధిని నియమించవలసిన అవసరం ఏమి వచ్చింది? అంటే, You feel that you can take any decision against the spirit of the federalism. చట్టంలో ఇన్ని అవకాశాలు ఇస్తే, మీరు ఒక్కటి కూడా తెచ్చుకోలేక ఉన్నారు. రూ. 1.72 లక్షల కోట్లు ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చినట్లుగా నిన్ననే కొంచెం బాధపడుతూ భారతీయ జనతాపార్టీ అధ్యక్షులు కూడా చెప్పారు. కేంద్రప్రభుత్వం ఏమన్నా federalism spirit ను వయొలేట్ చేస్తూ, మీకు

నిధులు ఇవ్వకుండా ఉన్నదా? మా అధికారాలు కూడా usurp చేస్తున్నారనే దానితో వారు ఏదైనా మీకు నిధులు ఇవ్వకుండా ఉన్నారా?

సర్, విశాఖపట్నంలో "Investors Meet" పెట్టారు. రూ. 4.7 లక్షల కోట్ల MoU ను కుదుర్చుకున్నారు. గుడ్, రాష్ట్రానికి పెట్టుబడులు రావాలని చేసే any effort should be welcome. But, I am rather skeptical. ఇంతకుముందు మోడీ గారు పెట్టినపుడే 9 శాతం రాలేదు. రూ. 4.7 లక్షల కోట్లలో కనీసం 5 శాతం అంటే దాదాపు రూ. 25 వేల కోట్ల పెట్టుబడులు వచ్చినా సంతోషమే. 15 సంవత్సరాల తర్వాత కూడా గుజరాత్‌లో మోడీ గారు పెట్టినపుడు 9 శాతం పెట్టుబడులు రాలేదు. రాదు, కష్టం. ఎందుకు రాదో కూడా నేను చెబుతాను. పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణం రాష్ట్రంలో ఉందనేది మీరు సృ ష్టించాలి. అది చేయనంతవరకూ ఎవరూ ముందుకు రారు. ఈనాడు land conversion కోసం 9 నెలల సమయం పడుతోంది. మునిసిపల్ ప్లాన్ అప్రూవల్ కోసం 6 నెలల కంటే ఎక్కువ సమయం పడుతోంది. For your information I am telling. The Minister is busy with land acquisition there. He is not busy with the Municipal Administration.

డా.పి.నారాయణ : రామచంద్రయ్య గారూ, ప్లాన్ అప్రూవల్ ఆన్‌లైన్ చేశాము. విజయవాడ, విశాఖపట్నం, గుంటూరు మునిసిపాలిటీలను తీసుకోండి. కంప్యూటర్ ద్వారా ఆన్‌లైన్‌లో పేమెంట్ చెల్లిస్తే 5 నిమిషాల్లో మీరు ప్రింట్ కూడా తీసుకోవచ్చును. ల్యాండ్ కన్వర్షన్ విషయంలో కొంత ఆలస్యం ఉండవచ్చు. దానిని కూడా కంప్యూటరీకరణ చేస్తున్నాము. బిల్డింగ్ ప్లాన్ అప్రూవల్ మాత్రం విజయవాడ, విశాఖపట్నం మరియు గుంటూరు మునిసిపల్ కార్పోరేషన్లలో ఖచ్చితంగా 5 నిమిషాల్లో తీసుకోవచ్చును.

శ్రీ సి.రామచంద్రయ్య : నేను సొంత అనుభవంతో చెబుతున్నాను. పర్యావరణ అనుమతుల కోసం ఈ రాష్ట్రంలో 18 సభ్యులతో కూడిన కమిటి ఉంది. ఆ కమిటి మూడు లేదా నాలుగు సమావేశాలైనా నిర్వహించాలి. ప్రతి సమావేశంలో ఎవరో ఒక మహానుభావుడు query వేస్తారు. ఒకటేసారి queries వేయరు. మూడు లేదా నాలుగు సమావేశాలయితే రెండు నెలలకు ఒక సమావేశం నిర్వహిస్తారు. 8 నుంచి 9 నెలల సమయం ఆ మీటింగులను నిర్వహించడం కోసం పడుతుంది. నేను వారి మంచికే చెబుతున్నాను. Unless you create conducive atmosphere, congenial atmosphere, you will not get single paise as investment. పెట్టుబడిదారులు ఈ రాష్ట్రానికి ఎందుకు వస్తారు? ఈ రాష్ట్రమంటే వారికి ఏదైనా ప్రేమ కారిపోతోందా? వారు పెట్టుబడి పెట్టి రూ. 4 లు సంపాదించుకోగలిగితే, దానిలో రూ. 2 లు పన్ను చెల్లించి, మిగతా రూ. 2 లు వారు తీసుకోగలుగుతారు, సాఫీగా పరిశ్రమలను నడపగలుగుతారనే నమ్మకం కలిగినపుడే వారు ఇక్కడ పెడతారు.

రెండవది, మీరు ప్రోత్సాహకాలు ఏమిచ్చారు? ప్రోత్సాహకాలు వేరే రాష్ట్రాల్లో ఎక్కువగా ఉన్నప్పుడు సాధారణంగా మన వద్దకు వారు రారు. కాబట్టి మీరు ప్రోత్సాహకాలు ఇవ్వండి. Fiscal incentives లేదా financial incentives లేదా taxation మొదలైనవి ఇచ్చేంతవరకూ ఎవరూ ముందుకు రారు. మీరు ఎన్ని దేశాలు తిరిగినా, there is no love lost between investors and Andhra Pradesh or Chandrababu Naidu. చంద్రబాబునాయుడు గారిని హెరిటేజ్‌లో ఉండే మిగులును ఈ రాష్ట్రంలో ఇన్‌వెస్ట్ చేయమనండి. హెరిటేజ్‌లో లాభాలు వస్తున్నాయి. ఈ రాష్ట్రంలో పెట్టుబడి పెట్టి పరిశ్రమ పెట్టమనండి.

DR. P.NARAYANA : Sir, case to case కూడా క్యాబినెట్‌కు తీసుకువచ్చి ఫైనలైజ్ చేస్తున్నారు.

శ్రీ సి.రామచంద్రయ్య : నేను దానిని తప్పుపట్టడం లేదు. This is the opinion I got in US. This is the opinion I got from one of my Japanese friends. He said, “Your CM says he has opened single window. We have been searching for that window, but we are unable to locate.” నేను ఎందుకు చెబుతున్నానంటే, మీరు ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలంటే పరిశ్రమలు రావాలి. పరిశ్రమలు రావాలంటే, పెట్టుబడులు కావాలి. మనవాళ్లు వేరే దేశాలకు వెళ్లి పెట్టుబడులు పెడుతుంటే, పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణాన్ని ఇక్కడ సృష్టించమని నేను చెబుతున్నానే కానీ ప్రభుత్వాన్ని విమర్శించడం లేదు. భారతదేశ స్థాయిలో పరిశ్రమల వృద్ధిరేటు ఇప్పుడు ఎంత ఉందంటే 'మైనస్' గా ఉంది. మన రాష్ట్రంలో ఫిగర్ చూపించారు, I doubt. చంద్రబాబునాయుడు గారు తన పర్సనల్ ఇమేజ్‌తో రూ. 4.7 లక్షల కోట్లు పెట్టుబడుల కోసం MoU కుదుర్చుకున్నారు. కాబట్టి చంద్రబాబునాయుడు గారి పర్సనాలిటీ ఇంత ఉంది. కాబట్టి కేంద్రప్రభుత్వం.....

డా.పి.నారాయణ : సార్, ఆ పెట్టుబడులను తెచ్చుకోవాలి. అవి తెచ్చుకోవడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది.

శ్రీ కోలగట్ల వీరభద్రస్వామి (మైకు లేకుండా) : అధ్యక్షా, కొత్తగా పరిశ్రమలు రావాలని అనుకుంటే, ఈ రాష్ట్రంలో ఉన్న పరిశ్రమల పరిస్థితి చూస్తారా, లేదా? కొత్త పరిశ్రమలకు అనుకూలంగా ఉన్నదా లేదా అని చూస్తారా, లేదా? ఈరోజు ఈ రాష్ట్రంలో పాడి పరిశ్రమలు గానీ, ఫెర్రో అల్లాయిస్ పరిశ్రమలు గానీ మూతపడి ఉన్నాయా, లేదా? మా జిల్లాలో 14 జూట్ పరిశ్రమలు ఉంటే, 2 పరిశ్రమలు మాత్రమే నడుస్తున్నాయి.

మిస్టర్ ఛైర్మన్ : ఆయన సమయం మీరు తీసుకుంటున్నారు.

మ. 1.20

శ్రీ పయ్యావుల కేశవ్ : ఏం చేస్తాం సార్. పది సంవత్సరాల పాపం.

శ్రీ సి.రామచంద్రయ్య : పాపం ఎవరు చేశారన్నది పది నిమిషాల క్రితం నేను చదివి వినిపించాను.

శ్రీ కోలగట్ల వీరభద్రస్వామి : ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఎన్ని జూట్ మిల్లులు మూతబడ్డాయనేది మా జిల్లామంత్రి సభలో ఉన్నారు అడగండి చెప్తారు.

(అంతరాయం)

శ్రీ సి.రామచంద్రయ్య : నేను ఎందుకు చెప్తున్నానంటే Government is under the premise that Sri Chandrabu Naidu with his own personality is capable of getting the investments. 4.7లక్షల కోట్ల రూపాయలకు MoUs arrive అయ్యారంటే, అటువంటి అభిప్రాయంతో ఏమైనా మనల్ని సరిగా చూడడంలేదా? రెండవది జియస్‌డిపి గ్రోత్‌రేటు 10.9 శాతమని ఇచ్చారు. నేచురల్‌గా that has to be reflected in the revenues in the State. అభివృద్ధి రేటు రెవెన్యూలో ప్రతిబింబించాలి. కేంద్ర ప్రభుత్వానికి డైరెక్ట్ ట్యాక్సెస్ ద్వారా 7.6 శాతం రెవెన్యూ గ్రోత్ వుంటే, ఇన్ డైరెక్ట్ ట్యాక్సెస్ వల్ల రెవెన్యూలో 35.7 శాతం గ్రోత్ వచ్చింది. అంతకుముందు సంవత్సరంకన్నా రెవెన్యూలో 35.7శాతం గ్రోత్ వచ్చింది. మనకు జియస్‌డిపి గ్రోత్ 10.9శాతం వచ్చినప్పుడు రెవెన్యూస్‌లో కనీసం 50 శాతం గ్రోత్ అయినా ఉండాలి కదా! నేను గతంలో కూడా రామకృష్ణుడుగారికి చెప్పినప్పుడు – మీరిచ్చిన అంకెలు కరెక్టా లేక రెవెన్యూలో అంకెలు సరిగా ఇవ్వలేదా? రెవెన్యూస్‌లో ఏదైనా buoyancy ఉందని కేంద్రానికి మీ అభిప్రాయం తెలిపారా? కేంద్రానికి ఈ అభిప్రాయమున్నట్లుంది. ఎందుకు వాళ్ళు ఇవ్వడంలేదని అడిగాను. ఇంత రెవెన్యూ రాష్ట్రానికి వచ్చే వాతావరణంలో ఇక ఇవ్వాల్సిన అవసరంలేదని కేంద్ర ప్రభుత్వమేమైనా అనుకుందా?

మీరు వ్యాట్ కూడా పెంచారు. పెట్రోలు, డీజిల్ లీటరుకు అదనంగా నాలుగు రూపాయలు పెంచారు. పెట్రోలు పైన 33 శాతం, డీజిల్ పైన 25 శాతం ఇప్పటికే ఉంది. ఇప్పుడు నాలుగు రూపాయలు పెంచారు. మద్యంపైన 160 నుంచి 190 శాతం పెంచారు. మీరు పెంచిన దానికి నేను తప్పు పట్టడంలేదు. నేను సమాచారమిస్తున్నాను. ఒక టన్ను ఇసుకకు రాయల్టీ 50 నుంచి 500 శాతం చేశారు. అయితే ఇప్పుడు ఉచితంగా ఇస్తున్నారు.

ఆదాయాన్ని పెంచుకోవడానికి రాష్ట్రం మొత్తంలో భూమి రేటును రెండు నుండి మూడు రెట్లు పెంచారు. ఇవన్నీ చూసి వీళ్ళదగ్గర ఫండ్స్ డిస్పోజల్‌లో చాలా ఉందని, కాబట్టి ఇవ్వాల్సిన అవసరంలేదని వాళ్ళేమైనా అభిప్రాయపడ్డారా? కేంద్ర ప్రభుత్వం మిమ్మల్నెందుకు నిర్లక్ష్యం చేస్తోంది? మీరు అధికారంలో ఉన్నారు. మీరు కేంద్ర, రాష్ట్రాలలో వాళ్లతో అధికారాన్ని పంచుకుంటున్నారు. అయినా మన రాష్ట్రాన్ని ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారు. వాజ్‌పేయిగారు ఉన్నప్పుడు చంద్రబాబునాయుడుగారితో మేము వెళ్ళినప్పుడల్లా ఎక్కువగా కష్టపడకుండానే ఊరికే ఆయన్నికలిస్తే చాలుఒక అయిదువేల టన్నుల బియ్యం, కొంత అమౌంట్ పట్టుకొచ్చేవాళ్ళం.

శ్రీ సోము వీర్రాజు : అధ్యక్షా, నెగ్లెట్ అని ఆయన చాలా సందర్భాల్లో చెప్తున్నారు. No negligence. నేను సమాధానం చెప్తాను. It is only a creation of some person. There is no negligence towards Andhra Pradesh. I will explain all those things in my turn.

శ్రీ సి.రామచంద్రయ్య : దీనికి ఎవరు కారణం? కేంద్రప్రభుత్వమా? రాష్ట్ర ప్రభుత్వమా? మన చేతకాని తనమా? చట్టములో ఇవన్నీ పెట్టి మనం తీసుకొచ్చే పరిస్థితి లేకుంటే What is the reason? నేను అదే అడుగుతున్నాను. ఇంకా, బీద అరుపులు

అరిచేదెందుకు? ఆయన బాధపడినట్లు పేపర్లో అంతా వచ్చింది. ఎందుకు బాధపడడం? రైట్‌ఫుల్‌గా డిమాండ్ చేయండి. వాళ్ళు ఇస్తామంటున్నారు. మరి తీసుకోవడానికి మీకు చేతకాదా? లేదా ఇంకొక అభిప్రాయం the way the Government had adopted consultants, advisors, lavish expenditure, ముఖ్యమంత్రిగారు ప్రత్యేక హెలికాప్టర్‌లో కానీ, చార్టర్డ్ హెలికాప్టర్‌లోకానీ ప్రయాణించినా, సెవెన్‌స్టార్ హోటల్స్‌లో దిగినా నాకేమీ అసూయలేదు. మీరు పెట్టేటటువంటి ఖర్చు ఈ రాష్ట్ర ప్రభుత్వం భరించేటటువంటి శక్తి ఉందనే అభిప్రాయం కేంద్ర ప్రభుత్వానికి ఉందా? అందువల్ల ఫండ్స్ ఇవ్వడానికి వాళ్ళు వెనకాడుతున్నారా? These are all my apprehensions. ఏది వాస్తవం? ఏది అవాస్తవం? These apprehensions are costing to welfare of development of the State.

తేది.1.4.2015 నుండి 29.2.2016 వరకు రాష్ట్ర ప్రభుత్వానికి రూ.39,000 కోట్లు రెవెన్యూ వచ్చింది. అయితే గత సంవత్సరంతో పోలిస్తే 13 శాతం మాత్రమే గ్రోత్ ఉంది. It is only a growth rate of 13% of State's own revenues compared to last year, which corresponds to 5 to 6% and not the 10.5% growth rate. 10.5 గ్రోత్ రేటుంటే ఈ క్యాలిక్యులేషన్స్‌లో ఆదాయం ఇంకా చాలా ఉండాలి. ఈ రూ.39,000కోట్ల రెవెన్యూని బట్టి క్యాలిక్యులేట్ చేస్తే your growth rate is not exceeding six percent, but you have said 10.9% ఇందులో ఏది కరెక్టనేది ప్రభుత్వాన్ని క్లారిఫై చేయమంటున్నాను. మీ గ్రోత్‌రేటు కరెక్టా, మీ రెవెన్యూ కరెక్టా.

ఈ రాష్ట్రంలో వ్యవసాయం మీద గ్రోత్‌రేటు నెగటివ్‌గా ఉందని ప్రతీ ఒక్కరికీ తెలుసు. మత్స్య పరిశ్రమను కలుపుకొని పాజిటివ్‌గా తెచ్చారు. అదే విషయాన్ని అందులో పొందుపరిచారు. ఎందుకంటే కరువు, నీళ్ళు లేకపోవడం, భూమిలో సాగునీరు లేక చాలా పొలాలు ఎండిపోయి పంట నాశనమైపోయింది. The index of manufacturing sector for the entire country is minus 2%. But we claim that we have achieved industrial progress. Naturally we have got our own doubts. Of course, అంతర్జాతీయ స్థాయిలో కూడా మాంద్యముంది. కానీ what are the extraordinary efforts that we have put-forth here? పరిశ్రమలన్నీ వెళ్ళిపోయాయి. మనకు లేవు. ఏదో కొద్దిగా నామినల్‌గా ఉన్నవే ఉన్నాయి. మరి అంత గ్రోత్ రేటు ఏ విధంగా వచ్చింది? సాఫ్ట్‌వేర్ సర్వీసెస్ ఇంకా మనకు రాలేదు. నిన్ననే మూర్తిగారు విశాఖపట్నంలో సాఫ్ట్‌వేర్ పరిశ్రమల గురించి చెప్పారు. వైజాగ్‌లో ముందుగానే ఎకో సిస్టమ్ బాగా డెవలప్ అయ్యింది. అక్కడ ఎన్ని పరిశ్రమలు పెట్టారు? ఎన్ని ఆపరేషన్‌లోకి వచ్చాయి? రాష్ట్రంలోని చాలా చిన్న పరిశ్రమలు మూతబడ్డాయి. మీరు పెట్టుబడులు ఎక్కువ పెట్టాల్సిన అవసరంలేదు. అవి ఎందుకు మూతబడుతున్నాయో కారణాలు గుర్తించండి. ముడి సరుకు లేకపోవడం మూలంగానా, లేక ఫండింగ్ గ్యాప్ ఎక్కువగా ఉండడంవల్ల మూతబడ్డాయా, ఒకవేళ ఆ సదుపాయాలు కల్పిస్తే ఆ పరిశ్రమలు తెరుచుకుంటాయా అనేది పరిశీలించడానికి ఒక ఎక్స్‌పర్ట్స్ కమిటీని ఏర్పాటు చేయండి. మా జిల్లాలోనే సిక్ ఇండస్ట్రీస్ ఉన్నాయి. మా జిల్లాలో దాదాపు 164 పల్వరైజింగ్ మిల్స్ ప్రభుత్వం పుణ్యమా అని సిక్ అయిపోయినాయి. ఇటువంటివి చాలా ఉన్నాయి.

శ్రీ బి.చంగల్‌రాయుడు : ఈ 21 నెలల్లో మా దగ్గర రూ.750కోట్ల డబ్బు కట్టించుకుని వడ్డీకూడా ఇవ్వకుండా వెనక్కిచ్చారు.

మ. 1.30

మిస్టర్ ఛైర్మన్ : రామచంద్రయ్య గారూ కంప్లీట్ చేయండి.

SRI C. RAMACHANDRIAH: Loyalty to the government ... మేము కాదనడం లేదు. మేము ప్రభుత్వాన్ని తప్పు పట్టడం లేదు. కానీ, కొన్ని వాస్తవాలు ఒప్పుకోండి. 164 ప్లాంట్స్ క్లోజ్ అయ్యాయి.

SRI VENKATA SATISH KUMAR REDDY SINGAREDDY : No, no, what I want to clarify is this situation was there six months back and it was rectified. 3 నెలల నుంచి ఎంత మెటీరియల్ కావాలంటే అంత ఇచ్చేప్పుడు ఈరోజు అప్రస్తుత బడ్జెట్ గురించి మీరు చెబుతున్నారు.

శ్రీ బి. చెంగల్ రాయుడు : అధ్యక్షా, 350 పల్వరైజింగ్ మిల్స్ 21 నెలల నుంచి మూతపడి ఉన్నాయి. ఏ.పి.ఎం.డి.సి కి పల్వరైజింగ్ మిల్స్ వారు రూ.650కోట్లు డబ్బు కట్టారు. రెండేళ్ల తరువాత అగ్రిమెంట్ అయినప్పటికీ కూడా డిస్పాచింగ్ సెక్షన్ నుండి ప్రభుత్వం మెటీరియల్ ఇవ్వకుండా, వడ్డీ కూడా ఇవ్వకుండా రూ.650కోట్లు తిరిగి ఇచ్చేశారు.

శ్రీ సి. రామచంద్రయ్య : అధ్యక్షా, రీసెంట్‌గా ఎకనమిక్ సర్వే రిపోర్ట్‌లో గత సంవత్సరం 24,500 మెగావాట్ల పవర్ ఇన్‌స్టాల్డ్ కెపాసిటీ పెంచారని ఉంది. ఈ రోజుకి దేశంలో 1.75 లక్షల మెగావాట్లు థర్మల్ పవర్ ప్లాంట్స్ ద్వారానే జనరేట్ చేస్తున్నాము. Sir, industrial capacity has not improved. ఈరోజుకి డిమాండ్‌కి సప్లైకి గ్యాప్ 2 శాతం ఉంది. We are surplus in power by 2%. ఇప్పుడు ఉండే stranded ప్రాజెక్ట్స్ అన్నీ పూర్తి చేస్తే ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్‌కి అబ్సార్బ్ చేసేంత కెపాసిటీ లేదు. When such is the case, why we should go indiscriminately for Thermal Stations ? ఓపక్క క్లీన్ ఎనర్జీ అని సోలార్ పవర్ ఇస్తున్నాము. Industrial expansion ఇంకా మొదలు కాలేదు. కేంద్ర ప్రభుత్వ పుణ్యమా అని 24 x 7 అనేది ఒకటి పెట్టేసి విద్యుత్ సరఫరా చేస్తూ, ఇబ్బంది లేకుండా చేస్తున్నారు. దేనికోసం మీరు థర్మల్ స్టేషన్స్‌కి ఇది చేస్తున్నారు. I am totally justified in having apprehension. ఇక్కడ ఇండస్ట్రియల్ యాక్టివిటీ పెరుగుదల రేటు అంతగా లేదు to absorb the power. ఇది నిజం. నేను ఆల్‌రెడీ నోట్ చేసుకున్న తరువాత దానిని డిస్ప్యూట్ చేస్తున్నాను. I have privilege to speak anything under this sky. గవర్నరు ప్రసంగానికి సంబంధించిన మోషన్ ఆఫ్ థ్యాంక్స్‌లో ఉండే అడ్వాంటేజ్ అది. అందుకే ఇంతకు ముందు మేము ప్రాకులాడింది. 1.75లక్షల మెగా వాట్ల విద్యుత్‌కు 800 మిలియన్ టన్నులు కోల్ కావాలి. దానిలో 500 మిలియన్ టన్నులు మనం ఉత్పత్తి చేసుకున్నాము. సెయిల్ గానీ, మన రాష్ట్రంలో ఉన్న కోల్ మైన్స్ గానీ ఉన్నాయి. ఫారిన్ ఎక్ఛేంజ్‌లో డాలర్‌కి రూ.70/- పెట్టి, 300 మిలియన్ టన్నులు మనం దిగుమతి చేసుకుంటున్నాము. థర్మల్ పవర్ స్టేషన్లకు కోల్ లింకేజీ ఇవ్వలేని పరిస్థితులలో మనం precious foreign exchange ని ఉపయోగిస్తూ, ఎందుకు మనం ఆ ప్రాజెక్టులు కోల్పోతున్నాము. What will be the future demand keeping in view of the expansion of the industries? మనకు ఇప్పుడు ఎంతవుంది, ఎంత కావాలి? ఏదైనా ఒక స్టడీ చేసి పెట్టారా? బయట చూస్తే రూమర్స్. మెగావాట్‌కి నాలుగు కోట్ల రూపాయలు ఇవ్వడానికి బదులు ప్రభుత్వం ఆరు కోట్ల రూపాయలు ఇచ్చింది. What

for ? మెగావాట్‌కి రూ.4.30 కోట్లలో, రూ.4.20 కోట్లు పెట్టి పవర్‌ప్లాంట్‌లు కట్టేటప్పుడు ఆరు కోట్ల రూపాయలకు ఇవ్వవలసిన అవసరం ప్రభుత్వానికి ఏముంది? What is the inference we have to draw ? ఇటువంటి క్లిష్టపరిస్థితులలో కోల్ సప్లై గానీ, కోల్ లింకేజీ గానీ లేదు. ఇండియా మొత్తం మీద 300 మిలియన్ టన్నులు షార్టేజ్ ఉంది. పోర్ట్స్ ఇంకా అంత కెపాసిటీకి డెవలప్ కాలేదు. పోర్ట్స్ నుంచి ట్రాన్స్‌పోర్టేషన్‌కి లాజిస్టిక్ ప్రాబ్లమ్స్ ఉన్నాయి. ఇవ్వన్నీ ఉన్నప్పుడు ఇవ్వన్నీ ఆలోచించకుండా ఏ కన్సిడరేషన్ కోసం మీరు ఈ ప్రాజెక్ట్స్ ఇచ్చారు. You have to make a study. Holistic గా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలనే విజన్ ఉన్న ముఖ్యమంత్రిగా మనకు చెబుతున్నారు కాబట్టి, నేను ఈ విషయం మీకు చెబుతున్నాను. 26 సార్లు ఆయన ఢిల్లీకి వెళ్లారని ఇంకా చాలా చెప్పారు. కానీ కేంద్రం మొండి చేయి చూపిందంటే మాసోదరులు ఒప్పుకోరు. మాకర్థం కానిదేమంటే వాళ్లిచ్చారు, మీరు తీసుకుంటున్నారంటున్నారు. ఎక్కడికి వెళ్లింది ఇదంతా? .

శ్రీ సోము వీర్రాజు : పది పాయింట్లు వచ్చిందంటే మీరు అంగీకరించడం లేదా?

శ్రీ సి. రామచంద్రయ్య : అధ్యక్షా, నేను అంగీకరించడం లేదు. పెరుగుదల రేటుని నేను ఒప్పుకోవడం లేదు.

రాజధాని నిర్మాణ విషయానికి వస్తే, అమెరికాలో ఒకసారి రజత్‌గుప్తా అని అమెరికన్ ఇండియన్ బిజినెస్‌మేన్ ఉన్నారు. ఆయన చాలా ఎమినెంట్ పర్సన్. "మ్యాన్ ఆఫ్ హై రెప్యూట్". శ్రీలంక ఇన్వెస్టర్‌కు వాళ్లకంపెనీల గురించి స్టాక్‌ఎక్స్‌ఛేంజ్ ఇన్ఫర్మేషన్ ఇచ్చారు. That is called an insider trade, which is a severe offence, financial fraud. ప్రస్తుతం వారు జైల్లో ఉన్నారు. ప్రభుత్వం చేసిన పని ఏమిటి సార్. You have given the information to your people that the Capital of Andhra Pradesh is going to come there well in advance. Is it not correct ?

డా. పి. నారాయణ : అధ్యక్షా......

శ్రీ సి. రామచంద్రయ్య : నన్ను చెప్పనివ్వండి. In each and every stage I can't expect the answer from the Minister. మీరు తరువాత చెప్పండి. ఇప్పుడు భూములు కొన్నవారంతా మన మనుషులే. వేరేవాళ్లెందుకు అక్కడ కొనలేకపోయారు. వాళ్ల దగ్గర డబ్బులు లేకా?

డా. పి. నారాయణ : అధ్యక్షా, అక్కడ భూములు అందరూ కొనుక్కుంటున్నారు. సభ్యులు చెప్పేది తప్పు. నేను దానిని అంగీకరించను. ఎందుకంటే వారు మాట్లాడతారని నాకు తెలుసు. మా దగ్గర మొత్తం డేటా ఉంది.

శ్రీ సి. రామచంద్రయ్య : నేను అంత ఫోకస్ పెట్టలేదు. మీరు ఎక్కువగా ఫోకస్ చేస్తున్నారు. నేను పాసింగ్ రిఫరెన్స్‌గా పోతున్నాను.

(అంతరాయం)

డా. పి. నారాయణ : ప్రతి పేపరు రాస్తే అదేనా? మీరు చూసుకుని రాయాలి.

శ్రీ సి. రామచంద్రయ్య : మిగతా పేపర్లన్నీ గానాభజానా కొడుతుంటే మీకు అప్పుడు బాధ లేదు.

(అంతరాయం)

SRI C. RAMACHANDRAIAH : There is only one Sunday in a week, other 6 days are not Sundays. You mind it. Land pooling అనేది ఒకటి పెట్టారు. మంత్రి డా.పి. నారాయణ గారు ఉన్నారు కాబట్టి వారి ముందు నేను మాట్లాడకూడదు. There is a senior most Revenue Minister in this State. శ్రీ ఎన్. టి.రామారావు గారి ప్రభుత్వంలో కొన్ని వేల కోట్ల రూపాయలు డిస్పోసల్‌లో ఉన్నప్పుడు మేజర్ ఇరిగేషన్ మినిస్టర్‌గా శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి గారు ఉన్నప్పుడు చిన్న మచ్చ కూడా తెచ్చుకోకుండా నడిపిన వ్యక్తి ఆయన. Is he not suitable?

డా. పి. నారాయణ : అధ్యక్షా,ఇది కరెక్ట్ కాదు. సి.ఆర్.డి. ఏ యాక్టు ప్రకారం సి.ఆర్.డి.ఏకి వస్తుంది. దానికి నేను మంత్రిగా ఉన్నాను. అంతకు ముందు కూడా ప్రశ్నించారు. చట్టబద్ధంగా ఏదైతో ఉందో దానిప్రకారం జరుగుతుంది.

(అంతరాయం)

శ్రీ సి. రామచంద్రయ్య : నారాయణగారూ, మిమ్మల్ని మేము అండర్‌మైన్ చేయడం లేదు. విద్యాసంస్థలు పెట్టి సక్సెస్‌ఫుల్‌గా నడిపిన వారిని మేము తక్కువ చేయడం లేదు. But, there is a system of providing Governance to the people. It is an elected Government, but not a fascist Government. ఆ పద్ధతిలో వెళ్లమని చెబుతున్నాను. నేను ఏమైనా తప్పులు చెప్పానా? అంత గొప్ప వ్యక్తి కె.ఇ. కృష్ణమూర్తిగారు. నేను ఆయన్ను తప్పులు పట్టవచ్చు కదా, ఆయన మామూలు వ్యక్తి కాదు. ప్రతిరోజు ఇరిగేషన్‌కి సంబంధించి హౌస్‌లో కొట్లాడుకునేవాళ్లం .

మ. 1.40

అన్ని వేల కోట్ల రూపాయలు ఆయన డిస్పోజల్స్‌లో ఉంటే, ఒక చిన్న మచ్చ కూడా లేకుండా పని చేశారు. ఆయన మీ క్యాబినెట్‌లో ఇప్పుడు ఉన్నారు. నేను ఎందుకు చెపుతున్నానంటే, మీరు వీలయినంతవరకూ ఇవన్నీ తక్కువ చేసుకోండి.

మిస్టర్ ఛైర్మన్ : రైట్ సార్. క్లోజ్ చేయండి.

శ్రీ సి. రామచంద్రయ్య : సార్, ముఖ్యమంత్రిగారు ఇచ్చిన రిప్లైకి సంబంధించి మాట్లాడుతున్నాను. డబ్బులు ఉంటే భూములు కొనుక్కుంటున్నాము. మాకు కావలసినవి వాటి నిబంధనలు పాటించడమే. కొనడానికి చాలామంది సిద్ధంగా ఉన్నారు. ముఖ్యమంత్రిగారికి చెపుతున్నాను, అక్కడ కొనడానికి వేలమంది ఉన్నారు. వారికి మీరు ఇన్ఫర్‌మేషన్ ఇవ్వలేదు. మీరు ఇన్ఫర్‌మేషన్ ఇచ్చి ఉంటే వాళ్ళు కూడా కొనేవారు.

శ్రీ పి. నారాయణ : (మైకులేదు) శ్రీ సి. రామచంద్రయ్య గారు శివరామకృష్ణన్ కమిటీ వేసిన రోజు నుంచి మేము అడుగుతున్నది ఏమిటంటే, విజయవాడ – గుంటూరుకు ; కృష్ణా నదికి అటు – ఇటు రాజధాని అన్నాము. శివ రామకృష్ణన్ కమిటీ వేసిన రోజు నుంచి ఈ ప్రభుత్వం వచ్చిన దగ్గర నుంచి దీనిని ఓపెన్‌గా చెపుతున్నాము. మీరు ఏదో ఆ సాక్షి పత్రిక వ్రాసిందని, దానిని పట్టుకుని...

శ్రీ సి. రామచంద్రయ్య : సాక్షి పత్రిక ఏమిటండీ?

శ్రీ పి. నారాయణ : శివరామకృష్ణన్ కమిటీని మేము రిక్వెస్టు చేసింది ఏమిటంటే కృష్ణా నదికి ఇరు వైపులా అన్నాము. అది కాదని మేము ఎక్కడా చెప్పలేదు.

శ్రీ బి. చంగల్ రాయుడు : (మైకు లేదు) నూజివీడు అని మూడు సార్లు చెప్పారు.

శ్రీ పి. నారాయణ : (మైకులేదు) నూజివీడు అని చెప్పలేదు.

శ్రీ సి. రామచంద్రయ్య : మూడుసార్లు చెప్పారు, మంగళగిరి అని చెప్పారు.

శ్రీ పి. నారాయణ : నేను నూజివీడు అని చెప్పలేదు. మీరు చెప్పారు.

శ్రీ సి. రామచంద్రయ్య : అయ్యా, మిమ్మల్ని నమ్మి కొన్నవాళ్లలో దెబ్బతిన్న వాళ్ళు కూడా ఉన్నారు. వాళ్ళు మిమ్మల్ని కలుస్తూ ఉంటారు.

శ్రీ పి. నారాయణ : మేము చెప్పలేదు. మీరే పేపర్లలో వ్రాసుకున్నారు.

మిస్టర్ ఛైర్మన్ : సార్, త్వరగా క్లోజ్ చేయండి

SRI C. RAMACHANDRAIAH: Sir, you should ensure that I should not be disturbed.

మిస్టర్ ఛైర్మన్ : సార్, త్వరగా క్లోజ్ చేయండి.

శ్రీ సి. రామచంద్రయ్య : సార్, కొన్న వాళ్ళది తప్పు లేదు, వ్రాసిన వాళ్ళది తప్పు ఉంది. వారి మీద కేసులు పెట్టాలి. అంటే, ముఖ్యమంత్రిగారి నోట్లోంచి వచ్చే మాటలు what is the message that you are sending? నేను అది అడుగుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : సార్, త్వరగా క్లోజ్ చేయండి.

శ్రీ పి. నారాయణ : (మైకు లేదు) అసలు వ్రాసే వాళ్ళకి ఒక లింక్ ఉండాలి...

శ్రీ సి. రామచంద్రయ్య : లేదు సార్, అందులో అంత పెద్దాయన మీడియాని బెదిరించడం ఏమిటండీ? ఆయనకి సబబా అది? అంత పెద్ద పర్సనాలిటీ అయిన ఆయన మీడియాని బెదిరించడం ఏమిటి?

శ్రీ పి. నారాయణ : బెదిరించలేదండీ. చెప్పారు. ముఖ్యమంత్రిగారు చెప్పారు.

SRI C. RAMACHANDRAIAH: Sir, it is a constitutional violation. నేను ఇప్పుడు చెపుతున్నాను. మీరు రాజ్యాంగం పైన ఓత్ తీసుకుని వచ్చారు. ఏ విషయాలను కూడా బయటకు చెప్పమని మీరు ఓత్ తీసుకున్నారు. ఎలాంటివి చెపుతారు, చెప్పకుంటే కొన్న వారికి ఎలా తెలుస్తుంది?

శ్రీ పి. నారాయణ : (మైకు లేదు) ఎవరండీ, వాళ్ళని చెప్పమనండి. దాదాపు 3,129 ఉత్తరాలు వ్రాశారు. తీసుకురమ్మనండి. నేను ప్రభుత్వానికి వ్రాసేసి రిజైన్ చేసేస్తాను.

SRI C. RAMACHANDRAIAH: Why do you fear? You can order CBI enquiry? కాదు, బయటకు వెళ్ళి ల్యాండ్ ఎంక్వైరీ చేయండి. సిబిఐ ఎంక్వైరీ ఆర్డర్ చేసుకోవయ్యా? ఎందుకు భయపడుతున్నావు. Sir, let us pass an enquiry against this report.

శ్రీ పి. నారాయణ : (మైకు లేదు) ఏం మాట్లాడుతున్నారు, మీరు నోటీసు ఇస్తారా? ఎవరు వ్రాశారో వారి పేర్లు చెప్పండి. అది కాదు.

శ్రీ సి. రామచంద్రయ్య : మీకు ఖలేజా ఉంటే, మీకు ధైర్యం ఉంటే రిజల్యూషన్ పాస్ చేయండి.

శ్రీ పి. నారాయణ : (మైకు లేదు) మీకు ధైర్యం ఉంటే, వాళ్ళ పేర్లు ఏమిటో చెప్పండి.

శ్రీ సి. రామచంద్రయ్య : అదికాదు, వేరు లేవయ్యా, మీకు ధైర్యం ఉంటే చెప్పండి. ఇక్కడ ఒక రిజల్యూషన్ పాస్ చేయండి. సిబిఐ ఎంక్వైరీ వేయించండి.

శ్రీ పి. నారాయణ : (మైకు లేదు)మొదట నేను చెప్పిన దానికి, ఫస్ట్ చెప్పిన అంశానికి రిప్లై ఇవ్వండి.

SRI C. RAMACHANDRAIAH: First let the Chief Minister absolve from all the charges. ఆయన పైన అపప్రద పడకుండా చూసుకోండి.

శ్రీ పయ్యావుల కేశవ్ : (మైకు లేదు) సార్, శ్రీ సి. రామచంద్రయ్య గారి నుంచి I expect the...

శ్రీ సి. రామచంద్రయ్య : సార్, ఈ విధంగా ఉంటే, నేను జవాబు చెప్పలేను...

శ్రీ పయ్యావుల కేశవ్ : (మైకు లేదు) రామయంద్రయ్య గారూ వినండి. నేను మీ గురించే చెపుతున్నాను.

శ్రీ సి. రామచంద్రయ్య : నా గురించి ఏమి వద్దండి, నా గురించి నాకు తెలుసు. నా గురించి నాకు తెలియకుంటే, వేరే వాళ్ళు చెపితే ఎలా....

శ్రీ పయ్యావుల కేశవ్ : (మైకు లేదు) సార్, బేస్ లెస్ ఆర్గ్యుమెంట్ల గురించి, వేరే వాళ్ళు వ్రాసినదానిని పట్టుకుని గవర్నమెంటు, సిబిఐ అంటే ఎలా? ఇదిగో, నా దగ్గర ఈ సాక్ష్యాలున్నాయి, ఈ రకంగా అన్యాయం జరిగింది, ఈ రకంగా చేశారని చెప్పండి....

శ్రీ సి. రామచంద్రయ్య : అయ్యా అవినీతి చేసే వారికి సాక్ష్యాలు ఏమిటి? సాక్ష్యాలు ఉంటే, ఈ రాష్ట్రంలో, ఈ దేశంలో అవినీతి జరగదండి.

శ్రీ పయ్యావుల కేశవ్ : (మైకు లేదు) ఏమిటి సార్?

శ్రీ సి. రామచంద్రయ్య : అవినీతి చేసిన వారికి సాక్ష్యాలతో నిరూపణ చేయాలంటే, ఇక ఈ దేశంలో అవినీతి అనేదే జరగదండి.

శ్రీ పయ్యావుల కేశవ్ : (మైకు లేదు) మీరు చెప్పినట్లు సిబిఐ, కోర్టులు, కేసులు వేసుకుంటూ పోతే రాష్ట్ర ప్రగతి జరగకూడదంటారు అంతేనా?

శ్రీ సి. రామచంద్రయ్య : ముఖ్యమంత్రి పైన వచ్చినాయయ్యా అలిగేషన్లు! ఆయన మామూలు మనిషి కాదు.

శ్రీ పయ్యావుల కేశవ్ : (మైకు లేదు) అలిగేషన్లు చేసింది ఎవరు? మీరు చేస్తున్నారా? Are you making an allegation?

శ్రీ సి. రామచంద్రయ్య : కేశవ్, రామచంద్ర య్య మీద కాదు, ముఖ్యమంత్రిపైన వచ్చాయి అలిగేషన్లు.

SRI PAYYAVULA KESAV: Are you making an allegation?

SRI C. RAMACHANDRAIAH: With prima facie documentary evidence I am talking, which was published in the news papers.

శ్రీ పయ్యావుల కేశవ్ : సార్, ఎవరో చేశారని మీరు చేస్తున్నారా?

SRI C. RAMACHANDRAIAH: Sir why do you force me to make an allegation? Allegations have come. What is this? Is it the way to answer? If you have courage, let us pass a resolution.

SRI PAYYAVULA KESAV: We will give reply.

SRI C. RAMACHANDRAIAH: If you have got courage, let us pass a resolution.

SRI PAYYAVULA KESAV: Why are you making an allegation?

SRI C. RAMACHANDRAIAH: If you have courage, we are demanding the Government of India to make an enquiry with the CBI in the matter. Sir this is not good.

శ్రీ పయ్యావుల కేశవ్ : (మైకు లేదు) సార్, అలిగేషన్లు మేము చేయలేదు, కానీ, ఎంక్వైరీ కావాలి అంటున్నారు.

శ్రీ సి. రామచంద్రయ్య : అరే. ప్రపంచం అంతా అలిగేషన్లు చేస్తుంటే......

శ్రీ పయ్యావుల కేశవ్ : (మైకు లేదు) చెప్పాల్సిన వాళ్ళకి చెప్పాల్సిన రీతిలో చెపుతారు రామచంద్రయ్యగారూ, ఇవి మీ నుంచి మేము ఎక్స్‌పెక్ట్ చేయడం లేదని నేను చెపుతున్నాను.

శ్రీ సి. రామచంద్రయ్య : మీరు చెప్పారు కదా. నేను constitutional violation అనేదానిపైన పోతున్నాను. Sir, there are precedents where the Chief Ministers are also got enquired.

మిస్టర్ ఛైర్మన్ : ఒక్క నిముషమండీ. ఒక ముఖ్యమైన విషయం రెయిజ్ చేశారు**.** If there is an allegation against anybody, you have to take the permission from the Chair and make an allegation. I will definitely allow. But, without any notice to the Chair, you should not make any allegation.

SRI C. RAMACHANDRAIAH: Sir, I am not making any allegations. I am **referring** allegations, which are published in the News papers and T.V. Channels.

శ్రీ పయ్యావుల కేశవ్ : (మైకు లేదు) ఆ... నేను అదే చెపుతున్నాను సార్. పేపర్లకే మేము బయట బోలెడు సమాధానాలు చెపుతున్నాము. Are you making an allegation?

SRI C. RAMACHANDRAIAH: I am saying that some allegations have come.

శ్రీ వాకాటి నారాయణ రెడ్డి : (మైకు లేదు) పేపర్లలో వ్రాసిన ఎలిగేషన్ల గురించి మేము ఇక్కడ మాట్లాడవలసిన పరిస్థితి లేదు.

శ్రీ సి. రామచంద్రయ్య : నారాయణ రెడ్డి గారు, ఎందుకు మాట్లాడకూడదు. ఏం మాట్లాడమంటారో చెప్పండి. కూర్చోండయ్యా.

శ్రీ వాకాటి నారాయణ రెడ్డి : ఎక్కడిది అక్కడే మాట్లాడండి....

(అంతరాయం)

శ్రీ సి. రామచంద్రయ్య : సార్, ఇంతకు ముందు ముఖ్యమంత్రి గారి పైన ఎలిగేషన్లు జరిగాయి. రామకృష్ణ హెగ్డే గారి పైన , చాలామందిపైన జరిగాయి. కోర్టు కూడా కన్‌ఫర్మ్ చేసి,

పర్మిషన్లు ఇచ్చింది. కాబట్టి, let the Chief Minister absolve from all the charges leveled against him. Let him come with a clean image. మేము అవి అడుగుతుంటే, మీరందరూ ఇలా చేస్తారేమిటి?

శ్రీ పయ్యావుల కేశవ్ : (మైకు లేదు) మేము ఏమి అనలేదండి. Are you making an allegation?

శ్రీ సి. రామచంద్రయ్య : ఇందులో మీకు ఏమిటి అబ్జక్షన్. మీ రియాక్షన్ ఏమిటి? ఇది రాజ్యాంగ నైతిక ఉల్లంఘన. రాజ్యాంగం పైన ప్రమాణం చేసి వచ్చారు.

SRI PAYYAVULA KESAV: You should say…..

శ్రీ వాకాటి నారాయణ రెడ్డి : (మైకు లేదు) ఇంతకు ముందు మేము అడిగిన వాటికి సమాధానం లేదు. నిన్న కూడా చర్చ జరిగింది. దానికి ఏమి సమాధానం లేదు. మీరేమో చెప్పిందే చెప్పుకుంటూ పోతున్నారు కదా...

శ్రీ సి. రామచంద్రయ్య : మీరు ఏమంటున్నారు. ఇక్కడ హౌజ్‌లో నాకు ఒక immunity ఉన్నది. I can make any allegation without being punished here. నేను ఒక్క నిముషంలో చెపుతాను.

శ్రీ వాకాటి నారాయణ రెడ్డి: (మైకు లేదు) మీరు ఏమైనా చెప్పొచ్చు. కానీ, ఆధారాలు పెట్టుకోండి. ఎక్కడో ఒక పాంప్లెట్ పట్టుకుని, లేకపోతే ఏదో ఒక వార్త పట్టుకుని మా మీద...

శ్రీ సి. రామచంద్రయ్య: అయ్యా, కూర్చోవయ్యా, ఇది పాంప్లెట్ కాదు. పోయి మీ ముఖ్యమంత్రిని చూడండి. ముఖం దిగేసుకుని కూర్చున్నారు. మళ్ళా మాట్లాడతావేమిటి?

శ్రీ వాకాటి నారాయణ రెడ్డి: (మైకు లేదు) మా ముఖ్యమంత్రి ఏమిటండి, ప్రజల ముఖ్యమంత్రి. ఏం మాట్లాడుతున్నారు మీరు.

శ్రీ సి. రామచంద్రయ్య : ఛైర్మన్‌గారు ఏమిటండీ ఇది? It has become extra party loyalty.

శ్రీ వాకాటి నారాయణ రెడ్డి : (మైకు లేదు) మనం ఉన్నప్పుడు ఏమయింది ఆ లాయల్టీ? లాయల్టీ గురించి మీరు చెపితే నేర్చుకోవలసినంత అవసరం లేదు.

శ్రీ సి. రామచంద్రయ్య : ఏం నేర్చుకుంటావు నా దగ్గర? కాదయ్యా, నువ్వు మాట్లాడేది ఏమిటి? ఏదన్నా డిఫెన్సు ఉంటే మాట్లాడు. అది డిఫెన్సులో పద్ధతి. ఆ పద్ధతిలో మాట్లాడు.

శ్రీ వాకాటి నారాయణరెడ్డి : (మైకు లేదు) డిఫెన్సులో మీరు మాట్లాడుతున్నారు. చెప్పిన విషయాలనే చెపుతూ, ఊకదంపుడు ఉపన్యాసాలు మాట్లాడుతున్నారు. ఇంతమంది సభ్యులు ఉన్నారు, చెప్పిందే చెపుతూ ఉంటే ఎలా? మీరు ఏదో ఛానల్‌లో వచ్చిన అంశాలను పట్టుకుని మాట్లాడితే ఎలా?

శ్రీ సి. రామచంద్రయ్య : అవునయ్యా, I have got every right. Here, I am quoting with papers. మీరు ఏమనుకుంటున్నారు? అపోజిషన్ పార్టీ తరఫున మాట్లాడుతున్నాము. ఇది ఏమన్నా గానా భజానా పార్టీ అనుకుంటున్నారా మీరు. మీరు ఎవరు నాకు చెప్పేదానికి?

శ్రీ వాకాటి నారాయణ రెడ్డి : (మైకు లేదు) మీరు ఊకదంపుడు ఉపన్యాసాలు చేసుకుంటున్నారు. సోది చెపుతుంటే వింటూ కూర్చుంటారా ఏమిటి?

శ్రీ సి. రామచంద్రయ్య : మీకు ఇంట్రెస్టు లేకపోతే వెళ్ళండి బయటకి. Who are you to question me ? సార్, ఇది బాగాలేదు.

మిస్టర్ ఛైర్మన్ : త్వరగా క్లోజ్ చేయండి.

శ్రీ సి. రామచంద్రయ్య : ఎలా క్లోజ్ చేయమంటారు సార్.

శ్రీ బి. చంగల్ రాయుడు : వాళ్ళకి మైక్ ఇస్తారు, వాళ్ళని మాట్లాడనిస్తారు.

శ్రీ వాకాటి నారాయణ రెడ్డి : ఛైర్మన్‌గారు త్వరగా క్లోజ్ చేయమని చెప్పండి.

శ్రీ సి. రామచంద్రయ్య : ఎలా చెప్పమంటారు సార్. ఇంత డిస్టబెన్స్ చేస్తుంటే. నారాయణ రెడ్డి గారు మీరు ఏం మాట్లాడతారో మాట్లాడండి.

శ్రీ వాకాటి నారాయణ రెడి : (శ్రీ బి.చంగల్ రాయుడిని ఉద్దేశించి) మీరు ఎందుకు మాట్లాడుతున్నారు? శ్రీ సి. రామచంద్రయ్య గారికి మైక్ ఇచ్చారు, ఆయన మాట్లాడుతున్నారు. మీరు ఒకరికి చెప్పేటప్పుడు ముందు మీరు పాటించండి.

శ్రీ బి. చంగల్ రాయుడు : (మైక్ లేదు) మీరు మాట్లాడుతున్నారని నేను ఆయనకి చెపుతున్నాను.

శ్రీ వాకాటి నారాయణ రెడ్డి : (మైక్ లేదు) ఆయన మాట్లాడుతున్నప్పుడు మీరు ఎందుకు మాట్లాడుతున్నారు. మేము కూర్చున్నాము. మీకు ఒక న్యాయం, మాకు ఒక న్యాయం కాదు.

శ్రీ బి. చంగల్ రాయుడు : (మైక్ లేదు) అధ్యక్షా, ఎవరో ఒకర్ని కంట్రోల్ చేయాలి కదా సార్.

శ్రీ వాకాటి నారాయణ రెడ్డి : (మైక్ లేదు) మీకు ఒక న్యాయం, మాకు ఒక న్యాయం కాదు. చెప్పిందే చెప్పుకుంటూ, ఎంతసేపు చెపుతారండి, ఊకదంపుడు ఉపన్యాసాలు తప్ప. ఎన్నిసార్లు చెపుతారండి?

శ్రీ బి. చంగల్ రాయుడు : (మైక్ లేదు) సార్, వారికి ఓపిక ఉంటే కూర్చోమనండి, లేకపోతే వెళ్ళమనండి.

శ్రీ వాకాటి నారాయణ రెడ్డి : (మైక్ లేదు) మీరు బయటకు వెళ్ళమని అంటున్నారు, అసలు మీకు ఏం అధికారం ఉంది? ఏం మాట్లాడుతున్నారు మీరు?

శ్రీ బి. చంగల్ రాయుడు : (మైక్ లేదు) ఓపిక ఉంటే, ఉండండి.

SRI C. RAMACHANDRAIAH : Narayana Reddy garu, you can't question us. మేము ఏం మాట్లాడాలో మీరు చెప్పవలసిన అవసరం లేదు.

శ్రీ వాకాటి నారాయణ రెడ్డి : (మైక్ లేదు) మేము చాలా గౌరవంగా చెప్పామండీ. నేను చెప్పడం లేదు. మేము చాలా గౌరవంగా చెపుతున్నామండీ. ఎల్ఓపి గారు మేము చాలా గౌరవంగా చెపుతున్నాము.

SRI C. RAMACHANDRAIAH: Narayana Reddy garu, you are exceeding your limits. Please, don't' do it.

శ్రీ వాకాటి నారాయణ రెడ్డి : (మైక్ లేదు) మీరు చెపితే వినేది లేదు. Exceeding limits గురించి మీరు చెపితే నేను వినేది లేదు.

శ్రీ సి. రామచంద్రయ్య : వినకుంటే, వెళ్ళిపోండి.

శ్రీ వాకాటి నారాయణ రెడి : (మైక్ లేదు) ఇక్కడ అధ్యక్షుల వారు ఉన్నారు, ఆయన చెపుతారు.

శ్రీ సి. రామచంద్రయ్య : ఆయన అలా మాట్లాడకూడదని మీరు స్పీకర్‌కి చెప్పండి. ఆయన చెపుతారు. నేను మాట్లాడను. మీరు ఎవరు మాట్లాడవద్దని నాకు చెప్పడానికి?

శ్రీ వాకాటి నారాయణ రెడ్డి : (మైక్ లేదు) మీరు ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడి, అన్నీ రిపీట్ చేస్తూ ఉంటే ఎలా?

శ్రీ సి. రామచంద్రయ్య : (మైక్ లేదు) సార్, ఏమిటి సార్ ఇది. మీరు చెప్పండి.

MR. CHAIRMAN: Ramachandraiah garu, you have taken a lot of time. It is already 2-00 p.m. Now, we will go for lunch.

శ్రీ సి. రామచంద్రయ్య : సార్, మధ్యలో ఇంత డిస్టర్బెన్స్ వస్తే, ఎలా?

మిస్టర్ ఛైర్మన్ : హౌజ్ అన్నప్పుడు డిస్టర్బెన్సులు వస్తాయని మీకు తెలుసు కదా? హౌజ్ జరుగుతున్నప్పుడు జరుగుతుంది.

శ్రీ సి. రామచంద్రయ్య : మీరు కంట్రోల్ చేయరు. వాళ్ళని మా పైకి వదిలేస్తారు. మా టైం అంతా వాళ్ళు తీసుకున్నారు.

శ్రీ బి. చంగల్ రాయుడు : (మైక్ లేదు) సార్, సభలో శ్రీ దాడి వీరభద్రరావు మూడు గంటల పాటు గవర్నరు ప్రసంగంపై మాట్లాడారు. బడ్జెట్‌పైన కూడా మూడు గంటల సేపు మాట్లాడారు. కావాలంటే పాత రికార్డులను ఒకసారి చూడండి. నిన్న మనకు మధ్యాహ్నం 2.30 గంటల వరకు కూడు లేదు. బువ్వ లేదు సార్.

మిస్టర్ ఛైర్మన్ : రామచంద్రయ్య గారు న్యూస్ పేపర్ చదివినట్లుగా చదువుకుంటూ పోతే ఎంత సేపండి.

శ్రీ సి. రామచంద్రయ్య : నేను అలాగే చదివాను సార్.

MR. CHAIRMAN: No, no, you have to take the permission from the Chair. You have to mention like this. But, you are going on telling.

01.50 PM

This is not the way the House should run. Enough is enough.

SRI.C.RAMACHANDRAIAH: Sir, that depends on you, how you will run the House. మీరు ఎట్లా హౌస్‌ని రన్ చేస్తారో, ఆ పద్ధతుల్లోనే మేముంటాము.

MR.CHAIRMAN: That is subject to your discipline.

SRI.C.RAMACHANDRAIAH: Sir, have I ever violated the discipline? You please tell me. ఎందుకు ఆఖరికి నిందలు మాపైన వేస్తున్నారు. అపోజిషన్ అంటే ఏమిటి సార్?

మిస్టర్ ఛైర్మన్: ఎలిగేషన్లు, పేపర్లో వచ్చిన న్యూస్ ఆధారంగా డిస్కషన్ చేస్తే ఎలా? Now, you can tell on the Governor's Address. పేపర్లో వచ్చిన న్యూస్ గురించి ఇంతసేపు డిస్కషన్ చేస్తే ఎట్లా? I have not given permission. You can give a passing reference and go to the next topic. దానిపైనే డిస్కషన్ చేస్తే ఎట్లా అవుతుందండీ?

శ్రీ సి.రామచంద్రయ్య : సార్, ఎంతమంది నేను మాట్లాడేటప్పుడు ఇంటర్వీన్ అయ్యి అబ్జెక్షన్ పెట్టారనేది మీరు కీన్‌గా అబ్జర్వ్ చేశారు.

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు : మరి మాట్లాడే తీరును బట్టే అవతల నుండి మాటలు వస్తుంటాయి.

శ్రీ సి.రామచంద్రయ్య : మీరు వాళ్లకు అనుకూలంగా మాట్లాడుదురులెండి.

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు : నా టైంలో నేను మాట్లాడతాన్లెండీ.

MR.CHAIRMAN: Ramchandraiah garu… I have not given permission. Enough is enough. We will go for next item.

SRI.C.RAMACHANDRAIAH: Sir, I am proposing certain things. సార్, ఈ పొద్దు శ్రీకృష్ణ కమిటీ రిపోర్టు ఉంది.

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు : వారు సజెషన్స్ ఇచ్చేది ఏదైనా ఉంటే డైరెక్టుగా చెప్పమనండి సార్.

మిస్టర్ ఛైర్మన్ : ఇంక క్లోజ్ చేయండి.

డా.ఎం.గేయానంద్ : ఆయనకు అవకాశమివ్వండి సార్. కంప్లీట్ చేయనివ్వండి సార్.

మిస్టర్ ఛైర్మన్ : మీరు కూర్చోండి. ప్లీజ్ సిట్ డౌన్. ఇప్పటికే 65 నిమిషాలయ్యింది.

SRI.C.RAMACHANDRAIAH: Sir, Is it the way? You should have controlled them. Why you are trying to control me and reducing my time? మీరు వాళ్లని కంట్రోల్ చేయకుండా నా సమయాన్ని తగ్గిస్తే ఎట్లా? మాకు సఫిషియెంట్‌గా టైం కావాలని నేను మీకు చాంబర్లోనే చెప్పాను.

MR.CHAIRMAN: I have come to your rescue and I have allowed you.

SRI.C.RAMACHANDRAIAH: Sir, I don’t need their support.

మిస్టర్ ఛైర్మన్ : అది కాదండీ. మనం చెప్పినా కూడా వాళ్లు చేసేది చేస్తుంటారు.

శ్రీ సి.రామచంద్రయ్య : అట్లా అనుకుంటే ఎలా సార్? వాళ్లందరూ మాట్లాడితే, మేము కూడా మాట్లాడతాము అనంటే ఏవిధంగా మీరు అలౌ చేస్తారు?

MR.CHAIRMAN: That is why I have given 65 minutes.

శ్రీ సి.రామచంద్రయ్య: ఇది కరెక్టు కాదు సార్. ఇది కరెక్టు కాదు..

మిస్టర్ ఛైర్మన్ : ఒకాయన ఇరవై నిమిషాలు మాట్లాడతారు. మరొకాయన 120 నిమిషాలు మాట్లాడతాడు. It depends on how you make it a point. పాయింట్ చెప్పాలి. ఫ్రేం వర్క్ చేసుకోవాలి. మిగతావన్నీ కలిపి చెప్పాలంటే..

SRI.C.RAMACHANDRAIAH: Sir, tomorrow I will come to your Chamber and you teach me how to behave in the House. నాకు టీచ్ చేయండి. నేను నేర్చుకుంటాను.

మిస్టర్ ఛైర్మన్ : రేపెందుకు? ఇప్పుడే చెబుతాను. అందరికీ చెబుతున్నాను. మీకు ఒక్కరికే కాదు. మీకు చెప్పేది అందరికీ అప్లై అవుతుంది.

శ్రీ సి.రామచంద్రయ్య : సార్, మా లైఫ్ అంతా స్టూడెంట్ లైఫే.

శ్రీ బొజ్జల గోపాలకృష్ణారెడ్డి : రెచ్చగొట్టే మాటలు మాట్లాడుతున్నారు.

శ్రీ సి.రామచంద్రయ్య : రెచ్చగొట్టడం లేదు. మీరే ఇట్లా మాట్లాడి మమ్మల్ని రెచ్చగొడుతున్నారు. చంద్రబాబు నాయుడు గార్ని మేమెందుకు రెచ్చగొట్టడం? ఆయన మాక్కూడా ఫ్రెండే. కానీ, ఆయన్ని చీఫ్ మినిస్టర్‌గా అడుగుతున్నాను. As a Chief Minister, I am asking him. He is answerable to the entire State.

శ్రీ కృష్ణ కమిటీ రిపోర్టులో హైదరాబాదులోనే ఎక్కువ శాతం అభివృద్ధి జరిగిందని, మిస్టేక్ జరిగిందని చెప్పారు. సెపరేట్ స్టేట్ డిమాండ్‌కు కూడా అదే కారణమని రిపోర్టులో చెప్పారు. ఇప్పుడు మనం మాత్రం చేస్తున్నదేమిటి? ఒక్క విజయవాడ చుట్టూనే, ఒక కృష్ణా జిల్లాలో మాత్రమే డెవలప్‌మెంట్ ఉండేలా చూస్తున్నారు. మరి మిగతా జిల్లాల్లో అవసరం లేదా? మీ విజన్ అదే. మీ ప్లాన్ అదే. మీ గుండెలపైన చేతులు వేసుకుని చెప్పండి, మనం మన జిల్లాలకు ఎంత చేస్తున్నాము. Is it correct?

శ్రీ టి.డి.జనార్ధన్ : రాయలసీమకు నీటి ప్రాజెక్టులు తీసుకువస్తున్నాం.

శ్రీ సి.రామచంద్రయ్య : ఇప్పుడు రాయలసీమ వాసుల్లో ఒక అభద్రతా భావం పెరిగింది. నేను లాస్ట్ టైం కూడా చెప్పాను. ఇప్పుడు కూడా చెబుతున్నాను. మేము మొన్న తిరుపతిలో ఒక మీటింగ్‌కు పోవాలని ఆలోచించి లాస్ట్ మినిట్‌లో విత్‌డ్రా అయిపోయాం. ఎంత ఫెరోషియస్‌గా వాళ్లు మాట్లాడుతున్నారంటే... They are demanding for separate Rayalaseema, for which we have not contributed. సమస్య చాలా తీవ్రంగా ఉంది. రాయలసీమ వాసులందరికీ ఆ విషయం తెలుసు. కాబట్టి, ఈ పద్ధతుల్లో పోతే కష్టం.

అధ్యక్షా, కృష్ణా జిల్లాలో పరిశ్రమల స్థాపనకు ఎంటర్‌ప్రెన్యుయర్స్ వస్తున్నారంట. కానీ, వాళ్లకు ఇచ్చేందుకు ల్యాండ్ అందుబాటులో లేదంట. ఫారెస్టు ఏరియా డీనోటిఫై చేసి ఇస్తారంట. దానికి కాంపెన్సేటరీ ల్యాండ్ కడపలో ఇస్తారంట. ఇదేమిటి సార్? డెవలప్‌మెంట్ చేసేది కృష్ణా జిల్లాలో, దానికి కాంపెన్సేట్ చేసేది కడప జిల్లాలోనా? ఇది మీకు సంతృప్తికరంగా

ఉందా చెప్పండి? వాళ్లకు ల్యాండ్ ఇచ్చేందుకు ఫారెస్టు ల్యాండ్ డీనోటిఫై చేయడమేమిటి, కాంపెన్సేటరీ ల్యాండ్ కడపలో ఇవ్వడమేమిటి?

శ్రీ బొజ్జల గోపాలకృష్ణా రెడ్డి : మరి నోటిఫై చేసి ల్యాండ్ ఇవ్వాలి.

శ్రీ సి.రామచంద్రయ్య : నేను క్వశ్చన్ చేసేది అది కాదు. కడప వాళ్లు అంత శుద్ధ వెధవలా?

శ్రీ పయ్యావుల కేశవ్ : మీకు (కడప జిల్లాలో) కొంచెం గ్రీన్‌బెల్ట్ పెంచుదామని.

MR.CHAIRMAN: I am closing the debate. I am not allowing. కేశవ్ గారూ.. మీరు ఉండండి.

శ్రీ సి.రామచంద్రయ్య : అధ్యక్షా, గవర్నర్ గారి అడ్రసులో బైఫర్కేషన్ యాక్టు మేరకు కడపలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామన్నారు. అయితే, మాకు న్యూస్ రావడమేమిటంటే కడపలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు వయబిలిటీ లేదని వస్తోంది. నాది ఒక్కటే ప్రశ్న. కడపలో ప్రైవేటు సెక్టారులో స్టీల్‌ప్లాంట్ పెట్టేందుకు గాలి జనార్ధన రెడ్డికి వయబుల్ అయితే, గవర్నమెంట్ సెక్టారులో ఎందుకు వయబుల్ కాదు? నేను జెన్యూన్ క్వశ్చన్ అడుగుతున్నాను. ప్రైవేటు పర్సన్‌కు రూ.400 కోట్లో, రూ.500 కోట్లో లోన్ ఇచ్చి పరిశ్రమ పెట్టమని అంటున్నప్పుడు, గవర్నమెంట్ సెక్టారులో మాత్రం ఎందుకు వయబుల్ కాదు?

మేము ఒకప్పుడు వైజాగ్ స్టీల్ ప్లాంట్ వాళ్లని అడిగితే వాళ్లు టేకప్ చేస్తామన్నారు. కడప జిల్లాలో మేము స్టీల్ ప్లాంట్ పెడతాము, మాకు లీజులన్నీ ట్రాన్స్‌ఫర్ చేయమని వాళ్లన్నారు. ఆ పని చేయండి. గాలి జనార్ధన్ రెడ్డి గారి పేరుతో ఉండే ఐరన్‌ఓర్ లీజులన్నీ వైజాగ్ స్టీల్ ప్లాంట్‌కు ఇవ్వండి. వాళ్లకు ఇంతవరకు ఒక్క లీజు లేదు. బయట నుండి కొంటున్నారు. ఆ పని ఎందుకు చేయరు మీరు?

అలాగే, అమరావతి బ్రాండ్ ఇమేజ్ దెబ్బతింటోందని సీఎం గారు బాధపడ్డారు. నేను కూడా చదివాను. నేను సీఎం గారినే అడుగుతున్నాను. ఎవరివల్ల బ్రాండ్ ఇమేజ్ దెబ్బతిందండీ? మీరు చేసే అవినీతి కార్యక్రమాల ద్వారానే అమరావతి బ్రాండ్ ఇమేజ్‌ని దెబ్బతీస్తున్నారు. ఓటుకు నోటు విషయంలో ఎంటైర్ వరల్డ్ మీ వాయిస్‌ని వినింది. మీరు ఢిల్లీకి పోయి ఏమీ తేకుండా మీ ఇమేజ్‌ని మీరే దెబ్బ తీసుకున్నారు. బ్రాండ్ ఇమేజ్ అనేది మీ చేతుల్లోనే ఉంది. ఒకప్పుడు బ్రాండ్ ఇమేజ్ ఎంత పెంచుకున్నారో, ఈ దినం టోటల్‌గా దాన్ని డెస్ట్రాయ్ చేసుకున్నారు. కాబట్టి, దీనికి వేరే ఎవరో కారణం కాదు.

నేను ముఖ్యమంత్రి గారికి సలహా ఇస్తున్నాను. 23 సార్లు ఢిల్లీకి పోయి విజ్ఞాపనా పత్రాలు ఇచ్చినా ఏమీ రాలేదని మీరు బాధపడుతున్నారు. ఎందుకు? మీకు ఆ bargaining capacity, negotiating capacity ఏది అవసరమో అది ఇంప్రూవ్ చేసుకుని మీ ఇమేజ్ దెబ్బతినకుండా చూసుకోండి. కులాలను రెచ్చగొడుతున్నారని ఒక ఎలిగేషన్ చేశారు. నేను

ముఖ్యమంత్రి గార్ని అడుగుతున్నాను. కులాల పేరుతో మ్యానిఫెస్టోలో ఏం పెట్టారు? ప్రతి కులానికి ఒకటి పెట్టారా, లేదా? Let us be frank. మీరు చేసిన విపరీతమైన ప్రామిస్‌లు ఒక్కటి కూడా ఇంప్లిమెంట్ కాకపోతే, ఆ సామాజిక వర్గం రోడ్లపైకి వస్తే, ఒక రాజకీయ పార్టీగా వాళ్లని సపోర్టు చేయడం, మేము అక్కడకి పోవడం నేరమా? ఇంప్లిమెంట్ చేయలేని ప్రామిస్‌లు చేసినటువంటి మీది తప్పా, మాది తప్పా?

శ్రీమతి పి.శమంతకమణి : అక్కడ జనం రోడ్ల మీద పడి, రైళ్లు తగులబెడుతున్నారు.

శ్రీ సి.రామచంద్రయ్య : వాళ్లకి పనిష్మెంట్ ఉంటుంది. చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుంది.

శ్రీమతి పి.శమంతకమణి : అదే అక్కడ చేస్తే చట్టము, మీరు చేస్తే చుట్టము.

శ్రీ సి.రామచంద్రయ్య : మరి దానికి, దీనికి ఏం సంబంధమమ్మా? నేను చెప్పేది కులాల గురించి.

శ్రీమతి పి.శమంతకమణి : అదే అక్కడ చేస్తే చట్టము, మీరు చేస్తే చుట్టము.

శ్రీ సి.రామచంద్రయ్య : అమ్మా, ఈసారి మంత్రిపదవులు కూడా కులాల ప్రాతిపదికన పోతున్నాయి. ఎమ్మెల్యేల సీట్లు కులాల ప్రాతిపదికన పోతున్నాయి. అక్కడెక్కడో బై ఎలక్షన్స్ జరుగుతుంటే ఏ సామాజిక వర్గం ఎక్కువ అనుకుంటే ఆ సామాజిక వర్గం నాయకులను పంపుతుంటారు. నేను కూడా ఒకప్పుడు వెళ్లాను. ఇవన్నీ జరుగుతున్నాయి. కానీ, ఇప్పుడేదో ఒక sacred cow... నన్ను నవ్విస్తున్నారు. నేనేదో ఒక sacred cow మాదిరిగా అదంతా తప్పులు పట్టి.. నేను తూర్పు గోదావరి జిల్లాకు ఇంఛార్జిగా ఉండేవాడిని. అక్కడ కాపులు ఎక్కువ మంది ఉన్నారు. ప్రతి ఎలక్షన్‌కు నేను వెళ్లేవాడిని. ఆ విషయం నాకు బాగా తెలుసు.

శ్రీమతి పి.శమంతకమణి : నువ్వు పక్కకు (తెలుగుదేశం పార్టీ నుండి) పోయింది కూడా దాంతోనే.

శ్రీ సి.రామచంద్రయ్య : నేను ఎప్పుడూ చెబుతూనే ఉన్నాను. సిద్ధాంతాలు నచ్చక పక్కకు పోయాను. ఎన్టీ రామరావు గారు పెట్టిన సిద్ధాంతాలు దూరమైతే పక్కకు పోయాను. లేకపోతే రెండు సంవత్సరాలు రాజ్యసభ సీటును వదులుకున్న వాళ్లని మీరు ఎవర్నైనా చూపించండి. అంత పెనాల్టీ ఎందుకు నేను పే చేశాను? ఇప్పుడున్న తెలుగుదేశం పార్టీ ఆయన (ఎన్టీ రామారావు గారు) పెట్టింది కాదు. మీరు ఎస్సీ వర్గీకరణ చేశారు. ఏం ఆ పొద్దు మాదిగల ఓట్లు ఎక్కువున్నాయని ఇక్కడ ఎస్సీ వర్గీకరణ చేశారు. అది ఈ పొద్దు ఎందుకు చేయరు? అది మాత్రం కులాల పద్ధతిలో చేయలేదు. మీరు కులాల కుంపటి అనంటే తప్పు. మీరు తప్పు చేసి వేరే వాళ్ల నెత్తిన వేస్తామనే పద్ధతి ఎంతవరకు సమంజసం? ముఖ్యమంత్రి గారు ఏదన్నా సలహా ఇచ్చినా, సూచన చేసినా ప్రతి ఒక్కటీ అసహనంగా చూస్తారు.

MR.CHAIRMAN: Narayana garu… we will go for lunch. లంచ్ అయ్యాక, we will meet again.

శ్రీ పి.నారాయణ : వారు మాట్లాడటం పూర్తి కానివ్వండి సార్.

SRI.C.RAMACHANDRAIAH: Sir, I think this will be my last speech in the House. It is not the way to conduct the House. మీరు అందర్నీ నా చుట్టూ అటాక్ చేసేలా చూసి, టైం అంతా వాళ్లు తీసుకుని నన్ను మాట్లాడనియ్యంకుండా చేసి టైం అయ్యిందంటే ఎలా?

శ్రీ పి.కేశవ్ : లైవ్‌లీ డిబేట్ జరిగిందనుకోండి.

శ్రీ సి.రామచంద్రయ్య : ఆ లైవ్‌లీ డిబేట్ ఇంకా కొద్దిసేపు చేస్తాను. ఎంజాయ్ చేయండి.

మ. 2.00

ఈ defections ప్రజాస్వామ్య స్ఫూర్తిని పూర్తిగా దెబ్బతీస్తున్నాయి. ఏ పార్టీ అయినా కానివ్వండి. లాభ నష్టాలు జరగనివ్వండి. ఇక్కడ చంద్రబాబు నాయుడు గారు క్వశ్చన్ చేశారు, ఆయనకు అన్యాయం జరిగింది. ఇప్పుడు కూడా జరుగుతోంది. ఇలా ఎందుకు జరుగుతోంది సార్? నాదొక సజెషన్. సార్, నేను మిమ్మల్ని దృష్టిలో పెట్టుకుని అనడం లేదు. జనరల్‌గా చెబుతున్నాను. చట్ట సభలలో ఉండే ప్రిసైడింగ్ ఆఫీసర్లు ఏదో ఒక రాజకీయ పార్టీ నుండి వచ్చి ఉంటారు. ఆ రాజకీయ పార్టీకి లాయల్‌గా ఉండాలనే భావన వాళ్లకు ఉంటుంది. కానీ, సంజీవ రెడ్డి గారు, అనంతశయనం అయ్యంగార్ గారు వంటి గొప్పవాళ్ల క్యారెక్టర్ గానీ, అటువంటి బిహేవియర్ గానీ మనం ఇక్కడ expect చేయలేము. రూలింగ్ పార్టీకి, ముఖ్యమంత్రికి అనుకూలంగా రాజీనామా పత్రాలు అంగీకరించకుండా ఉండడమో, లేక అంగీకరించడమో అంటే omission or commission అనే కార్యక్రమం వల్ల చట్టసభలలో ఈ defections ఎక్కువగా జరుగుతున్నాయి. నా request ఏమిటంటే, ఒక రిజల్యూషన్‌ను పాస్ చేద్దాము. ఇది చాలా ముఖ్యమైన అంశం. తమరికి కూడా ఈ డిఫెక్షన్లను డిస్‌కరేజ్ చేద్దామనే conviction ఉంది. Sri Chandrababu Naidu is also being paid in the same coin. ఆయన అక్కడ ఎంకరేజ్ చేశారు. అందుకు హెవీగా పెనాల్టీ పే చేస్తున్నారు. వాళ్లేదో డెవలప్‌మెంట్‌కు వచ్చారు అని అంటున్నారు గానీ, that is all humbug. ఎవరి డెవలప్‌మెంట్‌కు వాళ్లు పోతున్నారు. కానిస్టిట్యూయన్సీ డెవలప్‌మెంట్‌కు ఎవరూ పోవడం లేదు. మనం ఒప్పుకున్నా ఒప్పుకోకపోయినా ఇదంతా వాస్తవం. కాబట్టి, ప్రిసైడింగ్ ఆఫీసర్ల నిర్ణయాలను కోర్టు క్వశ్చన్ చేయలేదు కాబట్టి, ఈ దినం విచ్చలవిడిగా చేస్తున్నారు. సి.ఎం గారు యాక్సెప్ట్ చేయమంటే చేయడం, లేకపోతే పక్కన పెట్టేయడం చేస్తున్నారు. ఇలాంటివి చాలాచోట్ల జరిగాయి.

మిస్టర్ ఛైర్మన్ : అది సెపరేట్ ఇష్యూ. అది చాలా డెలికేట్ ఇష్యూ.

శ్రీ సి. రామచంద్రయ్య : డెలికేట్ కాదు సార్.

MR. CHAIRMAN: Let us not give blanket remark or…

శ్రీ సి. రామచంద్రయ్య : ఒక్కరి గురించి చెప్పడం లేదు సార్. Is it not happening? ఇది ఇక్కడే కాదు సార్, మిగతా రాష్ట్రాల్లో కూడా జరుగుతోంది. ఉత్తర ప్రదేశ్, బీహార్ వంటి రాష్ట్రాల్లో జరుగుతోంది.

MR. CHAIRMAN: Throughout జరుగుతోంది.

శ్రీ సి. రామచంద్రయ్య : హౌస్‌కు సంబంధించిన విషయాలలో కోర్టు ఇంటర్‌ఫియర్ కాదు అనేటటువంటి immunity ని అడ్డం పెట్టుకుని ఈ విధంగా జరుగుతున్నాయి. కాబట్టి మనం రాజ్యాంగాన్ని మార్చి, పార్లమెంట్‌కు అధికారం ఉండే విధంగా చేసుకోవాలి. ప్రిసైడింగ్ ఆఫీసర్ల బిహేవియర్‌పైన పార్లమెంట్‌కు అధికారం ఉండి, పార్లమెంట్ యాక్షన్ తీసుకునే విధంగా మార్చవలసిన అవసరం ఉంది. ఈ సజెషన్‌కు ఒప్పుకుంటే, let us introduce a resolution. దీనిని రెక్టిఫై చేయాలి. లేకుంటే, రేపు ఒక టికెట్‌పైన ఎన్నుకోబడి, ఇంకొక పార్టీలోకి పోతూ డబ్బులకు అమ్ముడుపోయినట్లు గానీ, మరొకటి చేయడం గానీ మంచిది కాదు. ఇది ఒకచోట కాదు, బీహార్, ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్ , గోవాలో జరిగింది. కాబట్టి, ఈ విధానం మారాలి. లేకపోతే, నిరంతరాయంగా డిఫెక్షన్స్‌ను ఎంకరేజ్ చేసినవారమవుతాము. కాబట్టి, let us pass a resolution requesting Parliament to usurp the powers so that they can control the Presiding Officers.

MR. CHAIRMAN: Now, the House is adjourned to meet again at 2.45 pm.

(Then, the House was adjourned at 2.04 pm)

మ.3.00

(భోజన విరామానంతరం మధ్యాహ్నం గం. 3.08 ని.లకు సభ తిరిగి ప్రారంభమైంది.)

(గౌరవ అధ్యక్షులు అధ్యక్షస్థానం వహించారు.)

---

మిస్టర్ ఛైర్మన్ : వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీకి చెందిన సభ్యులు మాట్లాడండి.

శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్ : అధ్యక్షా, తేది. 05.03.2016 న గౌరవ గవర్నర్ గారు ఉభయ సభలను ఉద్దేశించి చేసిన ప్రసంగానికి ధన్యవాదాలను తెలియజేస్తూ, నాకీ అవకాశం ఇచ్చిన తమరికి ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేస్తున్నాను.

గవర్నర్ గారితో వాస్తవాలను చెప్పించవలసిన ఈ ప్రభుత్వం, గత సంవత్సరంలో చేసిన గవర్నర్ గారి ప్రసంగానికి, ఈ సంవత్సరంలో చేసిన గవర్నర్ గారి ప్రసంగానికి కొన్ని విరుద్ధమైన అంశాలున్నాయి. ఇది చాలా దురదృష్టకరమైన సాంప్రదాయం.

మ. 3.10

2016వ సంవత్సరం జనవరి 26వ తారీఖు గణతంత్ర దినోత్సవం రోజున గవర్నర్‌గారు ప్రసంగిస్తూ ఈ రాష్ట్రంలో వ్యవసాయ వృద్ధిరేటు దాదాపు 29.7 శాతం ఉందన్నారు. ఆ ప్రసంగం చేసి నలభై రోజులైంది. మరలా ఈనెల 5వ తారీఖున ఉభయ సభల సంయుక్త సమావేశంలో గవర్నర్‌గారు ప్రసంగిస్తూ వ్యవసాయ వృద్ధిరేటు 8.4 శాతమే ఉందని చెప్పారు. ఇందులో ఏది వాస్తవం? రెండు నెలల క్రితం చెప్పిన 29.7 శాతం వాస్తవమా? లేక ఈ నెల 5వ తారీఖున చెప్పిన 8.4 శాతం వాస్తవమా? ఆ ప్రసంగానికి ఈ ప్రసంగానికి కేవలం 40 రోజులే తేడా. ఒకే అంశంమీద గవర్నర్‌గారిచేత వైరుధ్యమున్నటువంటి ప్రసంగాలు చేయించారు. దానికి ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిన అవసరముంది.

మొదటిసారిగా తలసరి ఆదాయం 1.07 లక్షలకు చేరడం హర్షించదగ్గ విషయమని గవర్నర్‌గారి ప్రసంగంలో చెప్పారు. కానీ, ఈ సంవత్సరం పార్లమెంట్‌లో బడ్జెట్ సమర్పించినప్పుడు 17 రాష్ట్రాల్లో నిర్వహించినటువంటి ఎకనామిక్ సర్వే నివేదికను అందచేశారు. తలసరి ఆదాయం 20,000 మాత్రమే ఉందని కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌కు ఇచ్చినటువంటి ఎకనామిక్ సర్వేలో పొందుపరిచారు. ఆ సర్వేలో మన రాష్ట్రం గురించిన సమాచారం కూడా ఉంది. ఎవరి అంకెలు సరైనవి? దీంట్లో కేంద్ర ప్రభుత్వం చెప్పింది కరెక్టా? రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్‌గారితో చెప్పించింది కరెక్టా? ఈ రెండూ కూడా చాలా వైరుధ్యంగా ఉన్నాయి.

కేంద్ర బడ్జెట్‌లో చేసిన కొద్దిపాటి కేటాయింపులకు నిరుత్సాహపడకుండా 2018 సంవత్సరం నాటికి పోలవరం ప్రాజెక్టును అన్నివిధాలా పూర్తిచేయడానికి కృషిచేస్తామని గత సంవత్సరం గవర్నర్‌గారి ప్రసంగంలో చెప్పారు. ఈసారి ప్రసంగం పరిశీలిస్తే 2018 జూన్ నాటికి మొదటిదశ పనులు మాత్రమే పూర్తిచేస్తామనీ, అందుకు మా ప్రభుత్వం నిబద్ధతతో ఉందని చెప్తున్నారు. అంటే కేంద్ర ప్రభుత్వం పూర్తిగా సహకరించకపోయినప్పటికీ కూడా మొత్తం ప్రాజెక్టు అంతా పూర్తిచేస్తామని గత సంవత్సరం చెప్తే, మరి ఈ సంవత్సరం మొదటి దశ పనులు మాత్రమే పూర్తిచేస్తామని చెప్తున్నారు. అంటే ఒకదానికి ఇంకొకదానికి కూడా ఎక్కడా పొంతన లేకుండా కేవలం నలభైరోజుల తేడాలోనే ఎందుకింత వైరుధ్యమైన ప్రకటన చేస్తున్నారు. అంటే ఎవరి మెప్పు పొందాలని చేస్తున్నారు. ఎందుకు అవాస్తవాలను గవర్నర్‌గారితో చెప్పించడం. ఇది ఏ మాత్రమూ కరెక్టు కాదని తమద్వారా ప్రభుత్వానికి, గౌరవ సభ్యులందరికీ నేను తెలియజేస్తున్నాను.

సభలో ఒకరిద్దరు తప్పించి మిగిలిన అందరూ కూడా గ్రామీణ ప్రాంతా ల నుంచి, వ్యవసాయ కుటుంబాల నుంచి వచ్చిన వాళ్ళమే. ఈ రాష్ట్రంలో దాదాపుగా 63 శాతం వ్యవసాయం మీద ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ఆధారపడి ఉన్నాము. వ్యవసాయమనేది మనందరికీ జీవనాధారమైనది. అయితే, ఇవాళ ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయం చాలా సంక్షోభంలో ఉంది. ఎంత దారుణంగా ఉందో ప్రతీవాళ్ళూ చెప్తున్నారు. అందరూ బాధపడుతున్నారు. మన రాష్ట్రంలో ఖరీఫ్ సీజన్‌లో అన్ని పంటలు కలిపి సాధారణసాగు 41.72 లక్షల హెక్టార్లు, వరి 16.2 లక్షల హెక్టార్లు, రబీ సీజన్‌లో అన్ని పంటలకు కలిపి 25.89 లక్షల హెక్టార్లు, వరి 8.05 లక్షల హెక్టార్లలో సాగవుతోంది. గత కొంతకాలంగా పెరుగుతున్న పెట్టుబడులకు అనుగుణంగా రేట్లు పెరగడంలేదని, గిట్టుబాటు ధర రావడంలేదని ప్రతీ రైతు ఆందోళన చెందుతున్నారు. అది మనందరికీ తెలిసిన సత్యం. అయితే రాష్ట్ర విభజన తరువాత సాధారణంగానే మనకు కొంత ఆయకట్టు తగ్గుతుంది. ఖరీఫ్‌లో అయితే వేరుశనగ 10.9 లక్షల హెక్టార్లలోనూ, ప్రత్తి 7.7½ లక్షల హెక్టార్లలోను సాగవుతోంది. రబీలో అయితే వరి తరువాత అత్యధికంగా బెంగాల్ గ్రామ్ 5.4 లక్షల హెక్టార్లలో, మొక్కజొన్న 2 లక్షల హెక్టార్లలో సాగవుతోంది.

స్వామినాథన్ కమిటీ నివేదిక ఆధారంగా రైతులందరికీకూడా గిట్టుబాటు ధర కల్పిస్తామని ఎన్నికల ముందు బహిరంగ సభల్లోనూ, మేనిఫెస్టోలోనూ ముఖ్యమంత్రిగారు చాలాసార్లు చెప్పారు. మేనిఫెస్టోలోనే కాదు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా ఢిల్లీవెళ్ళి ప్రధానమంత్రిగారిని కలవడం, స్వామినాథన్ కమిటీ నివేదిక ఆధారంగా వరికి గిట్టుబాటు ధర కల్పించమని కోరడం జరిగినప్పటికీ అధికారంలోకి రాగానే కనీసం ఆ మాట గురించి ప్రస్తావన కూడా చేయడంలేదు. అదీ దురదృష్టం. ఉత్పత్తి వ్యయానికి 50 శాతం కలిపి వరికి గిట్టుబాటు ధర కల్పించాలనేది స్వామినాథన్ కమిటీ ప్రధాన సిఫార్సు. రైతుల సంక్షేమం కొరకు సలహాలు ఇవ్వమనే ఉద్దేశంతోనే 2004వ సంవత్సరంలో స్వామినాథన్ కమీటీని వేశారు. వారు అతి తక్కువ సమయం తీసుకుని 2005వ సంవత్సరంలో ఆ నివేదిక ఇస్తే అప్పటినుంచి ఇప్పటివరకూ కూడా స్వామినాథన్ కమిటీ నివేదికను అమలుచేయాలనే చిత్తశుద్ధి ఏ ఒక్క ప్రభుత్వానికీ లేకపోవడం చాలా దురదృష్టకరం.

మనకు ఏ విధంగా ఉత్పత్తి ధరలున్నాయి? ప్రకటించిన మద్దతు ధర ఎంత? స్వామినాధన్ కమిటీ నివేదిక ప్రకారం ఎంత చెల్లించాలనేది పరిశీలిస్తే గత సంవత్సరం క్వింటాలు వరి ఉత్పత్తి వ్యయం రూ.1708 కాగా, ప్రకటించిన మద్దతుధర మాత్రం రూ.1660. దీనిని ఈ సంవత్సరం ఇంకొక రూ.50 పెంచారు. కానీ స్వామినాధన్ కమిటీ ప్రకారం రూ.2562 చెల్లించాల్సిన అవసరముంది. ఎక్కడా కూడా ఇప్పటివరకూ దీనిని అమలుచేసిన సందర్భమే లేదు. క్వింటాలు వేరుశనగ ఉత్పత్తివ్యయం రూ.5400 కాగా, ప్రకటించిన మద్దతు ధర మాత్రం రూ.4000. కానీ స్వామినాధన్ కమిటీ నివేదిక ప్రకారం రూ.8100 చెల్లించాల్సిన అవసరముంది. ప్రత్తి ఉత్పతి వ్యయం రూ.5200 కాగా, మద్దతు ధర రూ.4050. స్వామినాధన్ కమిటీ నివేదిక ప్రకారం రూ.7800 చెల్లించాలి. అన్ని పంటల పరిస్థితి ఇదే విధంగా ఉంది.

1999 నుండి 2004 సంవత్సరం వరకూ ఏ ఏ ప్రభుత్వాలు ఎంతెంత పెంచాయనేది ఒకసారి పరిశీలించాలి. 1999 ధాన్యం ధరలను నేను సేకరించాను. వాటిని ఒకసారి పరిశీలిస్తే 1999వ సంవత్సరంలో క్వింటాలు ధాన్యం ధర రూ.490 ఉంటే 2004వ సంవత్సరంలో రూ.550 ఉంది. అంటే రూ.60 పెంచారు. ఇది 12.24 శాతం మాత్రమే. 2009, 2014 సంవత్సరాల వరకూ చూసినట్లయితే రూ.1000 నుండి రూ.1310కి పెరిగింది. 31 శాతం పెరిగింది. ప్రస్తుతం 2014 నుంచి 2016 వరకు రూ.1310 నుంచి రూ.1410కి పెంచారు. కేవలం 7.6 శాతం మాత్రమే పెంచారు. ఈ విధంగా ప్రతి సంవత్సరం కూడా వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటుధరలు లేక రైతులందరూ కూడా పూర్తిగా నిరాశానిస్పృహలతో వ్యవసాయమంటేనే పారిపోయే పరిస్థితి ఉంది. దీనిమీద ప్రత్యేకమైన దృష్టి కేంద్రీకరించాల్సిన అవసరముంది.

మ. 3.20

2008 వ సంవత్సరం జనవరి, 3 వ తారీఖున గౌరవ ముఖ్యమంత్రిగారు అప్పుడు అపోజిషన్‌లో ఉన్నారు. ఆనాడు వారు స్వామినాథన్ కమిటీ ఇచ్చిన సిఫార్సుల మేరకు వరికి మద్ధతు ధర కల్పించాలని కేంద్రప్రభుత్వం దగ్గరికి వెళ్లి ఆనాటి ప్రధానమంత్రిగారికి, ఆర్థిక మంత్రిగారికి విన్నవించారు. అధికారంలోకి రాగానే దాని ప్రస్తావన లేదు. ఈ విషయంలో మేము మాపార్టీ తరఫున తీవ్రమైన నిరసనను వ్యక్తం చేస్తున్నాము.

రెండోది-గవర్నరు గారి ప్రసంగంలో కమ్యూనల్ రిజర్వేషన్స్ గురించి మాట్లాడారు. నేను వెనుకబడిన కులాలకు చెందిన వాడిని. ఇప్పుడు నా పార్టీ స్టాండ్ ఎటు ఉన్నప్పటికీ వెనుకబడిన వర్గాల గురించి మాట్లాడవలసిన అవసరం నామీద ప్రత్యేకంగా ఉంది.

శ్రీ కె. అచ్చన్నాయుడు : మీకు ఇప్పుడు వ్యక్తిగతంగా ఏ అభిప్రాయమున్నా సరే, మీరు సభలో ఒక పార్టీ తరఫున మాట్లాడుతున్నారు. ఇప్పుడు మీరు మీ పార్టీ విధానం గురించి మాట్లాడాలి. వ్యక్తిగతంగా ఎవరైనా ఎక్కడైనా మాట్లాడవచ్చు. వై.యస్.ఆర్. పార్టీ తరఫున మాట్లాడినప్పుడు మీ పార్టీ స్టాండ్ చెప్పాలి. ఒక పార్టీకి రిప్రజెంట్ చేసినప్పుడు నా స్టాండ్ అనే పదం ఇక్కడ ఉండదు. బయటకు వెళ్లి మాట్లాడుకోవచ్చు. ఈ శాసనపరిషత్తు

సభలో నేను, నా స్వంత నిర్ణయం అంటే అది విధానం కాదు. మాపార్టీ, మా నాయకుడు, మా పార్టీ నిర్ణయం అని చెప్పండి. మేము దాని జోలికి పోము. కానీ, ఇక్కడ ఒక పార్టీ సభ్యుడిగా వ్యక్తిగత నిర్ణయం అనడానికి వీలు లేదు. ఛైర్మన్ గారూ.. గౌరవ సభ్యులకు ఏపార్టీ తరఫున గవర్నరు ప్రసంగంపై మాట్లాడడానికి అవకాశం ఇచ్చారు?

శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్ : మా పార్టీ స్టాండ్ ఏమిటో, మేము ఇక్కడికి ఎందుకు వచ్చామో, ఎవరి గురించి వచ్చామో, ఎవరి మద్ధతుతో వచ్చామో అవన్నీ మాకు తెలుసు.

(అంతరాయం)

శ్రీ కె. అచ్చన్నాయుడు : అధ్యక్షా, సభ్యులు ఇష్టానుసారం మాట్లాడతామంటే అది సరికాదు.

శ్రీ కోలగట్ల వీరభద్రస్వామి : అధ్యక్షా, మంత్రిగారు చెప్పింది ఉందో, లేదో చెప్పండి. అప్పుడు మేమే వెనక్కి తీసుకుంటాము.

శ్రీ బి. చంగల్ రాయుడు : అధ్యక్షా, జెండాలు, అజెండాలు పక్కన పెట్టి మాట్లాడాలి.

శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్ : అధ్యక్షా, మంత్రిగారు చెప్పినట్లు ఏమైనా రూలింగ్ ఉంటే చెప్పండి.

శ్రీ కె. అచ్చన్నాయుడు : అధ్యక్షా, సభ్యులకు వ్యక్తిగతంగా మాట్లాడడానికి అవకాశం లేదని చెప్పడానికి నేను తెలిసీ తెలియని వాడిని కాను. వ్యక్తిగతంగా మాట్లాడడానికి అవకాశం ఉంది. సభ్యుల్ని నాకు వై.ఎస్.ఆర్ పార్టీతో సంబంధం లేదు, నేను వ్యక్తిగతంగా మాట్లాడతానని చెప్పమనండి.

శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్ : నా వ్యక్తిగత అభిప్రాయాలు కూడా చెప్పొచ్చు.

శ్రీ కె. అచ్చన్నాయుడు : ఇక్కడ వ్యక్తిగత అభిప్రాయాలు ఉండవు. నాకు మా పార్టీతో సంబంధం లేదు, నాపార్టీ వ్యవహారం వేరు, నా వ్యవహారం వేరు, బయట ఒకటి మాట్లాడుతాం, లోపల ఒకటి మాట్లాడుతాం అని చెప్పండి తప్పులేదు. ఇది విధానం కాదు.

శ్రీ అంగర రామమోహన్ : బయట ఒకటి, ఇక్కడొకటి మాట్లాడుతుంటే కులాల మధ్య చిచ్చులు వస్తున్నాయి.

శ్రీ మేకా శేషుబాబు : కులాల మధ్య చిచ్చులు ఎవరు పెట్టారో చెప్పమనండి.

(అంతరాయం)

శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్ : అధ్యక్షా, ఈ సభలో వ్యక్తిగతంగా మాట్లాడడానికి రూలింగ్ ఉందా? లేదా? మీరు చెప్పండి.

మిస్టర్ ఛైర్మన్ : మీ పార్టీ విధానం చెప్పి, వ్యక్తిగత అభిప్రాయం చెప్పండి.

శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్ : పార్టీ విధానం చెప్తాం. వ్యక్తిగత అభిప్రాయం ఉంది. పార్టీ సపోర్టు చేసింది. నేను కాదనలేదు. కానీ, నా వ్యక్తిగత అభిప్రాయం కూడా నేను చెప్పవలసి ఉంది.

మిస్టర్ ఛైర్మన్ : నేను చెబుతున్నాను, మీ పార్టీ విధానం చెప్పి, వ్యక్తిగత అభిప్రాయం కూడా చెప్పండి. తప్పేముంది. It is an open debate.

శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్ : నా వ్యక్తిగత అభిప్రాయం కూడా నేను చెప్పవలసిన అవసరం ఉంది. దాదాపు 53 శాతం ఉన్న వెనుకబడిన కులాలకు ఏవిధమైన నష్టం జరుగుతుందో చెప్పవలసిన పూచీ నా మీద ఉంది.

మిస్టర్ ఛైర్మన్ : రెండూ చెప్పండి. తప్పేముంది. It is an open debate. Nothing wrong in it.

శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్ : బీసీల ప్రయోజనాలు దెబ్బతినకుండా కాపు, బలిజ, ఒంటరి, తెలగ కులాల వారికి రిజర్వేషన్లు కల్పించడానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇందుకోసం జస్టిస్ మంజునాథ కమీషన్‌ను నియమించారని చెబుతున్నారు, సంతోషం. బీసీ కులాలకు ఏవిధంగా అన్యాయం జరుగకుండా చూస్తామని ప్రభుత్వం చెబుతోంది. కేంద్రప్రభుత్వం విద్య, ఉద్యోగాలలో మిగతా కేటగిరీలకు 27 శాతం రిజర్వేషన్లు కల్పించి, వారిని బీసీలలో చేరిస్తే బీసీలకు ఏవిధంగా అన్యాయం జరుగదో ఈ ప్రభుత్వం సమాధానం చెప్పవలసిన అవసరం ఉంది.

వెనుకబడిన కులాల్ని ఎ,బి,సి,డిలుగా విభజించారు. విద్యా, ఉద్యోగాలలో క్లాసిఫికేషన్ ఉంది. కానీ, పొలిటికల్ రిజర్వేషన్‌లలో ఎందుకు క్లాసిఫికేషన్ లేదు? గవర్నరు గారి ప్రసంగంలో చెప్పినట్లు, ఇతర కులాల వారిని బీసీలలో చేర్చితే, ఇప్పుడు ఉన్న బీసీలు ఎవరైనా ఎన్నికయ్యే అవకాశం ఉందా? దీని గురించి ఆలోచించాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇక్కడ సాంకేతికంగా ఏవిధమైన రియాలిటీలు చూసుకోకుండా ప్రభుత్వం రిజర్వేషన్లు కల్పిస్తానంటోంది. రిజర్వేషన్లు కల్పించేటప్పుడు అసలు రిజర్వేషన్ల యొక్క ఐడియాలజీ ఏంటి? రిజర్వేషన్లు ఇవ్వడానికి గల లక్ష్యం ఏమిటనేది చూసుకోవాలి. కేంద్రప్రభుత్వం, కోర్టులు, రాజ్యాంగం రిజర్వేషన్లు ఇవ్వడానికి ఏమి చెబుతున్నాయంటే “OBC is a collective term used by the Government of India to classify the caste, which are socially and educationally disadvantage. వెనుకబడిన కులాలుగా సామాజికంగా వెనుకబడిన వారికి, విద్యా వెనుకబాటుతనం చూసి రిజర్వేషన్లు ఇచ్చారు. ఎవరైనా వచ్చి నాకు కడుపు కాలుతుంది, ఆకలితో ఉన్నాను, రిజర్వేషన్లు ఇవ్వండి అని అడిగితే ఇది ధర్మ సత్రం కాదు. ఖచ్చితంగా సామాజిక వెనుకబాటు తనం, విద్యాపరంగా వెనుకబాటుతనం చూసి తీరాలని నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కె. అచ్చన్నాయుడు : అధ్యక్షా, సభ్యులు అవకాశం వచ్చిందని ఇష్టానుసారంగా మాట్లాడకూడదు. వారు అణగారిన వర్గాలకు ఎలా రిజర్వేషన్లు ఇస్తారని మాట్లాడుతున్నారు. గత ప్రభుత్వంలో శ్రీ వై.యస్. రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 15 కులాలను బీసీలలో చేర్పించాలని ఒక కమీషన్ వేశారు. గౌరవ సభ్యులు కూడా అప్పుడు మంత్రిగా ఉన్నారు. అందులో తొమ్మిది కులాలను బీసీలలో చేర్చారు. ఆరోజు ఇవన్నీ

గుర్తుకు రాలేదు. అధికారంలో ఉన్నప్పుడు ఒకలాగ, లేనప్పుడు మరొకలాగ మాట్లాడడం భావ్యం కాదు.

శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్ : నేను ఆ విషయం కూడా చెబుతాను.

శ్రీ కె. అచ్చన్నాయుడు : మీరు రిజర్వేషన్ కల్పించాలనుకున్న వారే సామాజిక వెనుకబాటు తనంతో ఉన్నారా? కాపులలో పేదవారు లేరా? నేను కూడా ఒక బీసీ మంత్రినే. బీసీలకు అన్యాయం జరుగకుండా చేస్తానని స్పష్టంగా చెబుతున్నాను. ఏ కులంలోనైనా పేదవారు ఉంటే వారికి న్యాయం జరగాలనేది మా ఉద్దేశ్యం. గతంలో మీరు మంత్రిగా ఉన్నారు. ఆరోజు అవన్నీ మరచి పోయి ఈరోజు శ్రీరంగనీతులు మాట్లాడతానంటే నేను అంగీకరించను.

శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్ : అధ్యక్షా, ఆ రోజు సామాజిక వెనుకబాటుతనం, విద్యావెనుకబాటుతనం ఉన్నవారిని మేము బీసీలలో చేర్చాము.

మ. 3.30

శ్రీ కె. అచ్చన్నాయుడు : మీరు ధైర్యంగా చెప్పండి. వైఎస్ఆర్ పార్టీ స్టాండ్ ఇది. కాపులలో పేదవారు లేరు. కాపులకు రిజర్వేషన్లు ఇవ్వడం అన్యాయమని ప్రభుత్వం చెప్పింది... గౌరవ సభ్యులందరికీ చెప్పేదేమిటంటే...

(అంతరాయం)

శ్రీ సి. రామచంద్రయ్య : అధ్యక్షా, గౌరవ మంత్రిగారికి చెప్పేదేమిటంటే, గౌరవ సభ్యులకు మాట్లాడే అవకాశం ఇవ్వడం. మీరు ఏమైనా చెప్పదలచుకుంటే, మీరు మీ రిప్లై ఇవ్వబోతున్నారు. రిప్లైలో కాంట్రాడిక్ట్ చేయండి. If you contradict at every stage, discussion will not complete. You have answers at your command, you may contradict while replying.

శ్రీ కె. అచ్చన్నాయుడు : రామచంద్రయ్య గారూ, ప్రతి విషయానికి జవాబు చెప్పడానికి అవకాశం ఉంది. కానీ, మాట్లాడేటప్పుడు ఒక గౌరవ సభ్యుడిగా, బాధ్యతగా మాట్లాడాల్సిన అవసరం ఉంది. కనీసం బాధ్యత ఉండాలి కదా. ఈ రోజు రాష్ట్రం తగలబడిపోతోంది కదా. మీరు తీసుకున్న డబుల్ స్టాండ్ వల్ల, రాజకీయ స్వార్థం వల్ల రాష్ట్రం తగలబడిపోతోంది.

(అంతరాయం)

శ్రీ సి. రామచంద్రయ్య : (మైకు లేదు) ఛైర్మన్‌గారూ, మీరు ఈ పద్ధతిని సభలో కొనసాగించకుండా ఎవాయిడ్ చేయాలి ఇలా కొనసాగితే కష్టం.

శ్రీ కె. అచ్చన్నాయుడు : రామచంద్రయ్యగారూ, మీరు వ్యక్తిగతంగా మాట్లాడారా, లేక పార్టీ తరఫున మాట్లాడారా చెప్పండి?

శ్రీ సి. రామచంద్రయ్య : రెండు రకాలుగా కూడా మాట్లాడాను.

శ్రీ కె. అచ్చన్నాయుడు : ఈ రోజున ఒక కమీషన్ వేసి, ఒక కార్యక్రమం చేస్తుంటే, కమీషన్ ఎందుకు వేశారు, ఇవన్నీ ఎందుకు వేశారు? ఆరోజు మీరు మంత్రిగా ఉన్నప్పుడు తీసుకున్న నిర్ణయం మంచిది. ఈరోజు మీరు మంత్రి కాదు కాబట్టి, చెడు అయిపోయిందది.

శ్రీ సి. రామచంద్రయ్య : మీరు కాంట్రడిక్ట్ చేయకండి.

శ్రీమతి పమిడి శమంతకమణి : (మైకు లేదు) మొదట చిచ్చు పెట్టింది మీ వాళ్ళే.

శ్రీ కె. అచ్చన్నాయుడు : అధ్యక్షా, ఈరోజు సభ్యులు అడ్డుతగులుతున్నారు, నాకు బాధ ఏమిటంటే, ఒకే రాజకీయ పార్టీ ఒక ప్రక్క రిజర్వేషన్లు ఇవ్వలేదని రెచ్చగొడుతున్నారు. అదే రాజకీయ పార్టీ వాళ్ళకి రిజర్వేషన్లు ఇస్తే మరొకరికి అన్యాయం జరుగుతుందని అవతల వారిని కూడా రెచ్చగొడుతుంది. అసలు సమస్యని ఎక్కడ పరిష్కరిస్తుందో చెప్పండి.

శ్రీ సి. రామచంద్రయ్య : (మైకులేదు) అది మీరు చేస్తున్నారు. ఒక ప్రక్క కాపులను రెచ్చగొడుతున్నారు.

శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్ : చేయలేని పనుల గురించి ఎందుకు చెపుతున్నారు...

శ్రీ కె. అచ్చన్నాయుడు : చేయలేకపోవడం ఎందుకండీ, చేస్తామనే చెపుతున్నాము.

శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్ : ఏ విధంగా చేయగలరు? అది మీ వల్ల కాదు.

శ్రీ కె. అచ్చన్నాయుడు : అవుతుందో, లేదో కాలమే నిర్ణయిస్తుంది. మేము చేయాలన్న చిత్తశుద్ధి ఉంది కాబట్టే, దానిపైన ఒక కమీషన్ వేసి, టైం బౌండ్ పెట్టాము. రిపోర్టు ఇమ్మని చెప్పాము.

శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్ : ఈ కులాల మీద తగవులు ఎవరు పెట్టారు, మీరు పెట్టారు.

SRI C. RAMACHANDRAIAH: Sorry Sir, నేను number of times మీతో plead చేసాను. ఈ పద్ధతిలో అయితే, హౌజ్ జరగదు. కాదు, deliberately you are encouraging. వాళ్ళు మాట్లాడేటప్పుడు మీరు ఇంటర్‌ఫియర్ అవవద్దు. మీరు మాట్లాడేటప్పుడు వాళ్ళు ఇంటర్‌ఫియర్ అవవద్దు. ఈ విధంగా ఒకరికొకరు వాదోపవాదాలు చేసుకుంటే constructiveగా చర్చ జరగదు and you will be instrumental for our responsibility.

శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్ : సార్, ఇక్కడ భారత రాజ్యాంగం ఏం చెబుతోందంటే, "In the Indian Constitution, OBCs are described as socially and educationally backward." సార్, దీనికి మాత్రమే ఓబిసి ఇవ్వాలని భారత రాజ్యాంగం ఆర్టికల్34-(16)

ద్వారా చాలా స్పష్టంగా చెపుతోంది. దానిని ఏ మాత్రం పరిగణనలోకి తీసుకోకుండా ఎన్నికల వాగ్దానాలు చేశారు. ఇవన్నీ తెలియనివి కావు. రాజ్యాంగంలో ఏం చెప్పారంటే అధ్యక్షా, "Indian reservation system is to increase the opportunities for enhanced social and educational status of the underprivileged communities and thus uplift their lifestyle to have their place in the mainstream of the Indian Society" అని చాలా స్పష్టంగా చెప్పారు. ఈరోజున గౌరవ మంత్రిగారు ఏ రకమైన సోషల్ స్టేటస్ ఉందని అడుగుతున్నారు. అసలు ఏ విధమైన సోషల్ స్టేటస్ ఉందో నేను చెప్పకూడదని అనుకున్నాను కానీ, వారు అడిగినప్పుడు ఇక తప్పదు. నేను తప్పకుండా చెప్పి తీరతాను అధ్యక్ష.

గతంలో ఏ విధమైన సోషల్ స్టేటస్ ఉందో చెపుతాను. ఒకసారి పాత రికార్డులను చూసినట్లయితే, 1930వ సంవత్సరంలోనే Sri K.V. Reddynaidu was the Governor of the Composite Madras State during the year 1935. 1935లోనే వారి సామాజిక స్థితి చెబుతున్నారు. 1935వ సంవత్సరంలోనే కె.వి. రెడ్డెన్నాయుడు గారు కాంపోజిట్ స్టేట్ గవర్నర్‌గా పనిచేశారు. అలాగే, వారి కుమారుడు Sri K.V. Gopalaswami Nayudu was the Registrar of Andhra University for nearly 25 years. He was the first Registrar of Andhra University. తరువాత Sri B.V. Tappaiah, ICS worked as Governor of Reserve Bank. Sri Seelam Govinda Raju Naidu garu was the Principal of Law College, Madras. He also worked as Vice-Chancellor, SV University. Similarly, Sri Bajjeti Venkataratnam Naidu was the District Board President. Sri Ramaiah Naidu was the famous criminal lawyer and also MLA in those days. Sri Garapati Satyanarayana was a Member of Andhra Pradesh Public Service Commission and IG of Registration. Sri G. Parathasarathi Rao was the Commissioner of Vigilance and Sri K.V. Rangaiah Naidu was Inspector General of Police and Ex-Home Secretary and Ex-Central Minister. Similarly, Sri IGR Naidu was the Chief Secretary of Andhra Pradesh. Sri R.K. Raghavulu was the Home Secretary of Andhra Pradesh. Sri S.V. Prasad was the Special Secretary to Hon'ble Chief Minister of Andhra Pradesh. Sri N. Raghava was the Revenue Principal Secretary. ఆయన రిజర్వ్ బ్యాంక్ గవర్నరు. ఈ విధంగా అనేకమంది చాలా సామాజిక స్థితిగల వారు ఉన్నతోద్యోగాలలో పనిచేశారు. ఒకసారి వీటన్నింటిని పరిశీలన చేస్తే అధ్యక్షా, రాజ్యాంగం చాలా స్పష్టంగా చెపుతున్నది ఏమిటంటే, సామాజిక స్థితి, ఎడ్యుకేషన్ బ్యాక్‌వర్డ్‌నెస్ చూడడంటే, ఇంత పెద్ద పెద్ద వాళ్ళు మనకు స్వాతంత్ర్యం రాకముందే వాళ్ళు ఈ సామాజిక స్థితి నుంచి వచ్చి, రాజ్యాంగం గురించి మాట్లాడారో, ఎటువంటి హామీలు ఇచ్చారో, ఒకసారి అందరూ ఆత్మపరిశీలన చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది.

శ్రీ కె. అచ్చన్నాయుడు : నా అబ్జక్షన్ అంతా ఒకటే...

శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్ : నేను చెప్పేది పూర్తిగా వినండి, ఎందుకు తొందరపడతారు.

శ్రీ కె. అచ్చన్నాయుడు : అధ్యక్షా, నా అబ్జక్షన్ అంతా ఒకటే. ముందుగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యుడిగా కాపు రిజర్వేషన్ల గురించి మీ నాయకుడి స్టాండ్ ఏమిటో చెప్పండి. తరువాత మీరు మాట్లాడండి...

శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్ : మీరు సమాధానం చెప్పేటప్పుడు అన్నీ వివరంగా చెప్పండి, ముందు నన్ను మాట్లాడనివ్వండి.

శ్రీ కె. అచ్చన్నాయుడు : మీరు రెండు గంటలు మాట్లాడండి, ముందు మీ పార్టీ స్టాండ్ ఏమిటో చెప్పండి.

శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్ : మా పార్టీ నన్ను సస్పెండ్ చేస్తే మీకు ఎందుకు బాధ? నా స్టాండ్ నాకు ఉంది. నేను కూడా కౌన్సిల్ సభ్యుడినే..

శ్రీ కె. అచ్చన్నాయుడు : ముందు పార్టీ సభ్యుడిగా, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కాపు రిజర్వేషన్ల మీద ఏ స్టాండ్ మీద ఉన్నారో, ముందు ఆ స్టాండ్ గురించి చెప్పండి. తరువాత అన్ని విషయాలు మాట్లాడండి.

(అంతరాయం)

అధ్యక్షా, ఇది ఎవరైనా సరే, నేను ఎవరి గురించి మాట్లాడడం లేదు.

శ్రీ మేకా శేషుబాబు : (మైకు లేదు) అధ్యక్షా, ముందు సభ్యుల అభిప్రాయాలను చెప్పనివ్వండి.

శ్రీ కె. అచ్చన్నాయుడు : నేను వ్యక్తిగత భావాలను చెప్పవద్దని అనడం లేదు. ఆయన ఇష్టానుసారం మాట్లాడొచ్చు. ఛైర్మన్‌గారూ, గౌరవ సభ్యులు ఎంతసేపు మాట్లాడినా మాకు అభ్యంతరం లేదు. నా ప్రశ్న అంతా ఒకటే. వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ సభ్యుడిగా ముందు కాపు రిజర్వేషన్ల మీద వైఎస్ఆర్ పార్టీ నాయకుడి స్టాండ్ ఏమిటో చెప్పమనండి.

మ. 3.40

శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్ : పార్టీ స్టాండ్ ముందే చెప్పాము. తరువాత, సరే మేము ఎన్నికల్లో హామీ ఇచ్చాము కాబట్టి, మా మ్యానిఫెస్టోలో పెట్టాము. అందుచేత అమలు చేయవలసిన బాధ్యత మాకుందని చెబుతున్నారు. వెనుకా ముందు ఏమీ చూడకుండా ఎడా పెడా హామీలు ఇచ్చేశారు. ఇవాళ వెనుకబడిన కులాల వారికి కూడా హామీ ఇచ్చారు. ఆ హామీ ఏమిటంటే – విద్యా, ఉద్యోగాల్లో వెనుకబడిన తరగతులకు ఉన్న రిజర్వేషన్లు 33 1/3 శాతానికి పెంచుతామని హామీ ఇచ్చారు. ఎందుకు మాట్లాడుతున్నారు. అది మాట్లాడవలసిన అవసరం లేదా? మర్చిపోయారా అది? వెనుకబడిన తరగతుల వారందరూ పేదవారు, వీళ్లకు నోరుండదు, voiceless కాబట్టి మమ్మల్ని ఏమీ అడగలేర నా? ఎందుకు దాని గురించి మాట్లాడటం లేదో వెనుకబడిన కులానికి చెందిన గౌరవ మంత్రివర్యులు దానిక్కూడా సమాధానం చెబితే సంతోషపడతాము. అంతేకాదు. మరొక హామీ కూడా ఇచ్చారు. తెలుగు దేశం పార్టీ మొదటి నుండి వెనుకబడిన కులాలకు అండగా ఉంది. కానీ, వారికి చెప్పిన

మాటేమిటంటే వెనుకబడిన తరగతులకు రూ.10,000 కోట్లతో ప్రత్యేకంగా బడ్జెట్ కేటాయింపును అమలు చేస్తామన్నారు. అది కూడా ఏమన్నా అమలు చేశారా? ఇవాళ సామాజికంగా అభివృద్ధి చెందిన వాళ్లకు పెంచారే తప్ప, వీళ్లకు మాత్రం ఎందుకు చేయలేదని అడుగుతున్నాను?

శ్రీ కె.అచ్చన్నాయుడు : దేశంలోని ఏ రాష్ట్రంలోనూ లేదు. ఫస్ట్ టైం మన రాష్ట్రంలోనే..

శ్రీ పి.జె.చంద్రశేఖర రావు : సార్, ఏమిటిది? ఆయన్ని మాట్లాడనివ్వండి. తరువాత మీరు చెప్పండి.

శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్ : అంతేగాకుండా, ఇవన్నీ కూడా మీరు ఎన్నికల వాగ్దాన పత్రికలో ఏం రాశారో అవే చెబుతున్నాను. సొంతంగా చెప్పడం లేదు. అంతేగాకుండా, బీసీ సబ్ ప్లాన్ ప్రవేశపెట్టి అమలుకు చట్టం చేస్తామన్నారు. అదీ మర్చి పోయారు. ఇవాళ మరి సోకాల్డ్ ఎవరికైతే మీరు రిజర్వేషన్లు కల్పిస్తామన్నారో అంటే వారు సామాజికంగా వెనుకబడి ఉన్నారు కాబట్టి మిగిలిన వారందరి కంటే ప్రధానమని అనుకున్నారా? లేక వీళ్లకు నోరు లేదు కాబట్టి వీరికిచ్చిన హామీలన్నింటినీ పట్టించుకోకూడదని అనుకున్నారా? దానికి కూడా మీరు సమాధానం చెప్పవలసినటువంటి అవసరముందని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ ఓబిసి రిజర్వేషన్లకు సంబంధించి సుప్రీంకోర్టు ఏం చెప్పిందనేది చూస్తే.. The Supreme Court of India ruled that reservations could not exceed 50% which violate equal opportunities guaranteed by the Constitution and put a cap on reservation… అనే మాట సుప్రీంకోర్టు చెప్పిన జడ్జిమెంట్లో ఉంది. అంటే 50 శాతానికి మించి రిజర్వేషన్లు ఉండకూడదని సుప్రీంకోర్టు జడ్జిమెంట్లో చెప్పినప్పుడు ఏవిధంగా చేస్తామని మీరు ఎన్నికల్లో హామీ ఇచ్చారో ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోండి. ఈ రాష్ట్రానికి, వెనుకబడిన వర్గాల వారందరికీ కూడా సమాధానం చెప్పవలసిన పూచీ ఈ ప్రభుత్వం మీద ఉందని ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను.

అంతేగాకుండా అధ్యక్షా, ఈ మధ్య కొంతమంది పెద్దలు ఏమని ఆర్గ్యుమెంట్ చేస్తున్నారంటే – తమిళనాడులో 69 శాతం రిజర్వేషను ఉంది కాబట్టి, దాన్ని రాజ్యాంగం 9వ షెడ్యూల్లో చేర్చారు కాబట్టి అదేవిధంగా మమ్మల్ని కూడా చేర్చండని చెబుతున్నారు. ఒప్పుకుంటున్నాను అధ్యక్షా. తమిళనాడులో కూడా 69 శాతం రిజర్వేషన్లు ఉన్నాయి. రాజ్యాంగంలోని 9 వ షెడ్యూల్లో ఉంది. కర్నాటకలో 69 శాతం రిజర్వేషన్లు తీసుకువచ్చినా, దాన్ని 9 వ షెడ్యూల్లో చేర్చలేదు కాబట్టి సుప్రీంకోర్టు స్ట్రక్‌డౌన్ చేసింది, కొట్టేసింది. కానీ, ఇక్కడ కూడా సుప్రీంకోర్టు చెప్పిందేమిటంటే మాకు దీని మీద సమీక్ష చేసే అధికారం ఉన్నప్పటికీ పార్లమెంటు ఈ చట్టం చేసింది కాబట్టి దాన్ని ఒకసారి పునఃసమీక్ష చేసుకోండని పార్లమెంటుకు సూచిస్తూ, వాళ్లు ఏం చెప్పారంటే 100 సీట్లుకు రిజర్వేషన్లు ఉంటే, అదనంగా 19 సీట్లు కోరారు కాబట్టి ఆ 19 సీట్లు సూపర్ న్యూమరరీ చేసి జనరల్ కేటగిరీ 31 సీట్లకు, 19 కలిపి మీరు రిజర్వేషన్లు అమలు చేసుకోమని చెప్పారు. కాబట్టి, అక్కడ కూడా వాళ్లేమీ మీ ఇష్టం వచ్చినట్లు మీరు అమలు చేసుకోండనే మాట మాట్లాడలేదు. తమిళనాడులో కల్పించిన రిజర్వేషన్లకు సంబంధించి ఒక్క పేరా తమకు చదివి వినిపిస్తాను. “At present reservation works out to somewhat less than 69% depending on how many non-reserved category students are admitted in the supernumerary seats…” అది కూడా

పూర్తిగా వాళ్లని అలౌ చేయలేదు. If 100 seats are available, first two merit lists are drawn up without considering community – reserved or unreserved, one for 31 seats and second for 50 seats…. అంటే 31 సీట్లతో ఒక లిస్టు, 50 సీట్లతో మరొక లిస్టు తయారు చేసుకోమని చెప్పి, ఈ 50 సీట్లలో ఎంతమంది ఓపెన్ కేటగిరీ వాళ్లు ఉన్నారనేది చూసి, 31 సీట్లని కలపమన్నారు. ఎన్నైతే కలుపుతున్నారో, వాటిని మాత్రమే సూపర్ న్యూమరరీగా చూడమన్నారు. The effective percentage of reservation depends upon how many non-reserved category students are admitted in the Colleges…. 50 లిస్టులో ఉన్న అన్‌రిజర్వుడు స్టూడెంట్స్ ఎంత మంది ఉన్నారో, వారికి అంతమాత్రమే రిజర్వేషన్ చెల్లుతుంది గానీ, మీరన్నట్లు 69 శాతం రిజర్వేషన్లు వర్తించవనే మాట చెప్పారంటే, 19 శాతం అడిషనల్‌గా అవ్వదనే మాట చెప్పారంటే దానికి కూడా సుప్రీంకోర్టు ఒక సీలింగ్ విధించింది. ఏవిధంగా లబ్ది పొందుతారనేది చూసుకోకుండా ఎందుచేత మీరు హామీ ఇచ్చారో ప్రజలకు వీరు తెలియజేయవలసిన అవసరముంది.

అంతేగాకుండా అధ్యక్షా, ఎన్టీ రామారావు గారు ముఖ్యమంత్రిగా ఉండగా బీసీ రిజర్వేషన్ల విషయంలో మురళీధర్ రావు గారితో ఒక కమీషన్ వేశారు. మురళీధర్ రావు గారి కమీషన్ ఇచ్చిన రిపోర్టులో ఏమన్నారంటే – వెనుకబడిన తరగతులకు 45 శాతం రిజర్వేషన్లు ఇవ్వండని రిపోర్టు ఇస్తే మహనీయుడు శ్రీ ఎన్టీ రామారావు గారు 45 శాతం రిజర్వేషన్లు ఇచ్చారు. దాన్ని హైకోర్టు స్ట్రక్‌డౌన్ చేసింది. మరి తరువాత 27 శాతం ఇవ్వమని హైకోర్టు సూచించింది. ఇప్పుడు 25 శాతం మాత్రమే ఇస్తున్నారు. ఈనాడు రాష్ట్రంలో 25 శాతం వెనుకబడిన కులాల వారికి, 15 శాతం షెడ్యూల్డు కులాలకు, 6 శాతం షెడ్యూలు తెగలకు, 4 శాతం ముస్లింలకు రిజర్వేషన్లు కల్పిస్తున్నారు. ఇలా 50 శాతం రిజర్వేషన్లు పూర్తయ్యాయి. మరి సుప్రీంకోర్టు ఈ విధంగా ఉండగా, రాజ్యాంగంలోని 9 వ షెడ్యూల్లో చేర్చినప్పటికీ కూడా తమిళనాడులోని రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు క్యాప్ విధించింది కాబట్టి ఏవిధంగా ఇక్కడ మీరు హామీనిచ్చారు? ఈ హామీనిచ్చి వాళ్లని ఎందుకు మోసం చేశారు అన్నది క్లియర్‌గా చెప్పాలి. ఈవిధమైన పరిస్థితులున్నాయి కాబట్టి మీరడిగిన కోరిక సమంజసం కాదని చెప్పి ఉండాల్సింది. ఇల్లిటరేట్స్ అయితే వినలేకపోవచ్చు. వాళ్లలో చదువుకున్న వాళ్లు ఎక్కువ మంది ఉన్నప్పటికీ ఎందుచేత మీరు చెప్పలేకపోయారు? ఇదేదో ధర్మసత్రంలాగా.. నాకు ఆకలౌతోందని ఎవరైనా ధర్మ సత్రానికి వెళితే భోజనం పెడతారు. ఆ విధంగా భోజనం పెట్టే కార్యక్రమం మీరెందుకు చేశారు? ఈ రాష్ట్రంలోని ప్రజలను ఎందుకు దగా చేసే ప్రయత్నం చేస్తున్నారనేది చెప్పవలసిన అవసరముందని మీకు విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇక రెండవదేమంటే – మురళీధర్ రావు కమీషన్ వారిచ్చిన రిపోర్టులో ఏం చెప్పారంటే – any reservation overall should not exceed 50% of the seats or vacancies and in exceptional cases the said percentage of reservation may exceed…. కొద్దిశాతం వరకు ఎక్సీడ్ అవ్వొచ్చు. అది కూడా ఎవరికీ? మురళీధర్ రావు గారి కమీషన్ రిపోర్టులో 93 కులాలను వెనుకబడిన కులాలుగా గుర్తించారు. ఆ కమీషన్ రిపోర్టు మీద కాన్‌స్టిట్యూషనల్ బెంచ్ ఆర్డరిస్తూ వారు చెప్పిన మాటేమంటే– అవసరమైతే ఆ 93 కులాల విషయంలో కొద్దిశాతం మీరు కారణాలను తెలియజేస్తూ ఎక్సీడ్ అవ్వొచ్చు అని చెప్పింది. మరి ఇవాళ 33 1/3 శాతం అని చెప్పినప్పుడు, దానికి మీకు ఏవిధమైన రిపోర్టు అక్కర్లేదు, అనుమతులు అక్కర్లేదు. నేరుగా ఒక ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌తోనే ఇవ్వొచ్చని సుప్రీంకోర్టు

ఆర్డరులో చెబుతున్నప్పుడు మీరెందుకు ఆ పని చేయడం లేదు. ఆ పని కూడా చేసుండాలి కదా? ఇది కూడా మీరు మ్యానిఫెస్టోలోనే కదా చెప్పారు? 33 1/3 శాతం వెనుకబడిన కులాల వారికి రిజర్వేషన్లు కల్పిస్తామని మీరు మాటిచ్చి, మరోవైపు మురళీధర్ రావు కమీషన్ ఇచ్చిన రిపోర్టు ఉండి, సుప్రీంకోర్టు కూడా అనుమతిస్తున్నప్పుడు ఒక ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌తో ఇవ్వొచ్చు. ఆ ఆర్డరు ఇవ్వండి. ఇవేళ ఈ ఆవేదనంతా పోతుంది. మీరు ఎవరికి ఏం చేసుకున్నా తరువాత చూద్దాము. ఎందుకు చేయలేకపోతున్నారు? దానికేం కమీషన్ రిపోర్టు అక్కర్లేదు. కోర్టు వారి అడ్డంకులు లేవు. సుప్రీంకోర్టు చెప్పింది. చెప్పినదాన్ని ఎందుకు అమలు చేయలేకపోతున్నారు. మీకు చిత్తశుద్ధి ఉంటే, వెనుకబడిన వర్గాల వారికిచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్న చిత్త శుద్ధి ఉంటే ఖచ్చితంగా దాని విషయంలో మీరు ఇమ్మీడియట్‌గా ఒక ఎగ్జిక్యూటివ్ ఆర్డరివ్వండి. ఆ అధికారం మీకు సుప్రీంకోర్టే ఇచ్చింది కాబట్టి ఇవ్వమని కోరుతున్నాను. దాని గురించి ఏమాత్రం కూడా వెనక్కివెళ్లడానికి వీల్లేదు. We are not asking proportionate reservations. We are only asking adequate reservations…. చాలా కొద్దిగా మాత్రమే ఉన్నా, ఇంకా కొద్దిగానే అడుగుతున్నాము. ఇది కూడా మీరు హామీ ఇచ్చినదే. మీరిచ్చిన హామీలను అమలు చేయండీ అని అడిగినప్పుడు, ఒక ఎగ్జిక్యూటివ్ ఆర్డరు ఇవ్వవలసిన అవసరముంది. ఇక్కడ మీరిచ్చిన హామీని అమలుచేయడానికి అన్నప్పుడు, అదరాబదరాగా ఎందుకు వాళ్లకు రిజర్వేషన్లు ఇచ్చేయడానికి అంత కంగారుపడిపోతున్నారు. ఇచ్చిన హామీని ఏమాత్రం ఎందుకు పట్టించుకోవడం లేదనే దానికి మీరు సమాధానం చెప్పవలసిన అవసరముంది. మీ వాయిస్ గురించి ఎదురు చూస్తున్నారు. దీని గురించి కూడా మీరు ప్రత్యేకంగా ఆలోచన చేయండని మిమ్మల్ని ప్రత్యేకంగా కోరి ప్రార్థిస్తున్నాను. మరొకటేమంటే రామచంద్రయ్య గారు ఇప్పుడే చెప్పారు. పవర్‌కు సంబంధించి రూ.6.40 కోట్లు ఖర్చుపెట్టడానికి మీరు అనుమతించారు. ఇది ఎంతవరకు సమంజసం అని అడిగారు. దానికి రామచంద్రయ్య గారు మర్చిపోయిట్లున్నారు. మన రాష్ట్రంలోఅయితే రూ.6.30 కోట్లు ఒక్కొక్క మెగావాట్‌కి టెండర్లు ఇచ్చారు. అదేతెలంగాణాలో అయితే రూ.4.40 కోట్లు, గుజరాత్‌లో అయితే రూ.4.56 కోట్లు ఖర్చవుతుంది. ఎందుకింత వేరియేషన్. ఈ డబ్బంతా ఏమౌతోంది? దానికి కారణాలేమిటన్నది ఈ రాష్ట్ర ప్రజలకు చెప్పవలసిన అవసరముంది.

మ. 3.50

విజయవాడకు పట్టుమని 400 కి.మీ. దూరం కూడా లేదు. కానీ, టెండర్లలో ఎందుకింత వ్యత్యాసం ఉందని నేను ప్రశ్నిస్తున్నాను. దానికి కూడా సమాధానం చెప్పాలని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

సోలార్ ప్రాజెక్టుల విషయంలో ఏపిజెన్‌కో టెండర్లను పిలిచింది. ఒక్కో మెగావాట్‌కు రూ.3.40 కోట్ల చొప్పున ఎమ్ఓయు కుదుర్చుకున్నారు. కేంద్రప్రభుత్వం అనంతపురంలో ఒక ప్రాజెక్టును పెడుతూ, ఎన్‌టిపిసి వారితో రూ.2.67 కోట్లకు ఎమ్ఓయు కుదుర్చుకుంది. ఎందుకింత వ్యత్యాసం కనబడుతోంది? అక్కడ కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలకు ఒకే ప్రాంతంలో ప్రాజెక్టు విషయమై ఎందుకింత వ్యత్యాసం? మరి ఇది అవినీతి కాదా అని నేనడుగుతున్నాను. దానికి కూడా సమాధానం చెప్పవలసిన బాధ్యత ఉన్నదని నేను మనవి చేస్తున్నాను.

ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్స్ విషయాన్ని ప్రస్తావిస్తాను. కిరణ్‌కుమార్ రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తీసుకున్న విధానమే ఈనాటికీ కొనసాగుతున్నది. అంటే, అప్పటి పేదరికం లైన్‌ను ఆధారంగా తీసుకుని ఇప్పుడు కూడా ఇస్తున్నారు. మరి పేదరికం స్థాయిని ఈనాడు లక్ష రూపాయల వరకూ పెంచడం జరిగింది. అందుచేత దానిని కూడా పెంచవలసిన అవసరం ఉంది. ఆ విషయంపై కూడా తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

జన్మభూమి కమిటీల విషయమై ఇష్టం వచ్చినట్లుగా వేసుకున్నారు. సరే, కోర్టు కూడా అంగీకరించింది. మాకేమీ అభ్యంతరం లేదు కానీ, దురదృష్టమేమిటంటే, భారత ప్రధానమంత్రిగారు తూర్పుగోదావరి జిల్లాను కిరోసిన్ ఫ్రీ డిస్ట్రిక్ట్‌గా చేస్తూ, ఒక జీ.ఓ. ఇచ్చి ఎవరు అప్లికేషన్ పెట్టుకుంటే వాళ్లకు గ్యాస్ కనెక్షన్ ఇవ్వమని అన్నారు. అయితే, దానికి కూడా జన్మభూమి కమిటీలు అప్రూవ్ చేసిన వారికి మాత్రమే ఇవ్వండి అని ఒక సర్క్యులర్ పంపించారు. ఇదా మీరు చేసే ధర్మం, ఇదా మీరు చేసే న్యాయం? కేంద్రప్రభుత్వమేమో ఎన్ని అప్లై చేసుకుంటే అన్ని ఇవ్వండి అని చెబుతుంటే ఇక్కడ మాత్రం ఈ విధంగా చేస్తున్నారు. ఆఖరుకి డీలర్లు కూడా గ్రామాలలో గ్రామసభలు పెట్టి అప్‌లోడ్ చేయమని చెబుతూంటే, దానికి కూడా జన్మభూమి కమిటీల అప్రూవల్ లేకుండా వీలు లేదని అంటూంటే ఏ దిశగా దీనిని తీసుకుపోతున్నారని నేను ప్రశ్నిస్తున్నాను. కేంద్రప్రభుత్వం ఇచ్చినవి కూడా ఎందుకు అనుభవించనివ్వకుండా చేస్తున్నారు? దానికి కూడా మంత్రిగారు సమాధానం చెప్పవలసిన అవసరం ఉంది.

అధ్యక్షా, పట్టిసీమ విషయమై చాలా పెద్ద గొడవ జరిగింది. నేను ఒకేఒక్క ప్రశ్న అడుగుతున్నాను. ఉభయగోదావరి జిల్లాలంటే గౌరవ ముఖ్యమంత్రిగారికి చాలా ప్రాధాన్యమైనవని అందరికీ తెలుసు. ఆ జిల్లాలు వారికి ఎక్కువ స్థానాలను సంపాదించిపెట్టాయి. మరి ఆ జిల్లాలపై వారు ఏ విధంగా ప్రేమను తెలియపరచారో ఈ సందర్భంగా ఒక్క మాట చెబుతాను. ఉభయ గోదావరి జిల్లాల రైతాంగం పట్టిసీమను ఎందుకు అబ్జెక్ట్ చేస్తున్నారో నేను చెబుతాను. ధవళేశ్వరం దగ్గర సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజీ దగ్గర 13.67 మీటర్ల నీటి లెవల్ ఉంటేనే, eastern delta, western delta, central delta లకు నీరు full supply level (FSL) maintain అవుతుంది. ఈ పట్టిసీమ అక్కడకు 40 కి.మీ. దూరంలో ఉన్నది. అంటే అక్కడకు నీళ్లు ఫ్రీగా రావాలంటే మరో రెండు మీటర్ల నీటి లెవల్ అదనంగా ఉండాలి. 15.67 మీటర్లు ఉంటే ఎఫ్ఎస్ఎల్ మెయింటైన్ అవుతుంది. కానీ, ఇవాళ పైపులు, ఫుట్ వాల్వ్‌లు ఎక్కడ పెడుతున్నారండీ? 11 మీటర్ల లెవల్‌లో పెడుతున్నారు. మరి ఈ విధంగా అయితే ఎఫ్ఎస్ఎల్ ఏ విధంగా మెయింటైన్ అవుతుందో మంత్రిగారు చెప్పాలి. అందుచేతనే మాకు ఆందోళనగా ఉన్నది అధ్యక్షా. వరద సమయంలో మాత్రమే నీటిని తోడతామని ప్రభుత్వం చెబుతున్నది. నిజమే, వరదలు వచ్చి నీరు ఎక్కువ వస్తే ఇవ్వడానికి మాకేమీ అభ్యంతరం లేదు. కానీ, అది ఎంతవరకూ చేస్తారు? ఈనాడు రెండవ పంటకు ఇంత ఒత్తిడి రావడానికి కారణమేమిటి? ప్రభుత్వం చెప్పిన మాట పాటించని కారణంగానే ఆ విధంగా జరుగుతున్నది. వరద సమయంలోనే నీటిని డ్రా చేయాలి, మిగిలినప్పుడు చేయకూడదు అనే నిబంధన పెట్టుకుని, ఖచ్చితంగా ఆ ప్రాజెక్టుని తీసుకెళ్లి గోదావరి రివర్ మేనేజ్‌మెంట్‌కు అప్పజెప్పండి. ఆ విషయంలో ప్రభుత్వం ఏ విధంగానూ జోక్యం చేసుకోకూడదు. దానికి అటానమస్ పవర్స్ ఇవ్వండి. అప్పుడు మాకేమీ అభ్యంతరం

లేదు. ఖచ్చితంగా గోదావరి వరదలు ఉన్నప్పుడు మాత్రమే నీటిని తోడతామని మాటిస్తే మాకేమీ అభ్యంతరంలేదు గానీ, యథేచ్ఛగా తోడతామంటేనే గోదావరి జిల్లాల రైతాంగానికి తీవ్రమైన ఆందోళన కలుగుతోందని ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను.

ఇంతకుముందు నా సహచర సోదరులు మాట్లాడుతూ 'సాక్షి' పేపర్ అయితే మీ పార్టీ పాంప్లెట్ కాబట్టి మీ ఇష్టం వచ్చినట్లు మీరు రాసుకుంటున్నారు, అన్నింటికీ మేము సమాధానం చెప్పాలా అని అన్నారు. పోనీ, అది వాస్తవమే. ఆ పేపర్ మా పాంప్లెట్ అని అనుకుందాము. మరి, (అధికార పార్టీని ఉద్దేశించి) మిమ్మల్ని సమర్థిస్తూ మీ కనుసన్నలలో ఉండే పేపర్ 'ఈనాడు' ఒక వార్త రాసింది. దానిమీద మీరేమైనా ఎన్క్వైరీ వేయగలరా? శాసన సభ, శాసన పరిషత్తు సభ్యులతో కలిపి ఒక ఎన్క్వైరీ వేయగలరా? "ఇసుక కుంభకోణంలో నలుగురు మంత్రులు, 39 మంది ఎమ్ఎల్ఏలు, ఎమ్ఎల్సీల పాత్ర ఉందని" చాలా క్లియర్‌గా ఈనాడు పేపర్లో వ్రాసినప్పుడు ఆ ముగ్గురు మంత్రులెవరో, 39 మంది శాసనసభ్యులెవరో, ఎమ్ఎల్సీలు ఎవరో చెప్పగల సత్తా, ధైర్యం మీకుందా అని అడుగుతున్నాను.

నిజమే, పోనీ మీరన్నట్లు అది మా పాంప్లెట్ అయితే, ఈనాడు మీ పాంప్లెట్ కాదా? దానిమీద విచారణ చేసే అధికారం మీకుంది. అది కూడా చెబితే చాలా సంతోషిస్తాము. అంటే, కేవలం మనం ఎదుటివాళ్లకే చెబుతాం తప్ప మనలను మనం సంస్కరించుకోవడానికి మాత్రం ఏ విధంగానూ ప్రయత్నం చేయము. సంస్కరించుకునే ఉద్దేశమే మీకుంటే, సంస్కరించుకునే లక్షణమే మీకుంటే ఖచ్చితంగా ఈ అపరాధులెవరో తేల్చండి.

(ఇసుకాసురులు అనే హెడ్డింగ్ ఉన్న పేపర్ క్లిప్పింగ్‌ను చూపిస్తూ మాట్లాడసాగారు.)

అప్పుడు మిమ్మల్ని ఈ రాష్ట్ర ప్రజలు క్షమిస్తారు తప్ప అప్పటివరకూ క్షమించరు. దయచేసి దానికి కూడా మీరు ప్రయత్నం చేయండి అని కోరుతూ, ఇంకా మాట్లాడవలసిన విషయాలు చాలా ఉన్నా నాకిచ్చిన అవకాశానికి ధన్యవాదాలు తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వాకాటి నారాయణ రెడ్డి (మైక్ లేదు) : అధ్యక్షా, నాకు మాట్లాడడానికి అవకాశమివ్వండి.

మిస్టర్ చైర్మన్ : మినిస్టర్ గారు సమాధానం చెబుతారు. నారాయణగారూ, మీరు కూర్చోండి.

శ్రీ వాకాటి నారాయణ రెడ్డి (మైక్ లేదు) : సభలో సాక్షి పేపర్ గురించి సభలో సభ్యులు అడిగారు అన్నప్పుడు నేను సమాధానం చెప్పాలి కదా. ఈనాడు పేపర్ గురించి ఎందుకు చేయలేదని ఆయన అడిగారు. నేను సమాధానం చెబుతాను. నన్ను చూపించి అడిగారు కాబట్టి .......

(అంతరాయం)

ఆ విషయాన్ని మొట్టమొదట నేనడిగాను.

శ్రీ ఆదిరెడ్డి అప్పారావు (మైక్ లేదు) : మంత్రిగారు సమాధానం చెబుతారు.

శ్రీ వాకాటి నారాయణ రెడ్డి (మైక్ లేదు) : మంత్రిగారు సమాధానం ఇస్తారు. కానీ, నన్ను చూపించి అడిగారు కాబట్టే నేను మాట్లాడతాను అంటున్నాను సార్.

శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్ (మైక్ లేదు) : మిమ్మల్ని చూపించలేదు. అలా అయితే, మొట్టమొదటే ఛైర్మన్ గారు పరిగణనలోకి తీసుకునేవారు. అంత కుసంస్కారం మాత్రం నాకు లేదు.

మిస్టర్ ఛైర్మన్ : మిమ్మల్ని చూపించి కాదుట. నారాయణ రెడ్డి, మిమ్మల్ని చూపించలేదుట . I will give you time.

(అంతరాయం)

శ్రీ వాకాటి నారాయణ రెడ్డి (మైక్ లేదు) : బోస్ గారంటే ఉన్నది ఉన్నట్లు మాట్లాడతారు, మంచి భావాలున్న వ్యక్తి అని మాకు తెలుసు. కానీ ఆయన మాట్లాడేటప్పుడు కొన్ని వక్రీకరించి మాట్లాడారు. వాటిని మీ దృష్టికి తీసుకురావాలి. నాకు మైక్ ఇవ్వండి సార్. కాపు రిజర్వేషన్ గురించి క్షుణ్ణంగా మాట్లాడారు. నేనడిగింది ఒక్కటే. మరి మీ యొక్క పార్టీకి చెందిన ఎమ్ఎల్ఏలు గానీ, మీ పార్టీ నాయకులు గానీ అక్కడకు వెళ్లి సంఘీభావం తెలియజేశారు. మరి మీ పార్టీ స్టాండ్ ఏమిటి?

(అంతరాయం)

ఇది సాధ్యం కాదు అని చెబుతున్నారు, సాధ్యం కాదు అన్నదానికి మరి మీరందరూ అక్కడకు ఎందుకు వెళ్లినట్లు?

(సభ్యులు శ్రీ కోలగట్ల వీరభద్రస్వామి వైపు నుండి అంతరాయం)

అక్కడొక మాట. ఇక్కడొక మాట చెబుతున్నారు. ఈ విధంగా అయితే ఎలా? మీరు చేస్తే తప్పు లేదు, చంద్రబాబునాయుడు గారు చేస్తే తప్పా? ఏం మాట్లాడుతున్నారండీ? ఉచిత శాండ్ ఇచ్చారు.

(అంతరాయం)

మ. 4.00

శ్రీ ఆదిరెడ్డి అప్పారావు(శాసనసభా నియోజక వర్గం) (మైకు లేకుండా) : అధ్యక్షా, ఇసుకదోపిడీ జరగలేదని అనేవారిని రమ్మనండి, మాట్లాడుకుందాము.

శ్రీ వాకాటి నారాయణ రెడ్డి (మైకు లేకుండా) : అధ్యక్షా, దోపిడీ ఎప్పుడు జరిగిందో, దోపిడీ ఎలా జరిగిందో ప్రజలకందరికీ తెలుసు. అందువల్లనే చంద్రబాబునాయుడు గారిని గెలిపించారు.

(అంతరాయం)

శ్రీ ఆదిరెడ్డి అప్పారావు (మైకు లేకుండా) : వాస్తవాలను ఒప్పుకోవాలి.

శ్రీ వాకాటి నారాయణ రెడ్డి (మైకు లేకుండా) : మేము కాదు, వాస్తవాలను మీరు ఒప్పుకోవాలి.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ : అప్పారావు గారూ, కూర్చోండి. చంద్రశేఖర్ రావు గారూ,మాట్లాడండి.

శ్రీ పి.జె.చంద్రశేఖర రావు : అధ్యక్షా, గౌరవ గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలపడానికి నాకీ అవకాశం ఇచ్చినందుకు ముందుగా మీకు కృతజ్ఞతలను తెలియజేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : అవకాశం ఇచ్చింది నేను కాదు, వారు ఇప్పుడు కూర్చున్నారు కాబట్టి మీకు అవకాశం వచ్చింది. నేను మీకు అంతకుముందే అవకాశం ఇచ్చాను.

శ్రీ పి.జె.చంద్రశేఖర రావు : అధ్యక్షా, మీకు ధన్యవాదాలు తెలియజేసిన తర్వాత ట్రెజరీ బెంచీలలో ఉన్న వారికి కూడా కృతజ్ఞతలు తెలియచేస్తూ, నేను కొద్దిసేపు మాత్రమే మాట్లాడతాను. ఇటువంటి సందర్భంలో మాట్లాడినపుడు సహజంగా కొన్ని అభ్యంతరకరమైన విషయాలు ఉంటాయి. కాబట్టి దయచేసి ఎవరూ కూడా నన్ను డిస్టర్బ్ చేసే పనిచేయవద్దని, శాసనసభలో అవలంబించినటువంటి ఎత్తుగడలు శాసనపరిషత్తులో కూడా అవలంబించవద్దని నేను తమరిద్వారా మనవిచేస్తున్నాను.

శ్రీ అంగర రామ మోహన్ (మైకు లేకుండా) : మీ వైఖరి ఒకటి, మీపార్టీ వైఖరి ఒకటి అని ఉండదు.

శ్రీ ఆదిరెడ్డి అప్పారావు (మైకు లేకుండా) : అంగర రామ మోహన్ గారూ, అలాంటి మాటలు మాట్లాడకండి.

(అంతరాయం)

శ్రీ పి.జె.చంద్రశేఖర రావు : అధ్యక్షా, గౌరవ విప్‌గారు అలా మాట్లాడితే ఎలా? గౌరవ ప్రభుత్వ విప్ శ్రీ రామమోహన్ గారూ, సభను సజావుగా జరిపే విషయంలో క్రియాశీలక పాత్రను నిర్వహించవలసిన దానికి వ్యతిరేకమైనటువంటి పాత్రను నిర్వహించవద్దు. దయచేసి మాలాంటి పార్టీ సభ్యులు మాట్లాడేటపుడు సహకరించమని నేను తమరిద్వారా వారిని కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : చంద్రశేఖర్ గారూ, అది controversial point కాదులెండి.

శ్రీ పి.జె.చంద్రశేఖర రావు : అధ్యక్షా, మనం చెప్పింది కాదు, వారు ఏది అనుకుంటే అది controversy అవుతుంది. వారికి అనుకూలంగా ఉంటే మంచిది. కానీ, మేము అనుకూలం మరియు వ్యతిరేకం రెండూ చెబుతాము.

గవర్నర్‌గారి ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజలకు చేస్తున్నటువంటి ఈ ప్రసంగంలో మాటిమాటికీ రాష్ట్రం విభజన ఏకపక్షంగా జరిగిందనే అర్థసత్యాన్ని ప్రకటించడమనేది దురదృష్టకరమైన అంశం. ఆనాడు తెలుగుదేశం పార్టీగానీ, కాంగ్రెస్ పార్టీగానీ, మాపార్టీగానీ, మన ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నటువంటి ఒక్క సి.పి.ఎం. పార్టీ మినహా ఏ ఒక్క పార్టీ కూడా రాష్ట్రవిభజనను వ్యతిరేకించలేదు. రాష్ట్ర విభజనకు ముందు ఇక్కడ ఒక మాట, అక్కడ ఒక మాటను చెప్పకుండా, ఒకే మాటను భారతీయ జనతాపార్టీ మరియు సి.పి.ఐ. వారు మాత్రమే చెప్పడం జరిగింది. ఇంత స్పష్టమైనటువంటి రికార్డును మసిపూసి, మారేడుకాయ చేసి రాష్ట్ర విభజన అనేది మాకేమీ సంబంధం లేదనేటటువంటి ధోరణి అవలంబించడం పాక్షిక సత్యం అవుతుంది. దీనిని సరిచేసుకోవలసిన అవసరముంది. ఈ రకమైన వాదన చేయడం వరుసగా మూడవసారి. "అబద్ధం చెప్పగా, చెప్పగా అది సత్యం అయిపోతుంది" అనే గోబెల్స్ ప్రచారానికి ఇది నిదర్శనంగా భావించవలసిన పరిస్థితి వస్తుంది. దయచేసి ఇకముందు అయినా సరే అటువంటివి పునరావృతం కాకుండా చూడాలని నేను తమరిద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను.

అధ్యక్షా, రాష్ట్రవిభజన జరిగిపోయింది. మన రాష్ట్రంలో ఎక్కువ జనాభా ఉన్నాగానీ, 58 శాతం మేరకు మాకు రాబడిలో వాటా ఇవ్వాలని చెప్పి మనం ఇప్పుడు అడిగే పరిస్థితి లేదు. అడగడానికి అవకాశం కూడా లేదు. దానికి చట్టం అయిపోయింది, ఆ చట్టానికి ఆమోదం కూడా అయిపోయింది. రాష్ట్ర విభజన జరిగిపోయింది. ప్రస్తుతం ఉన్నటువంటి పరిస్థితులను ప్రాక్టికల్‌గా, శాస్త్రీయంగా అవగాహన చేసుకుని ముందుకు వెళ్లడం పోయి, మనకు అన్యాయం జరిగింది కాబట్టి మేము లేవలేకపోతున్నాము, నడవలేకపోతున్నామని చెబితే ఇది ప్రజలు క్షమించేటటువంటి వ్యవహారం కాదు. జరిగిపోయిన సంఘటనలను రివ్యూ చేయాలనుకుంటే వాస్తవాలతో రివ్యూ చేయాలి. అంతేగానీ, పాక్షిక సత్యాలతో, ప్రజలను మభ్యపెట్టే ధోరణితో ఉండడం అనేది ప్రభుత్వం యొక్క ఒక పబ్లిక్ డాక్యుమెంట్‌కు, గవర్నర్ గారి ప్రసంగానికి ఇది సరైనటువంటి గౌరవాన్ని ఇవ్వదని మాత్రం నేను మనవిచేస్తున్నాను.

అధ్యక్షా, 2014-15 సంవత్సరానికి సంబంధించిన లోటుబడ్జెట్ గానీ, పోలవరం ప్రాజెక్టు గానీ, రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి గాను, మన రాష్ట్రానికి రావలసిన గ్రాంట్లు గానీ, రైల్వే జోన్ గానీ, కడపలో పరిశ్రమ గానీ, మిగిలిన ఇనిస్టిట్యూషన్లు గానీ వీటన్నింటికీ సంబంధించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం యొక్క వైఖరితో సంతృప్తిగా లేదని చెప్పి చాలా స్పష్టంగా తెలియపరిచారు. ఇది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల యొక్క మనోభావాలను ప్రతిఫలిస్తున్నదని మాత్రం నేను స్పష్టంగా చెప్పదలచుకున్నాను. అయితే, రాష్ట్రానికి ప్రత్యేకహోదా ఇస్తామనేటటువంటి హామీని ఇంకా కేంద్రప్రభుత్వం నెరవేర్చవలసి ఉన్నది. కేంద్రప్రభుత్వం ఆ హామీని నెరవేర్చడానికి ఈ మూడవ బడ్జెట్‌లో కూడా తికాణా లేనటువంటి పరిస్థితులు

నిన్నమొన్ననే మనం చూశాము కాబట్టి మూడు బడ్జెట్‌లు అయిపోయినా ఆ దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తున్నటువంటి ధోరణి లేకపోగా, ఇచ్చేటటువంటి పరిస్థితులు లేవనే విషయాన్ని ఆ చేదుమాత్రను, విషపు గుళికలను కొద్దికొద్దిగా మనకు అలవాటు చేసేటటువంటి ఎత్తుగడలతో కేంద్రప్రభుత్వం ఉన్నదనేది, నేడు ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయాలకు అతీతంగా తెలుగుదేశం పార్టీతో సహా, భారతీయ జనతాపార్టీ అనుచరులతో సహా రాష్ట్రానికి ప్రత్యేకహోదా మొదలైనటువంటి అంశాలపై కేంద్రం మొండిచేయి చూపిస్తున్నదని అందరూ అనుకుంటున్నారు. ఆ విధంగా అనుకున్నటువంటి విషయానికి సంబంధించి మీరు ప్రస్తావించారు, సంతోషం. అయితే, దాని తరువాత మీ కార్యాచరణ ఏమిటి? అయ్యా, ముఖ్యమంత్రి గారూ, మీకు కేంద్రప్రభుత్వం ఇచ్చే అవకాశం లేదని గత రెండు బడ్జెట్ సమావేశాల్లో మేమంతా కూడా చెప్పాము.

సా. 4.10

మీకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే అవకాశంలేదు. వాళ్ళు 14వ ఫైనాన్స్ కమీషన్ అని అక్కడక్కడా సన్నాయినొక్కులు నొక్కుతారు. కాసేపు ఇస్తామంటున్నారు. కాసేపు ఇవ్వమంటున్నారు. ఇదేదో ప్రమాదకరంగా ఉన్నది. అందుకే మనకు చట్టబద్ధంగా, న్యాయబద్ధంగా, పార్లమెంట్ సాక్షిగా రావలసినవి సాధించుకోవడానికి, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి మేధావులు, ప్రజలు, అఖిలపక్షం సహకారం తీసుకోండి. మీరు నాయకత్వం వహించండి. రాజకీయాలకు అతీతంగా మీకు సపోర్టు చేయడానికి మేము సిద్ధంగా ఉన్నామని రాష్ట్ర ప్రజల మనోభిప్రాయాన్ని దఫదఫాలుగా ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చినా, ఆ దిశగా ఇంతవరకూ ప్రభుత్వం ఆలోచన చేయకపోగా, ఈ ప్రసంగంలోకూడా ఆ వైపుగా సూచనకూడా చేయకపోవడం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకి తీవ్రమైన అన్యాయాన్ని విత్తటంగానే మా పార్టీ భావిస్తున్నది. హామీలు ఇచ్చి మూడు సంవత్సరాలు గడిచిపోయినప్పటికీ అధికారపూర్వకంగా, చట్టపరంగా మనకు రావలసినవాటిని హక్కుగా సాధించుకోకుండా మీయొక్క సమస్యని మీరే పేనుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి మనకు సాధికారికంగా రావలసిన వాటిని సాధించుకోవడానికి అవసరమైన డైరెక్షన్‌ను, ప్రణాళికను, ఉద్దేశాన్ని ఈ డాక్యుమెంట్ ప్రతిఫలించకపోవడమనేది ఆంధ్రప్రదేశ్ ప్రజల్ని, మేధావుల్ని, కొన్ని రాజకీయ పార్టీలను తీవ్ర నిరాశకు, నిస్పృహకు గురి చేస్తుందని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, ఇక్కడ నేనొక విషయాన్ని మనవి చేయదలచుకున్నాను. అసలు ప్రిన్సిపుల్, సాంకేతికత, సైన్సువంటి వాటిని పక్కకి పెట్టి చూస్తే అసలు నదుల అనుసంధానం ఎందుకు చేశామనేది తెలియదు. భారతదేశంలో ఎక్కడా జరగలేదు. మేము చేశామని చెప్పుకోడానికే. పట్టిసీమలో నుంచి, గోదావరి నుంచి కృష్ణా నదికి నీళ్ళు ఎత్తిపోశామనీ, ఆయకట్టును కాపాడామంటున్నారు. ఎక్కడైనా ఎత్తిపోతల పథకంద్వారా నదుల అనుసంధానం జరిగిందా? గ్రావిటీద్వారా, కాలువలద్వారా ఎగువభాగం నుంచి నీళ్ళు ఎత్తిపోస్తారు. అంత అవసరం లేకుంటే పోతిరెడ్డిపాడు ప్రాజెక్టు ఎందుకు? హెలికాప్టర్‌లో నుంచి తెచ్చి పోయొచ్చుకదా. సాంకేతికంగా ఉండే శబ్దాలకు కూడా అర్థాలు మార్చేసి నదుల అనుసంధానమంటున్నారు. నదుల అనుసంధానం చేయడమనేది మంచి కార్యక్రమం. అది చేయవలసిందే. కానీ, దానికి

యంత్రాలనుపెట్టి నీళ్ళు తోడి నదుల సంధానం అయిపోయిందంటే, నదుల అనుసంధానమనే బృహత్ ప్రణాళికకు తీవ్ర అవమానకరమైనటువంటి నిర్వచనమని నేను స్పష్టంగా చెప్పదలచుకున్నాను. ఏదో నీళ్ళు తోడాము, ఆయకట్టును కాపాడామని చెప్తే అంతవరకూ బాగానే ఉంది. అంతేకానీ, నదుల అనుసంధానం చేసినటువంటి భగీరథుడి దగ్గర్నుంచి కనబడినటువంటి బిరుదులన్నీ తగిలించేసుకుని, ఇది అయిపోయిందనే పరిస్థితి కల్పించి, పోలవరం మీద నుంచి ప్రజల దృష్టి పక్కకు మళ్ళించే పద్ధతి మంచిదికాదు.

పోలవరం ఒక్కటే ఆంధ్రప్రదేశ్‌కు జీవగర్ర. దీని విషయంలో ఎక్కడ కాంప్రమైజ్ అయినా, ఏ తాత్కాలికమైన, రాజకీయ ప్రయోజనాలకు పోలవరాన్ని అడ్డం పెట్టుకున్నా ప్రజలుకానీ, రాబోయే తరాలుకానీ క్షమించే ప్రసక్తే లేదు. పోలవరానికి 40 సంవత్సరాల చరిత్ర ఉన్నది. ఇటీవల జరిగిన రాష్ట్ర విభజన సందర్భంగా పోలవరం కేంద్ర ప్రాజెక్టు కింద చేస్తామనే ఖచ్చితమైన హామీని చట్టం రూపేణా ఇవ్వడం జరిగింది. ఆ చట్టం రూపేణా ఇచ్చినదానిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎందుకు చేతుల్లోకి తీసుకుంటోంది? పోలవరం అథారిటీని, వాటర్ అథారిటీని కేంద్ర ప్రభుత్వం ఏర్పాటుచేసింది. మీరు డీటైల్డ్ ప్రాజెక్టు రిపోర్ట్స్ కానీ, కేటాయింపులుకానీ, పోలవరంకు సంబంధించిన అథారిటీకి ఇచ్చి వారిద్వారా మీరు కేంద్రంతో ఒప్పందం చేసుకున్నట్లయితే ఈ పాటికి మనకు రావలసిన డబ్బులు, కేటాయింపులు తప్పనిసరిగా రావడమేగాకుండా 2018 సంవత్సరంలోపల తప్పనిసరిగా పోలవరం డ్యామ్ పూర్తయ్యేది. కానీ మీరు పట్టిసీమ ప్రాజెక్టుమీద ఎక్కువ దృష్టిపెట్టారు. పోలవరం జలాశయానికి సంబంధించి రెండు శాతం మాత్రమే పనయ్యిందనేది మాకున్న సమాచారం. నేను కాలువల సంగతి చెప్పడంలేదు. కుడి కాలువలు, ఎడమ కాలువలు ఇప్పటికే తవ్వడం పూర్తయ్యింది. వాటికి సంబంధించి నాలుగైదువేల కోట్ల రూపాయలు గతంలో ఖర్చయ్యాయి. ఇంకా అక్కడక్కడ గ్యాప్స్ ఉన్నాయి. గ్యాప్స్ మీద కూడా ప్రభుత్వం కృషి చేస్తున్నది. అది అభినందించవలసిన అంశమే. అయితే పోలవరం జలాశయం నీళ్ళు గ్రావిటీతోటి కాలువల ద్వారా వచ్చి మా రాయలసీమకు, విశాఖపట్నానికి ఉపయోగపడుతుందో, అటువంటి దానిని నిర్లక్ష్యం చేయడం మంచిదికాదు. అటు ఉత్తరాంధ్ర ప్రజల దగ్గరకు పోయి తోటపల్లి గురించి, రాయలసీమకు వచ్చి గాలేరు, నగరి, హంద్రీనీవా ప్రాజెక్టుల గురించి చెప్తారు. పోతిరెడ్డిపాడునేమో అక్కడే పెడతారు. శ్రీశైలంలో 854 అడుగుల కనీస నీటిమట్టానికి సంబంధించి గ్యారెంటీలేని పరిస్థితి ఉంది. ఇటీవల నెల్లూరు, చిత్తూరు జిల్లాలలో వచ్చినట్లుగా వరదలు వస్తేనో, కర్నాటకవాళ్ళు దయదలిస్తేనో కానీ 854 అడుగులు నిండుతుంది. ఎప్పుడో అయిదేళ్ళకు, ఆరేళ్ళకు ఒకసారి అటువంటి వరదలు వస్తే గతంలో కర్నూలు మునిగిపోయినట్లుగా వరదలువస్తేనేకానీ పోతిరెడ్డిపాడు జలాశయానికి నీరు పోయే పరిస్థితి లేదు.

రాయలసీమను శాశ్వతంగా రాళ్ళసీమగా స్టాంపు వేయదలచుకున్నారా? పోలవరంమీద ఏమాత్రం కొద్దిగా అటూ ఇటూ జరిగినా సరే రాయలసీమలో ఆగ్రహం కట్టలు తెచ్చుకుంటుంది. మా పార్టీ, భారత కమ్యూనిస్టు పార్టీ, మార్క్సిస్టు పార్టీ కలిసి రాయలసీమ ప్రాంతంలోని గ్రామ గ్రామాల్లో తిరిగి యాత్రలు చేసి ప్రజల అభిప్రాయం తెలుసుకున్నాము. పోలవరాన్ని పక్కకు పెట్టి పట్టిసీమను పట్టించుకుని, పోతిరెడ్డిపాడును పట్టించుకోవడంలేదు. మీరొచ్చి యాత్రలంటున్నారేంటి అని ప్రత్యేక రాష్ట్ర ఆందోళనకారులు మా యాత్రలకు

అభ్యంతరాలు పెట్టిన  ఉదాహరణలు  ఒకట్రెండు చోట్ల జరిగాయనే విషయం ఈ సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : త్వరగా ముగించండి.

శ్రీ పి.జె.చంద్రశేఖర్‌రావు : అధ్యక్షా, ఇది చాలా తీవ్రమైన అంశం.  తెలంగాణ విషయంలో గతంలో అనేకసార్లు  ఇచ్చిన సిగ్నల్స్‌ను అర్థంచేసుకోకుండా అక్కడికక్కడ ఆపేసి కార్పెట్ కిందకు నెట్టేసిన ఫలితంగా ఎంత ఘోరం, అన్యాయం ఆంధ్రప్రదేశ్‌కు జరిగిందో అంతకంటే మరింత తీవ్రమైన పరిస్థితులు మనముందు తలుపు తడుతూ ఉన్నాయి. కనుక వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకుని తగిన ప్రత్యామ్నాయమైన చర్యలకు సిద్ధం కావలసిన అవసరమున్నది.

రాయలసీమ ప్రత్యేక ప్యాకేజీకి సంబంధించి గవర్నర్‌గారి ప్రసంగంలో ఏమీలేదు. నేనొక విషయాన్ని మనవి చేస్తున్నాను.  తెలుగుదేశంపార్టీ జిల్లా పరిషత్తు అధ్యక్షుడి ఆధ్వర్యంలో ప్రకాశంజిల్లా పరిషత్తు ఏకగ్రీవ తీర్మానం చేసింది.  కర్నూలు, గుంటూరు, నెల్లూరు జిల్లాలలోని వెనుకబడిన ప్రాంతాలను తీసుకొచ్చి మాకొక జిల్లాను ఏర్పాటు చేశారనీ, ప్రజలందరూ కూడా ఈ వెనుకబడిన జిల్లాలకు బ్రహ్మానందరెడ్డిగారి నాయకత్వంలో  ప్రత్యేకమైన నిధులిచ్చి గుంటూరు, నెల్లూరు జిల్లాలతోపాటు మమ్మల్ని  ఉద్ధరించి, మా తీరప్రాంతాన్ని కూడా వృద్ధి చేస్తారని అనుకున్నారు.  అంతకుముందునుంచే ప్రకాశంజిల్లా ఏర్పాటుచేస్తామని కాంగ్రెస్‌పార్టీ అనేక సందర్భాల్లో ఎన్నికల వాగ్దానాలు చేసింది. ఆ వాగ్దానాల ప్రకారం జిల్లా ఏర్పడింది. అయితే, మా జిల్లా ఏర్పడిన తరువాత అంతకుముందు లేని దరిద్రమంతా పట్టుకుంది. నాగార్జునసాగర్ నీళ్ళు నరసరావుపేట దగ్గరకు వచ్చి, చిలకలూరిపేటకు రాకుండా ఆగిపోయిన పరిస్థితి ఉంది.  వెలిగొండ ప్రాజెక్టు  ఆగిపోయింది.  అంతేగాక ఎగువభాగం నుంచి నీళ్ళు రాకుండా  ఆగిపోయింది.  నెల్లూరు జిల్లాలో తొండలు గుడ్లు పెట్టే ప్రాంతమంతా మాజిల్లాకే ఇచ్చారు.   వీటన్నింటికీ నీళ్ళు ఎక్కడి నుంచి రావాలి.  కృష్ణా నుంచి సోమశిలకు, సోమశిల నుంచి కండలేరుకు,  ఈ మధ్యలోనే ప్రకాశం జిల్లాకు ఉన్నదని చెప్తున్నారు.   ఇవన్నీ అమలు జరిగే  అంశాలు కావు.  మేము చదువుకునే దశ నుంచి ఈ రోజువరకూ ఇవన్నీ వింటూనే ఉన్నాము.  మా పూలసుబ్బయ్యగారు మార్కాపురం ఎం.ఎల్.ఏగా ఉండి  ఊరూరా తిరిగి పెద్ద ఉద్యమం చేసి వెలిగొండ ప్రాజెక్టును ఇన్ ప్రిన్సిపుల్ యాక్సెప్ట్ చేయడం జరిగింది.  కానీ అది అమలేం జరుగుతోంది.   ఆనాడు వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిగారు  లక్షకోట్ల రూపాయలు కోటి ఎకరాలని చెప్పి అన్నారు.  మాకు మాత్రమే ప్రిఫరెన్స్ వద్దని, ప్రాధాన్యతా ప్రాతిపదికన ప్రాజెక్టులు కట్టమన్నాము.  మొత్తం 75, 80 ప్రాజెక్టులు పెట్టుకుని దేనికీ కాకుండా వాళ్ళకి అడ్వాన్స్ అమౌంట్‌లు ఇచ్చేసి కమీషన్‌లు కొట్టే పంచాయితీ అంతా ఎందుకు చేస్తున్నారని అనేకసార్లు మొత్తుకున్నాం.

సా. 4.20

కొంతమంది జలవనరులకు సంబంధించినటువంటి  ఇంజనీర్లు ముఖ్యమంత్రిగారిని ఉద్దేశించి, ఈయన అపర భగీరథుడు, గంగను  భూమి మీదకు తీసుకొచ్చాడు, మనం కోటి

ఎకరాలకు సరిపడిన నీరు తీసుకోవడమే అని పుస్తకాలు కూడా వ్రాసి జనాల్ని నమ్మించినారు . ఇప్పుడు మాత్రం కాలువలు తీశారు ప్రాజెక్టులు లేవు . మేథావులు కాని, మా లాంటి వాళ్లు కాని ఏమిటిదని ప్రశ్నిస్తే, వీళ్లు అలానే మాట్లాడుతారు అని అన్నారు. పోలవరం ప్రాజెక్టును కేంద్రప్రభుత్వం కడతానంటే మీరు కట్టొద్దు, మేము కడతాము అని అంటున్నారు. పోలవరం ప్రాజెక్టును ప్రజలందరూ కోరుకుంటున్నారు, కేంద్రం 2018వ సంవత్సరం నాటికి పూర్తిచేస్తానని చట్టంలో కూడా పేర్కొనడం జరిగింది. మీరు కూడా పేర్కొన్నారు, కాంగ్రెస్ పార్టీ కూడా పేర్కొన్నది. కేంద్రంలో రివర్ అథారిటి ఏర్పడింది. రివర్ అథారిటికి మీరు పత్రం ఇవ్వరు, కేంద్రం డబ్బులు మంజూరు చేయదు. మీ ప్రయారిటీలో మార్పులు వస్తున్నాయి. ప్రజలకి సందేహాలు వస్తున్నాయి. దీనిని దయచేసి పరిగణలోకి తీసుకోండి.

రాయలసీమ నాలుగు జిల్లాలు, ఉత్తరాంధ్ర మూడు జిల్లాలతోపాటు ప్రకాశం జిల్లాని ఎనిమిదవ వెనుకబడిన జిల్లాగా గుర్తించి కేంద్రం నుంచి రావలసినటువంటి నిధులను తెచ్చేందుకు మీ రాజకీయ పలుకుబడిని వినియోగించాలి. ప్రకాశం జిల్లా పరిషత్తు కూడా ఏకగ్రీవ తీర్మానం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చింది. ఇక్కడ వున్నటువంటి తెలుగుదేశం మరియు బిజె పి నాయకులు కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ పొత్తులో వున్నారు కాబట్టి ఆ ఏడు జిల్లాలతోపాటు ప్రకాశం జిల్లాను కూడా చేర్చాలని కోరుకుంటున్నాను. మీరు మా గిద్దలూరు దగ్గర నుండి మార్కాపురం వరకు లేదా పాలమూరు దగ్గర నుండి కందుకూరు వరకు ఒకసారి వచ్చి చూడండి సార్. అటు నెల్లూరులోను, ఇటు కర్నూలు లోను పరిస్థితి ఎలా వుందో చూడండి . పాత గుంటూరు జిల్లాకు సంబంధించిన తీర ప్రాంతమైన బాపట్ల దగ్గర నుండి కొత్తపట్నం వరకు పరిస్థితి ఎలా వుందో చూడండి. వీటన్నింటి మీద నిరాశాజనకమైన పద్ధతుల్లో కాకుండా క్రియాశీలకమైన, ఆచరణాత్మకమైన పద్ధతుల్లో అందరిని కలుపుకొని ముందుకు పోవలసిన అవసరం వుందని నేను కోరుతున్నాను.

బి.సీల్లో ఉన్నవాళ్లు ఎస్సీలోకి కన్వర్ట్ కావాలని చాలా మంది కోరుకున్నారు. గతంలో ఉన్న ముఖ్యమంత్రులు అంటే శ్రీ యన్. టి. రామరావు గారు, శ్రీ వైస్. రాజశేఖర్ రెడ్డి గారు, ఆ తరువాత అనేక మంది ముఖ్యమంత్రులు, ఇప్పుడు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు రజకుల్ని ఎస్సీల్లో చేర్చడం కోసం అనేక పద్ధతుల్లో మెమొరాండమ్‌లు, తీర్మానాలు, వాగ్దానాలు ఇవ్వడం జరిగింది. ఎన్నికల ప్రణాళికలో కూడా దీన్ని చేర్చడం జరిగింది . ఇక్కడ ఒక క్యాబినెట్ ఏర్పరచి, దానిలో ఒక తీర్మానం చేసి, అది కేంద్రానికి పంపించి ఏదో గుడ్డ వాళ్ల మొహం మీద వేసేస్తే వాళ్లని దాటిపోవచ్చు గా అనే పరిస్థితి వుండకూడదు. ఎందుకంటే, మీరు ఎస్సీల వర్గీకరణ విషయంలో ఇదే విధంగా చేశారు. కానీ అమలు కాలేదు . గతంలో యన్. టి. రామారావు గారు కూడా ప్రజలకు వాగ్దానం చేశారు, ఆయన వాగ్దానం చేస్తే ఎంత కష్టమైనా ముందుకు వెళ్లే వ్యక్తి. కానీ, ఆయన కూడా చేసిన వాగ్దానాన్ని అమలు పరచలేదు.

నేను మనవి చేస్తున్నది ఏమంటే బీసీ కమ్యూనిటీని , ఎస్సీ కమ్యూనిటీలో చేర్చడమనేది ప్రతి ఏడాది పార్ల మెంట్‌లో ఆమోదం పొందుతుంది. కానీ, ఎస్సీ కమీషన్‌లో దానికి కావలసిన కార్యాచరణ ప్రణాళిక చాలా పెద్దగా వున్నది. ఈ కార్యాచరణ ప్రణాళికని నిర్వహించేదాని కోసం ఒక స్పెషల్ ఆఫీసర్‌ని, టెక్నికల్ ప్రొసీజర్ తెలిసినటువంటి వారిని నియమించి, రెగ్యులర్‌గా ఫాలోఅప్ చేయాల్సి ఉంది. ఎప్పటికప్పుడు ఏం జరుగుతుందో తెలుసుకొని, దానిని వచ్చే

పార్లమెంటు సమావేశాల్లో లేదా వర్షాకాల సమావేశాల్లో కేంద్రంతో చర్చించి, దానికి తగిన కార్యాచరణ ప్రణాళిక చేయవలసిన అవసరం వున్నదని కోరుతున్నాను. అలాగే వాల్మీకి కులస్తులని కూడా ఎస్టీల్లో చేర్చే ప్రయత్నం చేశారు. దీనికి మీకు ఆ కమ్యూనిటీ వారు ధన్యవాదాలు చెబుతున్నారు. దీనిపై సభ్యులు శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్ గారు చాలా వివరంగా చెప్పారు. ఈ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో బీసీలకు 120 వాగ్దానాలు చేసింది. బీసీ సబ్‌ప్లాన్‌ను చట్టబద్ధం చేయడం, బీసీల సంక్షేమం కోసం సుమారు పది వేల కోట్ల రూపాయలు కేటాయించడం, ముప్పైమూడున్నర శాతం రిజర్వేషన్స్ పెంచడం మొదలైనవన్నీ ఆ మ్యానిఫెస్టోలో ఉన్నాయి. దానిని చూసిన బి.సీ. అనేవాడు ఎవరైనా మీకు ఓటు వెయ్యకపోతే మిమ్మల్ని నమ్మలేదనే అనాలి . మీరు గెలిచి, అధికారంలోకి వచ్చారు. కాబట్టి, ఆ బి.సీ. ల యొక్క దయాదాక్షిణ్యాలతోనే మీరు అధికారంలోకి వచ్చారని నేను, మా పార్టీ వారు అభిప్రాయపడుతున్నారు. బీసీలుగా మారాలనే కాపుల సమస్యను మీరు ఏవిధంగా పరిష్కరిస్తారు?

నేను అభినందిస్తున్నాను. బీసీలకు సంబంధించిన హక్కులు, అధికారాలు, కోటాలు, రిజర్వేషన్‌లు ఒక్క శాతం కూడా మాకు అవసరం లేదు అని శ్రీ ముద్రగడ పద్మనాభం గారు చెప్పారు. మేము బీసీలకు వీసమెత్తు కూడా నష్టం జరగకుండా చేస్తామని ప్రభుత్వం చెప్పింది. మరి బీసీలకు నష్టం జరగదు, కాపులకు నష్టం జరగకుండా, ఈ సమస్య ఎలా పరిష్కారం అవుతుంది. దానికి ఉన్న ప్రొసీజర్ ఏమిటి? లెక్కేంటి? చట్టం ఏమిటి? దీనిలో నేను కోరుకునేది కాకపోయినా మీరు కోరుకుంటున్నారేమో నాకు తెలియదు గాని, మీరు అక్కడా, ఇక్కడా కాకుండా వడ దెబ్బ, చెంపదెబ్బ తినే ఎత్తుగడల్లోకి దిగిపోతున్నారు. కాబట్టి నేను కులాలతోటి ఆటలు ఆడొద్దని మనవి చేస్తున్నాను.

రిజర్వేషన్స్ అనేది, సామాజిక వెనుకబాటు తనం, విద్యలో వెనుకబాటుతనం బీసీలకు వర్తిస్తుందని సుప్రీంకోర్టు ఖరారు చేసింది. రాజ్యంగంలో 14(1), 15(1)(2)(3)లో కూడా పేర్కొన్నది. వీటికి సంబంధించిన స్టాటిస్టికల్ డేటా ఏమిటో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించలేదు. దురదృష్టవశాత్తు కేంద్రపభుత్వం కూడా 2011 జనాభా లెక్కల్లో వాళ్ల ఎన్నికల్లో ఉపయోగపడుతుందని, మత ప్రాతిపదిక మీద ఎంత జనాభా వున్నారో లెక్కించారు గాని, కుల ప్రాతిపదిక మీద ఎంత జనాభా వున్నారో ప్రకటించడానికి వాళ్లు సిద్ధ పడలేదు. ఆంధ్ర ప్రదేశ్‌లో బీసీలు ఎంతమంది ఉన్నారు? బీసీలో ఎ,బి,సి,డి లు ఎంతమంది, కాపులు, బలిజ, ఒంటరి, తెలగ, కాపు కమ్యూనిటీకి సంబంధించిన వాళ్ల ప్రపోర్షన్ ఎంతవుందనేది ఈ ప్రభుత్వాన్ని లెక్కకట్టమనండి. బీసీలో ఎ,బి,సి,డిలు ఏర్పడినప్పుడు 87 కులాలు మాత్రమే ఉన్నాయి. మురళీధర్ రావు కమీషన్ 93 కులాలుగా తేల్చింది. ఇప్పుడు 140 కులాలు ఉన్నాయి. ఈ మిగతా 50 కులాలు ఎప్పుడు బీసిల్లోకి చేరాయి? ఎలా చేరాయి? దాని వెనుకున్న సైంటిఫిక్ టెక్నాలజీ ఏమిటి? నాకు తెలిసి కొన్ని కరణాలకు సంబంధించిన కులాలు, కొన్ని నాపరాణి వర్గానికి సంబంధించిన కులాలు వారివారి యొక్క రాజకీయ పలుకుబడితో ఆయా ప్రభుత్వాల మీద వత్తిడి తీసుకువచ్చి బీసీలకు సంబంధించిన 25 శాతాన్ని 87 కులాల దగ్గర నుంచి 140 కులాల దగ్గరకు తీసుకువచ్చాయి. ఇప్పటికే ఈ రాజ్యాన్ని పరిపాలించిన వివిధ రాజకీయ పార్టీలు, ప్రభుత్వాలు బీసీల నోట్లో మట్టికొట్టాయి. ఇంతకుముందు అన్ని కులాలు కలిసినప్పటికీ, వారందరూ కలిపి ఒకటి రెండు శాతం కంటే ఎక్కువ లేరు. కానీ

కాపులు యొక్క సంఖ్య ఎక్కువ. వారిని బీసీల్లో కలిపితే బీసీలు ఇంకా ఎక్కువ నష్టపోయే అవకాశం ఉంది. దీనికి 33, 44 శాతం ఏమైనా చేసి వాళ్లని దీనిలోకి తీసుకువస్తారా? తీసుకువస్తే 50 శాతం దాటిపోతే సుప్రీంకోర్టు యొక్క ఆచరణలో, రాజ్యాంగం ప్రకారం ఉన్నటువంటి, చట్టపరమైనటువంటి, గత అనుభవాల్ని ఏవిధంగా పరిష్కారం చేస్తారు. వీటన్నింటినీ స్పష్టం చేయలేదు. మాకు కులాల మధ్య తగాదా పెట్టే ఉద్దేశ్యం లేదు.

సా. 4.30

అధ్యక్షా, భారతదేశంలో కులం అనేటటువంటిది ఒక వాస్తవం. కులాన్ని మనం కోరుకోకపోయినా, డా. బి.ఆర్. అంబేద్కర్ గారు కుల నిర్మూలన జరిగేంత వరకూ భారతదేశానికి విముక్తి లేదని ప్రకటించినా, ఈ కులాలలను పెంచి పోషించే వైపుగా మనం చేస్తున్నటువంటి కృషి బ్రహ్మాండంగా మూడు పువ్వులు, ఆరు కాయలుగా విలసిల్లుతున్నది. ఇలా చేస్తూనే, ఈ విధంగా ఉన్న క్రమంలో కుల వాస్తవికతను గుర్తించి, let every caste get reservation according to their population. వారి యొక్క జనాభా లెక్కల ప్రకారంగా, వాళ్ళు రెడ్లు, కమ్మ, కాపు, బ్రాహ్మలు, వైశ్యులు అగ్రవర్ణాలు ఎవరైనా కానీ, వారికి ఉన్నటువంటి జనాభా ప్రకారంగా, ఈ దేశంలో ఉన్న వనరులు, వైద్యం, విద్య, ఈ దేశంలో ఉన్న రాజకీయ అధికారాన్ని పంచుకునే దానికి ఒక డెమోక్రటిక్‌గా ఉండేటటువంటి పద్ధతికి మీరు సిద్ధమైతే, కమ్యూనిస్ట్ పార్టీగా మేము కూడా సిద్ధమే. లేకపోయినప్పుడు రాజ్యాంగం నిర్దేశించిన పద్ధతుల్లో బి.సి.లకు ఉన్నటువంటి ఆ యొక్క ప్రత్యేకతను పల్చబార్చే వైఖరికి మేము వ్యతిరేకం. అంతేగాకుండా, ఈ ఫలితాలు మీ పార్టీకి కూడా నష్టం కలిగిస్తాయని హెచ్చరిస్తున్నాను.

అధ్యక్షా, చివరిగా ఒక మాట చెప్పదలచుకున్నాను. ఈ ప్రభుత్వానికి ధన్యవాదాలు. ఎందుకంటే, మీరు ముహూర్తాలు, వర్జ్యాలు చూడకుండా సభను నడుపుతున్నారు. కానీ, మన గౌరవ గవర్నరుగారు ముహూర్తం చూసి ప్రభుత్వానికి ముహూర్తం పెట్టినటువంటి పద్ధతి ఉన్నది. ఇది అశాస్త్రీయంగాను, రాజ్యాంగానికి వ్యతిరేకంగాను, ప్రజలలో సైంటిఫిక్ టెంపర్‌ని ప్రమోట్ చేసేదానికి వ్యతిరేకంగాను, భిన్నంగాను ఉన్నది. కాబట్టి, దీనిని ప్రస్తావిస్తున్నాను. ప్రజల విశ్వాసాలు ప్రజలవి, వారి విశ్వాసాలు వారివి. వారిని వ్యక్తిగతంగా మేము గౌరవిస్తాము. వ్యవస్థల పరంగా, ప్రభుత్వపరంగా, ఈ రకమైన విశ్వాసాల మీద, వ్యక్తిగతమైనటువంటి అభిప్రాయాలమీద నడపడమనేది దురదృష్టకరమైన విషయంగా మనవి చేసుకుంటూ, నాకు ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : నాకు తెలిసిన ప్రకారం మీకు ఒక విషయం క్లారిఫై చేస్తాను. గవర్నరు గారు ముహూర్త ప్రకారం పెట్టలేదండి. ఏది ఏమైనా మినిస్టరు గారు క్లారిఫై చేస్తారు. This is a decision of the Government. నాకు తెలిసి, ఆ సమయానికి గవర్నరుగారు అవుట్ ఆఫ్ స్టేషన్ అనుకుంటాను. ఆ రోజు మధ్యాహ్నమే గవర్నరు గారు సిటీలోకి వచ్చారు. ఏదైనా మంత్రిగారు క్లారిఫై చేస్తారు. శ్రీ సోము వీర్రాజు గారు మాట్లాడండి. ఇంకా సభ్యులు మాట్లాడవలసిన వారు ఉన్నారు.

శ్రీ వెంకట సతీష్ కుమార్‌రెడ్డి సింగారెడ్డి : అధ్యక్షా, వారికి కొంచెం సమయం ఎక్కువ ఇవ్వండి.

శ్రీ సోము వీర్రాజు : అధ్యక్షా, రాష్ట్రానికి ఏమేమి ఇచ్చాము, ఏమేమి చేశాము అనేవి కాన్ఫిడెన్షియల్‌గా చెపుతాను. కేంద్రంలో నరేంద్ర మోదీ గారు ఉన్నారు. దయచేసి గౌరవ సభ్యులు ఎవరూ కూడా డిస్టర్బ్ చేయవద్దని కోరుతున్నాను. ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేటటువంటి బాధ్యత భారతీయ జనతా పార్టీది.

అధ్యక్షా, క్యాపిటల్ విషయంలో క్యాపిటల్ లేదు, క్యాపిటల్ లేదనేది ఆల్‌రెడీ పెద్దలు చెప్పారు. ఈ విషయాన్ని మరచిపోదాము. మన భారతదేశంలో అనేకమైన రాష్ట్రాలు విడిపోయాయి. బీహార్ నుంచి జార్ఖండ్, మధ్యప్రదేశ్ నుంచి ఛత్తీస్‌ఘడ్, మహారాష్ట్ర నుంచి గుజరాత్ విడిపోయింది. అవన్నీ ఇప్పుడు బాగా అభివృద్ధి చెందాయి. ఛత్తీస్‌ఘడ్‌కి కేంద్రం కేవలం క్యాపిటల్ కోసం రూ.500కోట్లే ఇచ్చింది. రూ.15,000 కోట్లతో 15 సంవత్సరాలలో దాదాపు 15,000 ఎకరాలలో ఆ రాష్ట్రం వారు ఇప్పుడు క్యాపిటల్ ఏర్పరచుకున్నారు. ఈ విధంగా అన్ని రాష్ట్రాలలోను జరుగుతోంది. కానీ, మన రాష్ట్రంలో దురదృష్టం ఏమిటంటే, ప్రతి మాటకి క్యాపిటల్, క్యాపిటల్. ప్రపంచ దేశాలలో మీరు ఏ నగరానికైనా వెళ్ళండి అసలు క్యాపిటల్ అనేదానికి ప్రాముఖ్యత లేదు. అమెరికా మొదలైన దేశాలు వెళ్ళి చూసినట్లయితే, ఆ యొక్క దేశాలకి క్యాపిటల్స్ ఎక్కడో పల్లెటూళ్ళల్లో ఉంటాయి. అవి బ్రహ్మాండంగా అభివృద్ధి చెందాయి. అలాంటి స్థితి నుంచి ఈరోజు మన రాష్ట్రంలో క్యాపిటల్ గురించి పరిశీలన చేసినట్లయితే, ముఖ్యమంత్రిగారే ప్రధాన మంత్రిగారి సమక్షంలో క్యాపిటల్ యొక్క ప్రారంభోత్సవ సభలో దాదాపు రూ.2,000కోట్లు ఇచ్చారని చెప్పారు. గుంటూరు, విజయవాడ ప్రాంతానికి శ్రీ వెంకయ్య నాయుడు గారు దాదాపు రూ.1000కోట్లు ఇచ్చారు. ఇక్కడ మున్సిపల్ శాఖ మంత్రివర్యులు ఉంటే తెలుస్తుంది. రూ.2,000 కోట్లు ఇచ్చారని ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఇప్పటికి రూ.3,000కోట్లు ఇచ్చారు. అలాగే, రింగ్‌రోడ్లకు సంబంధించి....(ఈ సందర్భంలో శ్రీ పి. నారాయణ గారు తమ స్థానంలో లేచి నిలబడి మాట్లాడడానికి ప్రయత్నించారు.) అధ్యక్షా, దయచేసి నన్ను మాట్లాడనివ్వండి. కావాలంటే, మంత్రిగారిని తరువాత క్లారిఫై చేయమనండి. మీరు డిపిఆర్ ఇవ్వలేదో, మరి ఏమి ఇవ్వలేదో, ఆయన అనేక సందర్భాల్లో చెప్పారు, మీరు కూడా ఉంటారు, ఇవన్నీ తరువాత క్లారిఫికేషన్లు ఇవ్వండి. అందులో ఎట్టి పరిస్థితుల్లో కూడా సందేహం లేదు.

శ్రీ పి. నారాయణ : నేను కౌంటర్ చేయడం లేదు.

శ్రీ సోము వీర్రాజు : అధ్యక్షా, మంత్రిగారు క్లారిఫికేషన్ ఇస్తారు.

శ్రీ పయ్యావుల కేశవ్ : (మైకు లేదు) సార్, మీకు ఆయన సపోర్టు చేస్తున్నారు.

శ్రీ పి. నారాయణ : మొదటి సంవత్సరం రూ.500కోట్లు, రెండవ సంవత్సరం రూ.350 కోట్లు, మొత్తం కలిపి రూ.850 కోట్లు ఇచ్చారు. వెంకయ్య నాయుడు గారు

గుంటూరు-విజయవాడ క్యాపిటల్ రీజియన్ క్రిందకు వస్తుంది కాబట్టి, మొత్తం కలిపి రూ.1850కోట్లు ఇచ్చారు.

శ్రీ సోము వీర్రాజు : అధ్యక్షా, ఈ అంశాలన్నీ పేపర్లలో వచ్చాయి. మొన్న కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ గారు వచ్చినప్పుడు రింగ్ రోడ్ల కోసం ఏదైతే రాష్ట్రప్రభుత్వం ప్రపోజ్ చేసిందో, దాదాపు రూ.20,000కోట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన రింగ్‌రోడ్ల నిర్మాణం కోసం ఇస్తామని ఆయనే అన్నారు. వారు ప్రకటించిన రూ.65,000 కోట్లలో రూ.20,000 కోట్లు నితిన్ గడ్కరీ గారు ఇస్తామని అన్నారు. అనంతరం, అమరావతి ఏదైతే క్యాపిటల్ సిటీ ఉందో, వెంకయ్యనాయుడు గారు ఆ క్యాపిటల్ సిటీని వెంటనే "అమృత్" పథకంలో పెట్టారు. దానిని హెరిటేజ్ నగరంగా కూడా ప్రకటించారు. అదేవిధంగా మనం ఒకసారి ఇప్పటికి క్యాపిటల్‌ను గమనించినట్లయితే, అక్కడ ఏం జరిగింది? దానికి అనేకరకాలైన ప్రొసీజర్స్ కావాలి. వాటన్నింటిని కూడా పూర్తి చేస్తున్నారు. మొన్న టెండర్లను పిలిచారు. ఆ టెండర్లు పిలిచిన దానికయ్యే ఖర్చు కేవలం రూ.265కోట్లు మాత్రమే. ఇచ్చిన డబ్బు రూ.1850 కోట్లు అని మంత్రిగారే అన్నారు. పేపర్లలో వెయ్యికోట్ల రూపాయలు అని, ముఖ్యమంత్రిగారు రూ.2,000 కోట్లు అని అన్నారు. ఇవన్నీ బహిరంగ సభలో జరిగినటువంటి అంశాలు. ఎవరికైనా ఇది సమ్మతం కాకపోతే, తరువాత క్లారిఫికేషన్ ఇవ్వండి, నాకేమీ అభ్యంతరం లేదు. నేను ముఖ్యమంత్రిగారు చెప్పిన అంశాలను మరియు వెంకయ్య నాయుడు గారు ఇచ్చిన అంశాలను ప్రస్తావిస్తున్నాను. ఇవ్వడానికి అవకాశం ఉన్న పరిస్థితులే ఉన్నాయి. కానీ, ఖర్చు పెట్టింది ఎంత? టెండర్లను పిలిచింది ఎంత? ఆ సొమ్మును కూడా ఎప్పటిలోగా ఖర్చు చేయాలి? వాటిని కేవలం ఆరు నెలల లోపల ఖర్చు చేయాలని అన్నారు. ఇప్పటివరకూ కేవలం టెండర్లకు మాత్రమే రూ.265 కోట్లను ఈ రాష్ట్ర ప్రభుత్వం రాజధాని నిర్మాణం కోసం నిర్ణయించినటువంటి ఖర్చు ఇది. ఆ దృష్ట్యా లక్షల కోట్ల రూపాయలు కావాలని, ఐదు లక్షల కోట్ల రూపాయలు కావాలని రకరకాలుగా వస్తున్న వార్తలను పేపర్లలో చూస్తున్నాము. వీటి గురించి ఎవరు మాట్లాడారనే అంశాలను నేను ప్రస్తావించను. ఈ రోజు ఉన్న పరిస్థితులలో క్యాపిటల్ గురించి నేను ఎక్కువ మాట్లాడదలచుకోలేదు.

మన భారతదేశంలో అనేక రాష్ట్రాలలో రాజధానులు వచ్చాయి. కేవలం మన రాష్ట్రంలోనే క్రొత్తగా క్యాపిటల్ రాలేదు. మన రాష్ట్రంలోనే క్యాపిటల్ గురించి దఫదఫాలుగా మాట్లాడవలసిన అవసరం లేదు. ఒక సెంటిమెంటును అనేక రకాలుగా క్రియేట్ చేశాము. ఇంకా సెంటిమెంట్లను క్రియేట్ చేస్తూ, రాష్ట్రంలోని ప్రజల మనోభిప్రాయాలతో మనం ఏ విధంగా ఆలోచన చేయవలసిన అవసరం లేదని కోరుతున్నాను.

పోలవరం అంశానికి సంబంధించి పెద్దలు డాలా డీటైల్డ్‌గా చెప్పారు. నేను పోలవరం విషయంలో చాలా తక్కువగా మాట్లాడతాను. మన రాష్ట్రం విడిపోయి దాదాపు 20 నెలలు అయింది. పోలవరానికి సంబంధించినటువంటి పనికి సంబంధించి పెద్దలు ఏదైతే ప్రాజెక్టు అన్నారో, అందులో స్పిల్‌వే, డయాఫ్రం వాల్, పవర్ జనరేషన్, మట్టిపని. దీనినే ఎర్త్ వర్క్ అంటారు. ఈ నాలుగు రకాల పనులు ప్రాజెక్టులో అవ్వాలి. దాదాపు 22 నెలల నుంచి ఈ నాలుగు రకాల పనులలో జరగవలసినవి దాదాపు 11 కోట్ల క్యూబిక్ మీటర్ల మట్టి పనిజరగాలి. అందులో ఇప్పటి వరకు జరిగింది కేవలం మట్టి పని మాత్రమే రెండు శాతం మాత్రమే.

డయాఫ్రం వాల్, స్పిల్‌వే అవలేదు.  పవర్ జనరేషన్‌కు సంబంధించిన అంశాలను టచ్ చేయలేదు.

సా. 4.40

రూ.400 కోట్లు ఇచ్చారు. ఒకవైపు రైట్ మెయిన్ కెనాల్ కోసం ల్యాండ్ అక్విజిషన్ నిమిత్తం రూ.700 కోట్లు మనం ఖర్చుపెట్టాము. ఈ రూ.700 కోట్ల మొత్తాన్ని ఎకరానికి రూ.32 లక్షల నుండి రూ.56 లక్షల వరకు పరిహారంగా ఇచ్చాము. స్వర్గీయ డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారి నుండి శ్రీ ఎన్.కిరణ్ కుమార్ రెడ్డి గారి వరకు ఎకరానికి రూ.1 లక్షా 20 వేల నుండి రూ.1 లక్షా 80 వేలు ఇచ్చాము. కానీ, ఈ రైట్ మెయిన్ కెనాల్‌కు రూ.32 లక్షల నుండి రూ.52 లక్షలు ఎకరాకు ఇచ్చాము. అర్జంటుగా రైట్ మెయిన్ కెనాల్‌ని తీసుకువచ్చి, ఈ లిఫ్ట్ ఇరిగేషన్‌ని కంప్లీట్ చేయాలనేటటువంటి ప్రభుత్వానికి ఉన్నటువంటి వేగవంతమైన వైఖరి మూలంగా ఇవేళ ఎన్ని ఎకరాల భూమిని అక్వైర్ చేశామో, వాటన్నింటికీ కూడా రూ.32 లక్షల నుండి రూ.52 లక్షలు ఇవ్వాల్సి వస్తోంది. ఇది పోలవరం అథారిటీతో ఏవిధంగానూ డిస్కస్ చేయకుండా చేసినటువంటి పని.

కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు డబ్బులివ్వలేదు. ప్రయారిటీ క్రింద రూ.2400 కోట్లు పోలవరం ప్రాజెక్టు కోసం కావాలని రాష్ట్ర ప్రభుత్వం వారు అడుగుతున్నారు. ప్రాజెక్టు విలువ రూ.4000 కోట్లు మాత్రమే. అయితే, రూ.2400 కోట్లు ప్రయారిటీలో ఇవ్వమని అడుగుతోంది. ప్రభుత్వం ఇవ్వాళ రైతులకు రూ.5000 కోట్ల మేర రుణాలిచ్చింది. ఈ రూ.5000 కోట్లు పోలవరం ప్రాజెక్టుకు కేటాయించి ఇంకా నిధులు కావాలని బిజెపిని ఒత్తిడి చేయొచ్చు కదా? ప్రాజెక్టు ఇప్పుడే కంప్లీట్ చేయొచ్చు కదా? మరి ఈవిధంగా రూ.5000 కోట్లు పోలవరం ప్రాజెక్టుకు ఎందుకు మీరు కేటాయించలేదని మేము అడగడం లేదు. దీన్ని ఒక ఇష్యూ చేస్తున్నారు కాబట్టే దానికి సమాధానంగా చెబుతున్నాను. కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన పోలవరం అథారిటీని మీరు ఏమాత్రం కాన్ఫిడెన్స్‌లోకి తీసుకోనందువల్ల ఇలాంటి పరిస్థితులు ఉత్పన్నమయ్యాయని చెప్పడానికి నేను ఏ మాత్రం సంకోచించడం లేను. గవర్నమెంట్ దగ్గర వేరే రిపోర్టులు ఉన్నాయి.

అదేవిధంగా విశాఖపట్నంకు స్పెషల్ రైల్వే జోన్ విషయం ప్రస్తావించారు. భారతీయ జనతా పార్టీ గానీ, కమ్యూనిస్ట్ పార్టీకి చెందిన పెద్దలు గానీ చాలా స్పష్టంగా ఒకే అంశాన్ని ప్రస్తావించారు. రెండు రకాల మాటలు మాట్లాడారనే విషయాన్ని కూడా చెప్పారు. ప్రజల్లో ఉన్న అభిప్రాయం ప్రకారం కొన్ని పార్టీలు ఆ విధంగా చేశాయి. నేను ఆ విషయాన్ని కూడా వ్యతిరేకించను. అయితే, ఈ రాష్ట్రానికి ఏం కావాలన్నది స్పష్టంగా చెప్పాలి.

పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి మనం ఆలోచన చేసినట్లయితే, ప్రస్తుత తెలంగాణా ముఖ్యమంత్రి కె.సి.ఆర్. గారు 1956కు ముందున్న తెలంగాణా కావాలన్నారు. కె.సి.ఆర్. మేనల్లుడు (శ్రీ టి.హరీష్‌రావు) భద్రాచలంలో తునికాకు కాంట్రాక్టరుగా ఉండి అక్కడ ఏవిధమైన పరిస్థితులు ఉన్నాయనేది వాళ్ల మామయ్యకు (శ్రీ కె.చంద్రశేఖరరావు) చెప్పిన తరువాత ఆయన ఖమ్మం అనుకుని తూర్పు గోదావరి జిల్లాలో ఉన్నటువంటి మండలాలు కూడా తెలంగాణాకు కావాలని అడగడం ప్రారంభించాడు. ఎందుకనంటే – 33 పైసలతో పవర్

జనరేట్ అయ్యే సీలేరు పవర్ ప్రాజెక్టుని తమ రాష్ట్రానికి దక్కించుకోవాలి. శబరిని నేను ఆక్యుపై చేయాలి, పోలవరంలో ముంపు మండలాలను తీసుకుని, పోలవరం కట్టకుండా శాశ్వతంగా పోలవరంకు పరిష్కారం లేకుండా చేయాలనే ఒక కుట్రతో ఆ ప్రయత్నం చేశాడు. దీన్ని గమనించిన భారతీయ జనతా పార్టీ నాయకులు మాత్రం భద్రాచలం ఆంధ్రాలోనే ఉండాలని చాలా స్పష్టంగా చెప్పారు. మిగిలిన రాజకీయ పార్టీలు వీటిని స్టడీ చేయలేదు. ఇలాంటి ఒక ఇబ్బంది వస్తుందనే విషయాన్ని దయచేసి ఎవరైనా స్టడీ చేశారా? ఎవరైనా ఆలోచన చేశారా? దీన్ని ఆలోచన చేయడమే కాదు, బిల్లులో పెట్టడమే కాదు, ఆర్డినెన్స్‌లు కూడా తీసుకురావడానికి మేము ప్రయత్నం చేశాము. ఆర్డినెన్స్ మాత్రమే కాదు. బాధ్యతగా ఉన్నాము. ఆ విషయాలన్నింటినీ శ్రద్ధతో గమనించి ముఖ్యమంత్రి గారికి రిప్రజెంటేషన్ ఇచ్చింది కూడా నేనే. ఇవాళ ఉన్నటువంటి సతీష్ చంద్ర గారు, మేము కలిసి రిప్రజెంటేషన్ ఇచ్చి దాని తాలూకు డ్రాఫ్ట్ ఆర్డినెన్స్‌ని 24 వ తారీకున ఇచ్చాము. ప్రధానమంత్రిగారు 26న ప్రమాణ స్వీకారం చేశారు. 27వ తేదీన క్యాబినెట్లో పాసయ్యింది. 28న అది ఆర్డినెన్స్ అయ్యింది. This is the commitment of the Bharatiya Janatha Party. కాబట్టి, ఇవాళ పోలవరం గురించి దయచేసి ఇష్యూ చేయవద్దు. డీటెయిల్డుగా ఆ విషయమై చర్చ జరిగింది. డబ్బివ్వకుండా వెనక్కుపోయే ప్రసక్తి లేదు. కేంద్ర జల వనరుల శాఖామంత్రి ఉమా భారతి గారు కూడా చెప్పారు. రూ.1600 కోట్లు ఇస్తాను, ముఖ్యమంత్రి గారిని కూడా పిలుస్తాను అన్నారు. ఇప్పుడు జల వనరుల శాఖ మంత్రివర్యులు చెబుతున్నారు. రోజూ లక్ష క్యూబిక్ మీటర్లు పని జరుగుతోందన్నారు. వారిని పని చేయమనండి, స్పిల్‌వే కట్టమనండి, పని మొదలు పెట్టమనండి. డబ్బులు ఇవ్వకపోతే అప్పుడు భారతీయ జనతాపార్టీని సమాధి చేయండి. ఎవ్వరూ కూడా దానితో విభేదించడానికి అవకాశం లేనేలేదు. అదేవిధంగా లేని విషయాలను ప్రస్తావించడానికి కూడా మీకు అధికారం లేదని తెలియజేస్తున్నాను.

రాష్ట్రానికి స్పెషల్ స్టేటస్ ఇచ్చే విషయమై కేంద్రమంత్రి శ్రీ ఎం.వెంకయ్య నాయుడు గారు మాట్లాడారు. అది ఇచ్చి తీరవలసిందే. మొన్న మా అధ్యక్షులు చెప్పారు. రూ.1,00,042 కోట్లు ఇచ్చామని చెప్పారు. రూ.75,000 కోట్లు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ గారు ఈ రాష్ట్రానికి ప్రకటించారు. బిల్లులో లేనివి అంటే 24 x7 నిరంతర విద్యుత్తు సరఫరా విషయంలో గవర్నర్ గారి ప్రసంగంలో మీరు ప్రస్తావించినటువంటి అంశాల్లో 80 శాతం బి.జె.పి.కి స్థానముంది. నాకు టైమిస్తే ప్రతి అంశాన్ని కూడా చదివి వినిపిస్తాను. టైము లేదు కాబట్టి అన్ని విషయాలు చెప్పడానికి నాకు అవకాశం లేదు. కేంద్రమంత్రి పీయూష్ గోయల్ గారు ముఖ్యమంత్రి గారి ప్రమాణ స్వీకారానికి వచ్చి 24x7 నిరంతర విద్యుత్ సరఫరా చేసే విషయాన్ని ప్రకటించారు. ఇది కావాలని మీరేమన్నా కేంద్రాన్ని అడిగారా? ఎవ్వరూ అడగలేదు. కానీ, భారతీయ జనతా పార్టీ ప్రకటించింది. ముఖ్యమంత్రి గారు ప్రమాణస్వీకారం చేసిన రోజున పీయూష్ గోయల్ గారు ఆ విధంగా ప్రకటించారు. ఈ రాష్ట్రానికి ఎన్ని రకాల కరెంటు వస్తున్నదంటే... సోలార్ పవర్. గృహ వినియోగానికి కూడా సోలార్ పవర్ ఇచ్చేందుకు సోలార్ పవర్ జనరేషన్ విషయంలో పిల్లలకు ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతోంది. సోలార్ ఎనర్జీని ఇవ్వడానికి రెండు చోట్ల సోలార్ ప్యానెల్ ఇండస్ట్రీలను ఏర్పాటు చేయడంతోబాటు, బల్బులు ఇవ్వడానికి పెద్దాపురంలో బల్బుల పరిశ్రమను ఏర్పాటు చేయడమే కాకుండా, విశాఖపట్నం జిల్లాలో 4000 మెగావాట్ల థర్మల్ పవర్ ప్లాంట్ ఏర్పాటు, సిఎన్‌జి ఫ్లోటింగ్ పార్క్ ఏర్పాటుని కూడా ఇందులో ప్రస్తావించారు. పీయూష్ గోయల్ గారు, ముఖ్యమంత్రి గారు వెళ్లి సిఎన్‌జితో ఫ్లోటింగ్ పార్కు,

4000 మెగావాట్ల విద్యుత్ సామర్థ్యం గల థర్మల్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు జాయింట్ వెంచర్‌లో సంతకాలు చేయడం జరిగింది.

సిఎన్‌జిని దిగుమతి చేసుకుని కరెంటు తయారు చేయడం మూలంగా రూ.3000 కోట్ల మేర వ్యాట్ ట్యాక్స్ ఈ రాష్ట్రానికి రావడానికి అవకాశం ఉంది. సిఎన్‌జి మాత్రమే కాదు, సోలార్ మోటార్ల కొనుగోలుకు రూ.156 కోట్లు రిలీజ్ చేశారు. ప్రస్తుతం మన రాష్ట్రంలో కరెంటు మిగులు ఉంది. ఈ రాష్ట్రంలో 6 లక్షల మంది వినియోగదారులు కరెంటు కోసం దరఖాస్తు చేసుకుని ఉన్నారు. కరెంటు మిగులు ఉంది. కానీ, వాళ్లకు కరెంటివ్వడానికి సబ్‌స్టేషన్లు లేవు. దానిక్కూడా దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ గ్రామీణ విద్యుద్దీకరణ యోజన పథకం క్రింద కేంద్రం సపోర్టు చేస్తోంది. అందరికీ కరెంటివ్వాలనేది కేంద్ర ప్రభుత్వం లక్ష్యం. అందువల్ల కరెంటుకు కూడా సహాయం చేసే పరిస్థితి ఉంది.

అలాగే, గతంలో శ్రీ ఎస్.జైపాల్ రెడ్డి గారు మన రాష్ట్రం నుండి కేంద్రంలో మంత్రిగా ఉన్నారు. మా జిల్లాలో ఐదారు పవర్ జనరేషన్ యూనిట్లున్నాయి.Oakwell company ఉంది గానీ, దానికి గ్యాస్ లేదు. అలాగే, జివికెకి ఒక షిఫ్టే ఉంది, జిఎమ్మార్‌కి ఒక షిఫ్టే ఉంది గానీ గ్యాస్ లేదు. పది సంవత్సరాల పాటు మొన్నమొన్నటి వరకు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ ఎక్కడా కూడా ఒక్క మెగావాట్‌కి కూడా గ్యాస్ రిలీజ్ చేయలేకపోయింది. మొన్న కేంద్రమంత్రి ప్రధాన్ గారు 700 మెగావాట్ల పవర్ జనరేషన్‌కు గ్యాస్ రిలీజ్ చేశారు. సెకండ్ షిఫ్టుకి వచ్చింది. థర్డ్ షిఫ్టుకి కూడా గ్యాస్‌ని రిలీజ్ చేసే పరిస్థితి ఉంది. కరెంటు ఇన్ని విధాలుగా ఈ రాష్ట్రానికి ఇవ్వడం మూలంగా భారతదేశంలో ఇవాళ ఆంధ్రప్రదేశ్ రెండవ రాష్ట్రంగా అవతరించిందని గవర్నర్ గారు తన ప్రసంగంలో తెలియజేశారు. రెండవ రాష్ట్రంగా ఎందుకు నిలిచిందంటే కరెంటు మిలుగు ఉండటం మూలంగానే. ఈ రాష్ట్రంలో పది శాతం గ్రోత్ రేట్ ఎందుకు వచ్చింది? కేంద్రంలో కూడా రాలేదు. ఈ రాష్ట్రమే వచ్చిందని ముఖ్యమంత్రి గారు చెప్పారు. 24X7 నిరంతరం పరిశ్రమలకు కరెంటు ఇవ్వడం మూలంగా, అనేక పరిశ్రమలు పనిచేయడం మూలంగా, ఇవాళ అనేక నిధులు ఈ రాష్ట్రానికి రావడం మూలంగా ఈ గ్రోత్ వచ్చిందని అనుకోవడానికి అవకాశం లేదా? 15 సంవత్సరాల నుండి ఈ రాష్ట్రంలో సరిపడా విద్యుత్ లేదు. గ్రామాల్లో, నగరాల్లో, పట్టణాల్లోని ప్రజలు కరెంటు లేక అనేకమైనటువంటి ఇబ్బందులు పడ్డారు. వేసవి కాలంలో బయట పడుకుని, గుడ్డలతో విసురుకునే పరిస్థితులు ఉంటే పగలే వెన్నెల-జగమే ఊయల అనేవిధంగా ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు కొన్ని పథకాలను ఈ రాష్ట్రానికి ఇచ్చారు. దీన్ని గురించి మీరెక్కడైనా ప్రస్తావించారా? కనీసం నరేంద్ర మోదీ గారికి కృతజ్ఞతలు తెలియజెప్పే ఏ కార్యక్రమాన్నైనా చేశారా? ఒక్కమాటన్నా చెప్పారా? కేంద్రం ఏదో ఇస్తుందంటున్నారు. ఇవ్వని వాటి గురించి మాత్రం మనం ఎక్కువగా మాట్లాడేటటువంటి పరిస్థితి ఉంది. ఈ విధంగా మనం అనేకమైన అంశాలను తీసుకుంటే చెట్టు-నీరు..

మిస్టర్ ఛైర్మన్ : కంక్లూడ్ చేయండి.

శ్రీ సోము వీర్రాజు : అయిపోయింది సార్. Just 5 minutes. ఈ సంవత్సరం కేంద్ర ప్రభుత్వం ఎన్‌ఆర్‌ఇజిఎస్ క్రింద రూ.8000 కోట్లు కేటాయించింది. రూ.2500 కోట్లతో ఎన్‌ఆర్‌ఇజిఎస్ క్రింద మనం చెట్టూ-నీరు అనే కార్యక్రమాన్ని తీసుకున్నాము. అలాగే,

చంద్రన్నబాట పేరుతో ఏదైతే వెయ్యి కిలోమీటర్ల మేర ప్రతి సంవత్సరం రోడ్లు వేయాలనుకుంటున్నారో 32 శాతం నుండి 42 శాతం వరకు పెంచి ఇవాళ లోకల్ బాడీస్‌కు మనం నిధులు ఎలొకేట్ చేశాము. ఈ విధంగా 42 శాతానికి పెంచడం మూలంగా సంవత్సరానికి రూ.42,000 కోట్లు అదనంగా ఈ రాష్ట్రానికి వస్తున్నాయి. 2013-2014 ఆర్థిక సంవత్సరానికి గాను సర్పంచుల దగ్గర నుండి (స్థానిక సంస్థలు) కొంత తీసుకుని, ఎన్ఆర్ఇజిఎస్ నుండి రూ.900 కోట్లు తీసుకుని రెండూ కలిపి ప్రతి సంవత్సరం వెయ్యి కిలోమీటర్ల మేర రోడ్లు వెయ్యాలి.

సా.4.50

ఇది NREGS క్రింద రోడ్లు వేయడానికి సంబంధించిన కార్యక్రమం. 13, 14 వ ఆర్థిక సంఘ సిఫారసుల మేరకు కేంద్రప్రభుత్వం రాష్ట్రానికి చేసే సహాయ కార్యక్రమం అని మీకందరకూ ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను.

అలాగే, Housing for all క్రింద 2 లక్షల 65 వేల ఇళ్లు ఇస్తే, ఈ రాష్ట్రంలో 14 నగరాలకు లక్షా 90 వేల ఇళ్లు ఇచ్చారు. త్వరలో గ్రామాలకు కూడా ఇళ్లు ఇచ్చే పరిస్థితి వస్తుంది. నిన్న పెద్దలు శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి గారు ప్రస్తావించారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమం క్రింద ఈ రాష్ట్రానికి ప్రతి జిల్లాకు లక్ష వ్యక్తిగత మరుగుదొడ్లు, CSR ద్వారా సుమారుగా ప్రతి పాఠశాలకు మరుగుదొడ్లు కట్టించారు. వాటి నిర్వహణను సర్వశిక్షాఅభియాన్ ద్వారా హైస్కూలుకు రూ.4,000లు గ్రాంట్ పెట్టారు. అప్పర్ ప్రైమరీ పాఠశాలకు రూ.3,000లు, బోర్డు స్కూలుకు రూ.2,500 పెట్టారు. పాఠశాలల్లో మరుగుదొడ్లు కట్టించి, వాటి నిర్వహణకు కూడా కేంద్రప్రభుత్వం నిధులను ఇస్తున్నది. గ్రామాలలో సిమెంట్ రోడ్లు వేయిస్తున్నారు. డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం, చెత్త మిగిలితే దానికి కూడా ప్రతి మూడు మండలాలకు కలిపి ఒక షెడ్డు వేసి అందులో తడి చెత్త, పొడి చెత్త విడదీసి దానితో biomass energyని కూడా తయారు చేయమని అందుకు రూ.500కోట్లను ఇచ్చారు. విశాఖపట్టణం, గుంటూరు, విజయవాడలలో చెత్తతో ఎలక్ట్రిసిటీ తయారయ్యే విధంగా కూడా తీసుకువచ్చారు. నీటి కుంటల విషయమై సెక్రటరీ గారు ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. 1లక్షా, 80 వేల నీటి కుంటల నిర్మాణానికి గాను రూ.900 కోట్లు కేంద్రప్రభుత్వం ఇచ్చింది. కేంద్రప్రభుత్వం రూ.900 కోట్లు నేరుగా విడుదల చేస్తుందని అధికారులు చెబుతున్నారు. రోడ్ల కోసం, విద్యుత్తు కోసం, రాజధాని కోసం కేంద్రం ఇంత చేస్తున్నది. ప్రభుత్వాలు నడిపేటప్పుడు అనేక కష్టనష్టాలు వస్తున్నాయి. ఋణమాఫీ వంటివి అన్నీ ఒకేసారి చేయడానికి మనకున్న ఆర్థిక ఇబ్బందులు అనేకం ఉన్నాయి. వాటిని కూడా దశలవారీగా చేస్తున్నాము. ఏ అంశాలను ఏ విధంగా ప్రస్తావించాలనే విషయాలను కూడా గవర్నరు గారి అడ్రస్‌లో పొందుపరిస్తే బాగుండేది.

నిన్న మహిళా దినోత్సవం. అందులో చాలమంది పేర్లు ప్రస్తావించారు. వాటిల్లో నరేంద్రమోడీ తల్లిగారి పేరు ప్రస్తావించలేదు. ఆవిడకు 93 సంవత్సరాలు. ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆవిడ అద్దె ఇంట్లో ఉన్నారు. ఈ మధ్యన ఆవిడకు జ్వరం వస్తే జనరల్ హాస్పిటల్‌కు వెళ్లి చూపించుకుని, ఆక్సిజన్ పెట్టించుకుని ఆటోలో ఇంటికి వెళ్లారు. ఆ తల్లిని అభినందించాలి. కేంద్రం అన్ని విషయాలలో రాష్ట్రానికి ఏ రకంగానూ అన్యాయం చేయడం లేదు. మోసం, దగా చేసే పార్టీ కాదు. భారతీయ జనతా పార్టీ విషయంలో, నరేంద్రమోడీ రక్తంలో మోసం చేయడమనే అంశాలు లేవు. ఈ రాష్ట్రానికి 'B' ప్లాన్ తయారు

చేసిన పార్టీ భారతీయ జనతా పార్టీ. ఈ రాష్ట్రాన్ని గుజరాత్‌కంటే ముందుకు తీసుకువెళ్లే పార్టీ భారతీయ జనతా పార్టీ. 2050 వ సంవత్సరం దాక అక్కర్లేదు, 2025కే గుజరాత్‌ను అన్ని విధాలుగా దాటి ముందుకు వెళుతుంది. ఆ అవకాశాలున్నాయి. ముఖ్యమంత్రిగారు కూడా అందిపుచ్చుకుంటారు. అన్ని రకాల కార్యక్రమాలను కూడా కేంద్రం నుండి తీసుకురాగల శక్తి సామర్థ్యాలు ఉన్నాయి. కేంద్రం అనేక రకాల కార్యక్రమాలను పెట్టింది. వాటిని ఈ రాష్ట్రంలో అమలు చేస్తున్నారు. అలా చేయగలిగే శక్తి సామర్థ్యాలు మన ముఖ్యమంత్రిగారికి ఉన్నాయి. పెట్టిన ప్రతి కార్యక్రమాన్ని ప్రజలకు తెలియచేయాలి. అంతేతప్ప ఇబ్బందికరమైన అంశాన్ని ప్రస్తావించవద్దు. అనేకరకమైన సెంటిమెంట్స్‌తో ఈ రాష్ట్రం ఇబ్బందిపడుతున్నది. ఆ సెంటిమెంట్స్‌ను ఇంకా ఎక్కువ క్రియేట్ చేయకుండా ఆంధ్రప్రదేశ్‌ను గుజరాత్ కంటే ముందుకు తీసుకువెళ్లే ప్రాతిపదికలను చాలా స్పష్టంగా కేంద్ర అధ్యక్షులు చెప్పారు. మేము అన్ని విషయాలలో ముందుకు వస్తామని చెప్పారు. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు అధ్యక్షులవారికి ధన్యవాదాలు తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను. జై హింద్.

శ్రీ కోలగట్ల వీరభద్రస్వామి (మైక్ లేదు) : శ్రీ సోము వీర్రాజుగారి ప్రసంగం వింటుంటే, ఈ రాష్ట్రాన్నంతటినీ బిజెపి ప్రభుత్వమే ముందుకు తీసుకువెళుతున్నట్లుంది. అభివృద్ధి చేస్తున్నట్లుగా ఉంది. ఇక్కడున్న ప్రభుత్వం కేవలం నామ మాత్రంగా ఉన్నట్లు అనిపిస్తున్నది.

శ్రీ సోము వీర్రాజు : నేను ఆ విధంగా అనలేదు మిత్రమా, చేసిన కార్యక్రమాలను మాత్రమే చెప్పాను. అంతేతప్ప మేమే నడుపుతున్నామని అనలేదు. కాంగ్రెస్ నాయకులు జీరో అంటే, కాదు ఎక్స్‌లెంట్ అని చెప్పడం కోసం ప్రయత్నం చేస్తున్నాము.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : అధ్యక్షా, ఏదో చివర మాట్లాడవలసి వచ్చింది అనుకున్నాను గానీ, సభ ఇంత రసవత్తరంగా ఉంటుందని, ఈ సమయంలో మాట్లాడతానని అనుకోలేదు.

మిస్టర్ ఛైర్మన్ : మీకు రసవత్తరం ఇది.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : (నవ్వుతూ) మాకు రసవత్తరం అయితే, ఇంకెవరికన్నా కసరత్తు అవుతుందేమో చెప్పండి సార్. ఏదేమైనా ఈ సభ ఇంత బాగా జరుగుతుందనేది అందరం గుర్తించి ఈ సభా గౌరవాన్ని మరింత పెంచితే బాగుంటుంది అధ్యక్షా. మీడియా వాళ్లు పెంచితే పెంచుతారు, పెంచకపోతే పెంచకపోనీ, మనవరకూ మనం నొచ్చుకోకుండా ఉండే పరిస్థితి రాకుండా ఉంటే చాలు.

శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి : అధ్యక్షా, ఒక్క నిముషం .....

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : నెల్లూరు వాళ్లకు నెల్లూరు వాళ్లే పోటీలాగా ఉంది.

శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి : రాష్ట్రంలో ఏదైనా మీడియా ద్వారానే జరుగుతోంది. అసలు శాసనపరిషత్తు నడుస్తోంది అన్న విషయం కూడా బయటకు తెలియడం లేదు.

మహిళా దినోత్సవం గురించి ఇక్కడ మాట్లాడిన వారి మాటలు గానీ, గవర్నరు గారి ప్రసంగం గురించి మాట్లాడిన విషయాలు గానీ మీడియాలో రావడం లేదు. శాసనసభ విషయాలు వచ్చినదాంట్లో, 10, 15 శాతం కూడా రావడం లేదు. అసలు జీరో శాతం అనవచ్చునేమో. అసలు శాసనపరిషత్తు ఉందో, లేదో కూడా తెలియకపోతే ఎలా? ప్రెస్ గ్యాలరీ మాత్రం ఫుల్‌గా ఉంటోంది. వార్తలు మాత్రం రావడం లేదు.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : అసలు ఇవన్నీ నా ఖాతాలోకి వస్తాయా, మీ ఖాతాలోకా?

శ్రీమతి పమిడి శమంతకమణి : అధ్యక్షా, చంద్రమోహన్ రెడ్డిగారు చెప్పినట్లు ఈ అంశం చాలా బాధాకరమైనదే. మహిళాదినోత్సవం సందర్భంగా ఇక్కడ సభ్యులు మమ్మల్ని ఎంతో గౌరవించారు. ఆ వార్తలను పేరున్న పేపర్లలో కొంచెం కూడా రాయలేదు. ఇది మాకు బాధాకరంగా ఉన్నది. శివకుమారి గారి పాటన్నా తమరు కొంచెం వేయించారు. మిగతాచోట ఎక్కడా రాలేదు. అసలు కౌన్సిల్ ఉన్నట్లే తెలియడం లేదు అధ్యక్షా.

మిస్టర్ ఛైర్మన్ : గేయం అంటేనే మనసుకు స్పందన వస్తుంది. గేయాలతోనే స్వాతంత్ర్యం సంపాదించుకున్నాము. శ్రీ రాయప్రోలు సుబ్బారావుగారు వ్రాసిన గేయం "ఏ దేశమేగినా ఎందు కాలిడినా, ఏ పీఠమెక్కినా ఎవ్వరెదురైనా" ఎంతో మందికి స్ఫూర్తినిచ్చింది.

శ్రీ విటపు బాల సుబ్రహ్మణ్యం : అవును సార్, "మాకొద్దీ తెల్లదొర తనము" వంటి గేయాలు ఎన్నో. ఆ కాలంలో మహానుభావులు వ్రాసిన గేయాలు ఎన్నో ఉన్నాయి.

శ్రీమతి పమిడి శమంతకమణి : మా నియోజకవర్గాలకు వెళితే, మమ్మల్ని మీరు ఎక్కడా కనబడరేమిటి, ఏమీ మాట్లాడరా అని అడుగుతున్నారు సార్. మేము ఏం సమాధానాలు చెప్పాలి సార్? ఇక్కడి వివరాలను కూడా రాయాలని మీ ద్వారా మీడియా వారిని కోరుతున్నాను.

శ్రీ పయ్యావుల కేశవ్ (మైక్ లేదు) : లోక్‌సభ ఛానల్, రాజ్యసభ ఛానల్ మాదిరిగా, కౌన్సిల్ ఛానల్ ఒకటి పెట్టుకుంటే బాగుంటుంది సార్. గ్యాలరీ ఫుల్, వార్తలు నిల్ సార్.

మిస్టర్ ఛైర్మన్ : మినిస్టర్ గారు సమాధానం చెబుతారు. హౌస్ ఫుల్ కలెక్షన్ నిల్ అనే సామెత ఉంది.

సా. 05.00

శ్రీ కె. అచ్చన్నాయుడు : అధ్యక్షా, ఆ సభకు ఎంత ప్రాధాన్యత ఉన్నదో ఈ సభకు కూడా అంతే ప్రాధాన్యత ఉన్నదని నేను మొట్టమొదటి శాసనపరిషత్తు సమావేశంలోనే చెప్పాను. మీరు ఛైర్మన్‌గా అందరికీ లేఖలు వ్రాస్తే, కొంతవరకూ ఇంప్రూవ్‌మెంట్ ఉంటుందని నేను భావిస్తున్నాను. ఎందుకంటే, మనం మాట్లాడింది గానీ, మనం ప్రవర్తించింది గానీ, మనం చేసింది గానీ ప్రింట్ మీడియా లేదా ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా

ప్రజలకు తెలిస్తే, మనకు గుర్తింపు కూడా పెరుగుతుంది. కొన్నిసార్లు హాజరు కూడా తక్కువగా ఉండడానికి కారణం ఏమిటంటే, మనం సభలో ఎంత మాట్లాడినా బయటకు తెలియడం లేదు. మీరు కూడా మీడియా యాజమాన్యాలకు ఒక లెటర్‌ను రాయండి. మేము కూడా మన సభలో జరిగిన విషయాలు మీడియాలో రావడానికి తప్పనిసరిగా తగిన చర్యలు తీసుకుంటాము.

మిస్టర్ ఛైర్మన్ : ఇంతకుముందు వారికి లెటర్లు వ్రాయడం జరిగింది. దీనిపై వారిని సమావేశానికి కూడా పిలవడం జరిగింది.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : అధ్యక్షా, గవర్నరు గారి ప్రసంగం మీద మాట్లాడడానికి అవకాశం ఇచ్చిన తమరికి ముందుగా నా కృతజ్ఞతలను తెలియజేస్తున్నాను. గవర్నరు గారి ప్రసంగం అనేది బడ్జెట్‌కు ముందర, ఆర్థిక సంవత్సరం ప్రారంభమయ్యే దానికి ముందర చేసేటపుడు మేము దాని నుంచి ఏమి ఎక్స్‌పెక్ట్ చేస్తున్నామంటే, ఆ సంవత్సరం గానీ, ఆ తరువాత గానీ ప్రభుత్వం యొక్క దార్శనికత, లక్ష్యాలు ఏమిటనేవి అందులో ఉంటాయని, దానికి అనుగుణంగా తరువాత బడ్జెట్, ప్రణాళిక ఉంటుందని మేము అనుకుంటున్నాము. బహుశా గవర్నరు గారి ప్రసంగం గానీ, రాష్ట్రపతి గారి ప్రసంగం గానీ దానికొరకే ఉద్దేశించినట్లుగా ఉండాలి, ఉంటుంది కూడా. కానీ, గవర్నరు గారి ప్రసంగమంతా చూస్తే, ఏదో మేము ట్రేడ్ యూనియన్లలో సంవత్సరానికి ఒకసారి ఎన్ని ధర్నాలు చేశాము, ఎన్ని మీటింగులు పెట్టుకున్నామని చెప్పి కార్యదర్శి నివేదికలు ప్రవేశపెడుతుంటాము. ఆ రకంగా కార్యక్రమాల సంపుటిగా ఉంది తప్ప ఇందులో కొంచెం స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకుని చూపటం కానీ, ఒక స్పష్టమైన perspective ను ప్రదర్శించడం గానీ చేసి ఉంటే నేను దాని ఆధారంగా భవిష్యత్తులో ఎలా ఉంటే బాగుంటుదనే దాని గురించి ఎక్కువగా మాట్లాడడానికి అవకాశం ఉండి ఉండేది. అలా జరగలేదు. సరే, రెండు మూడు మాటలు ప్రారంభంలోనే చెప్పారు. చెప్పడానికి కొంత ఇబ్బంది పడుతున్నారు, చెప్పకుండా ఉండలేకపోతున్నారు. ఉన్న వాస్తవం ఒక రకంగా ఉంది. అలా ఉంది అని చెప్పుకుంటే బాగుండదు. ఏదో ఒక అంతర్ సంఘర్షణ చాలా స్పష్టంగా ఇందులో ఉంది. ఉదాహరణకు, మీరే చాలా స్పష్టంగా రూ.16,079 కోట్లు లోటు బడ్జెట్‌లో ఉన్నామని దీనిలో చెప్పారు. ఈ లోటులో దాదాపు రూ.2,300 కోట్లు కేంద్రం adhoc grant గా ఇచ్చినా రూ.13,776 కోట్లు మనకు ఉండవలసినంత లేదు. ఒక చిన్న విషయం, కాంట్రాక్టు లెక్చరర్లకు కొంచెం త్వరగా రెన్యువల్ చేయించుకోవడం కోసం ఆర్థికశాఖ వద్దకు వెళ్లినపుడు "మాటకు ఊరికే చెబుతారు, ఇక్కడ డబ్బులుంటే కదా" అనేటటువంటి మాట చాలా సులభంగా వారు అంటున్న పరిస్థితి ఉంది. అంత rosy picture మనం ఏమీ ఇచ్చుకోవలసిన అవసరం లేదు. అయితే సభ్యులు శ్రీ వీర్రాజు గారు చాలా చెప్పారు, సంతోషం. అవన్నీ రావాలని, వస్తాయని, వచ్చాయని, వస్తే ఆంధ్ర రాష్ట్రం నిజంగా స్వర్ణాంధ్ర రాష్ట్రం కావాలని కోరుకునే వాళ్లలో మేము అందరికంటే ముందు ఉంటాము. అయితే, ఆయన ఇచ్చేవాడు, మీరు తీసుకునేవారు మధ్యలో నేను ఉన్నానేమోనని భయపడిపోతున్నాను.

కేంద్రప్రభుత్వం ఏమి ఇచ్చిందో కేంద్రప్రభుత్వం ఒక శ్వేతపత్రం విడుదల చేయాలి. కేంద్రప్రభుత్వం నుంచి ఏమి రావాలని అనుకుంటున్నామో, ఏమి రాలేదో, ఏమి రావడానికి

అవకాశముందో దానిమీద కూడా రాష్ట్రప్రభుత్వాన్ని ఒక శ్వేతపత్రం విడుదల చేయమనండి. దీనిని జనాలకు అర్థమయ్యే విధంగా చేయమనండి. నిజంగా కేంద్రం ఇవ్వక, ఇవ్వలేక ఉన్నట్లయితే జనం నిలదీసి అడిగి తెచ్చుకుంటారు. మీరు కూడా వారికి తోడుగా నిలబడండి. ఒకవేళ, కేంద్రప్రభుత్వం కావలసిన దానికంటే ఎక్కువగా ఇస్తూ ఉన్నట్లయితే దానిని అభినందిస్తారు. వారి పక్షాన జనం నిలబడడం అనేది జరుగుతుంది. ఈ పితలాటకం ఎంతకాలం జరగాలి? కాబట్టి నేనయితే దానిని డిమాండు చేస్తున్నాను.

తదుపరి విషయానికి వస్తే, చాలా లెక్కలు చెప్పారు. సామాన్యంగా, లెక్కలు బాగానే ఉంటాయి. ఎవరో ఒక ఆర్థిక శాస్త్రవేత్త చెప్పినట్లు గుర్తు. అసత్యాలు మూడు రకాలుగా చెప్పవచ్చట. అలవోకగా చెప్పడం, ఆచితూచి చెప్పడం, అంకెలతో చెప్పడం. లెక్కలు అలా చెప్పవచ్చు, ఇలా చెప్పవచ్చు. చాలా బాగా చెప్పవచ్చు. బాగుంది, 7.6 శాతం నుంచి 10.99 శాతానికి జి.ఎస్.డి.పి. పెరగడమనేది భారతదేశంలోని చాలా రాష్ట్రాలలో లేదు. అలాంటి పెరుగుదల కనిపిస్తోంది, ఈ గణాంకాలు కనుక నిజమైతే సంతోషించవలసిన విషయం. జాతీయ సగటు కంటే 7.3 శాతమే జి.డి.పి. అభివృద్ధి ఉంది. కానీ, మనది 10.99 అంటే దాదాపు 11 శాతం ఉండడం, 15 శాతం లక్ష్యంగా పెట్టుకోవడం అనేది కూడా గొప్ప విషయం. ఆ మేరకు కలగనడం, ఆ మేరకు ఆలోచించడంలో నాకైతే భిన్నాభిప్రాయం లేదు.

ఈమధ్య నేను ఒక సీరియస్ అధ్యయనం గురించి చదివాను. ఇంతకుముందు చైనా గురించి ఏదైనా చెబితే బాధపడేవాళ్లు. కానీ, ఇప్పుడు మనం చైనా కూడా వెళ్లి వస్తున్నాము. 2016 నుంచి 2020 వరకూ చైనా అభివృద్ధి కొరకు ఒక బ్లూప్రింట్ తయారుచేసుకునే సందర్భంలో వారు ఈ ప్రపంచం మొత్తంమీద జరుగుతున్న అభివృద్ధి మీద ఒక తాత్విక చర్చను చేపట్టారు. ఆ చర్చ ఏమిటంటే, జి.డి.పి. చాలా పెద్దఎత్తున జరుగుతున్నటువంటి దేశాలు కూడా అనుకున్నట్లుగా అభివృద్ధి చెందిన దేశాలుగా కాలేకపోతున్నాయి. జి.డి.పి. బాగానే అభివృద్ధి చెందుతోంది. సంపద ఉత్పత్తి అయినట్లే కనిపిస్తోంది. వినిమయం జరిగినట్లే అనిపిస్తోంది. కానీ, మొత్తంమీద చూసినట్లయితే ఆ దేశాలు అనుకున్నట్లుగా అభివృద్ధి చెందినట్లుగా మారలేకపోతున్నాయి. దీనిపై చైనా దేశ ప్రధాని ‘Lee’ జింగ్ పింగ్ ఒక పెద్ద చర్చను చేపట్టాడు. వారు రెండు విషయాల గురించి చెప్పారు, domestic consumption పెరగడం, innovation పెరగడం ఈ రెండూ మాత్రమే దీర్ఘకాలికంగా ఏ దేశాన్ని అయినా అభివృద్ధి పథంలోకి తీసుకువెళతాయి. ఇవి రెండూ లేకుండా గణాంకాల ద్వారా జి.డి.పి.ని లెక్క వేసుకున్నంత మాత్రాన, ఎందుకంటే, చైనా జి.డి.పి. కూడా చాలా వేగంగా అభివృద్ధి చెందింది. ప్రపంచంలో చాలా వేగంగా జి.డి.పి. అభివృద్ధి చెందిన దేశాల్లో చాలా కాలం చైనా ఉన్నది. చైనా కూడా తనకు తాను ఆత్మవిమర్శ చేసుకుని మరొక మాట అన్నది. మాదేశాన్ని కనుక దీనితో పోల్చి చూసుకున్నట్లయితే, 900 మిలియన్ల work force మా వద్ద ఉంది, ఈ work force లో 100 మిలియన్లు బాగా చదువుకుని చాలా నైపుణ్యాలతో కూడిన works force అది, “this is our greatest resource and strength” అని వారు వ్రాసుకున్నారు. దీనిని మనం apply చేసుకోవచ్చని నేను చెబుతున్నాను. ఈ work force ను ఏరకంగా అభివృద్ధి చేసుకుని దానిని ఒక resource గా, ఒక strength గా అభివృద్ధి చేసుకోగలం అనే దానిని బట్టి భవిష్యత్తులో చైనాయొక్క అభివృద్ధి ఉంటుందనేది చైనా దేశ ప్రధాని ‘Lee’ చేపట్టిన చర్చ ద్వారా తెలిసింది. అందువల్ల ఏదో చిన్నచిన్న వస్తువులను

ఎగుమతి చేసుకుని ప్రపంచమంతా ముంచేశాం అనుకున్నంత మాత్రాన మేం అభివృద్ధి చెందినట్లు కాదు, innovation ఉండాలి, domestic consumption ఉండాలి అనేటటువంటి మాటలు చెప్పి work force మీద వారు మనసుపెట్టారు. మనం కూడా దీనిని కొంచెం అర్థంచేసుకుందాము.

ఈమధ్య స్పీకర్‌గారు మమ్మల్నందరినీ శ్రీసిటీకి తీసుకువెళ్లారు. అక్కడ మేము అవీ, ఇవీ చూడడం జరిగింది. ఆ తరువాత వారితో మేము interact అయినపుడు మాకు కూడా వారు కొంత తెలిసిన వాళ్లు కాబట్టి వారిని మేము అడిగాము. మా బాధ ఏమిటంటే, శ్రీసిటీ భూములు మన చిత్తూరు జిల్లాలో ఉన్నాయి. శ్రీసిటీలో ఉండే ఉద్యోగులు 65 శాతం మంది తమిళులు ఉన్నారు కానీ మన తెలుగువాళ్లు లేరు. మనం ఎంతోమంది ఇంజనీర్లను తయారుచేస్తున్నాము. మనవద్ద అనేక సాంకేతిక కళాశాలలున్నాయి. ఇంకా ఉన్నతవిద్యలో, కార్పోరేట్ విద్యలో ఎక్కడెక్కడో ఉన్నామని చెబుతున్నాము. మనవద్ద నుంచి అమెరికాకు ఎంతోమంది వెళుతున్నారు. ఎందుకని శ్రీసిటీలో 60 శాతానికి పైగా తమిళనాడు వారు ఉన్నారు, మనం ఎందుకు లేకుండా ఉన్నామని వారినే మేము అడిగాము. “తెలుగువారు సరిగా పనిచేయరు సార్, తెలుగువారి వద్ద షార్ప్‌నెస్ లేదు సార్, తెలుగువారి వద్ద స్పీడ్ లేదు సార్” లాంటి మాటలను వారు మాతో చెప్పారు. అసలు వ్యవహారం అది కాదు. మన వాళ్లంతా పెద్ద పెద్ద ఇంజనీరింగ్ కోర్సులు చదివినవారు. ఐ.టి.ఐ. మరియు పాలిటెక్నిక్‌లలో చదివిన వారు ఎవరూ లేరు. వీళ్లు పోయి పనిచేయడానికి అక్కడ సిద్ధంగా లేరు. అక్కడ పనిచేయడానికి వారికి కావలసిన చిన్నచిన్న నైపుణాలు అందించే అవకాశం మనవద్ద లేకపోవడం వల్లనే ఆ పరిస్థితి వచ్చింది. ఈ గుణపాఠాన్ని మనం తీసుకోకపోతే ఏమవుతుందంటే, మీరు ప్రాజెక్టులు తెచ్చినా, మరొకటి తెచ్చినా బీహారు, గుజరాత్ లేదా రాజస్థాన్ వాళ్లు ఇక్కడకు వస్తారు తప్ప మనవాళ్లకు మాత్రం ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉండనే ఉండదు. దీనిని గమనంలోకి పెట్టుకోమని నేను తమరిద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ప్రాజెక్టుల గురించి చాలా పెద్ద చర్చ జరిగింది. బడ్జెట్ ప్రసంగం సందర్భంలో మాట్లాడాలి కాబట్టి మేము దానిలోకి పోవడం లేదు కానీ నేను ఈ మధ్య చిత్తూరు జిల్లాపరిషత్ జనరల్ బాడీ సమావేశానికి వెళ్లినపుడు అక్కడ వారు ఒక నివేదిక వంటిది ఇచ్చారు. అది ఇంకా అధ్యయనం కాదు. ఏమిటంటే, భూగర్భజలాల మట్టము పెరగడంలో మేము చేసినటువంటి కృషివల్ల చాలా అద్భుతమైన ప్రగతి లభించిందనేది వారు చెప్పారు. నాకైతే ఇంకా దానిపై స్పష్టత లేదు. మీరు కూడా చెప్పారు కాబట్టి నేను మిమ్మల్ని ఏమి కోరుతున్నానంటే, దీనిపై ఒక అధ్యయనం చేసి ఒక మంచి పేపర్‌ను రిలీజ్ చేయండి. అది చాలా ముఖ్యం. ఉన్న నీటిని వినియోగించుకోవడంలో చిత్తూరు జిల్లా చాలా మంచి ప్రగతిని సాధించగలిగిందనేది ఆ రిపోర్టు సారాంశం.

సా. 5.10

ఆ నివేదిక న్యాయమైనదే అయ్యి సరిగ్గా ఉన్నట్లయితే రాష్ట్రం మొత్తం మీద దానిని ఉపయోగించుకోవాల్సిన అవసరముంటుంది. దయచేసి ఆ నివేదిక కాపీని కౌన్సిల్‌కు ఇచ్చే ఏర్పాటుచేయమని అడుగుతున్నాను. ఇంక ఋణ భారాన్ని గురించి మీరు ఏమేమి

జాగ్రత్తలు తీసుకుంటున్నదీ చెప్పారు. కానీ నేషనల్ శ్యాంపిల్ సర్వే వారు ఈ మధ్యనే ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన ఋణభారం మీద ప్రకటన చేసింది. ఆ ప్రకటన చాలా బాధాకరమైనటువంటిది. ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం అప్పులున్నవారు 51.1 శాతం కాగా, గ్రామీణ రైతుల్లో ఋణగ్రస్తులు 62.8 శాతం, వ్యవసాయేతర ఋణగ్రస్తులు 41.1 శాతం, పట్టణాల్లో స్వంత వ్యాపారాలు చేసుకుంటున్న వాళ్ళల్లో అప్పుల ట్రాప్‌లో ఇరుక్కున్నవాళ్ళు 51.3 శాతం అని చెప్తూ, గ్రామీణుల ఋణగ్రస్తత 1991 సంవత్సరంలో 35 శాతం, 2002 సంవత్సరంలో 42 శాతం, 2012 సంవత్సరంలో 54 శాతానికి పెరిగిందని చెప్పారు. గ్రామాల్లో ఎందుకింత పెద్ద ఎత్తున ఋణగ్రస్తత పెరుగుతోంది. ఋణమంతా కుదించుకొని పోయిన తరువాత ఏమవుతుందనే విషయం మనందరికీ తెలిసిందే. అయితే ఆరోగ్యమూ, వైద్యమూ రెండూ కూడా పెద్ద ఎత్తున ప్రైవేట్‌పరం అయిన తరువాత, వైద్యమనేది భారంగా మారి వ్యవసాయ ఆదాయం పెద్దగాలేని గ్రామాల్లో ఋణగ్రస్తత పెరుగుతోంది. మనం ఇన్ని మాట్లాడుకున్నా అంత ఋణభారంతో మునిగిపోయే గ్రామీణ భారతం మనం అనుకున్నట్లుగా ముందుకుపోయే పరిస్థితి లేదని మేం చెప్పదలచుకున్నాము.

హాస్టల్స్ గురించి ఒకచోట ప్రస్తావన చేశారు. వసతిగృహాల పర్యవేక్షణ సరిగాలేనందువల్ల వాటన్నింటినీ నైవాసిక పాఠశాలల కింద మారుస్తామన్నారు. ఈ సంవత్సరం దాదాపు 230 వసతి గృహాలు మూసేశారు. వీటిలో చదువుతున్న పిల్లల్ని తీసుకెళ్ళి గురుకుల పాఠశాలల్లో చేర్చామని చెప్తున్నారు. ఆ వసతిగృహాలు మూసివేసేనాటికి వాటిలో చదువుతున్న పిల్లల్లో పది శాతం కూడా లేరనేది మా అంచనా. వసతిగృహాలను మూసేసి ఆ పిల్లల్ని గురుకుల పాఠశాలల్లో పెడతానన్నారు. కానీ వాళ్ళు గురుకుల పాఠశాలలకు ఎలా పోతారు? అందుకే వాళ్ళు బడి మానేసి తిండిలేకుండా ఇబ్బంది పడ్డారు. కొంతమంది ఎలాగో తంటాలుపడి దగ్గరలో ఉన్న పాఠశాలలలో చేరారు తప్ప మీ గురుకుల పాఠశాలల్లో మాత్రం ఎవరూ చేరలేదు. మీ ఊహామే తప్పునుకుంటున్నాను. నేను ఇంకా లోతుకు పోయి మాట్లాడాల్సిన అవసరంలేదు.

ఆరోగ్యం గురించి కొంత చెప్పారు. ఎందుకో ఈ మధ్య ఆసుపత్రులు శుభ్రంగా ఉంటున్నాయి. అందుకు సంతోషం. మేము పట్టుబట్టి ఆసుపత్రులమీద స్వల్పకాలిక చర్చ అడిగితే మీరు అంగీకరించి బి.ఏ.సిలో పెట్టారు కాబట్టి ఆరోగ్యానికి సంబంధించిన చర్చ వచ్చినప్పుడు మా మిత్రులు కూడా మాట్లాడతారు. ఇసుకను గురించి నేనేమీ మాట్లాడను. అది మీ మనసాక్షికి వదిలేస్తున్నాను.

ఒక విషయం మాత్రం నేను కొంచెం గట్టిగా మాట్లాడదామనుకుంటున్నాను. ఉద్యోగులు, నిరుద్యోగులు, కార్మికుల గురించి పోయినసారి, అంతకుముందుసారి గవర్నర్ గారి ప్రసంగంలో ఉంది. కానీ ఈసారి మొత్తం నివేదికలో ఒక్కమాట కూడా లేదు. ఇది న్యాయమా చెప్పండి? ఈ రాష్ట్రంలో 82 శాతం మంది అసంఘటిత, కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఉండగా, 18 శాతం మంది మాత్రమే ప్రభుత్వ ఉద్యోగులు, నికర జీతం తీసుకునేవాళ్ళు ఉన్నారు. మీ మేనిఫెస్టోలో కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తామని చెప్పి 21 నెలలు గడిచింది. అయితే వాళ్ళను రెగ్యులర్ చేస్తాము కానీ రెగ్యులరైజ్ చేయము అనే ఒక మాటను ఇటీవల వదిలిపెట్టారు. రెగ్యులర్

చేయడమేంటి? రెగ్యులరైజ్ చేయకపోవడమేంటి? ఈ రెండింటి మధ్య తేడా డిక్షనరీలో నాకెక్కడా కనబడడంలేదు. వీళ్ళని తీసెయ్యము. రెగ్యులరైజ్ కూడా చెయ్యము. ఇట్లనే కలకాలంపాటు ఉంచుతాము. సగం తిని, సగం తినకుండా ఏరోజు పోతారో, ఏరోజు ఉంటారో అర్థంకాకుండా ఉంటే ఉండండని చెప్పడమా మీ ఉద్దేశం? మీ వైఖరేమిటో చెప్పండి. పక్కనున్న తెలంగాణవాళ్ళ గురించి బాధపడతారు. కానీ తెలంగాణ ప్రభుత్వం కాంట్రాక్టు ఉద్యోగులందర్నీ రెగ్యులరైజ్ చేస్తూ జీ.ఓ.ఎం.ఎస్.నెం.16 ఇవ్వడం, ఆ ప్రక్రియ ప్రభుత్వ శాఖలకు వెళ్ళిపోవడం కూడా జరిగిపోయింది. మరి ఆంధ్రప్రదేశ్‌లో ఎందుకు జరగలేదు? కాంట్రాక్టు ఉద్యోగులు రేపు పెద్ద ఎత్తున మేము పోరాట కార్యక్రమాలలోకి పోతామని అంటే అనరా చెప్పండి. కాబట్టి ఈ బడ్జెట్ సమావేశాలు అయిపోయేలోపే వాళ్ళ విషయంలో ఒక స్పష్టమైన పాలసీని ప్రకటిస్తేనే న్యాయంగా ఉంటుంది కాబట్టి ప్రకటించమని నేను డిమాండ్ చేస్తున్నాను.

జూనియర్, డిగ్రీ కాలేజీల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు లెక్చరర్ల రెన్యువల్ ఆగిపోయి రెండునెలలైంది. రెన్యువల్ లేకుండానే వాళ్ళు రెండున్నర నెలలనుంచి పనిచేస్తున్నారు. వాళ్ళు జీతం తీసుకుని నాలుగు నెలలైంది. ఆర్థికశాఖ వాళ్ళు అనుకుంటేనే రెన్యువల్ చేస్తారు. అంతేకానీ ముఖ్యమంత్రిగారు కానీ, మంత్రులుకానీ ఎవరు చెప్పినా ఇవ్వరు. రెన్యువల్ ఆర్డర్ ఇవ్వడానికి ఇబ్బందేమిటి? జీతాలులేక వాళ్ళు వీధుల్లో తిరిగే పరిస్థితి వచ్చింది.

గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలల్లో, ఒకేషనల్ జూనియర్ కాలేజీల్లో లెక్చరర్లూ బి.టెక్ విద్యార్హత ఉన్నవాళ్ళు రూ.5000తో పనిచేస్తున్నట్లు ఇటీవల గురుకుల పాఠశాలలకు వెళ్తే తెలిసింది. మరి వాళ్ళు ఎలా బ్రతుకుతారు? ఏం చదువు చెప్తారు? ఇలాంటి పరిస్థితి చాలా బాధాకరం. ఒక్క సర్వశిక్షా అభియాన్‌లోనే ఇలాంటివాళ్ళు 32,000 మంది ఉన్నారు. వాళ్ళ కథ మాకే అర్థంకాని పరిస్థితి. 10వ షెడ్యూల్‌లో ఉన్నారు కాబట్టి వీళ్ళకి మేము పి.ఆర్.సి ఇవ్వలేమని మీరు ఇప్పుడు చెప్తున్నారు. మిగతా ఉద్యోగులందరికీ పి.ఆర్.సి ఇచ్చారు సంతోషం. 10వ షెడ్యూల్‌లో గురుకుల పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులకే కాక, పబ్లిక్ రంగంలో పనిచేస్తున్న కొన్ని లక్షలమందికి పి.ఆర్.సి అమలుకాలేదు. దానితో వాళ్ళు ధర్నాలకు పోతున్నారు. ఆఖరికి ప్రధాన కార్యదర్శిగారు జోక్యం చేసుకున్నా కూడా ఆర్థికశాఖవారు అంగుళం కూడా ముందుకు నడపకుండా ఆపేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఆ ఉద్యోగులకు పి.ఆర్.సి అమలు చేసింది కదా? ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎందుకు అమలుచేయడం లేదని మేము అడిగాము. పైకి సాంకేతికంగా సమస్యని చెప్తారేకానీ అసలు సమస్య డబ్బులు లేవు. ఎట్లా చెప్పండి. వాళ్ళకి మేము ఏమని జవాబు చెప్పాలి?

అదేవిధంగా డిగ్రీ కాలేజీల్లో పదవీవిరమణ చేసిన లెక్చరర్లకి ఒక్కొక్కరికి ఇటీవల పెన్షన్‌లో నాలుగు లక్షల రూపాయల వరకూ రికవరీ వచ్చింది. వాళ్ళంతా 80 సంవత్సరాల వయసు పైబడినవారే. ఒకవేళ వారు చనిపోయి ఉంటే వారి కుటుంబానికీ ఆ రికవరీ నోటీసు వచ్చింది. అయితే 10వ షెడ్యూల్‌లోని ఉద్యోగులకు పి.ఆర్.సి కోసం, కాంట్రాక్టు లెక్చరర్లకు రెన్యువల్ కోసం మీరు నమ్మండి నమ్మకపోండి ఆరు నెలల నుంచి ఆర్థికశాఖమంత్రిగారి దగ్గర్నుంచి కిందిస్థాయి వాళ్ళదాకా తిరుగుతూనే ఉన్నాం. అంగీకరించినామనే చెప్తున్నారు. కానీ కాగితం రావడం మాత్రం మహా కష్టంగా ఉంది. తెలుగుదేశం ప్రభుత్వం ఉద్యోగ, కార్మిక

వర్గాలకు అంత అనుకూలంగా ఉండదనే అపప్రద ఎలాగూ ఉంది. 43 శాతం ఫిట్‌మెంట్ ఇచ్చిన తరువాత కొంత అనుకూలంగా ఉన్నారనే అభిప్రాయం మొదలైనా, ఇప్పుడు మళ్ళీ వెనక్కుపోయే పరిస్థితి కనిపిస్తోంది. దీనికితోడు వీళ్ళు ఏదైనా ఒక చిన్న నిరసన కార్యక్రమం తెలియజేసినా తీవ్రంగా విరుచుకుని పడుతున్నారు. మొన్న నాలుగు గురుకుల పాఠశాలల ఉపాధ్యాయులంతా కలిసి ఒక సమావేశం ఏర్పాటుచేసుకున్నారు. అదేమీ పోరాటం కూడా కాదు. ఆరోజు మధ్యాహ్నం వేరొక ప్రదేశం నుంచి వాళ్ళందరికీ భోజనం తీసుకొస్తున్న వ్యానును మార్గం మధ్యలో పోలీసులు అటకాయించగా, మేమందరమూ జోక్యం చేసుకుని భోజనం పంపించండయ్యా అందులో మీకొచ్చిన ఇబ్బందేంటని అడిగితే అప్పుడు వదిలారు. ఇలాంటి సంఘటనలతో ఆ గురుకుల పాఠశాలల ఉపాధ్యాయులు ధర్నాలకు, ఊరేగింపులకు వెళ్ళిపోయే పరిస్థితి వచ్చింది. ఇటీవల జూనియర్ కాలేజీ లెక్చరర్‌లు ధర్నా చేసినప్పుడు చంద్రబాబు నాయుడు గారు కూడా వచ్చి వాళ్ళకి మద్దతు తెలియజేశారు.

సా. 5.20

గతంలో జూనియర్ కళాశాలల లెక్చరర్లు ధర్నా చేస్తున్నప్పుడు మన గౌరవ ముఖ్యమంత్రి గారు వారికి మద్ధతు తెలియజేశారు. మనందరం కూడా మద్ధతు తెలియజేసిన వాళ్లమే. ఈసభలో ఉన్న వారందరూ ఏదో ఒక ధర్నా చేసిన వాళ్లమే. కాని ఇప్పుడు ఒక చిన్న ధర్నా చేయాలన్నా కూడ అనుమతి రావటంలేదు, పెద్ద ఎత్తున విరుచుకొని పడుతున్న పరిస్థితి ఉంది. ఇక్కడ ఇందిరా పార్కులాగ విజయవాడలో కూడా ధర్నా చేయటానికి ఒక సెంటర్ పెట్టండి. ధర్నాలు చేసే అవకాశం లేకుండా చేస్తే, అసలు ధర్నాలే చేయరు. సెలవులు పెట్టుకొని, ఎక్కడెక్కడనుంచో వచ్చి ధర్నా చేయాలని కోరిక ఎవరికీ ఉండదు. ధర్నా చేయాలని ఎవరికీ ముచ్చట ఉండదు. హైదరాబాదులో ఇందిరాపార్క్ దగ్గర నిరంతరం ధర్నాలు జరుగుతూనే ఉంటాయి. మనందరం కూడా వాటిలో పాల్గొన్న వాళ్లమే, ఢిల్లీలో కూడా ధర్నాలు చేయడానికి జంతర్‌మంతర్ ఉంది. బహుశా, విజయవాడ పోలీసులకు రాజధానిలో జరిగే గొడవలు, ఇక్కడ కూడా జరుగుతాయని తెలియదని నేను అనుకుంటాను. వాళ్లు ధర్నా చేయడానికి అనుమతులు ఇవ్వనే ఇవ్వరు. బాధితులు మాత్రం మీరు ఇచ్చినా, ఇవ్వకున్నా మేము చేసుకుంటున్నామనే దగ్గరకు వస్తున్నారు. ఇది చాలా బాధాకరం. ఇది ఒక దశ కూడ దాటిపోయింది.

అలాగే, మేము చెప్పదలుచుకున్న మరో పాయింటేమిటంటే, ప్రభుత్వం ఈవిధంగా వ్యవహరిస్తుంటే మరి దేని వలనో కాని అధికారులు కూడా అలాగే వ్యవహరిస్తున్నారు. బాగా ఇబ్బంది పెట్టే విధంగా పనిచేస్తున్నారు. కలెక్టర్లు కూడా వీలైనంత నిరంకుశంగా ఉంటున్నారు. ప్రజాప్రతినిధులను దగ్గరకు రానివ్వటం కూడా కష్టంగా ఉండేటువంటి పరిస్థితి ఉంది. మీ ప్రజాప్రతినిధులు కూడా – మీ సంగతే కాదు మా సంగతి కూడా అలాగే ఉందని మా దగ్గరకు వచ్చి చెపుతున్నారు. ఒక నిరంకుశమైన ధోరణి, అప్రజాస్వామిక పద్ధతులు ఉంటే, రాష్ట్రంలో ఇలాంటి విషయాలే వస్తాయి.

నేను మొన్న ఒక వారం రోజులముందు ముఖ్యమంత్రిగారి ఆఫీస్‌కి సి.ఎం. రిలీఫ్‌ఫండ్ కాగితం ఇవ్వటానికి వెళ్లాము. మేము ముఖ్యమంత్రిని కలవడానికి రాలేదు, మేము ఇద్దరం

ఎమ్మెల్సీలం. ఎంతోసేపు వాళ్లు మమ్మల్ని అడ్డుకున్నారు. ఎన్నో శల్యపరీక్షలు చేశారు. ఈ రకమైన పరిస్థితి మాకు హైదరాబాద్‌లో ఎప్పుడూ ఎదురుకాలేదు. మరి పరిస్థితి ఇప్పుడు వచ్చేసింది. ముఖ్యమంత్రిని కలవటానికి కూడా గగనంగానే ఉందనుకోండి. అది వేరే పాయింట్. ఇది మీకు ఇబ్బంది కరమైనటువంటి పరిస్థితి. మొత్తం ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక వర్గంలో తెలుగు దేశం ప్రభుత్వం గత విధానాన్నే అనుసరిస్తున్నదనే భావన వచ్చినట్లయితే అది మాకూ, మీకూ కూడా ఉపయోగకరం కాదు. దీని నుంచి బయటపడేందుకు మార్గం చూడాలని కోరుకుంటున్నాను.

విద్యకు సంబంధించి మాట్లాడవలసింది చాలా ఉంది. కానీ మేము ఉన్నతవిద్యపై ప్రత్యేకంగా చర్చ జరగాలని కోరడం, మీరు అంగీకరించడం జరిగింది. చాలా సంతోషము. ఇప్పటివరకు ఇలా ఒక్కసారి కూడా జరగలేదు. కానీ, నాకు ఎంత బాధగా ఉందంటే, నేను ఈ మధ్య నెల్లూరు జిల్లా కొడవలూరులో హైస్కూలుకు వెళ్లాను. అయితే, అక్కడ నాకు ఒక అమ్మాయిని పరిచయం చేస్తే, ఏదో మంచి మార్కులు తెచ్చుకొని ఉంటుందని అనుకొన్నాను. కానీ ఆ అమ్మాయి పరిస్థితేంటంటే వాళ్ల నాన్న చనిపోయాడు, అమ్మకి జబ్బు చేసింది. రూ.7,500/- ఆ కుటుంబానికి అప్పు ఉంది. ఆ అమ్మాయి చదివేది పదో తరగతి. నెలరోజులు కూలి చేసి రూ.7,500/- సంపాదించి ఆ అప్పుతీర్చి బడికి వచ్చింది. నాకైతే కళ్లవెంట నీరు వచ్చేసింది. ఎలాంటి పిల్లలకు మనం చదువు చెబుతున్నామంటే, నిజంగా they are the greatest resource. రేపు దేశాన్ని బాగు చేసేది వాళ్లే. నేను అదే రోజు రెడ్డిపాలెం బడికి వెళ్లాను. నాకు ఒక పిల్లవాడి గురించి చెప్పారు. వాడు మూడు కిలోమీటర్ల నుండి స్కూల్‌కి రావాలి. ఆ అబ్బాయి అయిదో తరగతి చదువుతున్నాడు. అక్కడి నుండి రావాలంటే సైకిల్ కొనుక్కోవాలి. మీరు నమ్మండి నమ్మకపోండి సార్. వాడు 12 రోజులు పని చేసి రూ.2000/- సంపాదించి వాళ్ల హెడ్ మాస్టర్ గారి దగ్గర పెట్టి, సార్ ఇంకో సారి కూలీ చేసి ఇంకో రూ.1500/- తెస్తాను, అప్పుడు కొత్త సైకిల్ కొనుక్కుని వస్తాను. అప్పటి నుండి తొందరగా వస్తాను సార్ అని చెప్పాడంట. ఆ హెడ్‌మాస్టర్ గారు ఆ అబ్బాయితో రూ.1500/- నేను ఇస్తాను అని చెప్పి ఇచ్చాడు. ఇలాంటి సంఘటనలు కొన్ని వేలు ఉంటాయి. అంటే, మనదగ్గర ప్రభుత్వ పాఠశాలలో చదువుకొనే పిల్లలు ఇలాంటి వాళ్లని ఒక్కసారి మనసులోకి తెచ్చుకుంటే, ఆ రంగం మీద ఎంత శ్రద్ధ పెట్టవలసి వస్తుంది, ఏవిధమైన నిధులు వెచ్చించాల్సి ఉంటుంది అనేది అర్థమవుతుంది.

రేపు బడ్జెట్ మీద చర్చ జరుగుతుంది. ఉన్నత విద్యమీద ఒక కమీషన్‌ను నియమించండని నేను ఓపెన్‌గానే మీకు చెబుతున్నాను. ఆంధ్రప్రదేశ్ ఇంత అభివృద్ధి చెందుతున్న రాష్ట్రం అయివుండి, పాఠశాల విద్యారంగంలో 27 వ స్థానంలో వుంది. అయినా కూడా ఎందుకు ఈ పరిస్థితి వచ్చిందనే అంశం మీద మనమందరం మాట్లాడుకొందాం. మేము రాజకీయాలకు అతీతంగా, సంఘాలకు అతీతంగా పిల్లల చదువు కోసం మేము ఏమైనా చేస్తాం. నేను ఎమ్మెల్సీ పదవికి రాజీనామ రేపు సాయంత్రం ఇచ్చేసైనా, పిల్లల విద్యకు సంబంధించిన విషయంలో మీరు ఏదైన పని చేస్తే, ఆ పని చేయడానికి నేను సిద్ధంగా వున్నాను. మేము బడి పిల్లల విషయంలో అంత భావోద్వేగంతో ఉన్నామని చెబితే, ప్రభుత్వం ఎందుకని అధ్యయనం చేయటానికి కూడా పూనుకోవడం లేదు? ఏమయినా కొన్ని మంచి విషయాలు చెప్పారు, వాటిని మేము ఆహ్వానిస్తూ, అలా జరగాలని చెప్పి మేము కోరుకుంటున్నాము. తంటాలు పడుతున్నారు. కానీ, ఒక్కటే మాట మీ ప్రభుత్వంలో మరీ ముఖ్యంగా ముఖ్యమంత్రి

గారి దగ్గర చురుకుదనం ఏమీ తగ్గలేదు, సంతోషం. కానీ, కరుకుతనం మాత్రం కొంచెం తగ్గింది. ఆ కరుకుతనం, చురుకుదనం రెండూ కలవకపోతే రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోవడం ఏమంత సులభం కాదు. ఏ చిన్న పని జరగాలన్న కూడా తిరగలేక తిరగలేక కాళ్లు అరిగిపోయేంత పరిస్థితి వచ్చింది. ఆ యంత్రాంగాన్ని ఏదో కొంచెం బిగించేటటువంటి ప్రయత్నం కూడా చేస్తారని ఆశిస్తున్నాను. ఏమి చేసినా పాలన బాగాలేకపోతే, యంత్రాంగం సరిగా పనిచేయకపోతే, మీరు ఎన్ని నిధులు ఖర్చు పెట్టినా, ఏ మాత్రం బండి ముందుకు పోదు. దానిలో మీరు ముందుకు వెళ్లాలి. రాష్ట్రం చాలా సంక్లిష్ట పరిస్థితిలో ఉందనే విషయంలో సానుభూతి కాదు, సహకారం కావాలి. మా మాటతో కానీ, చేతలతో కానీ, ఎంత దూరమైనా మీతో ఉంటాము. అయితే మీరు మమ్మల్ని కలుపుకు పోవడంలో కూడా అంతే చేయి అందించాలి. రెండు చేతులు కలిస్తేనే చప్పట్లు అవుతాయి. మేము కరచాలనం ఇవ్వాలనుకుంటే మీరు చేతులు ముడుచుకుంటే అది సాధ్యం కాదు. ఆ పరిస్థితి రానియవద్దని తెలియజేస్తూ, గవర్నర్ గారు చేసిన ప్రసంగానికి ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు: అధ్యక్షా, గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియచేసుకుంటున్నాను. రాష్ట్రం విడిపోయిన తరువాత కూడా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నప్పుడు ఏరకమైనటువంటి సౌకర్యాలు, సదుపాయాలు ఉన్నాయో, వాటిని యథావిధిగా కొనసాగించాలనే తపనతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు పడుతున్న కష్టం ఎవరూ కూడా కాదనలేము. గవర్నర్ గారి ప్రసంగంలో రాష్ట్రప్రభుత్వ విజన్‌ని, రాష్ట్రప్రభుత్వం చేస్తున్న అన్ని కార్యక్రమాలను కూడా పొందుపరచటం జరిగింది. అయితే, ప్రధానంగా కేంద్రప్రభుత్వంలోని రాష్ట్ర ప్రయోజన చట్టంలో ఏవైతే అంశాలు పొందుపరచి ఉన్నాయో అవి, ఇంకా కేంద్రం నుంచి రావలసిన నిధులు ఏవైతే ఉన్నాయో వాటన్నింటిని కూడా కో-ఆర్డినేషన్ చేయటానికి కేంద్రంలో అధికార ప్రతినిధి ఉన్నారు. అయినప్పటికీ రాష్ట్రం నుంచి కూడా ఒక కేబినెట్ హోదా కలిగిన మంత్రిత్వశాఖను గానీ లేదా పర్స్యూ చేయడానికి ఒక మంచి కమిటీనో ఏర్పాటు చేస్తే, కేంద్రానికి, రాష్ట్రానికి మధ్య ఉన్న pursuanceలోని గ్యాప్ భర్తీ అవడానికి అవకాశం ఉంటుంది. కారణమేంటంటే మా ఉపాధ్యాయుల సర్వీసు రూల్స్‌కోసం చాలా ఏళ్లుగా కష్టపడుతున్నాము. ఆ రూల్స్ కూడా శ్రీ చంద్రబాబు నాయుడు గారు 2002వ సంవత్సరంలో ఇచ్చారు. తరువాత కొన్ని న్యాయపరమైన అంశాల వల్ల నేటి వరకు కూడా అవి పరిష్కారం కాకపోతే, మరల ముఖ్యమంత్రిగా వారు ప్రమాణస్వీకారం చేసిన తరువాత మేము వారిని కోరడం జరిగింది. ఆ తరువాత వారు ఒక కమిటీని వేసి యాక్టివేట్ చేశారు. శాసనసభ, శాసనమండలిలో కూడా అమెండ్‌మెంట్ కూడా చేశారు. దానికోసం మేము ఎన్నోసార్లు ఢిల్లీకి వెళ్లినా అక్కడ ముందుకెళ్లడానికి అధికారుల దగ్గర చాలా కష్టంగా ఉంది.

సా.5.30

మేము కేంద్ర మంత్రివర్యులు శ్రీ వెంకయ్య నాయుడిగారిని కూడా అనేకసార్లు కలిశాము. వారు కూడా ఎంతో సహకరిస్తున్నారు. కానీ, ఇటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారం ఉన్నా మధ్యలో ఉన్న కొన్ని ఇబ్బందుల వల్ల మనం అనుకున్న ఫలితాలను పొందలేకపోతున్నామనే విషయం మాకు అనుభవపూర్వకంగా తెలిసింది. కాబట్టి, ఆ

అనుభవాన్ని, ఈ పరిస్థితులను కూడా దృష్టిలో పెట్టుకుని, కేంద్రం నుంచి విభజన చట్టంలో పేర్కొన్న అంశాలు కూడా మనకు రావాలంటే, ఒక మనిషి క్యాబినెట్ హోదాతో ఎక్కడికైనా వెళ్ళే వెసులుబాటు కలిగి, అధికారాలతో ఉన్న వ్యక్తిని నియమించి అటు ఢిల్లీకి, ఇటు మన రాష్ట్రానికి మధ్య అనుసంధానంగా ఉంటే, తప్పనిసరిగా రాబోయే బడ్జెట్ ప్రవేశపెట్టే లోపుగానైనా ఈ సమస్యలన్నీ తప్పకుండా పరిష్కారం అవడానికి, ఒక కో-ఆర్డినేషన్ ఉండడానికి మంచి అవకాశం ఉంటుందని మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. ఆ దిశగా ఒకసారి పరిశీలించవలసిందిగా తమ ద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాను.

విశాఖపట్టణంలో హుద్-హుద్ తుఫాను సంభవించినప్పుడు అందరూ చాలా భయపడ్డారు. రాష్ట్రం విడిపోయింది, విశాఖపట్టణం ఇంకా అభివృద్ధి చెందుతుందని అనుకున్నాము. కానీ, ఈ తుఫాను వల్ల ఐటికి సంబంధించిన సంస్థలు, ఇతరత్రా పారిశ్రామిక వేత్తలు ఇక విశాఖపట్టణానికి రారేమోనని చాలా భయం కలిగింది. కానీ, ముఖ్యమంత్రిగారి చొరవతో బెంగుళూరులో వచ్చిన తుఫానుకు సంబంధించి కానీ, గోదావరి పుష్కరాల సందర్భంగా జరిగిన దుర్ఘటనలకు సంబంధించి కానీ, వారు ప్రతిపక్షనాయకులుగా ఉన్నప్పుడు చార్‌ధామ్‌లో జరిగిన సంఘటనలకు సంబంధించి గానీ, వారు స్పందించి ఎటువంటి తేడాలు లేకుండా, ఆయన ప్రత్యక్షంగా అక్కడ ఉండి, యథావిధి పరిస్థితులు వచ్చేంతవరకు ఆయన విశ్రమించకుండా, అందరికి ఆదర్శప్రాయులుగా ఉన్నారనడంలో ఎటువంటి సందేహం కూడా లేదు. దానిని గవర్నరుగారి ప్రసంగంలో కూడా చెప్పడం జరిగింది. ఆ అంశానికి కూడా మేము ధన్యవాదాలు తెలియజేస్తున్నాము.

13 జిల్లాలుగా ఉన్న మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని 2022 నాటికి బాగా పనిచేసే రాష్ట్రాలలో ఒకటిగాను, 2029వ సంవత్సరానికి అన్నింటికంటే టాప్‌గాను, 2050వ సంవత్సరానికి ప్రపంచంలోనే ప్రముఖ రాష్ట్రంగా చేయాలని ఒక లక్ష్యంగా పెట్టుకుని, ఒక దూరదృష్టి పెట్టుకుని, ఆ లక్ష్యాన్ని చేరుకునే ఒక దిశను ఏర్పాటు చేసుకుని, ఆ దిశలో ప్రయాణం చేయడానికి అనుదినం కష్టపడి పనిచేస్తున్నారు. అందుకు సంబంధించి మనం ఆ దిశగా చేరుకోవాలంటే, మన రాష్ట్ర యువతను కూడా మనం వినియోగించుకోవాలి. మానవ వనరులను మనం ఎప్పుడైతే వినియోగించుకుంటామో, అప్పుడు ఆటోమేటిక్‌గా మన లక్ష్య సాధనను ముందుగానే మనం పూర్తి చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. దానికి సంబంధించి మన ప్రభుత్వం స్కిల్‌డెవలప్‌మెంట్ అనే ఒక మోడ్‌ని కూడా తీసుకోవడం జరిగింది. ఆ విధంగా స్కిల్ డెవలప్‌మెంట్ జరగాలంటే, పాఠశాల విద్యార్థులను ఒకటవ తరగతి నుంచే ముందుకు తీసుకువెళ్ళవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. మేము చదువుకునే రోజులలోనే దాదాపు అన్ని పాఠశాలల్లో డ్రాయింగ్, క్రాఫ్ట్, సంగీతమునకు సంబంధించిన ఉపాధ్యాయులు ఉండేవారు. ఆ విద్యార్థులు ఏ రంగంలో అయితే వారికి ఆసక్తి ఉంటుందో, వారికి ఆ రంగంలోనే శిక్షణ ఇచ్చేవారు. ఆ విద్యార్థులు ఏవైనా కారణాల వలన భవిష్యత్తులో చదువు కొనసాగించలేకపోయినా పాఠశాలల్లో సంగీతం నేర్చుకోవడం వల్ల సినిమా ప్రపంచంలోకో, ఆర్ట్ నేర్చుకోవడం వలన ఆర్టిస్టుగానో, లేక క్రీడాకారుడిగానో స్థిరపడడానికి అవకాశం ఉంటుంది. ఈ విధంగా విద్యార్థులకు చిన్నతనం నుంచే స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సులను నేర్పించడం వలన వారికి ఎక్కువ ఉపయోగం ఉండే అవకాశం ఉంటుంది. గత కొన్ని సంవత్సరాలుగా ఆ విద్యలన్నీ మరుగున పడిపోయాయి. కానీ, వీటికి సంబంధించి విద్యా చట్టంలో కూడా

పేర్కొన్నారు. ప్రస్తుతం ఆర్ట్, క్రాఫ్ట్, మ్యూజిక్ టీచర్లను కూడా టెంపరరీగా ఆయా పాఠశాలల్లో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ స్కిల్ డెవలప్‌మెంట్ అనేది తరతరాలుగా ముందుకు వెళ్ళాలన్నా, తప్పనిసరిగా 2050 విజన్ నాటికి మనం ముందుకు వెళ్ళాలంటే, అంతకన్నా ముందుగా మనం ఈ ప్రాథమిక పాఠశాల స్థాయి నుంచి కూడా విద్యార్థులు తమకు అనుకూలమైన రంగాలలో శిక్షణ పొందుతారో, దానిని అస్సెస్ చేసుకుని, వారికి మెరుగైన శిక్షణ ఇచ్చినట్లయితే, విద్యార్థులు రాబోయే తరాలలో మంచి ఉన్నతమైన స్థితికి వెళతారు. కాబట్టి, పూర్వం ఉన్న పోస్టులను మరల పునరుద్ధరించే దిశగా తగిన చర్యలు తీసుకోవాలని తెలుపుతూ, ఆ దిశగా తగిన చర్యలు తీసుకోవాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాము.

అదేవిధంగా, రైతన్నలకు నీరు అందించడం కోసం నూతన టెక్నాలజీని ఉపయోగించినా నీరు రాక వారు అనేక రకాలుగా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. పోలవరం ప్రాజెక్టు పూర్తి అయితే అందరికీ నీరు అంది చాలా ఉపయోగంగా ఉంటుంది. అయితే, పోలవరం ప్రాజెక్టు పూర్తి కావడానికి జాప్యం జరుగుతోంది కాబట్టి, టెక్నికల్‌గా పూర్తి చేయడానికి ఎక్కువ ఆలస్యం జరుగుతోంది కావున ఈ లోపుగా రైతులు నష్టపోకుండా, మన ముఖ్యమంత్రిగారు పట్టిసీమ ప్రాజెక్టు ద్వారాను, లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీటిని అందించే ప్రయత్నాలు చేస్తున్నారు. ఆ పనులలో యంత్రాంగం నిమగ్నమై ఉంది. ఈ రకంగా ఇంకా 7 ప్రాజెక్టులు పూర్తి కావలసిన అవసరం ఉంది. అందులో భాగంగానే మా విజయనగర ం జిల్లాలోని జంఝావతి ప్రాజెక్టుకు సంబంధించి ఒరిస్సా రాష్ట్రంతో కొన్ని వివాదాలు రావడం వలన ఆ ప్రాజెక్టు పనులు పూర్తికాకపోవడం వలన ఎంతోమంది రైతులకు నీరు అందని పరిస్థితి ఉంది. ప్రక్క రాష్ట్రాలతో వివాదాలు ఉన్నప్పుడు మన రాష్ట్ర ముఖ్యమంత్రిగారు ఎంతో శ్రద్ధతీసుకుని, ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులకు కూడా ఎన్నో ఉత్తరాలు వ్రాశారు. అనేక బృందాలను పంపించినా ఫలితం ఇంకా రాలేదు కాబట్టి, దానిపైన మరింత ప్రత్యేక దృష్టి పెట్టి ఒరిస్సాతో జంఝావతి ప్రాజెక్టుకు సంబంధించి ఒప్పందం చేసుకుని, వేగంగా పూర్తి చేయడానికి రాబోయే బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయించాలని, తద్వారా తగిన కార్యాచరణను కూడా రూపొందించాలని తమ ద్వారా నేను ప్రభుత్వాన్ని రిక్వెస్టు చేస్తున్నాను.

అదేవిధంగా, నీరు-చెట్టు కార్యక్రమంలో పనికి ఉపాధి హామీ పథకం క్రింద అనేక కార్యక్రమాలను రూపొందించారు. ప్రధానంగా చెట్లు బ్రతకాలంటే దానికి నీరు కావాలి. నీరుపోసి చెట్లు పెంచినా ప్రహరీ గోడలు లేకపోతే ఆ చెట్లకు రక్షణ ఉండదు. కాబట్టి, ఈ రోజున పనికి ఆహార పథకం క్రింద గ్రీన్‌బెల్ట్స్ క్రింద కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దానికి కొన్ని కాంపొనెంట్స్ కల్పించాయి. కాబట్టి, దయచేసి ప్రభుత్వ కార్యాలయాలు మరియు గ్రామాలలో ఉన్న పంచాయతీ కార్యాలయాలు, ఎలిమెంటరీ పాఠశాలలు, ఆసుపత్రులు ఏవైనా కావచ్చు. వాటన్నింటిని కూడా ఒక ప్రాజెక్టు క్రిందకు తీసుకురావాలని, కనీసం బయోఫెన్సింగ్ ఏర్పాటు చేసే దిశగా పలు కార్యక్రమాలను యుద్ధప్రాతిపదికపైన చేయాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఆ విధంగా చేసినట్లయితే, కొన్ని మొక్కలు బతికి, అతి తక్కువ కాలంలోనే పర్యావరణానికి సంబంధించిన వనాలు పెరగడం, వాటివల్ల వాతావరణం కూడా అనుకూలంగా ఉండడానికి దోహదం చేస్తాయని తెలియజేస్తున్నాను.

అదేవిధంగా, స్కిల్ డెవలప్‌మెంట్‌కు సంబంధించిన శిక్షణ గురించి కూడా మన విద్యార్థులు చాలామంది విదేశాలకు వెళ్ళి చదువుకోవడానికి మరియు ఉన్నత చదువులు చదువుకోవడానికి సివిల్ సర్వీసులు చదువుకోవడానికి ఇలా అన్ని రకాలుగా కూడా వారికి ఆర్థిక సహాయం చేయడానికి ఎన్.టి.ఆర్.గారి పేరు పైన, డా. బి.ఆర్ అంబేద్కర్‌గారి పేరు పైన మన ప్రభుత్వం వారికి ఎంతో ఆర్థిక సహాయం చేసి, వారిని ప్రోత్సహిస్తున్నది. ఎందుకోగాని, వారితోపాటు బి.సి.లకు సంబంధించి చూసినట్లయితే, వారిని అందులోకి చేర్చలేదు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు విదేశాలకు వెళ్ళి చదువుకోవడానికి అంటే, సివిల్స్, ఇతర కోచింగ్‌లకు సంబంధించి ఏరకంగా సహాయం చేసి, తగిన ఏర్పాట్లు చేస్తున్నారో, ఆ విధంగానే బి.సి. విద్యార్థులకు కూడా సహాయం చేయాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు ఏ.పి.పి.ఎస్.సి. ద్వారా రాష్ట్రంలో పలు స్టడీసర్కిల్సు ఉండేవి. కానీ, రాష్ట్రం విడిపోయిన తరువాత అటువంటి స్టడీ సర్కిల్సు ప్రస్తుతం లేవు. ఎస్సీ, ఎస్టీలకు ఏ విధంగా చేస్తున్నారో, బి.సి. యువత కూడా చాలామంది ఉన్నారు కాబట్టి, వారి విద్యావకాశాలకు సంబంధించి కూడా ఇందులో మెన్షన్ చేయాలని కోరుతున్నాను. గవర్నరుగారి ప్రసంగంలో ఎస్సీ, ఎస్టీలు రెండింటి గురించి చెప్పారు కానీ, బి.సి.లకు సంబంధించి ఎక్కడా చెప్పలేదు. కావున, వీరిని కూడా జోడించవలసిన అవసరం ఉందని తమ ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. అంతేగాకుండా, బి.సి.ల ప్రయోజనాలు దెబ్బతినకుండా, ఈరోజు కాపులలో పార్వర్డ్ క్యాస్ట్‌లో ఉండి కూడా ఆర్థికంగా వెనకబడి ఉన్న వారి కోసం ఒక ప్రత్యేకమైన కమీషన్‌ను వేసి, దాదాపు రూ.1,000కోట్లని కేటాయించారు. ఆ రకంగా ఒక మంచి కార్యక్రమాన్ని చేపట్టిన ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

అదేవిధంగా, బిసి-బి, ఈ లో ఉన్నవారికి చాలామందికి ఈ రిజర్వేషన్లు ఉన్నప్పటికీ కూడా ఆర్థిక స్థితిగతులు మెరుగుపడకుండా చాలామంది ఉన్నారు. కావున, రజకులను ఎస్సీల్లో చేర్చాలని, వాల్మీకులను ఎస్టీల జాబితాలో చేర్చాలనే అంశాలకు సంబంధించి రిజర్వేషన్‌లలో మార్పుల కోసం కేంద్రానికి లేఖల ద్వారా తెలియజేస్తున్నామో, అదేవిధంగా ఏ వర్గాన్ని మనం బి.సి గా అభివృద్ధి చేస్తున్నా, అది 'డి' కే చెందుతోంది. బిసి-డి లో ఇప్పటికే చాలా ఎక్సెస్ వర్గాలు ఉన్నాయి. కానీ, వారికి బిసి-డి ఇచ్చినా సరే, వారికి ఏ రకంగా ప్రయోజనం కలగక వారి స్థితిగతులు ఇంకా వెనక్కి వెళ్ళిపోతున్నాయి. దయచేసి, వాటి పైన కూడా అధ్యయనం చేయాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఉదాహరణకు వెలమ కమ్యూనిటీకి సంబంధించి చూసినట్లయితే, ఈనాటికీ ముదిరాజ్‌లకు సంబంధించి ఇంకా వెనకబాటుతనం పోలేదు. అంటువంటి కులాలనన్నింటిని ప్రభుత్వం అధ్యయనం చేసి, వారికి కూడా తగిన ప్రోత్సాహం ఇచ్చి ముందుకు తీసుకువెళ్ళినట్లయితే బావుంటుంది. ఇప్పటివరకూ ఉన్న రిజర్వేషన్లను సర్దుబాటు చేసుకోవడానికి అవకాశం కలుగుతుంది కాబట్టి, దానిని కూడా అధ్యయనం చేయాలని తమ ద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఇక ఆరోగ్య రంగానికి సంబంధించి చూసినట్లయితే, ముఖ్యమంత్రిగారు అధికారంలోకి వచ్చిన తరువాత, తల్లీ-బిడ్డ ఎక్స్‌ప్రెస్ అనే కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టారు. ప్రభుత్వ ఆసుపత్రులలో రేడియో-టెలీ కాన్ఫరెన్సుల ద్వారా ఒక స్కీమ్ పెట్టారు. అవి చాలా మంచి ప్రయోజనాలు ఇస్తున్నాయి. వాటివలన ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్యం

లభ్యమవుతుందనేది ప్రజలలో నమ్మకం కలిగింది. వాటివలన ఇప్పుడు ఎక్కువగా ప్రజలు ఆ ఆసుపత్రులకు వెళుతున్నారని ఇప్పుడే మా మిత్రులు శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం గారు కూడా చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రులు ఈ మధ్య అందంగా ఉన్నాయని, చాలా సంతోషంగా ఉందని చెప్పారు. ఆయన చెప్పిన అభిప్రాయాలతో నేను కూడా ఏకీభవిస్తున్నాను. అందుకు ఒకటే కారణం, ఆరోగ్యశ్రీ ద్వారా ఎవరైతే వైద్యం పొందుతారో, ఆపరేషన్లు ఎక్కడైతే జరుగుతాయో, దానికి ప్రైవేటు ఆసుపత్రులకు ఇచ్చే డబ్బులను ప్రభుత్వ ఆసుపత్రులకు కూడా నిధులను మంజూరు చేయడం వల్ల మా ప్రాంతాలలోని పార్వతీపురం ప్రభుత్వ ఆసుపత్రులలో దాదాపు రూ.50 లక్షలు, విజయనగరం జిల్లాలోని ఎం.ఆర్. ఆసుపత్రిలో దాదాపు రూ.75 లక్షల వరకు నిధులు చేరడం జరుగుతోంది. ఆ నిధుల నుంచి వచ్చే డబ్బులతో ఆసుపత్రులను సుందరంగా తీర్చిదిద్దడం జరుగుతోందని ఆ వర్గాలు పేర్కొన్నాయి. ఆ ఆసుపత్రులకు వచ్చే రోగులు కష్టంతో వచ్చినప్పుడు, వారికి ఈ వాతావరణం అనుకూలంగా ఉండేట్లుగా చేయడమే కాకుండా, టెక్నాలజీ మిషన్లు మొదలైనవి పెట్టడానికి కూడా అవకాశం కలుగుతుంది. ఇటువంటి పరిస్థితులలో మనం వాటిని అభివృద్ధి చేసుకుంటూ, మరింతగా ప్రజలకు అందుబాటులో ఉండేందుకు అవకాశం కలుగుతుంది. ఇటువంటి పరిస్థితులలో వాటిని మరింతగా అభివృద్ధి చేసుకుని, ఎక్కువగా ఆపరేషన్లు జరిగేటట్లుగా రేడియో, టెలీ కాన్ఫరెన్సుల ద్వారా తల్లీ బిడ్డలకు సంబంధించి వెంటనే స్కాన్ చేయడం, బిడ్డ పొజిషన్‌ను రెండు సెకన్లలోనే తెలుసుకునే యంత్రాంగాన్ని ఏర్పాటు చేసుకుని, వైద్యం అందించడమనేది చాలా మంచి కార్యక్రమం. వైద్య రంగంలో ఈ విధంగా మార్పులు చేస్తున్న ముఖ్యమంత్రిగారికి సరిక్రొత్తగా ఆలోచించి, నూతన టెక్నాలజీ సాయంతో మరిన్ని విస్తృతమైన మార్పులు చేయాలని , ఈ రకంగా వారు పలు రంగాలలో పురోభివృద్ధి సాధించాలని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నాను.

ఇక ఉద్యోగులకు సంబంధించి చూసినట్లయితే, ఉద్యోగశ్రీని అమలుచేస్తున్నారు. ఉద్యోగస్తులందరికీ హెల్త్ కార్డులు ఇచ్చారు. కానీ, కార్పొరేట్ ఆసుపత్రులు ముందుకు రాకపోవడం వల్ల ఏ ఆసుపత్రులలో కూడా మాకు వైద్యం పూర్తిగా అందడం లేదు. దయచేసి అన్ని ఆసుపత్రులలో కూడా మాకు వైద్యం అందేట్లుగా కార్పొరేట్ ఆసుపత్రులతో మాట్లాడి, వారిని ఏదో రకంగా లైన్లోకి తీసుకువచ్చి, ఆ ప్యాకేజీల విషయంలో కార్యక్రమాలను పూర్తి చేయాలని కోరుతున్నాను. ఎందుకంటే, వారికి మనం ఇస్తున్న డబ్బులు, వారికి ఖర్చు అవుతున్న డబ్బులు ఆ ప్యాకేజీలో వారికి వర్కవుట్ అవక ఉద్యోగస్తులకు సంబంధించి ఆ ఆసుపత్రుల వారు ముందుకు రావడం లేదు.

సా. 05.40

కావాలంటే మా ఉద్యోగులు కట్టే ప్రీమియంను పెంచుకోవడానికి సిద్ధంగా ఉన్నారు. అదేవిధంగా గవర్నమెంట్ ప్రీమియంను పెంచి దాన్ని ముందుకు నడిపించినట్లయితే మా ఉద్యోగులందరికీ ఈ స్కీము చక్కగా ఉపయోగపడుతుంది. దాని మీద కూడా దృష్టి పెట్టాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. మా ఉపాధ్యాయులందరికీ కూడా, ఉద్యోగులందరికీ కూడా ఉద్యోగశ్రీ ద్వారా ఆరోగ్య సేవలు అందుతాయి. మరి పేదవాడికి ఆరోగ్యశ్రీ కార్డు ద్వారా వైద్యం అందుతుంది. మరి అటు ఆరోగ్యశ్రీకి ఎక్కువ, ఇటు 010 హెడ్ క్రింద జీతాలు లేనందువల్ల తక్కువయ్యి ఎయిడెడ్ ఉపాధ్యాయులు మాత్రం ఏ కార్డు లేక ఎటువంటి ఆరోగ్య సహాయం పొందలేకపోతున్నారు. వాళ్లకు మెడికల్ రీఇంబర్స్‌మెంట్ లేదు, అలాగని చెప్పి ఉద్యోగశ్రీ లేదు,

ఏదీ లేదు. అందువల్ల ఎయిడెడ్ విద్యాసంస్థల్లో పని చేస్తున్న ఉపాధ్యాయ ఉద్యోగులకు సంబంధించి..

శ్రీ అంగర రామ్మోహన్: అధ్యక్షా, ప్రతిపక్షాల సభ్యులు ఎక్కువ సేపు మాట్లాడుతూనే ఉన్నారు. అధికార పక్ష సభ్యులు మాట్లాడేవాళ్లకి ఇంకా సమయం రాలేదు. వారంతా నిరాశతో కూర్చున్నారు. తమరు ఒక్కొక్కళ్లకి అర గంటకు పైగా సమయం ఇస్తున్నారు. మాకు (అధికారపక్ష సభ్యులకు) 90 నిమిషాల సమయం ఇస్తామన్నారు. ఇప్పుడేమో మాట్లాడక్కర్లేదు అంటున్నారు.

మిస్టర్ ఛైర్మన్: రామ్మోహన్ గారూ.. వారు (శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు) ఎన్ని గంటలకు మాట్లాడటం ప్రారంభించారో చూశారా?

శ్రీ అంగర రామ్మోహన్: ఆయన గురించి కాదండీ. జనరల్‌గా మీరు ఒక్కొక్కరికి ఎక్కువ సమయమిచ్చి కట్ చేస్తున్నారు. అలా కాకుండా అందరిచేతా మాట్లాడించండి. మాట్లాడటానికి వీల్లేదని చెప్పడం లేదు. మీరు 90 నిమిషాలపాటు టిడిపికి అవకాశం ఇస్తామన్నారు.

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు: విప్ గారూ.. నేను మాట్లాడిన తరువాత మీరు ప్రపోజల్ పెడితే బాగుంటుంది. కావాలంటే రాత్రి ఒంటి గంట వరకు కూర్చుందాము. మేమేమీ వెళ్లిపోతామని అనడం లేదు కదా?

(అంతరాయం)

శ్రీ అంగర రామ్మోహన్: అధ్యక్షా, ఆయన ఒక్కడి గురించి కాదు. ప్రతి సభ్యుడూ మాట్లాడాలని అనుకుంటున్నారు. పేర్లిచ్చిన వాళ్లకన్నా కనీసం మాట్లాడాలని ఉంటుంది కదా? ఛైర్మన్ గారు మా వంకే చూడటం లేదని వారంతా అంటున్నారు.

శ్రీ పి.జె.చంద్రశేఖర రావు: వారు కూడా మీ వాళ్లే కదా?

శ్రీ అంగర రామ్మోహన్: ఆయన ఒక్కడి గురించే కాదు. అందరూ అరగంట, నలభై నిమిషాల పాటు మాట్లాడితే, తెలుగుదేశం పార్టీకి 90 నిమిషాల సమయం ఇస్తామన్నారు. కానీ, మమ్మల్ని 60 నిమిషాలు మాట్లాడిన వెంటనే క్లోజ్ చేయండని అంటున్నారు.

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు: అధ్యక్షా, సమయం అయిపోయింది. ఉదయం 10 గంటల నుండి సభ్యులందరూ ఇక్కడే ఉన్నాము. ఇంకా వేరే కార్యక్రమాలున్నాయి. కాబట్టి, మీ ఆందోళన నాకు అర్థమైంది. కానీ, ఒక్క విషయం అధ్యక్షా. ఈ సభ 16 రోజులో, 20 రోజులో జరుతుంది. సభ జరగని సమయంలో ఏ అంశాలైతే మా దృష్టికి వస్తాయో వాటిని మీ దృష్టిలో పెట్టకపోతే ఎమ్మెల్సీగా నేను నా ఉద్యోగ ధర్మాన్ని నిర్వర్తించినట్లు ఎలా అవుతుంది? కాబట్టి, సభలో అందరూ మాట్లాడాలి. అందరూ తమ అభిప్రాయాల్ని చెప్పాలి. ప్రభుత్వానికి మంచి సూచనలు ఇవ్వాలి. ప్రభుత్వాన్ని బాగా నడిపించాలి. కాబట్టి, ఒంటి గంటైనా ఫర్వాలేదు, మనం

కూర్చుందాము. ఎందుకంటే ఇంత కంటే మనకి వేరే పనేముంది. కాబట్టి, విప్ గారూ.. దయచేసి అందరికీ మాట్లాడటానికి ఆ రకంగా సమయం పెంచండి. డే అండ్ నైట్ పని చేయడానికి మేము సిద్ధంగా ఉన్నాము. అలాగే, మీరు కూడా ఆ రకంగా అవకాశమివ్వాలని కోరుకుంటున్నాను.

అధ్యక్షా, రాష్ట్రంలో బోర్డరులో కొన్ని జిల్లాలున్నాయి. బెంగుళూరుకు దగ్గరగా ఉండే వాళ్లు బెంగుళూరుకి, మద్రాసుకి దగ్గరగా ఉండే వాళ్లు మద్రాసుకి వైద్యం కోసం ఎక్కువగా వెళుతుంటారు. కాబట్టి, అక్కడ కూడా కొన్ని ఆసుపత్రులను ఐడెంటిఫై చేసి ఇవ్వవలసిన అవసరముందని మీ ద్వారా మనవి చేస్తున్నాను.

విద్యారంగాన్ని తీసుకున్నట్లయితే చాలా మంచి కార్యక్రమాన్ని చేస్తున్నారు. ఇంక చాలా విషయాలు చెప్పాలని ఉంది. మీరు హయ్యర్ ఎడ్యుకేషన్ మీద చర్చకు మాకు అవకాశమిచ్చారు కాబట్టి, హయ్యర్ ఎడ్యుకేషన్‌కు సంబంధించిన చర్చలో మాట్లాడతాను. కానీ, ఒక్క విషయం మాత్రం మీకు చెప్పాలి. మా ఉద్యోగులకు ముఖ్యంగా 2004, సెప్టెంబరు తరువాత నియామకమైన ఉద్యోగులు ఎవరైతే ఉన్నారో వాళ్లకి కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమనే కొత్త విధానం అమల్లోకి వచ్చింది. పాత విధానం పోయి, పెన్షన్ లేకుండా ఒక కొత్త విధానం వచ్చింది. దాని వల్ల ఉద్యోగులందరూ కూడా చాలా ఆందోళనగా ఉన్నారు. దాని మీద కూడా మీకు నేను రూలు 311 క్రింద క్వశ్చన్ ఇచ్చాను, దాన్ని మీరు అలౌ చేస్తే దాని మీద కూడా డిస్కస్ చేస్తాము. అలాగే, యూనివర్సిటీలకు సంబంధించి హయ్యర్ ఎడ్యుకేషన్ మీద జరిగే చర్చలో మాట్లాడతాను.

అధ్యక్షా, సంపూర్ణ అక్షరాస్యతను సాధించాలన్నది ప్రభుత్వ అభిప్రాయంగా ఉందని గవర్నరు గారి ప్రసంగంలో చెప్పారు. ఇక్కడ ఒక చిన్న టెక్నిక్ ఉంది అధ్యక్షా. మా విజయనగరం జిల్లాలో ద్వారపూడి అనే గ్రామంలో మన కేంద్ర మంత్రివర్యులు శ్రీ పి.అశోక్ గజపతి రాజు గారు ఒక ప్రయోగం చేశారు. ఆయన ప్రత్యేకంగా ఒక పూట కేటాయించుకుని అక్కడున్న స్కూలు టీచర్ల దగ్గరకు, పిల్లల దగ్గరకు వెళ్లి వారందర్నీ మోటివేట్ చేసి విద్యార్థులను చిట్టి గురువులుగా మార్చి మీ తల్లిదండ్రులకు మీరే విద్య చెప్పుకోండని టైమిచ్చి చెప్పిస్తే, వారు ఆ తల్లిదండ్రుల చేత లిటరసీ టెస్ట్ రాయించి 500 మందిని అక్షరాస్యులుగా తయారు చేశారు. అదేవిధంగా రాష్ట్రంలోని 13 జిల్లాల్లో చదువుకుంటున్న హైస్కూలు విద్యార్థులకు ఆ టార్గెట్స్ ఇచ్చి నిరక్షరాస్యులుగా ఉన్న తల్లిదండ్రుల్ని అక్షరాస్యులుగా మార్చమని చెప్పి, అలా చేసిన వాళ్లకి ఒక సర్టిఫికెట్ ఇచ్చి గుర్తించినట్లయితే తప్పనిసరిగా మనం తక్కువ సమయంలోనే ఈ అక్షరాస్యతా కార్యక్రమాన్ని పూర్తి చేసుకోవడానికి అవకాశం ఉంటుంది.

ఇందాకే సభ్యులు శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం గారు చెప్పారు. గురుకుల పాఠశాలల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు సంబంధించి 10 వ పిఆర్‌సి ఇంతవరకు అమలు కాలేదు. ఆ విషయమై కూడా ముఖ్యమంత్రి గారికి రిప్రజెంట్ చేశాము. దాన్ని కూడా పరిష్కరించవలసిన అవసరముందని మనవి చేస్తున్నాను. ఇసుకని ఫ్రీ చేశారు. పేద ప్రజలకు మాత్రమే కాదు, ఉద్యోగస్తుల్లో చాలా మందికి కూడా ఇల్లు కట్టాలంటే కష్టంగా ఉండేది. ఇసుకను ఫ్రీగా ఇవ్వడం ద్వారా ముఖ్యమంత్రి గారు ఒక మంచి నిర్ణయం తీసుకున్నారు.

ఇతర రాష్ట్రాల్లో పెట్రోలు విషయం తీసుకుంటే మన దగ్గర 4 శాతం వ్యాట్ ఉంటే, బెంగుళూరులో 0 పర్సంట్, మద్రాసులో 2 పర్సంట్ ఉంది. దానివల్ల పెట్రోలు ధరల్లో వ్యత్యాసం ఎక్కువగా ఉంటోంది. మన రాష్ట్రంలో కూడా పెట్రోలు వాహనాలు ఎక్కువగా వాడతారు కాబట్టి 33 పర్సంట్ వ్యాట్ ఎలాగూ తీసుకుంటున్నాము కాబట్టి, పెంచిన 4 శాతం వ్యాట్‌ని కొంచెం అవకాశం ఉంటే తగ్గించి, సామాన్యులకు పెట్రోలు భారం తగ్గేటట్లుగా చేయాలని మిమ్మల్ని మనస్ఫూర్తిగా కోరుతున్నాను.

అలాగే, విద్యుత్ విధానంలో సోలార్ పవర్ విధానాన్ని ఎంకరేజ్ చేస్తున్నామని చెప్పారు. ఆ సోలార్ పవర్ విధానానికి సంబంధించి ఎక్కడ ఇబ్బంది వస్తుందంటే ఆ ప్యానెల్ ఏర్పాటు చేసుకోవడానికి ఖర్చు ఎక్కువ అవుతుంది. ఉదాహరణకు ఒక ఇంటికి నేను ప్యానెల్ పెట్టుకోవడానికి అడిగితే, లక్ష రూపాయలు ఖర్చు అవుతుందన్నారు. 30 శాతం సబ్సిడీ ఉంటుందని, రూ.70 వేలు లబ్దిదారులు పెట్టుకోవాలన్నారు. ఆ రకంగా రూ.70,000 ముందు పెట్టాలి కాబట్టి ఎవరూ ముందుకు రాక సోలార్ ఎనర్జీ డెవలప్‌మెంట్ తక్కువ అవుతోంది. లోన్ ఫెసిలిటీ ఇచ్చినట్లయితే వాళ్లే కట్టుకుంటారు. కాబట్టి, లోన్ ఫెసిలిటీ ఇచ్చి మనం ఎంకరేజ్ చేసినట్లయితే ఎల్ఇడి బల్బుల ద్వారా మనం విద్యుత్‌ని ఎలాగైతే ఆదా చేసుకుంటున్నామో, సోలార్ పవర్ ద్వారా కూడా మనం అద్భుతాలు చేయవచ్చునని మీ ద్వారా మనవి చేసుకుంటున్నాను.

అంతేగాకుండా, నాలుగు లైన్ల రోడ్లను, ఆరు లైన్ల రోడ్లుగా మార్చే కార్యక్రమానికి మన ముఖ్యమంత్రి గారు ఏదైతే కేంద్రం వద్ద ప్రతిపాదన పెట్టారో అది ఆ రకంగా అవ్వాలని, ప్రభుత్వం పేదల కోసం, విద్యార్థుల కోసం, నిరుద్యోగుల కోసం, అందరి కోసం ఏవైతే కార్యక్రమాలు చేస్తుందో వాటన్నింటికీ మేము తోడుగా, మద్ధతుగా ఉంటామని చెబుతూ, మరొక్కసారి గవర్నరు గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలియజేసుకుంటూ ఈ అవకాశం ఇచ్చిన మీకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసుకుంటూ, ఈ రకంగా కష్టపడుతున్న ముఖ్యమంత్రి గారికి కూడా ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వి.వి.వి.చౌదరి(శాసనసభా నియోజక వర్గం): అధ్యక్షా, ఉదయం 10 గంటల నుండి సుమారు 9 గంటల నిరీక్షణ తరువాత, నాకు గవర్నరు గారి ప్రసంగంపైన ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై మాట్లాడేందుకు అవకాశం కల్పించిన మీ ఔదార్యానికి చాలా కృతజ్ఞుడిని. సభలో నేడు చాలా మంది ఆర్థిక మేధావులు మాట్లాడారు. రాజకీయంగా, సామాజికంగా నిష్ణాతులైన వివిధ రాజకీయ పక్షాలకు చెందిన నాయకులు మాట్లాడారు. వారంతా మాట్లాడిన తరువాత కౌన్సిల్లో మొదటిసారి సభ్యునిగా వచ్చిన నాకు గవర్నరు గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే అవకాశం కల్పించడం జరిగినప్పటికీ, కొంత ఇబ్బందికరమైన వాతావరణం ఉంది. ఈ స్థితిలో నేను ఏం మాట్లాడగలను అని కొంత భయాందోళన ఉంది. అయినాసరే, నా అభిప్రాయాన్ని కొంత సూటిగా చెప్పాలనుకుంటున్నాను. కొంతవరకు ప్రయత్నిస్తానని మీకు మనవి చేసుకుంటున్నాను.

అధ్యక్షా, ఉదయం నుండి కూడా జరిగినటువంటి డెలిబరేషన్స్ విన్న తరువాత, రెండు, మూడు రకాల వైరుధ్యాలు నేను ఈ సభలో గమనించడం జరిగింది. ఒకటేమంటే – ఇటు రాష్ట్ర ప్రభుత్వం కానివ్వండి, లేదా కేంద్ర ప్రభుత్వం కానివ్వండి. ఎవరి ద్వారా ఈ అభివృద్ధికి నిధులు వస్తున్నాయి, ఎవరి ద్వారా ఎగ్జిక్యూట్ అవుతున్నాయి అనే ఒక కోణంలో చర్చ జరిగింది. అదేవిధంగా రాజ్యాంగపరంగా, న్యాయస్థానాల పరంగా చర్చలు జరిగాయి. ఇంకోవైపున కొంతమంది ఆర్థిక మేధావులు. నేను పేర్లు ప్రస్తావించదలుచుకోలేదు. ఆర్థిక మేధావులంటే అందరికీ తెలుసు. ఆర్థిక మేధావులు కొన్ని కొన్ని టెక్నికల్ పాయింట్స్ చెప్పడం జరిగింది.

సా. 5.50

కానీ, నేనొక ఆర్థిక మేధావిని కాదు. లేదా రాజ్యాంగ, న్యాయ స్థానాలలో ఉండే తీర్పులను అవపోసన పట్టినవాడిని కాదు. ఒక సామాన్య మానవుడిగా ప్రజా జీవితంలో ప్రజల కోసం రాజకీయాలలో ప్రవేశించి ఈ రోజున కౌన్సిల్ సభ్యుడి స్థాయికి ఎదిగిన వ్యక్తిగా ప్రజలతో నిత్యం మసిలే వ్యక్తిగా నేను చెబుతున్నాను. ప్రజలు కోరుకునేది ఒక్కటే. అదే మానవతా దృక్పథం. ఒక మానవీయ కోణం. ప్రజలకు సేవ చేయాలనే తపనతో ఏ నాయకుడు ఉంటాడో, వారి పట్ల ప్రజలకు ఆరాధనా భావం ఉంటుంది. ఇందులో ఎటువంటి రిస్ట్రిక్షన్లు ఉండవు. సాంకేతికపరమైన విషయాలలో గానీ, ఎగ్జిక్యూషన్‌లో గానీ మానవీయ కోణం, హ్యూమన్ ఫేస్, హ్యూమన్ టచ్ ఉండాలి. ఆ హ్యూమన్ టచ్ ఉన్న నాయకుడు మన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు. ఈ రాష్ట్రాన్ని నవ్యాంధ్ర నిర్మాణ దిశగా, స్వర్ణాంధ్ర సాధన లక్ష్యంగా, నిరంతరం శ్రమిస్తూ, నిత్య కృషీవలుడుగా, శ్రామికుడుగా శ్రమిస్తున్నారు.

(సభ్యుల హర్షధ్వానాలు)

వారి ఆకాంక్షలకు ఆశయాలకు దర్పణం పట్టే విధంగా గవర్నర్ ప్రసంగం ఉందని ఈ సందర్భంగా మనవి చేసుకుంటున్నాను. ఏ ప్రభుత్వానికైనా కొన్ని ప్రాధాన్యతా కార్యక్రమాలు ఉంటాయి. ఏ ప్రభుత్వమైనా అభివృద్ధితోబాటు సంక్షేమం, సంక్షేమంతోబాటు ఉపాధి కల్పన, పారిశ్రామికాభివృద్ధి, రైతు, మహిళా సాధికారిత, సామాజిక వర్గాల అభ్యున్నతి, సంక్షేమాన్ని కోరుకుంటూ ముందుకు వెళుతుంది. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు పేదరికం లేని సమాజాన్ని నిర్మించాలి, పేదరికంపై గెలుపును సాధించాలనే ఏకైక లక్ష్యంతో ఉన్నారు. వారు ఈనాడు సంక్షేమ కార్యక్రమాలకు అత్యంత ప్రాధాన్యాన్ని ఇచ్చారు. ఈ తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం "సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు" అనే నినాదంతో ఒక మానవీయ కోణంతో స్వర్గీయ శ్రీ ఎన్.టి. రామారావు గారు స్థాపించిన పార్టీకి ఆయన ఆశయాలకు, సిద్ధాంతాలకు కొనసాగింపుగా నడుస్తున్నదని మనవిచేస్తున్నాను. అభివృద్ధిలో ఆంధ్రరాష్ట్రాన్ని అగ్రగామిగా నిలపాలనే తపన, అభివృద్ధి ఫలాలను పేదలకు అందచేయాలనే మానవతా దృక్పథంతో కొన్ని వినూత్నమైన కార్యక్రమాలను శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు గారు చేస్తున్నారనేది నిర్వివాదాంశం. అందులో అనేక సాంకేతికపరమైన, రాజ్యాంగపరమైన ఇబ్బందులు ఉండవచ్చు. కానీ, కొన్ని కొన్ని మనోభావాలను గౌరవించవలసిన అవసరం ఉంది కాబట్టి, కొన్ని కొన్ని నిర్ణయాలను ఆయన తీసుకుని వాటి పరంగా హామీలను ఇవ్వడం జరిగిందని ఈ సందర్భంగా తెలియచేసుకుంటున్నాను. ముఖ్యంగా సంక్షేమ కార్యక్రమాలలో భాగంగా 43 లక్షలమంది వృద్ధులకు రూ.200 నుండి రూ.1000లకు పింఛన్ పెంచారంటే

అది కేవలం ఎన్నికల హామీల అమలులో భాగంగా మాత్రం కాదని నేను మనవిచేస్తున్నాను. ఆయనలో ఉండే మానవతా దృక్పథం, మానవీయ కోణం అది. వారు పాదయాత్ర చేస్తున్న సందర్భంలో ఇటువంటి వాటిని నెరవేర్చడం తమ నైతిక బాధ్యతగా భావించి ఈ రోజున దానిని అమలు చేశారు. ఆర్థికపరమైన ఇబ్బందులు ఉన్నప్పటికీ దానిని అమలు చేయాలనే కృతనిశ్చయంతో ఉన్నారంటే వారి యొక్క హ్యూమన్ ఫేస్ గురించి మనం ఆలోచించాలి తప్ప ఎన్నికల హామీ అనుకోకూడదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

డ్వాక్రా మహిళలైన 84 లక్షలమంది సభ్యులకు రూ.10,000ల చొప్పున ఋణ ఉపశమనంగా కానివ్వండి, మూల నిధిగా కానివ్వండి ఈ రోజున ఇస్తున్నారంటే, మహిళా సాధికారత కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నారనే విషయం మనందరకూ తెలుసు. మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించడం కోసం గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ కార్యక్రమాన్ని చేస్తున్నారు గానీ కేవలం ఇదొక సబ్సిడీగానో లేదా, వారిని ఆకట్టుకోవడానికో కాదు. వారికిచ్చే మూలధనంతో వారికి మూడు రెట్లు పెట్టుబడిగా దానిని మలచుకుని బ్యాంకులలో లోన్లు తెచ్చుకుని ఆ సొమ్ముతో వారు ఆర్థిక స్తోమత పెంచుకోవాలనే లక్ష్యంతో ఇస్తున్నారు తప్ప ఇదొక ఎన్నికల వాగ్దానంగానో లేదా ఓట్లు రాబట్టుకోవడానికో చేసే కార్యక్రమం కాదని నేను మనవిచేస్తున్నాను.

మరొక ప్రధానమైన హామీ, రైతు సంక్షేమం. రైతుల ఋణభారం తగ్గించడం కోసం కేంద్రప్రభుత్వ సహాయం లేకపోయినా రాష్ట్రప్రభుత్వం చేస్తున్నది. ఈ విషయాన్ని నేను చాలా నొక్కిపెట్టి చెబుతున్నాను, కేంద్రప్రభుత్వ సహాయం ఇసుమంత కూడా లేకపోయినా, మరొక వైపు రిజర్వ్ బ్యాంకు మరియు ఇతర ఆర్థిక సంస్థలు అభ్యంతరాలు తెలియచేసినా తను ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలని ప్రతి కుటుంబానికి రూ.1,50,000 ఋణమాఫీ కొరకు, ఋణ ఉపశమనం కోసం ఆయన ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. అందులో భాగంగానే రూ.24,500 కోట్లు కేటాయించడం అందుకు అనుగుణంగా మొదటి విడతగా రూ.7,450 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేయడమైనది. కేంద్రప్రభుత్వం, రిజర్వ్ బ్యాంకు సహాయం లేకుండా రైతులను ఈ విధంగా ఆదుకున్న ప్రభుత్వం చంద్రబాబునాయుడు గారి ప్రభుత్వమేనని నేను ఘంటాపథంగా చెబుతున్నాను. నిధులు ఎవరివైనా కావచ్చు. కేంద్ర ప్రభుత్వానివి కావచ్చు, రాష్ట్ర ప్రభుత్వానివి కావచ్చు. ఎగ్జిక్యూషన్‌లో మాత్రం ఎవరికైతే మానవతా దృక్పథం ఉంటుందో, ఎవరికైతే ఔదార్యం ఉంటుందో వారు మాత్రమే ప్రజలకు సేవ చేయగలరు అనేదానిని నిర్ద్వంద్వంగా నిరూపిస్తున్నటువంటి ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వానికి గవర్నరుగారి ప్రసంగం ఒక స్ఫూర్తి అని చెప్పి నేను మనవిచేస్తున్నాను.

అంతేకాకుండా, ఈ రోజున ఈ రాష్ట్రాన్ని కరవు రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ఫార్మ్ పాండ్స్, బిందు సేద్యం, భూగర్భ జలాలను, ఉపరితల జలాలను పెంచేందుకు నిర్వహించే కార్యక్రమాలు తద్వారా రాష్ట్రాన్ని సుభిక్ష, సస్యశ్యామలం చేయడం కోసం, వాటి ద్వారా రైతులకు ఆలంబన, భరోసా కల్పించేందుకు ప్రయత్నం చేస్తున్నారు. దీని ద్వారా వారి యొక్క దార్శనికత కనిపిస్తున్నది. ముఖ్యమంత్రి గారి దార్శనికతకు గవర్నర్ గారి ప్రసంగం దర్పణం పడుతున్నది.

ఈ సందర్భంగా ఒక అభ్యుదయ కవి భావాన్ని తెలియచేస్తాను. ఆకాశంలో ఉండే చందమామని, నేల తల్లిని నమ్ముకున్న రైతన్నని పోలుస్తూ, "నింగినున్న వెన్నపూస చందమామైతే, నేలతల్లి వెన్నుపూస ఈ రైతు మామ" అంటూ బహుశః సుద్దాల అశోక్ తేజ గారు వ్రాశారని అనుకుంటున్నాను.

(సభ్యుల హర్షధ్వానాలు)

నేలతల్లిని నమ్ముకున్న వెన్నుపూస వంటి రైతన్నలు మన రాష్ట్ర జనాభాలో ఈ రోజున 63 శాతం పైగా ఉన్నారు. వీరికోసం ఏ విధంగా వ్యవసాయాన్ని లాభసాటిగా తీర్చిదిద్దాలనే ఆలోచనతో వ్యవసాయ అనుబంధ రంగాల మద్దతుతో వ్యవసాయాన్ని తీర్చిదిద్దాలనే దృఢ సంకల్పంతో నిరంతరం దాని గురించే ఆలోచిస్తున్నారు. ముఖ్యమంత్రి గారు ఈ రోజున ఆక్వా హబ్ ఏర్పాటు చేయలనుకున్నా, లైవ్ స్టాక్‌ని అభివృద్ధి చేయాలనుకున్నా, ఇతర డెయిరీ పరిశ్రమను అభివృద్ధి చేయాలనుకున్నా వ్యవసాయానికి అనుబంధంగా వాటి మద్దతుతో వ్యవసాయ రంగాన్ని ఇతోధికంగా ముందుకు తీసుకువెళ్లాలనే సంకల్పంతో అనేక కార్యక్రమాలను చేయడం జరుగుతోంది. నేను గణాంకాల జోలికి వెళ్లదల్చుకోలేదు. ఎందుకంటే ఆల్రెడీ గవర్నరు గారి ప్రసంగంలో గణాంకాలన్నీ ఉన్నాయి. కానీ, కాన్సెప్ట్ మాత్రం నేను చెప్పదల్చుకున్నాను.

సా. 6.00

ఆ కాన్సెప్ట్ ప్రకారం చూసుకుంటే, గత 10 సంవత్సరాలుగా వ్యవసాయం అయితే లాభసాటిగా లేదు. రైతులకు గిట్టుబాటు ధర లభించడం కోసం స్వామినాథన్ కమీషన్ సిఫార్సులను అమలుచేయాలని ప్రతిపక్షంలో ఉండగా, ఇప్పటి ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారు హైదరాబాదులో నిరాహారదీక్ష చేసిన సంగతిని కూడా మనమంతా ఒకసారి గుర్తుచేసుకోవాలని ఈ సందర్భంగా నేను మనవిచేస్తున్నాను. ఈరోజు ఆయన ముఖ్యమంత్రి అయిన తర్వాత మళ్లీ ఆ స్వామినాథన్ కమీషన్ రిపోర్టు గురించి హైకోర్టులో రిట్ వేస్తే ఏ రాష్ట్రప్రభుత్వం implead అవలేదు. కేంద్రప్రభుత్వం కూడా implead కాలేదు. కానీ, మన రాష్ట్రప్రభుత్వం ప్రకటన చేసిన సంగతిని ఈ సందర్భంగా నేను గుర్తుచేస్తున్నాను. స్వామినాథన్ కమీషన్ రిపోర్టును తు.చ. తప్పకుండా అమలుచేసే ప్రయత్నంలో మాప్రభుత్వం ఉంటోంది. ఆ దిశగా మేము ప్రయత్నం చేస్తామని చెప్పిన ఘనత ఒక్క తెలుగుదేశం పార్టీది, తెలుగుదేశం ప్రభుత్వానిదని నేను ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

శ్రీ పి.జె.చంద్రశేఖర రావు (మైకు లేకుండా): ఏవేవి చేశారో చెప్పండి సార్.

శ్రీ వట్టికూటి వీర వెంకన్న చౌదరి: చేసే ప్రయత్నం అని చెప్పాను కానీ, ఏదో చేశామని నేను చెప్పలేదు. ఇది కేవలం ఆరంభం మాత్రమే. మాకు చేయాలనే మనసు ఉంది. మాకు చేయాలనే సంకల్పం ఉంది. ఆ సంకల్పానికి మీరంతా కూడా సహకరించాలి.

డా. ఎం. గేయానంద్ (మైకు లేకుండా): ఇప్పటికే 3 బడ్జెట్‌లు అయిపోయాయి.

శ్రీ వట్టికూటి వీర వెంకన్న చౌదరి: అయ్యా, 3 బడ్జెట్‌లు అయిపోయాయి. కానీ, 2014 వ సంవత్సరం నాటికి రాష్ట్రవిభజన జరిగిన నేపథ్యాన్ని కూడా మేథావులంతా కూడా ఒకసారి గుర్తించాలని నేను ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. హేతుబద్ధం కాని విభజన, అశాస్త్రీయమైన విభజన జరిగింది. ఈ రాష్ట్ర విభజన ప్రక్రియలో సమన్యాయం చేయాలని అప్పట్లో ఢిల్లీలో నిరాహారదీక్ష చేసింది ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు కాదా అని నేను ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నాను. అప్పట్లో మీరంతా కూడా సహకరించి మద్ధతు పలికి ఉంటే పరిస్థితి మరొక రకంగా ఉండి ఉండేదేమో? ఇప్పటికీ నేను పదేపదే చెబుతున్నాను. Level playing field, తెలంగాణలో ఏవైతే వనరులన్నాయో, అవే రకమైన వనరులను ఆంధ్రాకు కూడా కల్పించవలసిన బాధ్యత కేంద్రానికి ఉంది, మొత్తం దేశానికి ఉందని ఈ సందర్భంగా నేను మనవిచేస్తున్నాను.

మీకందరికీ తెలుసు, ఈరోజు ప్రత్యేక ప్రతిపత్తి, ప్యాకేజీ మొదలైనవన్నీ కూడా ఆనాడు పార్లమెంటులో అన్నారు. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం అప్పుడు executive directions ఇచ్చిందా? ఒక ఆర్డరు ఇచ్చివుంటే ప్రస్తుతం అధికారంలో ఉన్న కేంద్రప్రభుత్వానికి ఆ బాధ్యత ఉండి ఉండేది కదా? అలా చేయకుండా నేడు ప్రత్యేక ప్రతిపత్తి కోసం ఈ ప్రభుత్వం ప్రయత్నం చేయడం లేదని, కేంద్రం ఇవ్వడం లేదని అనేక రకాలుగా అంటున్నారు. కానీ, రాష్ట్రానికి ఏదో మంచి చేయాలనే తపన, చేయాలనే సంకల్పం, ఏదో ఒకటి చేయాలనే పరిస్థితి మాత్రం మిగిలిన వారికి లేదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఏది ఏమైనప్పటికీ, రాష్ట్రవిభజన జరిగిన తర్వాత ఎన్నో కష్టనష్టాలు, అనేక ఇబ్బందులను అధిగమిస్తూ, ఈరోజు నవ్యాంధ్రప్రదేశ్ దిశగా నిరంతరం ఒక శ్రామికుడి మాదిరిగా పనిచేస్తోన్న ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబునాయుడు గారికి మనమంతా అభినందనలు తెలియజేసుకుంటూ, స్ఫూర్తిదాయకమైన గవర్నరు గారి ప్రసంగానికి నా ధన్యవాదాలు తెలియజేసుకుంటూ శెలవు తీసుకుంటున్నాను.

డా. ఎం.గేయానంద్ (మైకు లేకుండా): సార్, అమెండ్‌మెంట్ కోసం నోటీసు ఇచ్చాను. చెప్పండి సార్, మీరు అడిగితే ఇచ్చాను.

శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి(మైకు లేకుండా): సార్, నేను కూడా ఒక అమెండ్‌మెంట్ నోటీసు ఇచ్చాను.

MR.CHAIRMAN: I have got two amendment notices. రిప్లై తరువాత చదువుదామని నేను అనుకున్నాను.

డా.ఎం.గేయానంద్ (మైకు లేకుండా): సార్, కడప స్టీలుప్లాంటు గురించి వైఖరి ఏమిటనేది చెప్పాలి.

MR. CHAIRMAN: There are two amendments on the Motion of Thanks on the Governor’s Address. The first amendment given by Dr. M. Gayanand.

“ However, this House expresses its disappointment at Kadapa Steel Plant issue, not finding any mention in the address of the Governor.”

The second amendment given by Sri Yandapalli Sreenivasulu Reddy.

“ However, this House expresses its deep concern over non-mentioning of II Phase of establishment and development of a heavy electrical project “BHEL” at Mannavaram in Chittoor District in the backward region of Rayalaseema.”

They were not mentioned in the Governor’s Address and the same were brought to the notice of the House.

## 5. గవర్నరు ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చకు ముఖ్యమంత్రి తరఫున కార్మిక శాఖ మంత్రి శ్రీ కె. అచ్చన్నాయుడు ప్రత్యుత్తరం

శ్రీ కింజరపు అచ్చన్నాయుడు: అధ్యక్షా, గవర్నరు గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలుపుతూ, ఈ సభలో సుమారు 9 మంది సభ్యులు ప్రసంగించారు. వారిలో గౌరవసభ్యులు శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి గారు, శ్రీ గౌనివారి శ్రీనివాసులు గారు, శ్రీ సి. రామచంద్రయ్య గారు, శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్ గారు, శ్రీ పి.జె.చంద్రశేఖర రావు గారు, శ్రీ సోము వీర్రాజు గారు,శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం గారు, శ్రీ గాదె శ్రీనివాసులునాయుడు గారు మరియు పెద్దలు శ్రీ వట్టికూటి వీర వెంకన్న చౌదరి గారు గవర్నరు గారి ప్రసంగానికి ధన్యవాదాలను తెలుపుతూ ఈ సభలో ప్రసంగించడం జరిగింది.

గవర్నరు గారి ప్రసంగం అంటే, రాష్ట్రప్రభుత్వం చేస్తున్నటువంటి కార్యక్రమాలను ఈసభ ద్వారా ప్రజానీకానికి స్పష్టంగా తెలియజేయాలని చెప్పి ప్రభుత్వం యొక్క డాక్యుమెంట్‌నే గవర్నరు గారు ప్రసంగించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విభజన జరిగి కొత్తగా ఏర్పాటైన తర్వాత ఇది మూడవ ప్రసంగం. గతంలో రెండుసార్లు ఉభయ సభలను ఉద్దేశించి గవర్నరు గారు ప్రసంగించడం జరిగింది. ఒకసారి మనమంతా కూడా ఆలోచించాలి. కొత్తగా రాష్ట్రం ఏర్పడిన తర్వాత మన ప్రయాణం ఎక్కడ నుంచి ప్రారంభించబడింది? రెండు సంవత్సరాలలో మనం ఎక్కడకు చేరుకున్నాము? భవిష్యత్తులో ఏస్థాయికి ముందుకు వెళ్లాలనేది సభ్యులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు, రాజకీయ పార్టీలన్నీ కూడా ఒకసారి దీనిని పరిగణనలోకి తీసుకోవాలని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను. మన ప్రయాణం జీరోతో ప్రారంభమైంది. ఎందుకంటే, రాష్ట్రం అసంబద్ధంగా విడిపోవడం, సరైన ప్రాధాన్యత తీసుకోకపోవడం, ఏర్పడినప్పటికే రాష్ట్రానికి లోటుబడ్జెట్ ఉందని చెప్పి అప్పటి గవర్నరుగా ఉన్న నేటి గవర్నరు గారే కేంద్రానికి చెప్పడం, రాష్ట్రానికి రాజధాని లేకపోవడం, రాజధాని ఎక్కడ నిర్మించాలో కూడా చెప్పలేనటువంటి పరిస్థితిలో మన ప్రయాణం ప్రారంభమైంది. నూతన రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి, అంటే గత 20 నెలల నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రిగారు, రాష్ట్రప్రభుత్వం రేయింబవళ్లు కష్టపడుతూ, ఏదో సమస్యలు ఉన్నాయని చెప్పి పారిపోకుండా, సమస్యలు వచ్చినపుడే వాటిని అధిగమించి మనం ప్రయాణం చేసినపుడే అభివృద్ధి అనేది జరుగుతుందనే ఉద్దేశ్యంతో నేడు పరిపాలనను కొనసాగించడం జరుగుతోంది. ఎన్ని కష్టాలు, ఇబ్బందులు ఉన్నప్పటికీ, ఏ రాష్ట్రానికి తీసిపోని విధంగా మన రాష్ట్రం ముందుకు వెళ్లడం

జరుగుతోంది. సమస్యలు లేవని చెప్పడం లేదు. సమస్యలన్నీ పరిష్కారం అయ్యాయని చెప్పడం లేదు. రాష్ట్రాన్ని దేశంలో అగ్రగామిగా తీసుకెళ్లామని చెప్పడం లేదు. అయితే, ఏ రాష్ట్రానికి తీసిపోని విధంగా ప్రజలు ఏ నమ్మకంతో, ఏ విశ్వాసంతో ఈ ప్రభుత్వానికి అధికారం ఇచ్చారో, ఎక్కడా కూడా ఆ విశ్వాసాన్ని వమ్ము చేయకుండా 20 నెలల నుంచి పనిచేస్తున్నామని ఈ సందర్భంగా తమరిద్వారా అందరికీ తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, రాష్ట్రంలో రెండంకెల వృద్ధిరేటు గురించి ఇంతకుముందే చాలామంది సభ్యులు మాట్లాడారు. మన జి.ఎస్.డి.పి. ఈరోజు 10.5 శాతానికి చేరుకుందంటే, చాలామంది ఎగతాళి చేస్తున్నారు. ప్రభుత్వం తప్పుడు లెక్కలు చెబుతోందని చాలామంది మాట్లాడుతున్నారు. ఇవేదో చంద్రబాబునాయుడు గారు, వారి ప్రభుత్వం రాసుకున్నటువంటి లెక్కలు కాదు. ఒక సిస్టమ్ ప్రకారం కేంద్రప్రభుత్వం గానీ, మిగతా రాష్ట్రాలు గానీ, చాలా సంస్థలు గానీ, జి.ఎస్.డి.పి. నిర్ధారణ గురించి కొన్ని గైడ్‌లైన్లు ఫ్రేమ్ చేసినటువంటి సందర్భంలో మనం చేస్తున్నటువంటి కార్యక్రమాల్లో భాగంగానే మనకు ఈరోజు రెండంకెల వృద్ధిరేటును మనం సాధించామంటే, దానికి ఏకైక కారణం రాష్ట్ర ముఖ్యమంత్రి గారి యొక్క కృషి మరియు ప్రభుత్వం చేస్తున్నటువంటి పనితీరు వల్లనే మనం సాధించగలిగాము.

మరొక విషయాన్ని మనం గుర్తుతెచ్చుకోవాలి. ఈరోజు జి.ఎస్.డి.పి. కొన్ని రాష్ట్రాల్లో బాగా పెరిగింది. రాష్ట్రాల్లో అది పెరగడానికి కారణం ఏమిటంటే, చాలా రాష్ట్రాల్లో పట్టణ ప్రాంతాలు ఎక్కువగా ఉండడం వల్ల జి.ఎస్.డి.పి. ఎక్కువగా పెరగడానికి అవకాశాలుంటాయి.

సా. 6.10

అయితే మన రాష్ట్రంలో చాలా తక్కువగా పట్టణీకరణ/ నగరీకరణ ఉంది. తమిళనాడులో 50 శాతం దాటి పట్టణీకరణ/నగరీకరణ ఉంది. మన ముఖ్యమంత్రిగారు పట్టణీకరణ/నగరీకరణను పెంచడంతోపాటు మనకు సాంప్రదాయంగా వస్తూ మన రాష్ట్రానికి జీవనాడి అయినటువంటి వ్యవసాయ రంగాన్ని పక్కన పెట్టకుండా ముందుకు తీసుకువెళ్తూ రెండూ సమాంతరంగా ముందుకెళ్తేనే జి.యస్.డి.పి పెరుగుతుందని పట్టణీకరణ/నగరీకరణను ముందుకు తీసుకెళ్ళడంవల్ల ఈ రోజు రాష్ట్రంలో జి.ఎస్.డి.పి. 10.5 శాతానికి తీసుకెళ్ళగలిగాము. కానీ, వీటితో మనం సంతృప్తి చెందడంలేదు. వచ్చే సంవత్సరానికి 15 శాతానికి తీసుకెళ్ళాలని ప్రణాళిక వేసుకున్నాం. తద్వారా ముందుకువెళ్తున్నామని ఈ సందర్భంగా సభ్యులందరికీ కూడా తెలియజేస్తున్నాను.

మనకు ప్రధానమైనటువంటిది వ్యవసాయ రంగం. గత పది సంవత్సరాలుగా అప్పటి ప్రభుత్వాలు దీనిమీద ఎక్కువగా దృష్టిపెట్టకపోవడంవల్ల వ్యవసాయ రంగం చాలా వెనుకబడి ఉంది. అయితే చంద్రబాబునాయుడుగారు వచ్చిన తరువాత రైతే సమాజానికి వెన్నెముక అని, మన రాష్ట్రంలో 65 శాతం మంది వ్యవసాయంపైన ఆధారపడుతున్నారు కనుక వారు ప్రణాళికాబద్ధంగా పనిచేస్తూ వ్యవసాయానికి సంబంధించిన నాలుగు అంశాలపై ప్రత్యేకమైన దృష్టిసారించారు. మొదటిది రైతులు అప్పులబాధలో ఉన్నారు. వారి అప్పులబాధను కొంత తగ్గించాలి. రెండవది ఈ రాష్ట్రాన్ని కరువు రహిత రాష్ట్రంగా ముందుకు తీసుకెళ్ళాలి.

మూడవది పంటదిగుబడి పెంచాలి. నాలుగవది  పండించిన పంటకు మార్కెటింగ్ సౌకర్యాలద్వారా గిట్టుబాటు ధర కల్పించాలి. రాష్ట్రంలో చాలా కష్టాలున్నాయి. ఇప్పుడే మన చౌదరిగారు చెప్పినట్లుగా ఒక్క రాష్ట్రప్రభుత్వం మాత్రమే ఇలాంటివి చెయ్యాలంటే చాలా కష్టం. కేంద్రప్రభుత్వం, బ్యాంకులు సహకరించలేదు.  రైతులు కష్టాల్లో ఉన్నారు.  రైతు లాభపడతాడనే ఆలోచనతో ఋణమాఫీ కార్యక్రమం చెయ్యలేదు. రైతుకి కొంత ఉపశమనం కల్పించాలి. రైతును అప్పుల బాధనుంచి ముందుకు తీసుకెళ్ళాలని చెప్పి రూ.24,500కోట్లు ఋణమాఫీ చెయ్యాలనుకున్నారు.

అందుకే రాష్ట్రప్రభుత్వం ప్రమాణస్వీకారం చేసిన రోజు చేసిన మొట్టమొదటి సంతకం ఋణమాఫీపైనే. అయితే, అందరికీ ఒకేసారి ఎందుకు మాఫీ చేయలేదని చాలామంది విమర్శిస్తున్నారు. ఒకేసారి చెయ్యాలనే తపన చంద్రబాబునాయుడుగారికీ, ప్రభుత్వానికీ ఉంది. కానీ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా ఉంది, ఒకేసారి చెయ్యాలంటే కష్టంగా ఉంది కాబట్టి రూ.50,000లోపు ఉన్నటువంటి చిన్న రైతులందరికీ ఒకేసారి మనం ఋణం మాఫీచేశాం. అదేవిధంగా మిగిలినవారందరికీ ఐదు విడతలుగా 20శాతం ఋణం మాఫీ చేశాం. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం రూ.7,433 కోట్లను రైతుల అకౌంట్లలో వేయడం జరిగింది. వీలైనంత తొందరగా మిగతా విడత రూ.3,500 కోట్లు కూడా విడుదల చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని మీద్వారా సభ్యులందరికీ తెలియజేస్తున్నాను. చంద్రబాబునాయుడుగారు రైతులకు ఇంకా ఎక్కువ అవకాశాలు కల్పించి అధిక సహాయం అందించాలనే ఉద్దేశంతో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే ప్రత్యేకంగా రైతులగురించి వ్యవసాయ బడ్జెట్‌ను కూడా మనం తీసుకొచ్చాం. దానిని కూడా రేపు సభలో ప్రవేశపెట్టబోతున్నామని సభ్యులందరికీ తెలియజేస్తున్నాను.

రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర రాకపోవడంవల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత సంవత్సరం ఎంత విచిత్రమైన పరిస్థితి ఎదురైందంటే ఉల్లిపాయలు కేజీ రూ.60 అయ్యింది. వెంటనే ప్రభుత్వం రూ.200 కోట్లు ఖర్చుచేసి ఉల్లిపాయలు కొని, తక్కువధరకు వినియోగదారులకు అందజేయడం జరిగింది. కర్నూలువంటి కొన్ని జిల్లాలలో రైతులు ఉల్లిపంటను ఎక్కువగా పండించినందున ఈ సంవత్సరం కిలో ఉల్లిపాయలు ఏడు, ఎనిమిది, పది రూపాయల చొప్పున లభించడం వల్ల రైతుకు గిట్టుబాటు ధర లభించలేదు. కిలో రూ.20కి తక్కువ లేకుండా ప్రభుత్వమే కొని వాటిని పోలీసు స్టేషన్‌లో పెట్టి ధరలు మళ్ళీ అదుపు చేయడానికి కూడా ప్రయత్నం చేస్తున్నాము. ధర పెరిగినా, పడిపోయినా ప్రభుత్వమే జోక్యం చేసుకోవలసి వస్తోంది.

కొన్ని జిల్లాలలో మొక్కజొన్నపంట బాగా పండించారు. దానికి కూడా గిట్టుబాటుధర లేదు. కాబట్టి రైతాంగానికి నష్టం లేకుండా ప్రభుత్వం కొంత డబ్బు కేటాయించింది. ఈ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఇలాంటి కార్యక్రమాలను సభ్యులుకానీ, ప్రజలు కానీ గమనించాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం. ఇంకా రైతుకి మేలుచేయాలని, ఎక్కువ రాబడి రావాలనే ఉద్దేశంతో శాస్త్రీయంగా, సాంకేతికంగా అనేక కార్యక్రమాలు చేస్తున్నాం. ఈ రాష్ట్రం రైతులమీద ఎక్కువగా ఆధారపడి ఉంది. రైతాంగానికి ఇబ్బందిలేకుండా కార్యక్రమాలను చేయాలని ప్రయత్నం చేస్తున్నాము. ఆ విషయాలన్నీ సభ ద్వారా మీకు తెలియజేస్తున్నాం.

అదేవిధంగా కరువు రహిత రాష్ట్రంగా చేయాలనేది ప్రభుత్వ ఉద్దేశం. రైతు సకాలంలో పంట బాగా పండించుకోవాలంటే నీరు అవసరమవుతుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సుదీర్ఘమైన నదీతీర ప్రాంతాలున్నాయి. కృష్ణా, గోదావరి, నాగావళి, వంశాధారా నదులు ఉన్నాయి. ఇంకా చిన్నచిన్న నదులు కూడా చాలా ఎక్కువగానే ఉన్నాయి. అయితే దానిని వినియోగించుకోవడంలో గత ప్రభుత్వాలు వైఫల్యాలు చెందాయి. ఒకసారి నిరంతరమూ కరువు ఉంటే, మరొకసారి వరదలు వస్తాయి. గత సంవత్సరం మైనస్ 27 శాతం తక్కువ వర్షపాతం నమోదుకాగా, అనుకోకుండా అకాలవర్షాలు రావడంవల్ల నాలుగు రాయలసీమ జిల్లాలలో ఒకేసారి భూగర్భ జలాలు పెరిగి అక్కడ కరువులేకుండా పోయింది.

ప్రకృతి మనచేతుల్లో ఉండడంలేదు. ఏ నిమిషానికి ఏమి జరుగుతుందో తెలయని పరిస్థితి. ఒకసారి అతివృష్టి ఉంటే మరొకసారి అనావృష్టి ఉంటుంది. ఇటువంటి పరిస్థితులు మన రాష్ట్రంలో ఉన్నాయి. అయితే దీనిని శాస్త్రీయబద్ధంగా, ఒక పద్ధతి ప్రకారం ఎన్ని ఇబ్బందులొచ్చినా,వర్షాలు ఎంత తక్కువ వచ్చినాసరే ఏ ఒక్క రైతు పంట పాడైపోకుండా, పెట్టిన పెట్టుబడి పోకుండా ఉండాలనే ఉద్దేశంతో కరువు రహిత రాష్ట్రమే లక్ష్యంగా చంద్రబాబునాయుడుగారు చాలా కార్యక్రమాలు చేస్తున్నారు. అందులో భాగంగా నీటి కుంటల ఏర్పాటుకు, స్ప్రింక్లర్స్ కొరకు సహాయమందిస్తున్నారు. కొన్ని జిల్లాలలో ఒక్క తడి లేకుండా వేరుశనగ పంట ఎండిపోయింది. ఉదాహరణకి అనంతపూర్ జిల్లాలో అన్ని తడులూ బాగుంటాయి. చిట్టచివరి తడి లేకపోతే మొత్తం వేరశనగ పంటంతా ఎండిపోతుంది. అటువంటి పరిస్థితిలో పంట సంజీవని క్రింద ప్రతీ ఎకరంలో కూడా ఒక గుంట తవ్వుకుని అందులో కొంతవరకూ నీరు పెట్టుకుని రెయిన్ గన్స్ ద్వారా ఆ ఒక్క తడికి నీరు ఇవ్వగలిగితే పంటను కాపాడుకోవడానికి అవకాశాలుంటాయనే ఉద్దేశంతో ఆ కార్యక్రమాల్లో కూడా ముందుకెళ్తున్నామని సభ్యులందరికీ తెలియజేస్తున్నాను. దీనితోపాటుగా నీరు–చెట్టు కార్యక్రమం 13 జిల్లాలలో కూడా డబ్బు పరిమితి లేకుండా ప్రతి ఒక్కరికీ నిధులు అందచేశాము. నీటి సంఘాలకు, రైతులకు వారి గ్రామాల్లో ఉన్న చెరువులు, కాలువల పూడికలు తీయించమని చెప్పాం. తద్వారా వర్షాలు పడినప్పుడు నీరు నిల్వ చేసుకోవడానికి అవకాశముంటుంది. ఆ విధంగా చేయడంవల్ల గత సంవత్సరం ఆ ఫలితాలను మనం అనుభవించాం. చిత్తూరు, నెల్లూరు జిల్లాలలో నీరు–చెట్టు కార్యక్రమం క్రింద వందలాది చెరువుల్లో పూడిక తీయడం వల్ల, వర్షాలు పడినప్పుడు చెరువులన్నీ పూర్తిస్థాయిలో నిండడంవల్ల భూగర్భ జలాలు బాగా పెరిగాయి.

సా.6.20

చెరువులు, కాలువలు పూడిక తీయమని చెప్పాము. అందువల్ల వర్షాలు పడితే పూర్తిగా నీరు నిల్వ ఉంచుకోవడానికి అవకాశం ఉంటుంది. చిత్తూరు జిల్లాలో, మంత్రి శ్రీ నారాయణగారి జిల్లా అయిన నెల్లూరు జిల్లాలో గానీ నీరు–చెట్టు కార్యక్రమం క్రింద వందలాది చెరువులలో పూడిక తీయడం జరిగింది. వర్షాలు పడి చెరువులన్నీ కూడా పూర్తి స్థాయిలో నిండి, భూగర్భ జలాలు పెరిగి, రైతాంగానికి పంటలు పండడానికి అవకాశం కలిగింది. ఎంత డబ్బు ఖర్చైన సరే, రాష్ట్రం మొత్తం మీద ప్రతి గ్రామంలో చెరువులు, కాలువలన్నీ కూడా పూడిక తీయాలని, ఈ నీరు–చెట్టు కార్యక్రమం ద్వారా దాదాపుగా రూ.1100 కోట్లు ఖర్చు పెట్టడం

జరుగుతుంది. దీనిని సభ్యులు, వారి ద్వారా ప్రజలందరూ కూడా ఉపయోగించుకోవాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావుః వాటర్ పాలసీ లేకుండా, మీకు ఎప్పుడనిపిస్తే అప్పుడు కుంటలు, దీవులు......

(అంతరాయం)

శ్రీ కె. అచ్చన్నాయుడుః మీరు రాసి ఉంచండి. నేను తర్వాత చెప్తాను..

(అంతరాయం)

శ్రీ పి.జె. చంద్రశేఖర రావుః నేనేమీ మంత్రిగారిని విమర్శించడం లేదు. దయచేసి నేను వారిని కోరుకునేదేమిటంటే, ప్రభుత్వం తరఫున వాటర్ పాలసీ ఏదైనా ఉంటే, చెప్పమని కోరుకుంటున్నాం? వద్దంటారా వాటర్ పాలసీ, వారు చెప్పొద్దా?

(అంతరాయం)

శ్రీ కె. అచ్చన్నాయుడుః ప్రభుత్వం గత సంవత్సరం ఒక మంచి నిర్ణయం తీసుకోవడం జరిగింది. గత పది సంవత్సరాలు రాష్ట్రంలో ఏవైతే డ్రిప్ ఇరిగేషన్స్ ఉన్నాయో, అవన్నీ కూడా మేంటెనెన్స్ లేకపోవడం వల్ల మూతపడ్డాయి. దాని గురించి రూ.130 కోట్లు ఖర్చు పెట్టి, 1,54,000 ఎకరాలకు డ్రిప్ ఇరిగేషన్స్ అన్నీ పునరుద్ధరించి రైతాంగానికి మేలు చేశాము. ఈ రోజు చాలా మంది దీని గురించి విమర్శలు చేస్తున్నారు. పోలవరం ప్రాజెక్టు ఉంటే, ఏదో ఒక కాలువ త్రవ్వి, మోటర్లు పెట్టి, నీరొస్తే నదుల అనుసంధానమవుతుందా అని ఈ రోజు ప్రశ్నలు వేస్తున్నారు. శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు తెలివి లేక చేయలేదు. పోలవరం ప్రాజెక్టు నిర్మించడానికి ఇంకా నాలుగైదు సంవత్సరాలు పడుతుంది. ప్రతి సంవత్సరం గోదావరి నదిలోని నీరంతా వృధాగా సముద్రంలోకి వెళ్లిపోతుంది. దీనిని ఉపయోగించుకోవాలనే ఉద్దేశ్యంతో, తక్కువ కాలంలో, తక్కువ పెట్టుబడితో ఈ నీటిని కృష్ణానది నీటిలోకి మళ్లించడానికి ఈ పట్టిసీమ ప్రాజెక్టును తీసుకోవడం జరిగింది. దీని గురించి చాలా మంది, చాలా రకాలుగా విమర్శించడం జరిగింది.

చంద్రబాబు నాయుడు గారు రాయలసీమకు నీరు తేవడం లేదని కొన్ని రాజకీయ పార్టీల నాయకులు అక్కడకు వెళ్లి సభలు, సమావేశాలు పెడుతున్నారు. అదే పార్టీ నాయకులు తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలకు వెళ్లి చంద్రబాబు నాయుడు గారు మన నీటిని దోచుకుంటున్నారు, పట్టిసీమ ద్వారా నీటిని తీసుకువెళ్లడం వలన మన జిల్లాలు పూర్తిగా ఎడారిగా తయారవుతున్నాయని అక్కడ రెచ్చ గొట్టడం జరుగుతోంది. ఈ రోజు తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలు తెలుగుదేశం పార్టీకి కంచుకోటలాంటి జిల్లాలు. ఆ జిల్లాలలో ఏ ఒక్కరికి నష్టం జరిగినా, తెలుగుదేశం పార్టీకే నష్టం జరుగుతుందనే చంద్రబాబు నాయుడు గారి మాటని ఆ రెండు జిల్లాలలోని ప్రజలు నమ్మారు. అక్కడ ఒక్క ఎకరానికి కూడా ఎలాంటి

ఇబ్బంది లేకుండా, నష్టం కలుగకుండా, పంట ఎండిపోకుండా అక్కడ ఎక్కువగా ఉన్నటువంటి నీటిని పట్టిసీమ ద్వారా కృష్ణానదిలోకి తీసుకురావడం జరిగింది.

ఈ రోజు ప్రతి ఒక్కరూ కూడా గుర్తు పెట్టుకోవాల్సిందేంటంటే, మొన్న ఏర్పడినటువంటి కరువు పరిస్థితులలో పట్టిసీమ ద్వారా కృష్ణానదికి నీటిని తీసుకురాకపోతే, కనీసం సుమారు 7 లక్షల ఎకరాలకు నీరు లేక పంటలు నష్టపోయే పరిస్థితి ఉండేది. ముందు చూపుతో చంద్రబాబు నాయుడు గారు పట్టిసీమ ద్వారా నీటిని తీసుకొచ్చి, ఆ 7 లక్షల ఎకరాలను కాపాడి, ఈ రోజు రైతాంగానికి మేలు చేశారనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని చెప్పి ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అయితే కొంతమంది చంద్రబాబు నాయుడు గారు పట్టిసీమ ప్రాజెక్టు వచ్చింది కాబట్టి, పోలవరం ప్రాజెక్టు మీద దృష్టి పెట్టడం లేదని చెప్పడం జరిగింది. ఈ రోజు ఉదయమే శాసనసభలో పోలవరం ప్రాజెక్టు 2018వ సంవత్సరానికి పూర్తి చేయాలనే ఉద్దేశంతో, ఒక పద్ధతి ప్రకారం ముందుకు వెళుతున్నామని చెప్పడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టును రీ-ఆర్గనైజేషన్ చట్టంలో పెట్టి, కేంద్ర ప్రభుత్వ పథకంగా అనౌన్స్ చేస్తే, మీరెందుకు ఇందులో జోక్యం చేసుకుంటారని కొంతమంది సభ్యులు శాసన సభలో అడగడం జరిగింది. దానికి ముఖ్యమంత్రిగారు నాకు దీని మీద ప్రత్యేకమైన ఇది ఏమీ లేదు. పోలవరం అథారిటీ దీనిని చేస్తామంటే, తప్పనిసరిగా మన ప్రభుత్వం తరఫున కేంద్ర ప్రభుత్వానికి లేఖ వ్రాసి మొత్తం ప్రాజెక్టు నిర్మాణానికి కృషి చేస్తానని చెప్పడం జరిగింది. కాబట్టి, ఆరు నూరైనా కేంద్ర ప్రభుత్వం సహకరించినా, సహకరించకపోయినా సరే, అష్టకష్టాలు పడైనా సరే 2018వ సంవత్సరానికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి కృష్ణానదికి నీళ్లు తెస్తామని చెప్పి, ఈ సభ ద్వారా సభ్యులకు, రాష్ట్ర ప్రజానీకానికి తెలియజేస్తున్నాను.

ఈ రోజు పోలవరం ప్రాజెక్టు గురించి మిత్రులు శ్రీ పి. జె. చంద్రశేఖర్ రావు గారు, ఇంకా కొంతమంది సభ్యులు మాట్లాడారు. రాష్ట్రంలో "జలయజ్ఞం" పేరుతో లక్షల కోట్ల రూపాయలు ప్రాజెక్టులకి ఖర్చు పెట్టడం జరిగింది. ఒక విధానం లేకపోవడం వల్ల, ఒక ప్రయారిటీ నిర్ణయించకపోవడం వల్ల ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి కానటువంటి పరిస్థితి ఈ రాష్ట్రంలో ఏర్పడింది. డబ్బంతా కూడా విపరీతంగా ఖర్చు పెట్టాము. అయితే, చంద్రబాబు నాయుడు గారు వచ్చిన తర్వాత ఆ తప్పు జరగకూడదని, ప్రయారిటీని నిర్ణయించం జరిగింది. ఏ ప్రాజెక్టులు ప్రయారిటీలోకి తీసుకోలేదో, ఏ ప్రాజెక్టుల మీద మనం దృష్టి పెడితే వేగంగా పూర్తవుతాయో వాటి మీద దృష్టి పెట్టడం జరిగింది. ఉదాహరణకు అప్పట్లో 2003వ సంవత్సరంలో చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, ఉత్తరాంధ్ర వెనుకబడిన జిల్లాలైన విజయనగరం జిల్లాలో తోటపల్లి ప్రాజెక్టుకు ఫౌండేషన్ వేయడం జరిగింది. మళ్లీ ఈ రోజు వారే ముఖ్యమంత్రి అయిన తర్వాత రూ.300కోట్లు ఖర్చు పెట్టి తోటపల్లి ప్రాజెక్టు పూర్తి చేసి ఉత్తరాంధ్ర వెనుకబడిన జిల్లాలోని 1,60,000 ఎకరాలకు నీరు ఇచ్చి, మాట నిలబెట్టుకున్నటువంటి నాయకుడు చంద్రబాబు నాయుడు గారని, తెలుగుదేశం ప్రభుత్వమని, ఇది వాస్తవమని చెప్పి ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అదేవిధంగా 2017వ సంవత్సరానికి వంశధార ఫేజ్-2 గానీ, పోలవరం ఎడమ ప్రధాన కాలువ గానీ, వెలుగొండ గానీ ఇవన్నీ కూడా 2017వ సంవత్సరం జూన్ నాటికి పూర్తి చేయాలని ఒక ప్రణాళిక సిద్ధం చేయడం జరిగింది. 2018వ సంవత్సరం జూన్ నాటికి పోలవరం ప్రాజెక్టును కూడా పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయించడం జరిగింది. దానిని

కూడా పూర్తి చేస్తామని ఈ సందర్భంగా సభకు తెలియజేస్తున్నాను. ఇంకా చాలా ప్రాజెక్టులున్నాయి. గతంలో ఇరిగేషన్‌కి ఎక్కువ నిధులు కేటాయించే వారు తప్పా, ఒక పద్ధతి ప్రకారం ఖర్చు పెట్టే వారు కాదు, ఈ సంవత్సరం ఒక పద్ధతి ప్రకారం ఖర్చు పెట్టి, అన్ని విధాల ముందుకు తీసుకువెళ్లతాము. తప్పనిసరిగా ముఖ్యమంత్రి గారికి రెండు విషయాల గురించి నేను చెప్పదలచాను. ఒకటి వ్యవసాయ రంగం, రెండు నీటి పారుదల. ఈ రెండింటిని సమాంతరంగా తీసుకెళ్లి ఈ రాష్ట్రంలో ప్రాజెక్టులన్నీ పూర్తి చేయడం, అలాగే ఈ ప్రాజెక్టులు కొంత ఆలస్యమైనా దానికి ప్రత్యామ్నాయంగా ఎక్కడా కూడా నీటి ఎద్దడి రాకుండా, కరువు రాకుండా, మొత్తం రాష్ట్రాన్ని కరువు రహిత రాష్ట్రంగా చేయడానికి ప్రయత్నం చేస్తున్నాం. ఇది పూర్తి స్థాయిలో సఫలీకృతం చేస్తామని ఈ సందర్భంగా తెలుపుతున్నాను.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావుః అధ్యక్షా, ఒంగోలులో వారానికి ఒక్క రోజు మాత్రమే త్రాగునీరు రావడం జరుగుతోంది. ఏడు కరవు జిల్లాలతోపాటు, ఎనిమిదో జిల్లాగా మా జిల్లాను కలపమని అడగటం జరిగింది. ముఖ్యమంత్రి గారు వస్తే మేము అడుగుదామనుకున్నాం.

శ్రీ కె. అచ్చన్నాయుడుః కేంద్రప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో మీ వెనుకబడిన జిల్లాను కూడా తప్పనిసరిగా దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి గారు వచ్చినప్పుడు ఈ విషయం గురించి పరిశీలిస్తాము.

డా.ఎం.గేయానంద్ః ఈ సంవత్సరం అనంతపురం జిల్లా కంటే అధికంగా 53 మండలాలను, కరవు మండలాలుగా ప్రకటించిన జిల్లా ప్రకాశం జిల్లా. 43 మండలాలలో ఫ్లోరిన్ సమస్య ఉంది.

శ్రీ కింజరపు అచ్చన్నాయుడుః దానిని కూడా ముఖ్యమంత్రిగారి దృష్టిలో పెడతాము. ఈవిధంగా ఇరిగేషన్ రంగాన్ని కూడా ప్రభుత్వం ప్రాధాన్యతా క్రమంలో తీసుకుంటుంది. ఈ రోజు రాష్ట్ర అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న రంగం విద్యుత్ రంగం. దీని గురించి మనందరికి కూడా తెలుసు. ఈరోజు చంద్రబాబు నాయుడు గారు ఈరాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యి ప్రమాణస్వీకారం చేసే నాటికి రాష్ట్రంలోని గ్రామాలలో 18 గంటలు కరెంటు ఉండేది కాదు.

సా.6.30

పరిశ్రమలు, చిన్న పరిశ్రమలన్నీ కూడా మూతపడ్డాయి. వాటి వలన కార్మికులందరూ రోడ్డు మీద పడి నానా అవస్థలు పడేవారు. అటువంటి పరిస్థితి నుంచి శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు గారు దాదాపు 2,290 మెగావాట్ల అదనపు విద్యుత్తు సామర్థ్యాన్ని పెంచేందుకు కృషి చేయడం వల్ల ఈరోజు మనము మిగులు విద్యుత్తులోకి వచ్చాము. దాదాపు రోజుకి 24 గంటల పాటు విద్యుత్తును ఇస్తున్నాము. రైతులకు పగటిపూట 7 గంటలపాటు ఉచిత విద్యుత్తును అందిస్తున్న సంగతిని ఈ రోజు మనమందరం కూడా గుర్తుపెట్టుకోవాలి. గతంలో నష్టాలు ఎక్కువగా ఉండేవి. ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్ నష్టాలు గతంలో 20, 22 శాతం ఉంటే, వాటిని దాదాపు 10.89 శాతానికి తగ్గించగలిగాము. దీనివల్ల మనకు కేంద్ర ప్రభుత్వం కూడా తగిన సహకారం అందించింది. ఈ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడిగారి నాయకత్వంలో విద్యుత్తు రంగం బాగుంది. ఈ దేశానికి ఆదర్శంగా ఉందని కేంద్ర ప్రభుత్వం కూడా మనకు సహకారం అందించడం వల్ల ప్రధాన మంత్రి శ్రీ ఎన్.

నరేంద్రమోదీ గారు కూడా ప్రత్యేకంగా ఈ రంగంపై దృష్టి పెట్టడం వల్ల కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఈ రోజు మనం విద్యుత్తు రంగాన్ని చాలా ముందుకు తీసుకువెళుతున్నాము. సభ్యులందరూ గుర్తుపెట్టుకోవలసిన అంశం ఏమిటంటే ఈరోజున దేశంలో ఎక్కడా కూడా విద్యుత్తు ఛార్జీలు తగ్గిన పరిస్థితి లేదు. కానీ, మన రాష్ట్రంలో ఎల్ఈడీ బల్బుల విధానాన్ని తీసుకురావడం వల్ల విద్యుత్తును ఆదా చేయగలిగాము. అలాగే, ప్రతి ఇంటికి రెండు ఎల్ఈడీ బల్బులు ఇచ్చాము. ఈరోజు మున్సిపల్ కార్పొరేషన్లకు, మున్సిపాలిటీలకు ఎల్ఈడీ బల్బులు ఇస్తున్నాము. థర్డ్ ఫేజ్‌లో గ్రామ పంచాయతీలకు కూడా ఎల్ఈడీ బల్బులు ఇవ్వడం వల్ల ఈరోజు విద్యుత్తు దాదాపు 50 శాతం వరకు ఆదా అవుతుంది. ఈ ఎల్ఈడీ బల్బులను మనం ఎవరి దగ్గర నుంచి అయితే తీసుకుంటున్నామో, వారితో నేను ప్రత్యక్షంగా మాట్లాడాను. ఎవరైతే ప్రజలు ఎల్ఈడీ బల్బులు వాడుతున్నారో, వారికి అడిగితే, గత బిల్లుకి, ఈ బిల్లుకి దాదాపు రూ.200లు, రూ.300ల వ్యత్యాసం వచ్చిందని చెప్పారు. ఈరోజున మన రాష్ట్రంలో విద్యుత్తును ఆదా చేయడం వలన మరియు ఆ లాభాల వలన కూడా వినియోగదారులు లాభ పడుతున్నారు. ఈరోజున మనం ఒక టార్గెట్‌ను పెట్టుకుని 2016 ఏప్రిల్‌కు గానీ, వచ్చే సంవత్సరానికి గాని, ఈ రాష్ట్రంలో విద్యుత్తు లేనటువంటి ఇల్లు ఒక్కటి కూడా ఉండకూడదనే ఒక ప్రణాళికను ఏర్పాటు చేసుకుని, 2017వ సంవత్సరం ఏప్రిల్ నాటికల్లా ప్రతి ఇంటికి విద్యుత్తు ఇవ్వాలని ఈ ప్రభుత్వం నిర్ణయించిందని ఈ సందర్భంగా తమ ద్వారా గౌరవ సభ్యులందరికీ తెలియజేస్తున్నాను.

ఈ రోజు విద్యుత్తు రంగంలో మన రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషికి కేంద్ర ప్రభుత్వం 5 అవార్డులను ప్రకటించింది. ఆ 5 అవార్డులు కూడా ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సంస్థకు రావడమనేది ఈ ప్రభుత్వం యొక్క పనితీరుకి నిదర్శనమని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఈ రాష్ట్రంలో విద్యుత్తు విధానంలో ఈ ప్రభుత్వం తీసుకున్నటువంటి నిర్ణయమని తెలియజేస్తున్నాను.

వీటితోపాటుగా థర్మల్ విద్యుత్తును కొంతమేర తగ్గించుకుని, సోలార్ విద్యుత్తును, పవన విద్యుత్తును కూడా అధికంగా తయారు చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నాము. రైతులు ఎవరైతే వ్యవసాయానికి సంబంధించి విద్యుత్తు మోటార్లు వినియోగిస్తున్నారో వారికి ఈ సోలార్ విద్యుత్తు పంపుసెట్లు పంపిణీ చేయాలని, వీటి ద్వారా థర్మల్ విద్యుత్తు ఆదా అవుతుందని తమ ద్వారా ప్రతి ఒక్క సభ్యులకు తెలియజేస్తున్నాను. కొన్ని అంశాలను నేనైతే వినలేదు కానీ, కొంతమంది అనడం ఏమిటంటే, విద్యుత్తు శాఖలో కూడా విద్యుత్తు కొనుగోలులో గాని, మరికొన్ని చోట్ల అవినీతి జరుగుతోందని అన్నారు. ఇదేదో శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు గారు చేస్తున్న నిర్ణయం కాదు. కేంద్ర ప్రభుత్వ సంస్థలైన బిహెచ్ఇఎల్ ద్వారా టెండర్లను పిలిచాము. ఈరోజున మనలాగే చాలా రాష్ట్రాల వారు టెండర్లు వేస్తే, అన్ని రాష్ట్రాల కన్నా మన రాష్ట్రమే చాలా తక్కువ ధరకు టెండర్లను పిలిస్తే, ఈ అంశాన్ని కూడా కొన్ని పత్రికల వారు, కొన్ని పార్టీల వారు ప్రతిరోజు కూడా విమర్శిస్తున్నారు. శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుగారు ఈ విద్యుత్తు టెండర్లలో కూడా కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్నటువంటి సంస్థలను మేనేజ్ చేశారని, అవినీతి జరుగుతోందని మాట్లాడుతున్నారంటే అటువంటి వారిని ఏమనాలో, ఏం చెప్పాలో కూడా అర్థం కానటువంటి పరిస్థితి ఉన్నది. విద్యుత్తు రంగానికి సంబంధించి మేము

పారదర్శకంగా కేంద్ర ప్రభుత్వ సంస్థ ద్వారా టెండర్లను పిలిచి ముందుకు వెడుతున్నామని ఈ సందర్భంగా తమ ద్వారా సభ్యులందరికీ తెలియజేస్తున్నాను.

ఇక మరొక ముఖ్యమైన అంశం ఉన్నది. నేను గతంలో కూడా శ్రీ ఎస్. చంద్రబాబు నాయుడుగారిని దగ్గర నుంచి చూశాను. 9 సంవత్సరాలు ఆయన మంత్రివర్గంలో లేకపోయినా, ఆయన ప్రభుత్వంలో శాసనసభ్యులుగా ఉన్నాము. ఎవరికైనా ఒక పేదవారికి ఒక కార్యక్రమం చేద్దామంటే, పేదవారికంటే రాష్ట్రం బాగుపడుతుందనే ఆలోచన చేసేవారు. గతంలో ఒక మంచి కార్యక్రమం పెట్టమంటే, 10సార్లు ఆలోచించేవారు. కానీ, అదే శ్రీ ఎస్. చంద్రబాబు నాయుడు గారు అధికారంలోకి వచ్చాక మొత్తం మార్పు చేశారు. ఈ ప్రభుత్వం వచ్చి 22 మాసాలు అయింది. ఈరోజున రాష్ట్రం మొత్తం మీద ప్రతి గ్రామంలోను ఆయన పాద యాత్ర చేసి, ప్రతి ఒక్కరి కష్టాలను నేరుగా చూసి, అన్నీ అడిగి తెలుసుకున్నారు. అవన్నీ నేను కూడా చూశాను. కానీ, ఈ రోజున పేదవారికి సంబంధించి సంక్షేమ పథకాలను అందించాలన్నా, ఏదన్నా ఒక కార్యక్రమం చేయాలన్నా అప్పు తెచ్చి అయినా సరే వారికి పెట్టడానికి వెనుకాడనటువంటి వ్యక్తి శ్రీ ఎస్. చంద్రబాబు నాయుడు గారు. ఆయన ఈ రాష్ట్రంలో అభివృద్ధిని ఒక ప్రక్కగా తీసుకువెళ్ళడమే కాకుండా, దానికి సమాంతరంగా సంక్షేమాన్ని కూడా తీసుకువెళుతున్నారు. సంక్షేమం చూస్తే 20 మాసాలు అయింది. చాలామంది చాలా రకాలుగా మాట్లాడుతున్నారు. కొన్ని రాజకీయ పార్టీలు అవగాహన ఉండి మాట్లాడుతున్నారో, అవగాహన లేకుండా మాట్లాడుతున్నారో తెలియనటువంటి పరిస్థితి ఉన్నది. అందుకే నేను ముందే చెప్పాను. మేము అన్నీ చేశామని, రాష్ట్రంలో ఇంకే సమస్యలు లేవని, ఆంధ్రప్రదేశ్ అన్ని రకాలుగా అభివృద్ధిలోకి వెళ్ళిందనే మాటలను నేను చెప్పడానికి సిద్ధంగా లేను. ఇన్ని కష్టాలు ఉన్నా సరే, ఏ ఒక్క జిల్లాకు తక్కువ లేకుండా అభివృద్ధిని, సంక్షేమాన్ని సమాంతరంగా తీసుకువెళుతున్నాము.

ఈరోజున మన రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి అనేక పథకాలను ప్రవేశపెట్టింది. దాదాపు 136 లక్షల రేషన్ కార్డులపైన సుమారు 403 లక్షల యూనిట్ల చొప్పున నెలకు 5 కేజీల బియ్యాన్ని అర్హులైన పేదలందరికీ అందిస్తున్నాము. మరొక కిలో అదనంగా ఇస్తున్నాము. గతంలోని నాయకులను కూడా మీరు చూశారు. గతంలో డా. వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి గారు రెండుసార్లు ముఖ్యమంత్రి అయ్యారు. ఆయన నాకు ఓట్లు వేయండి, నాలుగు కేజీలు ఉన్న బియ్యాన్ని ఐదు కేజీలకు చేస్తానని రెండుసార్లు ప్రజలకు హామీ ఇచ్చి ముఖ్యమంత్రి అయ్యారు కానీ, ఆ రోజున ఆయన చేయలేదు. ఆ తరువాత వచ్చిన ఇద్దరు ముఖ్యమంత్రులు కూడా చేయలేదు. ఈ హామీని మేము మేనిఫెస్టోలో పెట్టలేదు. మేము ఆ హామీని పెట్టకపోయినా సరే, ఈ రోజున పేదవారు మూడు పూటలా తినాలని, వారు సంతోషంగా ఉండాలని వారికి ఒక కేజీ బియ్యాన్ని పెంచడంతోపాటుగా, గతంలో ఒక కార్డులో ఎంతమంది ఉన్నా సరే, 20 కేజీల బియ్యం మాత్రమే ఇచ్చేవారు. ఈరోజున మేము వచ్చిన తరువాత ఎంతమంది కార్డులో ఉన్నా సరే, లిమిట్ లేకుండా, ఎంతమంది సభ్యులు ఉంటే, ఒక్కొక్క సభ్యుడికి 5 కేజీల చొప్పున బియ్యం ఇస్తున్నాము. ఈ రోజున ప్రజలందరికీ కూడా ఈ విధంగా మంచి కార్యక్రమాలను మా ప్రభుత్వం చేస్తోంది. దీంతోపాటుగా కందిపప్పు, ఉల్లిపాయల ధరలు పెరిగినా కూడా వాటన్నింటిని ప్రజలకు రేషన్ కార్డుల ద్వారా పంపిణీ చేస్తున్నాము.

వీటితోపాటుగా దీపం పథకానికి సంబంధించి కూడా చాలా మంది విమర్శలు చేస్తున్నారు. గతంలోనే శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు గారు స్త్రీల ఆరోగ్యం గురించి ఆలోచించేవారు. కట్టెల పొయ్యి మీద వంట చేస్తుంటే మహిళల ఆరోగ్యం పాడవుతోందని, వారి ఆరోగ్యం కాపాడడం కోసం దాదాపు 30 లక్షల గ్యాస్ కనెక్షన్లను డ్వాక్రా మహిళలకు అందజేశారు. మళ్ళీ 10 సంవత్సరాలలో గ్యాస్ పొయ్యిని గానీ, గ్యాస్ కనెక్షన్లను గానీ మనం ఎక్కడా చూడలేదు, వినలేదు. ఎక్కడైనా ఒక మండలానికి నాలుగో, ఐదో గ్యాస్ కనెక్షన్లు వస్తే, వాటిని అక్కడ ఉన్నటువంటి మండల ప్రెసిడెంటు, నాయకులే తీసుకునేవారు. ఈరోజున మేము అధికారంలోకి వచ్చిన తరువాత మళ్ళీ శాచ్యురేషన్ అనే పదం తీసుకుని, వచ్చే సంవత్సరం జూలై నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏ ఇంటికి వెళ్ళినా సరే, గ్యాస్ పొయ్యి మా ఇంటిలో లేదనకుండా అందరికీ గ్యాసు కనెక్షన్లను పంపిణీ చేస్తున్నాము. దీనిని కూడా ప్రతి ఒక్కరూ గమనించాలని తెలియజేస్తున్నాను.

అంతేగాకుండా, మన రాష్ట్రంలో క్రిస్టియన్లు, ముస్లిములు చాలామంది ఉన్నారు. హిందువులు కూడా సంక్రాంతి పండగని బాగా చేసుకుంటారు. పండగ అంటే కేవలం పెద్ద వాళ్ళకే కాదు, ప్రతి పేదవాడి ఇంట్లో జరగాలనే ఉద్దేశ్యంతో ఎప్పుడూ లేని విధంగా ప్రతి పేదవాడు కూడా పప్పుతో అన్నం తినాలనే ఉద్దేశంతో ఈ రోజున వారికి చంద్రన్న కానుకగా సంక్రాంతి కానుకలు, క్రిస్టమస్‌కు కానుకలు, రంజాన్ పండగ సందర్భంగా వారికి తోఫాలు ఇచ్చాము. ఈరోజున పేదవారందరూ సంతోషంగా ఉండాలనే ఉద్దేశంతో వారికి ఈ రకమైన బహుమానాలు ఇచ్చామని తెలియజేస్తున్నాను.

ఈ రోజున పెన్షన్ విధానానికి సంబంధించి అందరికీ తెలిసిందే. డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిగారు వాటివలనే రెండుసార్లు అధికారంలోకి వచ్చారు. కేంద్రప్రభుత్వం దాదాపు రూ.400లు ఇస్తే, దానిని రెండుగా విడదీసి ఇద్దరికి ఇచ్చేవారు. దానినే చాలా గొప్పగా చెప్పుకునేవారు. ఈరోజు శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రి అయిన తరువాత రూ.200లుగా ఉన్న పెన్షన్‌ను రూ.1,000లుగాను, రూ.500లు ఉన్న పెన్షన్‌ను రూ.1500లుగా చేశాము. దీనిపై కూడా మళ్ళీ వేరే రూపంలో విమర్శలు చేస్తున్నారు. శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు గారు వచ్చి జన్మభూమి కమిటీలు వేసి పెన్షన్లు అన్నీ తీసేశారని ఇతర పార్టీల వారు చెపుతూ, ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. గత ప్రభుత్వ హయాములో దాదాపు 33 లక్షల మందికి పెన్షన్లను పంపిణీ చేస్తే, ఈరోజున మేము సుమారుగా 43,50,000 మందికి ప్రతినెలా పెన్షన్ అందించే ఏర్పాట్లు చేస్తున్నాము. ఒక గ్రామంలో వెయ్యి రూపాయల పెన్షన్ పొందుతున్న పేదవారు ఎంత సంతోషంగా ఉన్నారంటే– నిజమైనటువంటి ఒక పేదవాడు వెయ్యి రూపాయల పెన్షన్‌తో చాలాఆనందపడుతున్నాడు. ఇది ఒక మంచి కార్యక్రమం. అయితే, చాలా గ్రామాలలోని పేదవారు అర్హులై ఉండి, కొన్ని టెక్నికల్ ప్రాబ్లమ్స్ వలన కొంతమందికి ఇంకా పెన్షన్లు రావడం లేదని, ప్రభుత్వం దృష్టికి వచ్చింది. వీలయినంత త్వరగా ఎన్ని డబ్బులు ఖర్చు అయినా సరే, అర్హత కలిగిన ప్రతి వారికి పెన్షన్ అందాలనే ఉద్దేశంతో మా ప్రభుత్వం ముందుకు వెళుతోందని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఈ మధ్యకాలంలో క్రొత్తగా పెన్షన్లు కావాలని ధరఖాస్తు చేసుకున్న వారికి కూడా పెన్షన్లు ఇస్తామని ఈ సందర్భంగా మీ అందరికీ తెలియజేస్తున్నాము.

సా. 06.40

అదేవిధంగా ఈరోజు గ్రామీణ ఉపాధి హామీ పథకం ఉంది. ఈరోజు మనం రాష్ట్రం అన్ని రాష్ట్రాలకూ ఆదర్శంగా ఉంది. కేంద్ర ప్రభుత్వం మొన్ననే అవార్డునిస్తూ, గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆంధ్రప్రదేశ్‌లో బాగా అమలు జరుగుతోందని మెచ్చుకునే పరిస్థితి వచ్చింది. ఇంకా అదనంగా నిధులివ్వడానికి కూడా కేంద్ర ప్రభుత్వం ముందుకు వచ్చింది. ఆ పథకాన్ని కూడా అమలు చేస్తున్నాము.

అంతేగాకుండా, ఈరోజు సభ్యులు పి.జె. చంద్రశేఖర రావు గారు మాట్లాడుతూ.. గత అసెంబ్లీలో కూడా చెప్పాము. ఈ రోజు అంగన్‌వాడీల యొక్క ఉపాధి గురించి, వారి యొక్క జీతాల పెంపుదల గురించి మీరందరూ మాట్లాడారు. కొన్ని కారణాల వల్ల అది ఆలస్యమయ్యింది. ఎందుకు ఆలస్యమయ్యిందంటే – గతంలో కేంద్ర ప్రభుత్వం 90 శాతం వాళ్ల జీతాలను భరిస్తే, రాష్ట్ర ప్రభుత్వం 10 శాతం మాత్రమే భరించేది. కానీ, ఈ రోజు ఆ విధానంలో మార్పు జరిగింది. కేంద్ర ప్రభుత్వం యాభై శాతం మాత్రమే భరిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం యాభై శాతం భరించడం వల్ల అంగన్‌వాడీల జీతాలకు రూ.350 కోట్లు అవసరమౌతుందని, ఆ రోజున కొన్ని సమస్యలుండటం వల్ల కొంత మేరకు ఆలస్యమైనాసరే ఈ రోజు మహిళల గురించి ఎవరైతే గ్రామాల్లో అన్ని విషయాల్లో కష్టపడుతున్నారో ప్రభుత్వానికి ఇబ్బంది ఉన్నా సరే, ప్రభుత్వానికి సమస్యలున్నాసరే వెనకడుగు వేయకుండా అంగన్‌వాడీలకు జీతాలు పెంచిన సంగతి ఈరోజు సభ్యులందరికీ, అంగన్‌వాడీ కార్యకర్తలందరికీ తెలియజేస్తున్నాను.

ఈరోజు బీసీల గురించి గౌరవ సభ్యులు శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్ గారు మాట్లాడారు. బీసీలంటే తెలుగుదేశం పార్టీకి కంచుకోట. బీసీలే తెలుగుదేశం పార్టీ. తెలుగుదేశం పార్టీయే బీసీల పార్టీ. దీనిని కూడా కొందరు విమర్శిస్తున్నారు. బీసీలను తెలుగుదేశం పార్టీ నుండి దూరం చేయాలని చాలా ప్రయత్నాలు చేస్తున్నారు. ఇంతవరకు ఏ ప్రభుత్వం కూడా బీసీల మీద దృష్టి పెట్టలేదు. 10 సంవత్సరాల పాటు రాజశేఖర్ రెడ్డి గారు సీఎంగా ఉన్నారు. తరువాత రోశయ్య గారు ముఖ్యమంత్రిగా వచ్చారు. ఆయన తరువాత కిరణ్ కుమార్ రెడ్డి గారు వచ్చారు. ఎవరైతే బీసీ యువకులు ఉన్నారో, వారికి బీసీ కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇవ్వవలసిన అవసరం ఉంది. ఈరోజు బీసీ కార్పొరేషన్ మూసేసిన సంస్థగా తయారయ్యింది. ఎక్కడా కూడా బీసీ కార్పొరేషన్ ద్వారా ఒక్క పైసా కూడా ఇచ్చిన పరిస్థితి లేదు. మళ్లీ మేము అధికారంలోకి వచ్చిన తరువాత బీసీ కార్పొరేషన్‌ని, ఎస్సీ కార్పొరేషన్‌ని, ఎస్టీ కార్పొరేషన్‌ని యాక్టివేట్ చేసి కొన్ని డబ్బులు మంజూరు చేశాము. బీసీ యువకులందరికీ కూడా బీసీ కార్పొరేషన్ ద్వారా లోన్లు ఇచ్చే కార్యక్రమాన్ని తీసుకుంటున్నాము. దీని గురించి ఇప్పుడే చెప్పారు. రూ.10,000 కోట్లు బడ్జెట్‌లో పెడతామని చెప్పారు. అయితే, పరిస్థితి బాగాలేదు. కొన్ని ఇబ్బందులున్నాసరే దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా బీసీల గురించి ఒక సబ్‌ప్లాన్ తీసుకువచ్చి రూ.6,640 కోట్లు బీసీల గురించి ఖర్చుపెడుతున్నాము. మేం భవిష్యత్తులో దీన్ని కూడా పెంచుతామని ఈ సందర్భంగా మీకందరికీ తెలియజేస్తున్నాను.

శ్రీ పి.జె.చంద్రశేఖర రావు: మార్కెట్ కమిటీల్లో బీసీ రిజర్వేషన్లను ప్రభుత్వం ఇప్పుడు అమలు చేస్తోందా?

శ్రీ కె.అచ్చన్నాయుడు: అమలు చేస్తోందండి. ప్రతిచోటా మార్కెట్ కమిటీ ఛైర్మన్లు, సభ్యులందరూ రిజర్వేషన్ల ప్రకారమే ఎన్నుకోబడుతున్నారు. అదేవిధంగా ఎస్సీ సంక్షేమానికి సంబంధించి కూడా చాలా కార్యక్రమాలు చేస్తున్నాము. గిరిజన సంక్షేమానికి కూడా చాలా కార్యక్రమాలు చేస్తున్నాము. ముస్లింల సంక్షేమానికి కూడా చాలా కార్యక్రమాలు చేస్తున్నాము. ఇవన్నీ చెప్పాలంటే చాలా సమయం పడుతుంది. తప్పకుండా డిమాండ్స్ మీద మాట్లాడేటప్పుడు మంత్రులందరూ కూడా దీనికి సమాధానం చెబుతారని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అదేవిధంగా ఎవరైతే ధనికులుగా ఉన్నారో, పెద్ద కులాలుగా ఉన్నారో అందులో కూడా చాలా మంది పేదవారు ఉన్నారనే ఉద్దేశంతో ఈ రోజు చాలామంది మాటలు చెబుతున్నారు. అధికారంలో లేని వాళ్లు చెబితే ప్రజలు హర్షిస్తారు తప్ప, నిన్నటివరకు అధికారం వెలగబెట్టి ఈ రోజు విమర్శిస్తే, ప్రజలు అటువంటి వారిని ఎప్పటికీ హర్షించరని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఈ రోజు మేము అధికారంలోకి వచ్చిన తరువాత బ్రాహ్మణులలో కూడా చాలా మంది పేదవారున్నారని, వారికి కూడా ప్రభుత్వం సహాయం చేయాలి, ఆర్థికంగా కొంత సహకరించాలనే ఉద్దేశంతో బ్రాహ్మణ కార్పొరేషన్ పెట్టి, మొదట రూ.50 కోట్ల బడ్జెట్ అనుకున్నా కూడా, ఈ రోజున రూ.60 కోట్ల నుండి రూ.70 కోట్ల వరకు బడ్జెట్ కేటాయింపులు పెంచి, ఎవరైతే బ్రాహ్మణుల్లో పేదవారున్నారో వారికి కూడా సహాయం చేస్తున్నాము.

అదేవిధంగా కాపుల గురించి సోదరుడు మాట్లాడారు. చాలా సంతోషం. బీసీల పట్ల మీకు ఎంత బాధ్యత ఉందో, ముఖ్యమంత్రి గారికి గానీ, బీసీ మంత్రులకు గానీ అంతకంటే ఎక్కువ బాధ్యత ఉందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అయితే, ఒకసారి బీసీ నాయకుడిగా మీరు కూడా ఆలోచించాలి. కొన్ని రాజకీయ పార్టీలు ఈ రోజు మాట్లాడమన్నప్పుడు నేను ఎందుకు మీతో వాదన పెట్టుకున్నానంటే– ఈ రోజు మీరు మాట్లాడుతూ మీ పార్టీ విధానం చెప్పలేదు. వ్యక్తిగతంగా కాపు విధానానికి మేము వ్యతిరేకమని చెప్పారు.

శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్: నా వ్యక్తిగత అభిప్రాయం చెబుతున్నానని చెప్పాను. ఇది అవ్వదని మీకు తెలుసు. కానీ, వాళ్లని ఊహల పల్లకిలో ఊపుతున్నారు. అది చెబుతున్నాను.

శ్రీ కె.అచ్చన్నాయుడు: నేను మీతో వాదించడానికి కారణం ఎవ్వరైనా సరే. ఈ రోజు మంచైనా, చెడైనా సరే తెలుగుదేశం పార్టీ..

శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్: ఊహల పల్లకిలో ఊపుతున్నారు. వాస్తవాలు చెప్పండి.

("ఆ మాటలు జగన్‌కి పోయి చెప్పొచ్చు కదా" – అని సభ్యులు శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి మరియు "మీ నాయకుడికి పోయి చెప్పండి" – అని శ్రీమతి పి.శమంతకమణి గార్లు అన్నారు.)

శ్రీ కె. అచ్చన్నాయుడు: ఈరోజు ఈ నిర్ణయం వల్ల ప్రభుత్వానికి మంచి జరిగినా, చెడు జరిగినా సరే చంద్రబాబు నాయుడు గారు అంటే పార్టీ అధ్యక్షుడి నుండి గ్రామ కమిటీ సభ్యుడి వరకు ప్రతి ఒక్కరూ ఒకే మాట మీద ఈ రాష్ట్రంలో ఉన్నాము.

శ్రీ పి.జె.చంద్రశేఖర్ రావు: ప్రొసీజర్ చెప్పండి సార్.

శ్రీ కె. అచ్చన్నాయుడు: అది కూడా చెబుతాము. రాసుకోండి.

శ్రీ పి.జె.చంద్రశేఖర్ రావు: బీసీలకు నష్టం జరగకుండా కాపులకు రిజర్వేషన్లు ఏవిధంగా ఇస్తారు? ప్రొసీజర్ ఏమిటి? అది కూడా చెప్పండి.

శ్రీ కె. అచ్చన్నాయుడు: అది కూడా చెబుతాను. ఈరోజు అదరం ఒకేమాట మీద ఉన్నాము. ఈ రోజున సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ గారు మాట్లాడుతూ ఇది నా వ్యక్తిగత అభిప్రాయమని చెప్పారు. వాళ్ల పార్టీ వాళ్లు, ఈ రోజు ఎవరైతే బీసీలు మాకు రిజర్వేషన్లలో ఇబ్బంది అవుతుందని అంటున్నారో వారికి ఒకపక్క సపోర్టు చేస్తున్నారు. మరొకపక్క కాపులను నూటికి నూరు శాతం బీసీల్లో చేర్చాలని వారిని రెచ్చగొడుతున్నారు. ఇటువంటి విధానం మంచి విధానం కాదు.

వాస్తవానికి బీసీలకు నష్టం లేకుండా కాపులను ఎలా బీసీల్లో చేరుస్తారనే విషయంలో నాక్కూడా అనుమానం ఉంది. నేను కూడా ఒప్పుకుంటున్నాను. ఎవరైతే న్యాయశాస్త్రంలో నిపుణులై ఉన్నారో మంజునాథ్ అనే ఒక రిటైర్డు హైకోర్టు జడ్జి ద్వారా ఒక కమీషన్ వేసి ఆయన నాయకత్వంలో, ఆయనతోపాటు కొందరు సభ్యులకు ఒప్పచెప్పాం. ఎనిమిది మాసాల టైం పెట్టాము. వారు ఎటువంటి సూచనలిస్తారో ఒకసారి చూద్దాము. మేము ఇంట్లో కూర్చునో, ఆఫీసులో కూర్చునో నిర్ణయాలు చెయ్యం. తప్పనిసరిగా మంజునాథ్ కమీషన్ ఇచ్చినటువంటి రిపోర్టుని మళ్లీ రెండు సభల్లో చర్చించి, ఏ రకంగా మనం చేయాలి, అవసరమైతే కేంద్ర ప్రభుత్వం దగ్గరకు మనం వెళ్లడమా, అవసరమైతే రాజ్యాంగాన్ని సవరించడమా చూసి ఏ రకంగానైనాసరే దీనికి ఒక ఫుల్‌స్టాప్ పెట్టాలి.

ఇంతవరకూ కాపు కమ్యూనిటీని రాజకీయంగా ఓటుబ్యాంకుగా వాడుకున్నారు. ఎన్నికలప్పుడు రిజర్వేషన్స్ కల్పిస్తామని చెప్పారు. ఎలక్షన్లు అయిన తరువాత దాని గురించి పట్టించుకునే నాథుడే లేకుండాపోయారు. అయితే, ఈసారి చంద్రబాబు నాయుడు గారు మాత్రం బలహీన వర్గాల వారికి నష్టం లేకుండా, ఈసారి ఎక్కడో ఒక దగ్గర ఫుల్‌స్టాప్ పెట్టాలి. అవసరమైతే కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడాలనే ఒక మంచి ఆలోచనతో, మంచి ఉద్దేశంతో ముందుకు వెళుతున్నారు. కాబట్టి, కొంత సమయం తీసుకుందాము. ఏ రకమైన విషయాలు మనకు తెలుస్తాయో, ఏ రకంగా ముందుకు వెళదామన్న విషయంలో మంజునాథ్ కమీషన్

రిపోర్టు వచ్చిన తరువాత దానిపైన చర్చిద్దామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అంతవరకు ఎవరైతే కాపులన్నారో, వారిలో చాలా మంది పేదవాళ్లు కూడా ఉన్నారు కాబట్టి, వారికి కూడా ఆర్థిక సహాయం అందించాలని, వారి కాళ్లమీద వాళ్లు నిలబడాలని కాపు కార్పొరేషన్ పెట్టాము.

సా.6.50

ఎవరైతే పేద కాపు కులస్తులు ఉన్నారో, లోన్లు గురించి దరఖాస్తులు చేసుకున్న వారందరికీ రూ.500 కోట్లు, రూ.600 కోట్లు కేటాయించి ఎన్ని అప్లికేషన్లు వస్తే అందరికీ ఇవ్వాలని ఈరోజున నిర్ణయించాము. మొదటి దశలో ఏలూరులో రూ.191 కోట్ల మేరకు లోన్లు పంపిణీ చేశాము. రేపు అనంతపురం జిల్లాలో ఒక సమావేశం ఏర్పాటు చేశాము. మా మంత్రిగారు, కాపు కార్పొరేషన్ ఛైర్మన్ గారు వెళ్లి కాపు పిల్లలందరికీ లోన్లు ఇచ్చే కార్యక్రమం చేపడతారు. దీనితోబాటుగా ఈ సంవత్సరం బడ్జెట్‌లో కాపు కార్పొరేషన్‌కు వెయ్యి కోట్లు కేటాయిస్తామని స్పష్టంగా చంద్రబాబు నాయుడుగారు చెప్పారు. తప్పనిసరిగా వెయ్యి కోట్లు బడ్జెట్‌లో పెట్టి వారికి కూడా న్యాయం చేస్తాము.

హౌసింగ్ కార్యక్రమం కూడా అత్యంత ప్రధానమైనది. అయితే, ఈ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలైంది, ఎక్కడా ఒక్క ఇల్లు కట్టలేదని చాలా పార్టీలు విమర్శిస్తున్నాయి. గాభరాపడి ఏ నిర్ణయం తీసుకున్నా సరే, దానివల్ల నష్టాలు జరుగుతాయి. సుమారు పది సంవత్సరాలనుండి ఈ రాష్ట్రంలో డా. వై.యస్. రాజశేఖర రెడ్డి గారి నుండి శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి గారి వరకూ శాచ్యురేషన్ కాన్సెప్ట్ అని పెట్టి 41 లక్షల ఇళ్లు ఈ రాష్ట్రంలో మంజూరు చేశారు. ఈ రోజు మేము వచ్చిన తరువాత ఒక క్యాబినెట్ సబ్ కమిటీ వేసి 10 మీటింగ్స్ పెట్టాము. ఇళ్లు ఎక్కడ కట్టారు, ఏ ఊళ్లో కట్టారు, ఎవరు కట్టారని మొత్తం వెరిఫై చేస్తే 15 లక్షల పేర్లు ఎక్కడ వెతికినా కనిపించలేదు. అంటే, గత ప్రభుత్వంలో 15 లక్షల పేర్లతో ఎవరైతే నాయకులు ఉన్నారో, ఎవరైతే కార్యకర్తలు ఉన్నారో వారు పేదవారి పేర్లు పెట్టి మొత్తం ఇళ్లన్నీ దోచుకున్నారు. నిజమైన పేదవారు వచ్చి ఇల్లు అని అడిగితే అచ్చన్నాయుడు పేరుతో ఇల్లు మంజూరైంది. బిల్లు కూడా తీసుకున్నారు. ఆ రకంగా దోపిడీ జరిగింది. నిజమైన పేదవాడు ఇల్లు కట్టుకోలేక చాలా ఇబ్బందులు పడుతున్నారని ఇంతవరకూ ఆలస్యమైంది. ఈ సంవత్సరం గృహ నిర్మాణానికి 10 లక్షల ఇళ్లు ......

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు (మైక్ లేదు) : వారిమీద చర్యలు తీసుకుంటామని అన్నారు సార్. కమిటీ వేశామని చెప్పారు.

శ్రీ కె. అచ్చన్నాయుడు : కమిటీ వేశాము. విజిలెన్సు శాఖకు కూడా అప్పజెప్పాము. కానీ, ఆ రోజు అతి తెలివి తేటలతో డ్వాక్రా సంఘాల పేర్లు పెట్టారు. ఒక గ్రామానికి 100 ఇళ్లు

మంజూరైతే డ్వాక్రా సంఘం, గ్రామైక్య సంఘానికి ఆ డబ్బంతా ఇచ్చి ఇష్టానుసారంగా తిన్నారు. ఈ రోజున మాకు రిపోర్టు ఏమని వచ్చిందంటే, ఫలానా గ్రామైక్య సంఘం ఇన్ని ఇళ్ల గురించి ఇంత డబ్బులు తిన్నారు వారి మీద యాక్షన్ తీసుకోండి అని వచ్చింది. ఇప్పుడు యాక్షన్ తీసుకోవాలనుకుంటే డ్వాక్రా సంఘాల మీద కేసులు పెట్టాలి. వారి మీద కేసులు పెడితే మళ్లీ చంద్రశేఖర్ గారు డ్వాక్రా సంఘాల వారిని అరెస్టు చేస్తున్నారని యాజిటేషన్ తీసుకువస్తారు. అందుకని దీనిమీద ఏ రకంగా నిర్ణయం తీసుకోవాలి, దీనిని ఏ రకంగా సాల్వ్ చేయాలనే అంశంపై ముందుకు వెళుతున్నామని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాము. ఈ సంవత్సరం తప్పనిసరిగా ఇళ్లు కట్టాలని నిర్ణయించాము. పేదవాడికి ఇల్లు కావాలంటే ఇచ్చిన రూ.70,000తోనో, రూ.80,000లతోనే ఇల్లు నిర్మాణం సాధ్యం కాదని రూ.2,75,000లు మంజూరు చేశాము. అయితే, మా ముఖ్యమంత్రిగారు మొన్న తూర్పు గోదావరి జిల్లాలో ఒక గ్రామానికి వెళ్లినప్పుడు ఒక మోడల్ హౌస్ చూశారు. చాలా బాగుంది. ఆ ప్రకారం కట్టాలంటే మరో రూ.50,000లు అవుతుందని అక్కడున్నవాళ్లు చెబితే రూ.3,25,000లు ఖర్చు పెట్టి ఒక్కొక్క ఇల్లు నిర్మించాలని అనుకున్నాము. ఇప్పటికే ఒక నియోజకవర్గానికి 1500 ఇళ్లు మంజూరు చేశాము. లిస్టులన్నీ సేకరించి మొదటి దశలో దీనిని కడుతున్నాము. పరిస్థితులు బాగుంటే, ఇది బాగుందని ప్రజలు భావిస్తే, ఈ విధానాన్ని అవలంబిస్తాము. లేకపోతే మళ్లీ చర్చించి మంచి విధానాన్ని తీసుకువచ్చి మంచి ఇళ్లు నిర్మిస్తామని ఈ సందర్భంగా తెలియచేస్తాము.

గ్రామీణాభివృద్ధి విషయానికి వస్తే, ఆనాడు చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జన్మభూమి కార్యక్రమంలో గ్రామాలన్నీ అభివృద్ధి చెందాయి. మౌలిక సదుపాయాలు పెరిగాయి. 10 సంవత్సరాలు ఏ గ్రామానికి వెళ్లినా సరే తట్టెడు మట్టి వేయలేదు. ఒక మూర సిమెంట్ రోడ్డు వేయలేదు. మళ్లీ మేము వచ్చిన తరువాత ఒక టార్గెట్ పెట్టుకుని రూ.4,000 కోట్లు ఖర్చుపెట్టి మార్చి 31 వతేదీ నాటికి 5,000 కి.మీ. మేర రోడ్లు వేయాలని “చంద్రన్న గ్రామీణ రోడ్లు” అని రోడ్లు వేస్తున్నాము. ఏదో మాటలు చెప్పడం కాదు. ప్రతి రోజూ పర్యవేక్షిస్తున్నాము. ఏ రోజు ఏ జిల్లాలో ఎన్ని కిలోమీటర్లు టార్గెట్ ఉంది, పూర్తి చేశారా లేదా అని ప్రతి రోజూ పర్యవేక్షిస్తున్నాము. ఆ విధంగా ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళతాము.

పెద్దలు శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం గారు చెప్పినట్లు ప్రభుత్వ విద్య అగమ్యగోచరంగా ఉంది. నేను కూడా ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెళ్లాను. దీనిపై మనం దృష్టి పెట్టకపోతే ఒక సంవత్సరం, రెండు సంవత్సరాలైతే ప్రభుత్వ పాఠశాలలన్నీ మూసేసే పరిస్థితి వస్తుంది. ప్రభుత్వ విద్య 40 శాతం, ప్రైవేటు విద్య 60 శాతం అయింది. దీనిని ఏ విధంగా మార్చాలనేదానిపై ముఖ్యమంత్రిగారు కూడా దృష్టి పెట్టారు. తప్పనిసరిగా ప్రభుత్వ విద్యను సమూలంగా మార్పు చేసి, గ్రామీణ ప్రాంతాలలో ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న వారందరూ మళ్లీ ప్రభుత్వ పాఠశాలల్లోకి తీసుకువచ్చే విధంగా చేయాలనే సంకల్పంతో ఉన్నాము. ప్రాథమిక విద్య గానీ, ఇంటర్మీడియట్ విద్య గానీ, హయ్యర్ ఎడ్యుకేషన్ గానీ పూర్తిస్థాయిలో మార్పు చేయాలనే దృఢ సంకల్పంతో ముఖ్యమంత్రిగారు ఉన్నారు. దీనికొక కమిటీని వేయాలని నిర్ణయించారు. నిష్ణాతులైన వారితో ఒక కమిటీని వేసి విద్యావిధానాన్ని ఏ విధంగా ముందుకు తీసుకువెళ్లాలి, ప్రభుత్వ పరంగా విద్యను పటిష్టపరచేందుకు తగిన సూచనలను తీసుకుని విద్యారంగాన్ని అభివృద్ధి చేస్తామని మనవిచేస్తున్నాను. ఈ 20

మాసాలలో మన రాష్ట్రంలో మరొక మంచి కార్యక్రమం జరిగిందంటే అది వైద్య పరంగా జరిగింది.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : (మైక్ లేదు) బీహార్‌లో ముచికుంద్ దూబే కమీషన్‌ను వేశారు.

శ్రీ కె. అచ్చన్నాయుడు : దానిని కూడా ముఖ్యమంత్రిగారి దృష్టిలో పెడతాను. ఈ రోజు పేదవాడు వైద్య పరంగా ఎంతో ఇబ్బంది పడుతున్నాడు. పేద వాడికి చిన్న జబ్బు చేసిందంటే మొత్తం సంపాదనంతా ఆరోగ్యానికే ఖర్చు పెడుతున్నాడు. కాబట్టి, ప్రభుత్వం ఇన్ని లక్షల కోట్లు ఖర్చు పెడుతున్నప్పుడు పేదవాడికి ఒక్క పైసా ఖర్చు లేకుండా వైద్యమందించాలని దేశంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైద్య రంగంలో సమూలమైన మార్పులు తీసుకువచ్చాము. పేదవాడికి ఇబ్బంది లేకుండా కార్యక్రమాలన్నీ చేస్తున్నాము. గతంలో ఆరోగ్యశ్రీ అని పేరు పెట్టి మొత్తం డబ్బంతా కూడా కొన్ని ప్రైవేటు హాస్పిటల్స్ పాలు చేశారు. ఈనాడు ఆ విధంగా కాకుండా ఎన్.టి.ఆర్. వైద్య సేవ అని చెప్పి ఒక్కొక్కరికి రూ.2,50,000లు ఖర్చుపెడుతున్నాము. ఈ రోజు ప్రభుత్వ ఆసుపత్రులలో కూడా ఎన్.టి.ఆర్. వైద్య సేవలను తీసుకువస్తే అవి కూడా బాగు పడతాయని సమూలంగా మార్పులు తీసుకువస్తున్నాము.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు : ఆరోగ్య మిత్రల స్థానంలో వైద్య మిత్రలు అనే పేరుతో 2,000మందిని తొలగించారు.

శ్రీ కె. అచ్చన్నాయుడు : ఆ విషయం కూడా చెబుతాను. ఈరోజు పేదవాడు ఆసుపత్రులలో ఏ టెస్టులు చేయించుకున్నా ప్రభుత్వ ఆసుపత్రులలో చేయించుకునే విధంగా నూతన కార్యక్రమాన్ని తీసుకువచ్చాము. దానికి చాలా మంచి పేరు వచ్చింది. పేదవాడు ఏ ఆసుపత్రికి వెళ్లి ఏ టెస్టులు చేయించుకున్నా 24 గంటలలో ఆ టెస్టు రిపోర్టు ఇస్తున్నారు. ఒకవేళ పెద్ద డాక్టరును సంప్రదించాలన్నా ఆన్‌లైన్‌లో సంప్రదించేవిధంగా చర్యలు తీసుకున్నాము. కేంద్రం కూడా మన రాష్ట్ర అధికారులను పిలిపించి బాగా చేస్తున్నారు, మీలాగా మిగతా రాష్ట్రాల్లో కూడా చేయాలని అక్కడి అధికారులు చెప్పారు. ఈ విధంగా కేంద్రం కూడా మన రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకుంటున్నది.

ఆరోగ్య మిత్రల విషయానికి వస్తే, గత ప్రభుత్వ హయాంలో చాలా దారుణంగా ఈ విషయం మీద దృష్టి పెట్టకుండా చేయడం జరిగింది. ఒక కార్యక్రమం మీద దృష్టి పెట్టకుండా నిబంధనలు లేకుండా, రిజర్వేషన్లు లేకుండా, క్వాలిఫికేషన్లు లేకుండా ఇష్టానుసారంగా చేశారు. ఆ విధంగా చేయడం వల్ల ఎవరిదన్నా ప్రాణం పోతే తిరిగి తీసుకురావడం ఎవరివల్లా సాధ్యం కాదు. కాబట్టి, కొన్ని టెక్నికల్ గైడ్‌లైన్స్ పెట్టి, విద్యార్హతలు పెట్టి మరల మేము నోటిఫికేషన్లు ఇచ్చాము. ఎవరినైతే తీసేశామో, అందులో మేము పెట్టిన గైడ్‌లైన్స్ పరిధిలోకి వచ్చిన వారికి ఫస్ట్ ప్రయారిటీ ఇస్తున్నాము. ఏ ఒక్కరికీ ఇబ్బంది లేకుండా మంచి ఉద్దేశంతో కార్యక్రమం చేస్తున్నాము.

సా. 7.00

ఇది ఒక మంచి ఉద్దేశ్యంతో తీసుకున్నాము. చదువులేని వ్యక్తిని ఈరోజు ఆరోగ్యమిత్రగా నియమిస్తే, వారు రక్తపరీక్ష చేయాలన్నా, మరొక టెస్ట్ చేయాలన్నా, ఇంకొక కార్యక్రమం చేయాలన్నా...

శ్రీ పి.జె.చంద్రశేఖర రావు (మైకు లేకుండా): సార్, వారిలో ప్రతివాళ్లు కనీసం బి.ఎస్.సి. డిగ్రీ అర్హతను కలిగివున్నారు. మీరు క్వాలిఫికేషన్ లేదని అంటారేంటి? జిల్లా ఎంపిక కమిటీ ద్వారా వారిని ఎంపిక చేశారు. వారిలో ఎక్కువమంది మహిళలు, ఎక్కువమంది ఎస్.సి., ఎస్.టి.లు ఉన్నారు. వారందరినీ తొలగించి వారికి లేని అర్హతను ఒకటి పెట్టి వారు పనికిరారని వెనక్కి పంపిస్తే, దాదాపు 8 సంవత్సరాలపాటు వారు పనిచేశారు సార్.

శ్రీ కె. అచ్చన్నాయుడు: ఇప్పుడు కొత్త నిబంధనలతో చాలా స్పష్టంగా గైడ్‌లైన్లను రూపొందించడం జరిగింది. మనం పెట్టిన కొత్త నిబంధనల ద్వారా గతంలో పనిచేసినవారుంటే మొదటి ప్రాధాన్యత వారికే ఇస్తున్నాము. తప్పనిసరిగా ఆ కార్యక్రమం కూడా చేపడుతున్నామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

శాంతిభద్రతల విషయానికి వస్తే, ఈ రాష్ట్రంలో ఎక్కడ శాంతి ఉంటుందో అక్కడ ఎక్కువగా అభివృద్ధి జరిగి పరిశ్రమలు రావడానికి తద్వారా ఉద్యోగాలు, ఉపాధి రావడానికి అవకాశముంటుంది కాబట్టి శాంతిభద్రతలకు కూడా ఎక్కడా విఘాతం కలగకుండా కార్యక్రమాలన్నీ చేస్తున్నాము.

కొంతమంది సభ్యులు మాట్లాడి, అమరావతి గురించి విమర్శించి వెళ్లిపోయారు. మనకు రాజధాని లేదు. ఎక్కడ పెట్టాలో కూడా చెప్పలేదు. జిల్లాల మధ్య మళ్లీ తగాదాలు పెట్టాలని చాలా ప్రయత్నాలు చేస్తే, చంద్రబాబునాయుడు గారు ఎంతో చాకచక్యంగా అందరికీ ఆమోదయోగ్యమైన ప్రదేశంలో రాజధాని ఉండాలని 'అమరావతి' రాజధానిగా ఎంపికచేసుకుని తద్వారా అన్ని జిల్లాలను సమాంతరంగా అభివృద్ధి చేయాలని ఒక మంచి నిర్ణయం తీసుకున్నారు. అమరావతిని రాజధానిగా నిర్ణయించాము కానీ, చేతిలో ఒక్క పైసా కూడా లేదు. భూమి కొనాలంటే డబ్బులు ఉండాలని చంద్రబాబునాయుడు గారు ఒక పిలుపునిచ్చి ల్యాండ్ పూలింగ్ విధానంలో మీరంతా భూమిని ఇవ్వండి. ఈ భూమిని అభివృద్ధి చేస్తాము. అభివృద్ధి చేసిన తర్వాత 25 శాతం భూమిని తిరిగి ఇస్తామని, దానిద్వారా మీకు కూడా ఎక్కువ లాభాలొస్తాయని చెబితే, ఒక్క చంద్రబాబునాయుడు గారిపై నమ్మకంతో, విశ్వాసంతో దాదాపు 34 వేల ఎకరాల భూమిని ఒక్క పైసా పెట్టకుండా ఈరోజు రాజధానికి ఇస్తే, దానిని కూడా విమర్శించడం జరుగుతోంది. ఒకసారి రాజకీయ పార్టీలన్నీ ఆలోచించాలి. ఈరోజు అచ్చన్నాయుడు అధికారంలో ఉన్నారు, రేపు మరొకరు అధికారంలోకి వస్తారు. ఈరోజు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉంది, రేపు మరొక పార్టీ అధికారంలోకి వస్తుంది. కానీ, రాష్ట్ర ప్రయోజనాలను ఎవరైనా సరే దృష్టిలో పెట్టుకోవాలి. స్వప్రయోజనాల గురించి రాష్ట్రప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టాలి, రాష్ట్రానికి మంచి రాజధాని ఉండకూడదు, రాష్ట్రానికి అభివృద్ధి జరగకూడదు, రాష్ట్రానికి ఒక పరిశ్రమ రాకూడదు, రాష్ట్రంలో ఒక ప్రాజెక్టు జరగకూడదు, తెలుగుదేశం ప్రభుత్వానికి, చంద్రబాబునాయుడు గారికి ఒక చెడ్డపేరు రావాలని ప్రతి విషయంలో కూడా పట్టుపడుతున్నారు. అయితే, ఈసభద్వారా చెబుతున్నాము, ఎటువంటి తప్పుచేయడం

లేదు. ఈ రాష్ట్రప్రజల గురించి ఎక్కడా కూడా ఇబ్బంది లేకుండా రాజధానిని పూర్తిస్థాయిలో నిర్మిస్తాము. ఈమధ్యనే చాలా విమర్శలు వచ్చాయి. పత్రికలలో చాలామంది పేర్లు రాసి అగమ్యగోచరంగా రాజధానిలో ఏదో జరిగిపోతోంది, అమరావతికి శంకుస్థాపన కోసం ప్రధానమంత్రిని తీసుకువచ్చి ప్రపంచవ్యాప్తంగా అమరావతికి ఒక బ్రాండును చంద్రబాబునాయుడు గారు సృష్టించారు.

'అమరావతి' అంటే ప్రతిఒక్కరూ కూడా వెతికి వెతికి వస్తున్నటువంటి పరిస్థితి. అన్నిదేశాలూ అమరావతిలో మేము పెట్టుబడి పెడతాము. అమరావతి రాజధాని నిర్మాణంలో మా భాగస్వామ్యం ఉండాలని అందరూ వస్తున్నటువంటి తరుణం. మొన్ననే ఇంగ్లాండు దేశానికి చెందిన ప్రతినిధులు కూడా వచ్చి మేము కూడా రాజధానిలో భాగస్వాములం అవుతాము, మీరు ఒకసారి రండి అని చెబితే, రేపు రాత్రికి ముఖ్యమంత్రిగారు లండన్‌కు కూడా వెళుతున్నారు. ఇటువంటి పరిస్థితిలో రాజధానికి చెడ్డపేరు తేవాలని, అమరావతి బ్రాండును పాడుచేయాలని కొంతమంది ప్రయత్నం చేస్తున్నారు. దయవుంచి రాజకీయంగా మనం మాట్లాడుకుందాము. రాజకీయంగా విమర్శించుకుందాము, రాజకీయంగా పోరాటం చేద్దాము తప్ప రాష్ట్రం గురించి, అమరావతి బ్రాండు గురించి ఏ ఒక్కరూ తప్పుగా మాట్లాడినా అది రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీస్తుంది, భవిష్యత్ తరాలను దెబ్బతీస్తుంది. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుపెట్టుకోవాలి. ఒకవేళ ఏదైనా తప్పు లేదా పొరపాటు జరిగితే, ధైర్యంగా వచ్చి ఆధారాలతో సహా ఆ తప్పును చూపాలి. ఏదో అచ్చన్నాయుడు గారికి రాజధానిలో 100 ఎకరాలు ఉందని రాస్తే, అది బ్రాండు ఇమేజ్ పోతుంది, చెడ్డ పేరు వస్తుంది. శాసనసభ్యుల పేర్లు, మంత్రుల పేర్లు వ్రాసి ఇష్టానుసారంగా అమరావతికి చెడ్డపేరు తెచ్చారు. ఇటువంటి ప్రయత్నాలు ఎవరూ చేయవద్దని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను.

రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలని సింగిల్ డెస్క్ విధానం పెట్టాము. ఎవరైనా ఒక పరిశ్రమ పెట్టాలంటే గతంలో నెలల తరబడి తిరిగినా ఒక పర్మిషన్ కూడా వచ్చేది కాదు. ఈరోజు దరఖాస్తు చేసిన నాటినుంచి 21 రోజులలోపు అన్ని పర్మిషన్లు ఇచ్చే విధంగా సింగిల్ డెస్క్ విధానాన్ని అమలులోకి తెచ్చాము. మొన్ననే ప్రపంచబ్యాంకు "Ease of doing business"లో మన రాష్ట్రానికి రెండవస్థానం ఇచ్చింది. వచ్చే సంవత్సరానికి మొదటి స్థానానికి వచ్చే విధంగా మనం ప్రయత్నం చేస్తున్నాము. నేడు మన రాష్ట్రానికి పరిశ్రమలు రావాలని, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని మన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబునాయుడు గారు దేశమంతా తిరిగి, ప్రపంచమంతా తిరిగి మా రాష్ట్రానికి వచ్చి పెట్టుబడులు పెట్టాలని ప్రతి ఒక్కరికీ నచ్చచెబుతున్నారు. గత నెలలో విశాఖపట్నంలో సి.ఐ.ఐ. సదస్సును నిర్వహించాము. ఎంత సంతోషకరమంటే, ఒక రాష్ట్రప్రభుత్వం, ఒక ముఖ్యమంత్రి సదస్సు పెడితే సుమారుగా 45 దేశాల నుంచి పారిశ్రామికవేత్తలు మన వద్దకు వచ్చి రూ.4.75 లక్షల కోట్లు పెట్టుబడులు పెడతామని ఎం.ఒ.యు. చేసుకుంటే దానిని కూడా విమర్శిస్తున్నారు.

శ్రీ పి.జె.చంద్రశేఖర రావు (మైకు లేకుండా): మంత్రిగారూ, వారు letter of Intent మాత్రమే ఇచ్చారు. Letter of Intent is different and MoU is different.

శ్రీ కె. అచ్చన్నాయుడు: నేను పూర్తిగా మాట్లాడే వరకూ వింటే మొత్తం తెలుస్తుంది. రూ. 4.75 లక్షల కోట్లకు MoU చేసుకుంటే, దానిని కూడా ఎగతాళి చేస్తున్నారు.

సభ్యులందరూ ఒక్క విషయం గుర్తుపెట్టుకోవాలి. ప్రధానమంత్రులు ఇతర దేశాలకు వెళ్లినపుడు MoU చేస్తారు. చాలామంది ఇక్కడకు వచ్చి MoU చేస్తారు. కానీ, ఎవరైతే MoU చేశారో వారితో మాట్లాడి వారిని మన రాష్ట్రానికి తీసుకురావడానికి ప్రయత్నం చేయాలి. చంద్రబాబునాయుడు గారి మీద నమ్మకంతో ఇంతమంది ముందుకు వచ్చారు. వారిలో 10 లేక 15 శాతం సక్సెస్ సాధించినా, మన రాష్ట్రం యొక్క రూపురేఖలు మారతాయి. అయితే, రూ.4.75 లక్షల కోట్లు పెట్టుబడి పెట్టడానికి ముందుకు వచ్చినవారంతా ఎందుకు పెట్టడం లేదంటే దానికి సమాధానం ఉండదు. ఒక ప్రధానమంత్రి వేరొక దేశానికి వెళితే, అక్కడకు చాలామంది వచ్చి MoU లను పెడతారు. వారంతా వచ్చి పెట్టుబడులు పెట్టరు. ఈ రాష్ట్రంలో అనుమతులు బాగా వస్తున్నాయి, స్థలాలు ఇస్తున్నారు, మంచినీరు దొరుకుతుంది, ఎటువంటి సమస్యలు లేవు, 24 గంటలు కరెంటు ఉన్నది అనే మంచి ఉద్దేశ్యంతో చాలామంది మన రాష్ట్రానికి వచ్చి MoU లను కుదుర్చుకుంటున్నారు. రూ.4.75 లక్షల కోట్లలో కనీసం 20 లేదా 25 శాతం పెట్టుబడులు వచ్చి సక్సెస్ సాధించడానికి పూర్తిస్థాయిలో ప్రయత్నం చేస్తామని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను.

ఈ ప్రభుత్వం ఉద్యోగులకు కొంత దూరమవుతుందని సభ్యులు చెప్పారు. ఈ ప్రభుత్వం మేలు చేసినట్లుగా ఉద్యోగులకు ఏ ప్రభుత్వం చేయలేదు. అందరికీ తెలుసు, ఉద్యోగులకు 43 శాతం ఫిట్‌మెంట్, ఆరోగ్య కార్డులను కూడా ఇవ్వడం జరిగింది. ఆనాడు సమైక్యాంధ్ర ఉద్యమంలో 3 నెలలపాటు ఉద్యోగులు ధర్నాలు చేస్తే అవన్నీ లీవుగా గ్రాంటు చేసి వారికి డబ్బులు కూడా చెల్లించడం జరిగింది. మొన్ననే శ్రీకాకుళం జిల్లాలో నాన్ గెజిటెడ్ ఉద్యోగులు నిర్వహించిన ఒక మీటింగ్‌లో House Rent Allowance ను పెంచమని ప్రభుత్వాన్ని కోరితే దానిని కూడా పెంచడం జరిగింది. అన్ని కార్యక్రమాలు కూడా చేస్తున్నాము. అయితే, కొన్ని చిన్న చిన్న సమస్యలున్నాయి. అధికారులు, నాన్ గెజిటెడ్ ఉద్యోగులు ఏది అడిగితే అది చంద్రబాబునాయుడు గారు చేస్తున్నారు, మాకు కొంత ఇబ్బంది కలుగుతుందని ప్రజలు కూడా అంటున్నారు. గత చంద్రబాబునాయుడు గారికి, ఇప్పటి చంద్రబాబు నాయుడు గారికి చాలా మార్పు ఉంది. తప్పనిసరిగా ఏవైతే మీరు చెప్పారో ఆ సమస్యలన్నీ కాలక్రమేణా పూర్తిగా పరిష్కరిస్తాము. ఈరోజు ఎవరైతే కాంట్రాక్టు ఉద్యోగులున్నారో వారికోసం కూడా ఒక కమిటీని నియమించడం జరిగింది. నేను ఈసభలోనే ఉదయం చెప్పాను. మరొక రెండు, మూడు సమావేశాల్లో ఈ అంశాన్ని ఫైనలైజ్ చేస్తాము. తప్పనిసరిగా కాంట్రాక్టు ఉద్యోగుల్లో అర్హతలు కలిగివున్న వారిని రెగ్యులరైజ్ చేయడం జరుగుతుంది. మొన్ననే, అన్ని శాఖల్లో ఖాళీపోస్టుల భర్తీ కోసం ఆర్థిక శాఖకు ముఖ్యమంత్రి గారు ఆదేశాలిచ్చారు. సుమారు 22 వేల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని ఆర్థికశాఖ చెప్పడం జరిగింది. ఈ బడ్జెట్‌లో నిధులను కేటాయించి రిక్రూట్‌మెంట్‌ను కూడా ఈ సంవత్సరం చేపట్టడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగిందని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను.

కార్మికశాఖ అనేది గతంలో ఏదో తనిఖీల కోసమో లేక కేసులు బుక్ చేయడానికో ఉపయోగపడిన శాఖగా ఉండేది. నేను వచ్చిన తర్వాత ఈ శాఖలో సమూలంగా మార్పులు చేయడం జరిగింది. ఆ శాఖలో పనిచేస్తోన్న డ్రైవర్లందరికీ ఇన్సూరెన్స్‌ను వర్తింపజేశాము. బిల్డింగ్ వర్కర్లు చనిపోతే గతంలో రూ. 2 లక్షలు పరిహారంగా ఉండేది, ఆ మొత్తాన్ని రూ. 5

లక్షలకు పెంచడం జరిగింది. పెళ్లికానుకగా రూ. 10 వేలు ఉంటే, ఆ మొత్తాన్ని రూ. 20 వేలకు, ప్రసూతి కానుకగా రూ. 20 వేలు ఉంటే ఆ మొత్తాన్ని రూ. 40 వేలకు పెంచడం జరిగింది.

సా. 7.10

ఈ రాష్ట్రంలో ఎంతమంది అసంఘటిత కార్మికులున్నారు? ఏ రకంగా వారికి మనం సహాయం అందించాలనే ఉద్దేశంతో ఒక సర్వేకూడా చేయించడం కూడా జరిగింది. ఈ రాష్ట్రంలోని కార్మికవర్గాలు, ఉద్యోగవర్గాలు, రైతులు ఇలా ఏ వర్గంవారైనా సంతోషంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ వారి కుటుంబాలతో చక్కగా జీవించాలనే ముందుచూపుతో చంద్రబాబునాయుడుగారు ప్రయత్నం చేస్తున్నారు. మనందరమూ కూడా వారికి సహకరిద్దామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

ఇటీవల పాడైపోయిన ఆర్ అండ్ బి రహదారులన్నింటినీ ఒక క్రమపద్ధతిలో పూర్తిచేశాము. కొత్త రహదార్లు కూడా వేస్తున్నాం. అనంతపురం, కర్నూలు, చిత్తూరు ఇలా అన్ని జిల్లాల నుండి కొత్త రాజధాని అమరావతికి చేరడానికి ఎక్స్‌ప్రెస్ రైళ్ళను వేస్తున్నాము.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం: నాయుడుపేట, తిరుపతి నాలుగు వరుసల రహదారి గురించి ఎప్పట్నించో చెప్తున్నాం.

శ్రీ కె.అచ్చెన్నాయుడు: దానికి టెండరు పిలిచినట్లు మొన్న ఎప్పుడో మంత్రిగారు చెప్పారు. అదే విధంగా ఇసుక విధానంలో చాలా అవినీతి జరిగింది. ఇసుక అనేది ప్రతీ ఒక్కరికీ అవసరం. కానీ ఇసుక వృధాగా పోతోంది. దీనిద్వారా అరాచకాలు జరుగుతాయనే మంచి ఉద్దేశంతో మహిళా సంఘాలకు ఇసుకరీచ్‌లను ఇచ్చాం. దీనిని ఆసరాగా తీసుకుని కొన్ని ప్రాంతాల్లో కొంతమంది అరాచకంగా తయారయ్యి దోపిడీ కూడా చేశారు. ఇందులో తప్పు జరిగిందని మాకు తెలుసు. ఇలా తప్పు జరగడంవల్ల మళ్ళీ ఒకటికి రెండుసార్లు ఆలోచించి టెండరు విధానం పెట్టాం. ఆ టెండరు విధానంలో కూడా మొత్తం రింగ్‌గా ఏర్పడ్డారు. ఒక ఎం.ఎల్.ఏ అయితే ఆయనే సామ్రాజ్యంగా అందర్నీ పిలిచి అంతాకలసి ఒకటే పద్ధతిగా టెండరు వేసి మళ్ళీ ప్రభుత్వానికి ఇబ్బంది పెడ్తున్నారని తెలిసిన వెంటనే ఆ టెండర్లన్నీ తెరవకముందే, ఇన్ని సంక్షేమ పథకాలు అందిస్తున్నాం ఇసుక కూడా ఒక సంక్షేమ పథకంగానే భావించి, ఒక చరిత్ర సృష్టించాలనే ఉద్దేశంతో ఉచితంగా ఇసుకను అందచేయాలనే సంచలనాత్మక నిర్ణయాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకోవడం జరిగింది. భారతదేశంలో ఎక్కడా కూడా ఇసుకను ఉచితంగా పంపిణీ చేయడంలేదు.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షధ్వానాలు)

అయితే దీనితో సంబరపడిపోతే కాదు. ఇది సక్రమంగా అమలు చేయాలి. ఇందులో కూడా మనకు చాలా ఇబ్బందులున్నాయి. ఈ ఇబ్బందులన్నీ కూడా అధిగమించాలంటే విధివిధానాలు ఇప్పుడే పెడితే బాగుండదని ఒక నెల రోజులు ఉచితంగా ఇసుక తీసుకోమని చెప్పడం జరిగింది. ఇందులోని లోటుపాట్లన్నింటినీ ఒక నెలరోజులలో తెలుసుకుని, అప్పుడు

నిబంధనలు పెట్టడంతోపాటు, ఇసుక విషయంలో ఎవరైనా ప్రభుత్వ విధానానికి వ్యతిరేకంగావెళ్తే దానికి శిక్షలు కూడా అదేస్థాయిలో ఉండేవిధంగా చేయాలని, కనుక నెలరోజులపాటు ఉచితంగా ఇసుకను అందచేసి, ఆ తరువాతనే దానికి సంబంధించిన విధివిధానాలు నిర్ణయించాలనుకున్నాం. ఇదొక మంచి నిర్ణయం. ఈ నిర్ణయం తీసుకున్నందుకు ప్రభుత్వాన్నీ, చంద్రబాబునాయుడుగారిని ప్రతి ఒక్కరూ అభినందించాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షధ్వానాలు)

మరొక ముఖ్య విషయం. ఆంధ్రప్రదేశ్ విభజన జరిగేటప్పుడు కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్‌పార్టీకానీ, ఇప్పుడు అధికారంలో ఉన్న భారతీయ జనతాపార్టీకానీ ఒకరికి ఒకరు పోటీపడి ఇచ్చిన హామీలను మనం సాధించుకోవాలి. ఇప్పటికే కొన్ని విషయాల్లో కేంద్రం మనకు సహకరించింది. రాజధానికి రూ.1800 కోట్లు ఇచ్చారు. కొన్ని రహదార్లను నిర్మిస్తామని చెప్పారు. ఉపాధిహామీ పథకంలో కొంత సహాయం చేశారు. అదేవిధంగా పట్టణ గృహ నిర్మాణ పథకంలో భాగంగా దేశానికి రెండు లక్షల ఇళ్లను మంజూరు చేస్తే, మన ఒక్క రాష్ట్రానికే లక్షా తొంభైవేల ఇళ్లను మంజూరు చేశారు. ఇంకా మనం సాధించుకోవాలి.

మనకు ప్రత్యేక హోదా ఇస్తామన్నారు. దానివల్ల ఇబ్బందులున్నాయని చెప్పినాకూడా దానికోసం మనం వెనుకడుగు వేయడం లేదు. ప్రతి నిమిషం, చివరిదశ వరకూ కూడా ప్రత్యేక హోదా సాధించడానికి చంద్రబాబునాయుడుగారి నాయకత్వంలో ప్రయత్నం చేస్తాం. అయితే భారతీయ జనతాపార్టీతో తెలుగుదేశంపార్టీ ఎప్పుడు పోరాడి బయటికి వస్తుందా, ఎప్పుడు తాము దూరిపోదామా అని కొంతమంది గుంటనక్కల్లా చూస్తున్నారు. ఏదేమైనా సరే రాజకీయంగా అన్నీ అవగాహన చేసుకుంటున్నాం. కేంద్రప్రభుత్వం మోడీగారి మీద, ఎన్.డి.ఏ ప్రభుత్వం మీదా మాకొక నమ్మకం, విశ్వాసముంది. మనకి ప్రత్యేక హోదాకానీ, దానికి సరిపోయే నిధులుకానీ వస్తాయనే పూర్తి విశ్వాసంతో ఉన్నాం. ఇప్పటికే మోడీగారు నీతి ఆయోగ్ అనే ఒక కమిటీని వేశారు. ఆ కమిటీ నివేదిక కూడా వచ్చిందన్నారు. తప్పనిసరిగా ఈ నీతి ఆయోగ్ కమిటీ ద్వారా రాష్ట్రానికి ప్రత్యేక హోదాకానీ, దానికి సరిపోయే సహకారంకానీ వస్తుంది. మా ముఖ్యమంత్రిగారు ఎక్కడికి వెళ్ళినా సరే మాకు ఎక్కువగా మీరేమీ ఇవ్వనవసరంలేదు, తెలంగాణకి హైదరాబాద్ ఉంది, తమిళనాడుకి మద్రాస్ ఉంది, మహారాష్ట్రకి ముంబయి ఉంది. కర్నాటకకు బెంగుళూరు ఉంది,ఈ నాలుగు పట్టణాలతో సమానంగా ఆంధ్రప్రదేశ్ తయారయ్యేంతవరకూ మీరు సహాయం చెయ్యండనే ఒకే ఒక్క మాటను చాలా స్పష్టంగా అడుగుతున్నారు. తప్పనిసరిగా ఆ సహకారమందుతుందనే విశ్వాసం, నమ్మకం మాకుంది. ఒకవేళ రాకపోతే ఏం చెయ్యాలో ఆలోచించి ముందుకెళ్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

గవర్నర్‌గారి ప్రసంగం అద్దంలా ఉంది. ఏ ఒక్కరూ అనుమానించాల్సిన అవసరంలేదు. రాష్ట్రం కొత్తగా ఏర్పడిన తరువాత మాకున్నటువంటి కష్టాలేమిటి? ఈ 22 నెలల్లో వాటిని ఏ రకంగా అధిగమించాం. రేపు భవిష్యత్తులో ఈ రాష్ట్రాన్ని ఏ రకంగా ముందుకు తీసుకెళ్ళాలనే అంశాలు గవర్నర్‌గారి ప్రసంగంలో స్పష్టంగా ఉంది. నేను రాష్ట్ర ప్రభుత్వం తరఫున మీ

అందరినీ, తద్వారా రాజకీయపార్టీలను, ప్రజలందరినీ కూడా సహకరించమని కోరుతున్నాను. మామీద నమ్మకంతో మొన్న జరిగిన ఎన్నికలలో ఎన్నో రాజకీయపార్టీలు ఎన్నో రకాలుగా ప్రలోభపెట్టినా సరే కష్టంలో, ఇబ్బందుల్లో ఉన్న రాష్ట్రాన్ని బాగుచేసే సత్తా, దమ్ము ఉన్నటువంటి నాయకుడు చంద్రబాబు నాయుడుగారనే ఒక విశ్వాసంతో మాకు అధికారమిచ్చారు. మా అధికారాన్ని మేము సక్రమంగా వినియోగించుకుని, ప్రజలు మెచ్చే విధంగా పరిపాలన అందిస్తేనే మళ్ళీ అధికారంలోకి మేము వస్తాము. ఆ విధంగా మేము పనిచేస్తున్నామని చెప్పి ఈ సందర్భంగా తెలియజేస్తూ గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు చెప్పే తీర్మానాన్ని అందరూ ముక్త కంఠంతో ఆమోదించాలని ఈ సందర్భంగా కోరుతూ మీ అందరి దగ్గరా సెలవు తీసుకుంటున్నాను. జై హింద్.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షధ్వానాలు)

(అంతరాయం)

శ్రీ ఆదిరెడ్డి అప్పారావు: అధ్యక్షా, క్లారిఫికేషన్ అడగడానికి అవకాశమివ్వండి.

శ్రీ పి.జె.చంద్రశేఖర్‌రావు: అధ్యక్షా, రెండు అమెండ్‌మెంట్స్ ఇచ్చాము. ఆమోదించండి.

శ్రీ యండపల్లి శ్రీనివాసులురెడ్డి: అధ్యక్షా అమెండ్‌మెంట్స్ ఆమోదించండి.

(అంతరాయం)

శ్రీ కె.అచ్చెన్నాయుడు: కడప జిల్లాలో స్టీల్‌ప్లాంట్ కొరకు కేంద్ర ప్రభుత్వమే విభజన చట్టంలో పెట్టడం జరిగింది. అదేవిధంగా ముఖ్యమంత్రిగారు కూడా దీనిగురించి శాసనసభలో ప్రస్తావించారు. ఇది మనం సాధించడానికి తప్పనిసరిగా ప్రయత్నం చేద్దామన్నారు కాబట్టి ఈ అమెండ్‌మెంట్‌ను విరమించుకోమని చెప్తున్నాం.

రెండవది చిత్తూరు జిల్లాలో బిహెచ్‌ఇఎల్‌కు అప్పటి ప్రధానమంత్రి మన్‌మోహన్ సింగ్‌గారు శంకుస్థాపన చేశారు. అది ఎక్కడిదక్కడే ఉంది. దీనిమీద కూడా తప్పనిసరిగా ప్రభుత్వం నుండి లేఖ పంపి పర్స్యూ చేస్తామని ఈ సందర్భంగా సభ్యులందరికీ తెలియజేస్తున్నాను.

శ్రీ యండపల్లి శ్రీనివాసులురెడ్డి: అధ్యక్షా, చిత్తూరు జిల్లాలోని మన్నవరంలో 2007వ సంవత్సరంలో BHEL, NTPC అనే రెండు పబ్లిక్ సెక్టార్లు కలిసి NBPPL గా ఏర్పాటుచేయడం జరిగింది. మన్‌మోహన్‌సింగ్‌గారు ప్రారంభించారు. దానికి 750 ఎకరాల భూమిని కేటాయించారు. మొదటి ఫేజ్‌లో ప్రారంభించారు. బాయిలర్స్, టర్బైన్స్, జనరేటర్స్‌ను ఉత్పత్తి చేయాలనే ఉద్దేశంతో నెలకొల్పారు. అయితే రూ.50 కోట్లతో మాత్రమే దీనిని ప్రారంభించారు. రూ.6500 కోట్లతో బాయిలర్స్, టర్బైన్స్, జనరేటర్స్ ఉత్పత్తి కనుక

ప్రారంభమైతే 10,000 ప్రత్యక్ష ఉద్యోగాలు, 30,000 పరోక్ష ఉద్యోగాలు వచ్చే అవకాశముంది. విశాఖ ఉక్కు తర్వాత అంత పెద్ద పబ్లిక్ సెక్టార్ కంపెనీ అది. దాన్ని ఎందుకో ఇగ్నోర్ చేశారు.

శ్రీ కె.అచ్చెన్నాయుడు: మన్నవరం అంశాన్ని కూడా ముఖ్యమంత్రిగారి దృష్టిలో పెట్టి కేంద్ర ప్రభుత్వానికి లేఖరాసి పర్స్యూచేసి తప్పనిసరిగా సాధిస్తాం. ఈ రెండూ మీకు హామీ ఇస్తున్నాం.

సా. 7.20

డా. ఎం. గేయానంద్ : అధ్యక్షా, కడప స్టీలు ప్లాంట్ విషయంలో చాలా అప్రహెన్షన్స్ ఉన్నాయి. దానికి వెంటనే ఒక టైమ్ ఫ్రేమ్ ప్రకటించమని నేను మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కె. అచ్చన్నాయుడు : కడప స్టీలు ప్లాంటు విషయం కేంద్రప్రభుత్వ పరిధిలో ఉంది. ముఖ్యమంత్రిగారు కూడా శాసనసభలో ఈ విషయమై ప్రస్తావించారు. తప్పనిసరిగా కేంద్రప్రభుత్వంపై వత్తిడి తెచ్చి, దానిని సాధించడానికి ప్రయత్నం చేద్దామని నేను సభ్యులకు తెలియజేస్తున్నాను.

MR.CHAIRMAN: No. No. We are not insisting amendments. The following Motion of Thanks on Governor's Address moved by Sri Somireddy Chandramohan Reddy is before the House.

"That the Members of Andhra Pradesh Legislative Council assembled in this Twenty Sixth Session are deeply grateful to the Governor for the Address which he has been pleased to deliver to the Members of Legislative Council on 5-3-2016."

The Motion was carried and adopted.

Now, the House is adjourned to meet again on Thursday, the 10th March, 2016 at 10.00 a.m.

(Then, the House, adjourned at 7-22 p.m.)

* * *